తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

హైదరాబాద్ సిటీ
fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
14-1-2018 ఆదివారం సంపుటి :23 సంచిక : 344 పేజీలు :16 వెల : 6.00

అన్ని గ్రామాల్లో మార్చి 11న

కొత్త పాస్ పుస్తకాలు



శనివారం ప్రగతిభవన్‌లో పాస్‌పుస్తకాల పంపిణీపై జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

- రైతు సంక్షేమానికే ప్రభుత్వం అంకితం
- రాష్ట్రపతి లేదా ప్రధానిని ఆహ్వానిస్తాం
- రెవెన్యూ శాఖ పరిధిలోనే ఇకపై భూముల నిర్వహణ, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ!
- పార్ట్ ఎ విజయవంతం.. త్వరలో పార్ట్ బి
- కోర్ బ్యాంకింగ్ తరహాలో 'ధరణి' నిర్వహణ
- ఎమ్మార్వోలకు సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు!
- అవినీతి, నకిలీలతో నెలకొన్న సమస్యలను తొలగించడమే లక్ష్యం!: సిఎం కెసిఆర్

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: మార్చి 11న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఒకేరోజు కొత్త పాస్ పుస్తకాలను రైతులకు పంపిణి చేయనున్నట్లు ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. కొత్త పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి దేశ రాష్ట్రపతి లేదా ప్రధానమంత్రిని ఆహ్వానించనున్నట్లు సిఎం వెల్లడించారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన ఈకార్యక్రమం తర్వాత భూమి వివరాలు ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని ఈవివరాలతో కూడిన పాస్ పుస్తకాలు కొత్తగా ప్రింట్ చేస్తున్నట్లు సిఎం తెలిపారు. ఇవే వివరాలను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పెడతామన్నారు. కోర్ బ్యాంకింగ్ తరహాలో ల్యాండ్ వెబ్‌సైట్ నిర్వహిస్తామని, దీనికి 'ధరణి' అనే పేరుతో ఖరారు చేసినట్లు సిఎం వెల్లడించారు. అవినీతికి ఏమాత్రం ఆస్కారం లేని పారదర్శకమైన కొత్త రిజిస్ట్రేషన్ విధానాన్ని తీసుకొస్తున్నామని, పూర్తి ≫2



'సుప్రీం' సంక్షోభం

రెండు రోజుల్లో కొలిక్కి!

నేడు సిజెను కలవనున్న తిరుగుబాటు జడ్జిలు

న్యూఢిల్లీ, జనవరి 13: సుప్రీంకోర్టులో నెలకొన్న విభేదాలపరిణామాలనేపథ్యంలో దేశవ్యాప్తంగానే కాకుండాప్రపంచ వ్యాప్తంగా చర్చకుదారితీసిన ఛీఫ్‌జస్టిస్, నలుగురు న్యాయమూర్తుల మధ్యఉన్న అభిప్రాయబేధాలపై ఆదివారం ఈనలుగురు న్యాయమూర్తులు సుప్రీం ఛీఫ్‌జస్టిస్ దీపక్‌మిశ్రాను కలుస్తారని సమాచారం. ఈ సమస్యలనుసానుకూలంగా పరిష్కరించుకునేందుకు న్యాయమూర్తులునిర్ణయించారని సుప్రీంకోర్టు వర్గాల సమాచారం. అయితే అసమ్మతి వెళ్లగక్కిన ≫2

జూబ్లీహిల్స్‌లో మళ్లీ 'మద్యం' ప్రమాదం

తప్పతాగి వాహనం నడిపిన యువకులు

మరణించిన బాసర దేవాలయ పూజారి

6లో



భోగి పండుగ నేడే

ఎంపిటిసి ఎన్నికల్లో టిఆర్ఎస్‌దే

విజయఢంకా

16 స్థానాల్లో.. టిఆర్ఎస్-11, కాంగ్రెస్-2, బిజెపి-2

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: అధికార టిఆర్ఎస్ తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. పార్లమెంటు..అసెంబ్లీ ఎన్నికలే కాదు..స్థానిక సంస్థల ఎన్నికల్లో తనకు ఎదురులేదని నిరూపిస్తోంది. తాజాగా తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో జరిగిన ఎంపిటీసీ ఉప ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్ పార్టీ మెజారిటీ స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. వివిధ కారణాలతో ఖాళీ అయిన 16 ఎంపిటీసీ స్థానాలకు గురువారం ఉప ఎన్నికలు జరుగగా.. శనివారం వెల్లడైన ఈ ఎన్నికల ఫలితాల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో ఘన విజయం సాధించారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి...

నల్గొండ జిల్లా మునుగోడు మండలం కిష్టాపురం, నిడమనూరు మండలం ఎర్రవెల్లి 2 ఎంపిటీసీ స్థానాల్లో అధికార పార్టీ టిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. కిష్టాపురంలో 508 ఓట్ల తేడాతో కాంగ్రెస్‌పై టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందారు. అదేవిధంగా ఎర్రబెల్లిలో 568 తేడాతో కాంగ్రెస్‌పై టిఆర్ఎస్ అభ్యర్థి మన్నెం వెంకన్నవిజయం సాధించారు. రంగారెడ్డి ≫2



మనిషి కుజుడిపై కుడికాలు మోపేదెన్నడో?

ఈయేడాది కుజుడు భూమికి దగ్గరగా వస్తాడు

దూరంతగ్గినా.. ఆస్ట్రోనాట్స్ నాట్ రెడీ!

మళ్లీ 15యేళ్ల తర్వాతే అవకాశం

వార్త, సైన్స్‌డెస్క్: అంగారకుడి మీద కాలుమోపాలని మానవుడు ఎంత ఉవ్విళూరుతున్నాడో అంత అలస్యమవుతోంది. ఈ ఏడాదిలో భూమి-కుజుడు వారి వారి కక్షల భ్రమణంలో భాగంగా బాగా దగ్గరగా వస్తారట. ఆ దగ్గర పాయింట్‌నుండి గనక రాకెట్‌ను ఉపగ్రహన్ని ప్రయోగిస్తే కొంచెం తొందరగా అరుణ గ్రహానికి చేరచ్చుట. కానీ ఆలోపులో వందలాది ఆస్ట్రోనాట్స్‌కు ఇచ్చే కఠిన శిక్షణ పూర్తి అవదుట. ఇలాంటి అవకాశం మళ్లీ 15 తర్వాతే అని అంటున్నారు శాస్త్రవేత్తలు. ఏంటి సమస్యలు అంటారా? ఒకటి ఆర్థికభారం. రెండవది సుదీర్ఘ ప్రయాణంలో ఆస్ట్రోనాట్స్‌కు బోర్ కొడుతుందట. ఇక మూడవది రేడియేషన్. ఇప్పుడున్న రాకెట్ టెక్నాలజీతో మార్స్‌పైకి మనిషిని పంపటానికి చాలా ఖర్చు అవుతుంది. ఖర్చు తగ్గాలంటే కొత్త టెక్నాలజీని, కొత్త మెటారియల్‌ను వాడాలి అంటున్నారు. ఆదిశగా పరిశోధిస్తున్నారు. 35 మిలియన్ల మైళ్లు ప్రయాణించి కుజుడుని చేరాలంటే సుమారు 250రోజులు పడుతుంది. అన్నిరోజుల ఒంటరి ప్రయాణంలో మనిషి విసిగిపోయి ఏమాలోచించాలో తెలియని స్థితికి చేరతాడట. అంతేకాదు దారిలో సూర్య కిరణాలు, కాస్మిక్ కిరణాల వల్ల అధిక రేడియేషన్‌కు గురై గుండె జబ్బులు, డిప్రెషన్, గుడ్డితనం.. ఇలా ఆరోగ్యం ఘోరంగా తయారవుతుందట. ఇన్నింటికి అధిగమిస్తే గానీ మనిషి మార్స్‌ను చేరలేడు. మార్స్‌కు చేరటానికే గగనం అవుతుంటే అక్కడి వెళ్లి ఇళ్లూ వాకిళ్లూ కట్టి వాతావరణాన్ని మనిషికి అనుకూలంగా మార్చాలంటే ఇంకెంత ఖర్చు అవుతుందో లెక్కే లేదంటున్నారు. ఇది ఏ ఒక్క దేశం వల్లో సంస్థ వల్లో అయ్యేదికాదు.. ప్రపంచ దేశాలన్నీ ఓ చెయ్యి వెయ్యాల్సిందే అని అంటున్నారు శాస్త్రవేత్తలు.

రెండు రోజుల్లో కొలిక్కి

≫ నలుగురు న్యాయమూర్తుల్లో ఇద్దరు ప్రస్తుతం ఢిల్లీలో లేరు. వారు సోమవారానికి తిరిగి వస్తారు. నలుగురు జడ్జిల్లో ముగ్గురు చీఫ్‌జస్టిస్‌పై ఆరోపణలుచేస్తూ ముందురోజు మీడియా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. వారంతా ఇపుడు రాజధానిలో లేరు. ఆదివారం మధ్యాహ్నానికిగాని రాజధానికి చేరుకోలేరు. అయితే జస్టిస్ మిశ్రా ఈ రెబెల్ న్యాయమూర్తులను కలుస్తారని అధికారికంగా సమాచారం ఏమీ రాలేదు. ప్రభుత్వం తరపున అత్యున్నత న్యాయ అధికారిగా ఉన్న కెకెవేణుగోపాల్, జస్టిస్ కురియన్‌జోసెఫ్; రంజన్‌గగోయ్‌లతో కలిసిఒక తీర్మానం చేసి సమస్యలను పరిష్కరించుకునేందుకు కసరత్తులు జరుగుతున్నట్లు సమాచారం. కోచిలో జస్టిస్ కురియన్ మాట్లాడుతూ ఎలాంటి రాజ్యాంగ సంక్షోభం లేదని, తాము లేవనెత్తిన అంశాలు సత్వరమే పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తంచేసారు. తాము ఎవ్వరినీ వ్యక్తిగతంగా లక్ష్యంచేసుకోలేదని, తమకు వ్యక్తిగతంగా ఏమీలేదని, మరింత పారదర్శకత రావాలన్నదే తమ అభిమతమని అన్నారు. ఎలాంటి రాజ్యాంగ సంక్షోభంలేదని, సమస్యలు, విధానాల్లో లోపాలనే ఎత్తిచూపించామని కురియన్ అన్నారు. లిఖిత పూర్వకంగా ఇచ్చామని, అదే జస్టిస్ దీపక్‌మిశ్రాకు రెండునెలల క్రితమే అందచేసినట్లు వెల్లడించారు. మరో న్యాయమూర్తి రంజన్ గగోయ్ ప్రస్తుతం కోల్‌కత్తాలో లీగల్ సర్వీసెస్ అథారిటీ సమావేశాల్లో పాల్గొనేందుకు వెళ్లారు. అయనకూడా ఎలాంటి సంక్షోభంలేదని చెపుతూ మరింత వివరాలిచ్చేందుకు తిరస్కరించారు. సోమవారం నాటికి సర్వోన్నత న్యాయస్థానంలోనెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సుప్రీం న్యాయమూర్తుల్లో సమైక్యత సోమవారం నాటికి తిరిగి వస్తుందని సంస్థ శ్రేయస్సుకోసం ఈసమస్యను సోమవారంనాటికి పరిష్కరించే అవకాశం ఉందని ఆయన అన్నారు. రాజనీతిజ్ఞులు,మేధోసంపత్తికి న్యాయమూర్తులు నిదర్శనంగా ఉంటారని, ఈ సమస్యనుమరింతపెద్దదిచేసేందుకు అంగీకరించరని అటార్నిజనరల్ వేణుగోపాల్ పేర్కొన్నారు. బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యవర్గం కూడా శనివారం సమావేశమై ఏడుగురు సభ్యులున్న టీమ్‌ను సుప్రీంలోని ప్రతి న్యాయమూర్తి వద్దకు పంపించి ఈ సమస్య పరిష్కారానికి కృషిచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇదిలా ఉండగా ప్రధాని ప్రిన్సిపల్‌కార్యదర్శి నృపేంద్రమిశ్రా హటాత్తుగా వచ్చి చీఫ్‌జస్టిస్‌ను కలవడంపై మరింత ఉత్కంఠకు దారితీసింది. చీఫ్‌జస్టిస్ ఇంటి గేటుముందునుంచి తిరిగి రావడాన్ని కొందరు గమనించారు. అయితేఆయన చీఫ్‌జస్టిస్‌ను కలవకుండానే వెళ్లిపోయారని మరికొందరు చెపుతున్నారు. అలాగే కేంద్ర మాజీ మంత్రి ఎంపి యశ్వంత్‌సిన్హా కూడా సుప్రీం న్యాయమూర్తుల మీడియా సమావేశం వివరాలను తీవ్రంగా పరిగణనలోనికి తీసుకుని వెంటనేపరిష్కరించాలని కోరారు. వారు దేశప్రజలకు ఏదేని చెపితే వాటిపట్ల జాగ్రత్తలు తీసుకోవడం మనందరి బాధ్యతగా భావించాలని సిన్హా వెల్లడించారు. ఇదిలా ఉండగా సుప్రీం కోర్టు న్యాయవాదుల సంఘం ఇదేవిషయమై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఫుల్‌బెంచ్ ఆధ్వర్యంలో ఈసమస్యకు పరిష్కారంలభిస్తుందని విశ్లేషించింది. నలుగురు సీనియర్‌న్యాయమూర్తులు, చీఫ్‌జస్టిస్‌లమధ్య నెలకొన్న అభిప్రాయబేధాలను సుప్రీం ఫుల్‌బెంచ్ పరిష్కరించగలదని ధీమా వ్యక్తంచేసారు. సర్వోన్నత న్యాయస్థానంలోని కొల్లిజయం సభ్యులుగా ఉన్నసీనియర్ జడ్జిలు కానీ, లేదా ప్రధానన్యాయమూర్తికానీ ప్రజాప్రయోజన వ్యాజ్యాలను పరిశీలించాలని సీనియర్‌న్యాయవాది వికాస్ సింగ్ వెల్లడించారు.

వారం - వర్జ్యం

14-1-2018 ఆదివారం
హేవళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం, పుష్యమాసం కృష్ణపక్షం
త్రయోదశి రా. 2.30,
జ్యేష్ఠ మ. 1.15
రా. సా. 4.30-6.00
యమ. మ. 12.00-1.30
వర్జ్యం లేదు

SINGAM KUIL WHITE SATURDAY
Draw No:135 DrawDate on:13/01/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 287114
2nd Prize Rs.7,000/- 18116
3rd Prize Rs.3,500/-
04314 05836 18771 26207 63487
67382 76841 80137 81635 99823
4th Prize Rs.200/-
0344 1960 2045 2627 6616 6668 7986
8037 8675 9269
5th Prize Rs.100/-
1404 1758 3337 3859 4027 6869 8269
9323 9325 9723
6th Prize Rs.50/-
0154 1678 2829 4424 5723 7380 9058
0156 1879 3103 4542 5871 7626 9069
0347 1921 3111 4674 5975 7682 9088
0460 1950 3228 4713 6349 7783 9227
0516 1977 3317 4760 6468 7850 9349
0519 2034 3458 4887 6514 7913 9444
0786 2132 3513 4932 6644 8050 9503
0841 2206 3529 5004 6657 8074 9683
0897 2324 3661 5044 6685 8147 9745
0977 2376 3788 5062 6733 8255 9779
1014 2390 3887 5112 6738 8338
1030 2459 3892 5178 6794 8353
1082 2534 3918 5403 6875 8496
1219 2583 4117 5495 6935 8579
1531 2766 4181 5558 6994 8970

KUIL SERIES
1st Prize Rs.50,000/- 888139
2nd Prize Rs.7,000/- 61390
3rd Prize Rs.3,500/-
04679 18470 30433 41522 52919
59299 71579 77630 80220 91180
4th Prize Rs.200/-
0193 2335 2603 3221 5372 5746 5769
6786 7879 9060
5th Prize Rs.100/-
0449 1019 2992 3484 6049 6267 8205
8223 8519 9359
6th Prize Rs.50/-
0083 1412 3177 4566 5928 7195 8861
0163 1575 3189 4607 6278 7255 8870
0285 1809 3308 4643 6287 7646 8917
0489 1890 3423 4666 6313 7679 9004
0555 1912 3544 4916 6318 7735 9106
0692 2028 3657 5157 6361 7918 9173
0700 2029 3717 5191 6366 8130 9324
0763 2185 3862 5414 6453 8196 9339
0877 2691 3993 5491 6608 8222 9559
0994 2764 4002 5527 6694 8365 9929
1025 2928 4090 5617 6748 8427
1032 2960 4110 5621 6763 8592
1150 3008 4136 5809 6810 8593
1182 3107 4211 5814 6820 8637
1339 3143 4344 5898 7074 8724

ROSA DEER DIAMOND SATURDAY
Draw No:135 DrawDate on:13/01/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 895384
2nd Prize Rs.7,000/- 00635
3rd Prize Rs.3,500/-
16161 24704 32217 38546 40861
62075 67638 82592 86240 99838
4th Prize Rs.200/-
0170 2079 2107 2197 4279 4335 4988
7165 8377 8717
5th Prize Rs.100/-
0234 0545 1076 3701 5041 5435 7745
7922 8544 9377
6th Prize Rs.50/-
0002 1533 2981 4590 6067 7590 8871
0261 1611 3019 4670 6091 7605 8884
0490 1616 3164 4712 6186 7764 8930
0518 1665 3181 4763 6380 7835 8980
0524 1686 3346 4791 6400 7976 9114
0548 1901 3384 4914 6423 8015 9191
0708 1981 3512 5049 6634 8026 9406
0735 1982 3520 5105 6739 8264 9664
0760 2168 3698 5330 6804 8289 9684
0821 2334 3896 5348 6926 8306 9735
0870 2606 3940 5368 7026 8596
0892 2664 4050 5519 7189 8632
0932 2765 4080 5826 7196 8821
1023 2817 4133 5920 7208 8844
1220 2943 4521 5948 7462 8845

DEER SERIES
1st Prize Rs.50,000/- 136246
2nd Prize Rs.7,000/- 49009
3rd Prize Rs.3,500/-
11601 18013 34099 38302 40604
54720 61206 80041 82051 87340
4th Prize Rs.200/-
0023 2236 2428 2996 3216 3819 4501
6851 7698 9316
5th Prize Rs.100/-
0370 0738 1296 2561 3475 5641 7412
7450 8672 9602
6th Prize Rs.50/-
0227 1855 2797 4611 5910 7608 8873
0628 1867 3147 4636 6045 7651 8946
0756 1947 3285 4769 6290 7661 9008
0772 1980 3364 4823 6471 7712 9024
0815 2008 3398 4907 6521 7833 9030
0863 2099 3494 4940 6541 7852 9210
0917 2170 3623 5097 6636 7857 9237
1045 2175 3718 5106 6867 7872 9722
1052 2260 3882 5267 6878 7897 9868
1231 2265 3962 5290 6889 8107 9918
1238 2295 4108 5411 6962 8111
1507 2359 4241 5438 7021 8323
1544 2526 4320 5520 7214 8386
1643 2599 4322 5780 7415 8686
1851 2609 4500 5865 7442 8837

THANGAM NALLANERAM SKILL SATURDAY
Draw No:135 DrawDate on:13/01/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 873281
2nd Prize Rs.7,000/- 22256
3rd Prize Rs.3,500/-
06637 13634 29396 32939 33268
49283 68076 76577 86712 98093
4th Prize Rs.200/-
0470 1632 2018 2551 3402 3824 4021
7701 9662 9948
5th Prize Rs.100/-
0713 1224 1517 1814 4459 5013 5449
8178 8584 8878
6th Prize Rs.50/-
0089 2401 3619 4292 5820 7672 9195
0207 2576 3699 4397 5844 7747 9217
0364 2685 3724 4423 5927 7799 9304
0903 2707 3757 4742 6002 7936 9308
1066 2726 3827 4772 6130 8051 9393
1173 2732 3964 4776 6244 8103 9474
1251 2745 3988 4794 6365 8243 9659
1269 3046 3989 4876 6797 8385 9674
1282 3097 4039 4970 7059 8400 9692
1624 3161 4085 5057 7154 8476 9951
1817 3167 4147 5294 7161 8554
1930 3169 4186 5347 7241 8643
1978 3251 4203 5498 7454 8669
2274 3266 4212 5500 7476 8792
2288 3479 4291 5764 7581 8915

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 821816
2nd Prize Rs.7,000/- 13931
3rd Prize Rs.3,500/-
02106 15611 31730 44558 52493
78510 81241 87024 95955 97265
4th Prize Rs.200/-
0779 1518 2346 2782 3109 5528 5640
7342 7876 8872
5th Prize Rs.100/-
1603 1892 2542 4983 5281 5939 6439
7049 7458 8811
6th Prize Rs.50/-
0007 1283 2868 4238 5570 7642 9204
0130 1372 2893 4410 5571 7700 9238
0147 1383 3024 4536 5747 7741 9441
0291 1463 3124 4819 5786 7855 9490
0590 1523 3231 4865 5944 7972 9509
0659 1584 3305 4871 5945 8091 9615
0783 1792 3443 4875 5983 8125 9725
0814 1887 3472 4976 6046 8154 9730
0925 2053 3655 4979 6048 8561 9812
1010 2090 3715 5027 6233 8977 9914
1078 2412 3798 5089 6237 9005
1094 2433 3860 5177 6639 9032
1210 2710 3914 5310 6745 9086
1259 2803 3969 5466 7375 9178
1264 2853 4094 5508 7428 9198

KUMARAN VISHNU WAVE SATURDAY
Draw No:135 DrawDate on:13/01/18

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 566883
2nd Prize Rs.7,000/- 18810
3rd Prize Rs.3,500/-
14431 29084 34266 43355 61778
65890 72963 75545 77178 98735
4th Prize Rs.200/-
2152 3539 3589 4196 4635 6325 6459
7975 9855 9942
5th Prize Rs.100/-
0040 1134 1866 4125 4624 5536 6829
7518 8162 9599
6th Prize Rs.50/-
0086 1935 3077 4762 6005 7388 9206
0138 2000 3105 4780 6299 7393 9480
0278 2111 3184 4881 6312 7666 9493
0487 2227 3202 5085 6505 7887 9544
0681 2230 3286 5142 6615 8092 9563
0683 2307 3952 5179 6660 8235 9699
0695 2348 4111 5300 6743 8252 9704
0720 2569 4215 5341 6855 8278 9707
0810 2595 4374 5506 6925 8405 9750
0943 2751 4409 5575 6953 8437 9905
1133 2781 4479 5632 7091 8467
1481 2843 4532 5636 7183 8880
1586 2899 4684 5716 7210 8951
1732 2925 4700 5725 7221 9011
1748 2949 4716 5966 7322 9078

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 667332
2nd Prize Rs.7,000/- 16650
3rd Prize Rs.3,500/-
09407 47985 68338 70730 76089
77913 87695 95277 96578 98243
4th Prize Rs.200/-
0239 3215 3273 3433 3956 4567 4961
5338 5740 8489
5th Prize Rs.100/-
2176 2418 3148 4075 5054 6282 6373
7668 9122 9668
6th Prize Rs.50/-
0361 2371 3909 5447 6467 7360 9163
0369 2419 4151 5706 6482 7604 9291
0723 2818 4402 5794 6674 7621 9358
0908 3214 4417 5843 6732 7659 9446
0939 3294 4445 5882 6774 7907 9637
1309 3340 4485 5908 6781 8018 9672
1368 3376 4488 5936 6858 8105 9678
1373 3451 4576 5987 7011 8153 9849
1441 3565 4606 6038 7057 8326 9920
1512 3580 4656 6117 7108 8372 9973
1639 3630 5139 6163 7132 8566
1968 3651 5237 6289 7167 8732
2180 3776 5293 6331 7259 8747
2205 3828 5312 6353 7338 8770
2269 3844 5315 6449 7352 8847

గవర్నర్ నరసింహాన్ సంక్రాంతి శుభాకాంక్షలు

హైదరాబాద్ జనవరి 13, ప్రభాతవార్త: తెలంగాణ, ఎపి రాష్ట్రాల ప్రజలకు గవర్నర్ నర్సింహాన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలతో ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. సంక్రాంతి ఉత్సవాలు మన పురాతన మరియు అద్భుతమైన సంప్రదాయంలో ఉత్తమంగా ఉంటాయన్నారు. మరియు అన్ని విభాగాలు కలిపి ఉంటాయని చెప్పారు. ఈ పవిత్ర పండుగ సందర్భంగా ప్రేమ, సహోదరత్వంతో కలసిమెలసి ఉంటారన్నారు. ఈ సంతోషకరమైన సందర్భంలో తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు చెప్పారు.

సంప్రదాయ పండుగ: పవన్‌కళ్యాణ్

ప్రజలకు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారితో పాటు దక్షిణాది రాష్ట్రాల ప్రజలు వేడుకగా జరుపుకొనే పండుగ సంక్రాంతన్నారు. ధాన్యపు రాశులు ఇంటికి చేరు కాలం కావడంతో రైతులు సంతోషంతో జరుపుకొనే సంప్రదాయ పండుగ సంక్రాంతిగా ఆయన పేర్కొన్నారు. తన తరపున, జనసేన శ్రేణుల తరపున తెలుగువారికి, దేశప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు.. జైహింద్ అని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.



శనివారం పండుగ సందర్భంగా ప్రగతిభవన్‌లో వేదపండితుల ఆశీస్సులందుకుంటున్న సిఎం కెసిఆర్ దంపతులు

టిఆర్ఎస్‌దే విజయఢంకా

≫ జిల్లా శంకర్‌పల్లి మండలంలోని జన్వాడ ఎంపిటీసీ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి 561 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్‌పై గెలిచారు. భద్రాద్రి జిల్లా భద్రాచలం ఎంపిటీసీ 7వ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయం సాధించింది. సిపిఎం అభ్యర్థిపై 74 ఓట్ల తేడాతో టిఆర్ఎస్ అభ్యర్థి స్వరూప గెలుపొందారు. ఖమ్మం జిల్లా జక్కుపల్లి ఎంపిటీసీ ఉప ఎన్నికల్లో సిపిఎంకు టిఆర్ఎస్ జరిగిన హోరాహోరి పోటీలో టిఆర్ఎస్ విజయం సాధించింది. సిపిఎం అభ్యర్థిపై 228 ఓట్ల తేడాతో టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు.
మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ మండలంలోని కన్మనూర్ ఎంపిటీసీ ఉప ఎన్నిక్లో 382 ఓట్లతో టిఆర్ఎస్ గెలుపొందింది. వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం గోపాల్‌దిన్నె ఎంపిటీసీ ఎన్నికల్లో కాం గ్రెస్ అభ్యర్థి పెద్ద వెంకటయ్యపై 491 ఓట్ల తేడాతో టిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మిదేవమ్మ గెలుపొందారు. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ మండలం లింగంపల్లి ఎంపిటీసీ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి లింగమ్మ 451 ఓట్ల మెజారిటితో విజయం సాధించారు. సర్వ మండలం కన్మకూర్ ఎంపిటీసీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి 382 ఓట్ల మెజార్టితో గెలిచారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటలా ఎంపిటీసీ ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి స్వప్న 450 ఓట్లతో గెలుపు. ఇక కాంగ్రెస్, బిజెపిలు చేరో రెండో విజయం సాధించిన ఎంపిటీసీల వివరాలు ఇలా ఉన్నాయి.
సిద్దిపేట జిల్లా చేర్యాల మండంం ఆకునూరు గ్రామ ఎంపిటీసీ 1 ఉప ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి బాలనర్సమ్మపై..కాంగ్రెస్ అభ్యర్థి తాటికొండ వేణు 94 ఓట్ల మె జారిటీతో విజయం సాధించారు. ఆచంపల్లి ఎంపిటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి 1154 ఓట్ల మెజారిటీతో గెలిచారు. కరీంనగర్ జిల్లా గంగాధర ఎంపిటీసీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి శ్రావణ్‌కుమార్ 1252 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.కామారెడ్డి జిల్లా మద్నూర్ ఎంపిటీసీ ఎ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయం సాధించారు.



శనివారం సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కైట్ ఫెస్టివల్‌లో పక్షిరూపంలో ఉన్న ఓభారీ గాలిపటం

వార్తాఫలం

మేషం: సామాన్య జీవనగమనాన్ని కలిగి వుంటారు. కొన్ని రుణాలు చేస్తారు. మీలోని భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం మంచిది.

వృషభం: కొన్ని ఆరోగ్య సమస్యలకు అవకాశం. దూరదేశ ప్రయాణాలు చేస్తారు. వృద్ధులను దర్శిస్తారు. కొన్నిచోట్ల ధనహానికి అవకాశం.

మిథునం: స్త్రీలకు మానసిక అనారోగ్యానికి గురయ్యే అవకాశం. సామాన్య ధనలాభాలను పొందుతారు. వృత్తివ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు.

కర్కాటకం: కొన్ని ఆరోగ్య సమస్యలకు అవకాశం. వృత్తియందు ధన లాభాలను పొందుతారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపడం అవసరం.

సింహం: తలపెట్టిన పనుల్లో విజయాన్ని పొందుతారు. మనోల్లాసంతో ఉంటారు. మానసిక చింతతో గడుపుతారు.

కన్య: అనుకున్న పనులను సకాలంలో పూర్తిచేస్తారు. ఆనందంగా గడుపుతారు. మానసిక చింత. శత్రువుపై విజయాన్ని పొందుతారు.

తుల: విద్యలో విజయాన్ని పొందుతారు. సంతానాది సుఖాలను అనుభవిస్తారు. ప్రమోషన్స్ పొందగలరు. దూరదేశప్రయాణాలు చేస్తారు.

వృశ్చికం: నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. బంధువులను దర్శిస్తారు. కొన్ని సమస్యలకు అవకాశం. వృత్తియందు ధన లాభాలను పొందుతారు.

ధనుస్సు: కొన్ని శారీరక బాధలకు అవకాశం. వృత్తిబాధలకు అవకాశం. రుణబాధలు వెంటాడుతాయి. స్వల్పసౌఖ్యాలను అనుభవిస్తారు.

మకరం: బంధుమిత్ర ద్వేషానికి గురయ్యే అవకాశం. స్థానచలనం, వ్యతిరేకతలకు అవకాశం. ధనలాభాలను పొందుతారు.

కుంభం: ఉద్యోగులు ధనలాభాలను పొందుతారు. సంతోషంతో రోజంతా గడుపుతారు. మనోవ్యథలకు అవకాశం. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

మీనం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. వృద్ధులను దర్శిస్తారు. కొన్నిచోట్ల ధనహానికి అవకాశం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

నేటి నుంచి మంత్రి కెటిఆర్

విదేశ పర్యటన

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: మంత్రి కెటి రామారావు జనవరి 14న విదేశీ పర్యటనకు బయలుదేరుతున్నారు. ఆయన ఈ నెల 27 వరకు విదేశాల్లో పర్యటించనున్నారు. దక్షిణ కొరియా, డెన్మార్క్, దావోస్, యూఏఈలో కెటిఆర్ పర్యటించనున్నారు. దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరు కానున్నారు. ఈ పర్యటనలో భాగంగా యుఎఇతో తెలంగాణ ప్రభుత్వం పలు ఒప్పందాలు చేసుకోనుంది.

కొత్త పాస్ పుస్తకాలు

≫ స్థాయి సంస్కరణలతో వస్తున్న కొత్త రిజిస్ట్రేషన్ విధానాన్ని మార్చి 11 నుంచే అమలు చేస్తామని కేసిఆర్ ప్రకటించారు. అదేరోజు ఎమ్మార్వో కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు ప్రారంభిస్తామన్నారు. రెవెన్యూ శాఖ పరిధిలోనే ఇకపై భూముల నిర్వహణ, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరుగుతుందని కాబట్టి రెండు శాఖల మధ్య మరింత సమన్వయం సాధించడానికి ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న వాకాటి కరుణనే రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సిఎం ప్రకటించారు.
కొత్త పాస్ పుస్తకాల జారీ, రిజిస్ట్రేషన్ విధానంలో సంస్కరణలపై ప్రగతిభవన్‌లో దాదాపు 8 గంటలపాటు శనివారం సుదీర్ఘ సమీక్ష జరిగింది. ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, సిఎం ముఖ్య కార్యదర్శులు ఎస్. నర్సింగ్‌రావు, శాంత కుమారి, కార్యదర్శి స్మితా సభర్వాల్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారి, మీ సేవా కమిషనర్ జిటి వెంకటేశ్వరరావు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్మార్ట్ గవర్నమెంట్ జిఎం డి. శ్రీధర్, సీనియర్ మేనేజర్ సుధీర్ గోలి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించిన సమగ్ర భూ ప్రక్షాళన ద్వారా వచ్చిన ఫలితాలను ఈ సమావేశంలో విశ్లేషించారు. అందులో ప్రధాన అంశాలు ఈవిధంగా ఉన్నాయి.
1,12,007 చదరపు కిలోమీటర్ల తెలంగాణ రాష్ట్రం మొత్త భూభాగం ఉంది. ఇందులో 2.80 కోట్ల ఎకరాలు ఉంది. దీనిలో 1.42 కోట్ల ఎకరాలు ఎలాంటి వివాదాలు లేని భూమి కాగా..17.89 లక్షల ఎకరాలు కోర్టు కేసులు, వివాదాలు, చిక్కులు కలిగిన భూములు ఉన్నాయి. 11.95 లక్షల ఎకరాలు రైతుల వద్ద ఉన్న వ్యవసాయేతర భూమి. 84.00 లక్షల ఎకరాలు చెరువులు, కుంటలు, కాలువలు, రైల్వేలైన్లు, సబ్‌స్టేషన్లు, విద్యాసంస్థలు, అసుపత్రులు, ఇతర ప్రభుత్వ ఆస్తుల కింద భూములు, కోర్టు కేసుల్లోని అటవీ భూములున్నాయి. 24 లక్షల ఎకరాలు నగరాలు, పట్టణాలు, గ్రామాల నివాస ప్రాంతాలు, వివాదాలు లేని అటవీ భూమి ఉంది.

పార్ట్ ఏ విజయవంతం..త్వరలో పార్ట్ బి...

తెలంగాణ వ్యాప్తంగా 100 రోజుల పాటు నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళన పాఈర్ట ఎ విజయవంతమైందని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల్లోని దాదాపు 90శాతానికి పైగా భూముల విషయంలో స్పష్టత వచ్చిందని, ఏ భూమికి ఎవరు యజమానో తేలిందని సిఎం చెప్పారు. ఈ వివరాల ఆధారంగానే కొత్త పాస్ పుస్తకాల జారీ, పంట పెట్టుబడి మద్దతు పథకం అమలు చేస్తామని ఆయన తెలిపారు. కోర్టు కేసులు, ఇతర వివాదాలు, అభ్యంతరాలు కలిగిన భూములను పార్టు బిలో పరిష్కరిస్తామన్నారు. పార్టీ బి చేపట్టడానికి వీలుగా ప్రభుత్వం కొన్ని విధాన నిర్ణయాలు తీసకోవాల్సి ఉందని, త్వరలో కేబినెట్ సమావేశం నిర్వహించి కొన్ని నిర్ణయాలు తీసుకుంటామని సిఎం వెల్లడించారు. అనంతరం పార్టీ బి ప్రక్షాళన కూడా నిర్వహిస్తామన్నారు. పార్టీ ఎ ద్వారా లెక్కతేలిన భూములకు సంబంధించిన వ్యవసాయ ఖాతాలు దాదాపు 71 లక్షలున్నాయని, వారందరికి కొత్త పాసు పుస్తకాలు ఇస్తామన్నారు.

కోర్ బ్యాంకింగ్ తరహాలో 'ధరిణి' నిర్వహణ

రాష్ట్రంలోని ప్రతిఎకరం భూభాగం వివరాలు పొందుపరుస్తూ ఎప్పటికప్పుడు చోటు చేసుకునే మార్పులను కూడా నమోదు చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం భూ రికార్డుల వెబ్‌సైట్ ధరిణిని కోర్ బ్యాంకింగ్ తరహాలో నిర్వహించనున్నట్లు సిఎం వెల్లడించారు. దీనికోసం ప్రత్యేకంగా ఐటి విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రిజిస్ట్రేషన్ వివరాలు, పేరు మార్పిడి వివరాలు అదేరోజు ఈ ధరిణితో నమోదు అవుతాయని, ఎమ్మార్వో కార్యాలయం నుంచి మొదలుకొని రాష్ట్ర స్థాయిలో అన్ని చోట్ల ఈవెబ్‌సైట్ నుంచి వివరాలు తీసుకోవచ్చన్నారు. విదేశాల్లో ఉన్నవారు కూడా ధరిణిద్వారా అందే సమాచారంతో క్రయ విక్రయాలు జరుపుకోవచ్చని వెల్లడించారు.

ఎమ్మార్వోలకు సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు

రైతులు, ఇతర ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీలుగా ప్రతి ఎమ్మార్వో కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకనే వెసులుబాటు కల్పించాలని సిఎం నిర్ణయించారు. రాష్ట్రంలో మొత్తం 584 మండలాలున్నాయని, ప్రస్తుతం 141 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయన్నారు. వాటిని యధావిధిగా కొనసాగిస్తారు. ఈ 141 సబ్ రిజిస్ట్రార్ల పరిధివారి కార్యాలయమున్న మండలానికి పరిమితమవుతుంది. మిగతా 443 చోట్ల ఎమ్మార్వోలకు సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగిస్తారు, ఎమ్మార్వోలు తామిచిచన అపాయింట్మెంట్ తేదీలకు అనుగుణంగా శని, ఆదివారాలు, ఇతర సెలవులు మినహాయించి వారానికి ఐదు రోజులు ఉదయం పూట రిజిస్ట్రేషన్ బాధ్యతలు నిర్వహిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో ఎమ్మార్వోలుహాజరుకాకపోతే ఆబాధ్యతలు డిప్యూటీ తహిసిల్దార్లకు అప్పగిస్తారు.

అవినీతి, నకిలీలు ఇబ్బందిని తొలగించడమే లక్ష్యం!

భూముల క్రయ, విక్రయాలు, రిజిస్ట్రేషన్లు, భూ రికార్డుల నిర్వహణలో వందకు వందశాతం పారదర్శకత సాధించడం, అవినీతిని నిరోధించడం, నకిలీ పాస్‌పుస్తకాలున అరికట్టడం లాంటి లక్ష్యాలతో సంస్కరణలు తీసుకొస్తున్నట్లు ముఖ్యస్పష్టం చేశారు. రైతులు, ఇతర ప్రజలు తరుచూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తరిగే బాధ తప్పాలని, కేవలం ఒకేసారి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి రావాలన్నారు. పాస్ పుస్తకం వారి ఇంటికి కొరియర్ ద్వారా చేరాలన్నారు. ఎవరి వద్దకు వెళ్లకుండానే తమపని ఒక్కరోజులో పూర్తి కావాలన్నారు.

ప్రతిపాదిత రిజిస్ట్రేషన్ విధానం:

అమ్మే వారు, కొనేవారు పరస్పర అంగీకారానికి వచ్చిన తర్వాత సబ్ రిజిస్ట్రార్‌కు అపాయింట్మెంట్ టైమ్ అడగాలి (పాస్ పోర్టులు, వాహన రిజిస్ట్రేషన్ల మాదిరిగా). భూమి అమ్మకానికి సంబంధించిన డాక్యుమెంటు తయారు చేయడానికి లైసెన్స్‌డ్ డాక్యుమెంటు రైటర్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఉంచుతారు. వారు ఫీజు తీసుకుని రాసిన కాగితాలను అనుమతిస్తారు. అమ్మేవారు/కొనేవార తామే స్వయంగా డాక్యుమెంటు రాసుకున్నా అనుమతిస్తారు. దీనికోసం వారికి సంబంధిత ఫారాలు అందుబాటులో ఉంచుతారు. అపాయింట్మెంట్ ఇచ్చిన తేదీ, సమయానికి అమ్మేవారు కొనేవారు ఇద్దరు తమ పాస్‌పుస్తకాలతో సబ్ రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలి. బయోమెట్రిక్ విధానం ద్వారా ఇద్దరి వేలిముద్రలు, ఫోటోలు, సంతకాలు తీసుకుంటారు. ఎంత భూమి అమ్ముతున్నారో అంత భూమిని అమ్మేవారి పాస్ పుస్తకం నుంచి సబ్ రిజిస్ట్రార్ తొలగిస్తారు. అదే సమయంలో కొన్ని వారి పాస్ పుస్తకంలో నమోదు చేస్తారు. సబ్ రిజిస్ట్రార్ ముద్ర వేసి, సంతకం చేస్తారు. ఈ వివరాలను ఎమ్మార్వో కార్యాలయంలోని భూమి రికార్డుల్లో నమోదు చేస్తారు. ఎమ్మార్వో ఆఫీసులోని ఐటి అధికారికి ఈవివరాలు పంపాలి. ఐటి అధికారి ఆవివరాలను వెబ్‌సైట్‌లో ఎంటర్ చేస్తారు. వెబ్‌సైట్‌లో నమోదైన వివరాలు కొన్నవారికి, అమ్మినవారికి వెంటనే ఎస్ఎంఎస్ పోతుంది (బ్యాంకు లావాదేవీల మాదరిగా). పాస్ పుస్తకాలను ఇప్పటి మాదిరిగా ఆర్డీవోకు పంపాల్సిన అవసరం లేదు. పేరు మార్పిడి (మ్యుటేషన్) బాధ్యత అధికారం పూర్తిగా ఎమ్మార్వోదే. ఈ పేరు మార్పిడి జరిగిన తరా ్వత ఎమ్మార్వో కార్యాలయం ముద్రవేసి, ఎమ్మార్వో సంతకం చేస్తారు. ఆ పాస్ పుస్తకాలను అదేరోజు తిరిగి సబ్ రిజిస్ట్రార్‌కు పంపుతారు. ఎమా ్మర్వో నుంచి తనకు అందిన పాస్ పుస్తకాలను సబ్ రిజిస్ట్రార్ కొరియర్ ద్వారా అమ్మినవారికి, కొన్నవారికి పంపుతారు.

ఎన్ని ఆంక్షలు విధించినా, ఎన్ని కౌన్సెలింగ్‌లు చేసినా

తీరుమార్చుకోని మందు బాబులు

- జంట నగరాల్లో పెరుగుతున్న డ్రంకన్ డ్రైవ్ ప్రమాదాలు
- మొన్న పంజగుట్ట, నిన్న హాయత్‌నగర్, నేడు జూబ్లీహిల్స్
- ఈతరహా కేసుల్లో నిందితులకు హత్యలకు సమానమైన శిక్షలుపడేలా చట్టాలుతేవాలంటున్న నిపుణులు

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు ఎన్నిసార్లు చెబుతున్నా, హెచ్చరిస్తున్నా, పట్టుబడ్డ వారికి కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నా మందుబాబుల ధోరణిలో మార్పు రావడం లేదు. పోలీసులు చెబుతున్న మాటలకు మందు బాబులు ఏమాత్రం విలువ ఇవ్వడం లేదని, తమ దారి తమదేనన్న రీతిలో మందు బాబులు వ్యవహరిస్తుండడంతో కొన్నిసార్లు రోడ్డుపై వెళుతున్న సాటి ప్రయాణీకులు మరణిస్తుండగా ఇంకొన్నిసార్లు మద్యం సేవించి వాహనాలు నడుతున్న వారే మృత్యువాత పడుతున్నారు. గడచిన ఏడాది వ్యవధిలో జంట నగరాలలో మద్యం మత్తులో వున్న డ్రైవర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులవున్న ఘటనలు అనేకం జరిగినా ఇందులో పంజగుట్ట, హాయత్‌నగర్, బంజారా హిల్స్, జూబ్లీహిల్స్‌ల పరిధుల్లో జరిగిన నాలుగు ఘటనలు నాలుగు కుటుంబాలను ఛిద్రం చేశాయి. ఏడాది క్రితం పంజగుట్ట పరిధిలో ఓ మైనర్ బాలుడు చిత్తుగా మద్యం సేవించి కారు నడుపుతూ ఫ్లై ఓవర్ నుంచి కారుతో సహా కింద పడిన ఘటనలో మొదట ఓ చిన్నారి మరణించగా ఆ తరువాత ఇదే ప్రమాదంలో గాయపడ్డ మరో మహిళ, ఇద్దరి మరణాలను తట్టుకోలేక ఓ వృద్ధుడు గుండెపోటుతో చనిపోయాడు. దీని తరువాత హయత్‌నగర్‌లో ఓ వ్యక్తి మద్యం సేవించి కారు నడుపుతూ ఓ బాలికను ఢీకొట్టగా ఆ పాప చనిపోయింది. ఈ ఘటనలకు భిన్నంగా జూబ్లీహిల్స్‌లో గత శనివారం అర్థరాత్రి దాటిన తరువాత మద్యం మత్తులోవున్న ఓ కారు డ్రైవర్ స్కూటీని ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మరణించింది. ఇక తాజాగా శుక్రవారం అర్థరాత్రిదాటిన తరువాత చిత్తుగా మద్యం తాగి కారు నడిపిన ఓ యువకుడు వేగంగా వెళుతూ డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో కారు పల్టీ కొట్టగా డ్రైవింగ్ చేస్తున్న విశ్వజిత్ అనే యువకుడు సంఘటనా స్థలంలోనే మరణించగా కారులోవున్న నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్న వారిని పోలీసులు అరెస్టు చేస్తున్నా.. చట్టాల్లోవున్న లొసుగులద్వారా సులభంగా బెయిలు పొందుతున్నారు. ఇదే సమయంలో వీరికి కఠిన శిక్షలు వేయించంలో పోలీసులు విఫలమవుతున్నారనే విమర్శలు వున్నాయి. ఈ తరహా కేసుల్లో నిందితులకు హత్యకేసుతో సమానంగా విచారణ చేసి కఠిన శిక్షలు వేసేలా చట్టాలను సవరించాలని నిపుణులు కోరుతున్నారు. జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ఏటా లక్షల సంఖ్యలో మందు బాబులు పట్టుబడుతున్నారంటే వీరి అఘాయిత్యాలు ఏ స్థాయిలో వుందో ఊహించుకోవచ్చు. గత ఏడాది హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో 30 వేల డ్రంకన్ డ్రైవింగ్ కేసులు నమోదు కాగా ఇందులో ఒక్క హైదరాబాద్‌లోనే 17, 265 కేసులుండం గమనార్హం. ఇదే సమయంలో మూడు కమిషనరేట్లలో ఐదు వేల మందికి పైగా మందు బాబులకు జైలు శిక్షలు పడగా ఇదే సమయంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 250 మంది లైసెన్స్‌ల సస్పెండ్ చేయడం గమనార్హం.

ఆరు నెలలక్రితం తెలంగాణ రవాణశాఖ అధికారులు బెంగళూరు, విజయవాడ జాతీయ రహదారిపై పలు చోట్ల ఉదయం ఏడు గంటల ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా సుదూర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో ప్రయాణీకులను బస్సులో తరలిస్తున్న కొందరు డ్రైవర్లు మద్యం మత్తులో వున్నట్లు తేలింది. వీరిని వెంటనే అదుపు లోకి తీసుకున్న రవాణా శాఖ అధికారులు వారిపై కేసులు నమోదుచేసి, బస్సుల యజమానులకు తాఖీదులు జారీ చేశారు. అంతకు ముందు రోజు రాత్రే వీరు మద్యం సేవించి వంద నుంచి 200 కిలోమీటర్ల దూరం వరకు బస్సులను నడుపుతున్నట్లు తేలింది. అంతకు ముందు విజయవాడ జాతీయ రహదారిపై పెద్ద అంబర్‌పేటవద్ద ఇలాంటి తనిఖీలు జరగగా విజయవాడ, వైజాగ్ నుంచి వస్తున్న ప్రైవేటు బస్సులకు సంబంధించి మరి కొందరు డ్రైవర్లు మద్యం మత్తులో వుండగా పట్టుబడ్డారు. అంతకు ముందు ఏడాదిన్నర క్రితం విజయవాడ నుంచి హైదరాబాద్ వస్తున్న ప్రైవేటు, ఆర్టీసీ బస్సులు, ఇదే సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడవైపు వెళుతున్న బస్సులను పరిశీలించిన రవాణా శాఖ నిఘా విభాగం అధికారులు అనేక విస్మయకర విషయాలను వెలుగులోకి తెచ్చారు. జాతీయ రహదారిపై వెళుతున్న పలు బస్సులు రాత్రి వేళ అడ్డదిడ్డంగా వెళుతున్న విషయాన్ని గుర్తించారు. ఇలా ఎందుకు వెళుతున్నాయనే దానిపై ఆరా తీసిన రవాణా శాఖ అధికారులు చాలా బస్సుల డ్రైవర్లు నిద్రలేమితో బాధపడుతూ డ్రైవింగ్‌చేస్తున్నారని, ఇంకొందరు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని తేలింది. ఇది అత్యంత ప్రమాదకరమని తేల్చిన అధికారులు దీనిపై సర్కారుకు నివేదిక కూడా ఇచ్చారు. జాతీయ రహదారులపై వేల సంఖ్యలో ప్రయాణీకులను సుదూర ప్రాంతాలకు తరలించే ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల డ్రైవర్లే ఇలా చేస్తుండడం నిఘా విభాగం అధికారులను షాక్‌కు గురిచేసింది. దీని తరువాతే రవాణా శాఖ అధికారులు తరచూ జాతీయ రహదారులపై తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను అదుపులోకి తీసుకుంటున్నారు. అయితే డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకుండా రవాణా శాఖ అధికారులు పూర్తిగా నిలువరించడంలో విఫలమవడం గమనార్హం. ఈ విషయంలో కఠినంగా వుండాలన్నది నిపుణుల సూచన. మద్యం తాగి వాహనాలు నడిపే వ్యక్తిని అరెస్టు చేయడంతోపాటు సదరు వాహనాన్ని ఆరు నెలల నుంచి ఏడాదిపాటు జప్తు చేయడం వల్ల సదరు వాహనాల యజమానులు కూడా దారికి వచ్చి డ్రైవర్ల విషయంలో జాగ్రత్తగా ఉంటారని నిపుణులు అంటున్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు ఉన్నట్లుగా ప్రైవేటు బస్సుల డ్రైవర్లకు స్టార్టింగ్ పాయింట్‌తో పాటు మద్యలో ఒకసారి, ఎండింగ్ పాయింట్ వద్ద డంకన్ డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించాలని నిపుణులు చెబుతున్నారు. ఇది ఆచరణీయమేనని రవాణా శాఖ ఎప్పటి నుంచో చెబుతున్నా అమలు చేయడంలో విఫలమవడం గమనార్హం. జాతీయరహదారులు, రాష్ట్రస్థాయి రహదారులపై వెళుతున్న వాహనాలను నడుపుతున్న డ్రైవర్ల పరిస్థితి ఇది. ఇక జంట నగరాలు, శివారు ప్రాంతాల విషయానికి వస్తే మందు బాబుల హాల్‌చల్ మరింతగా వుందని చెప్పాలి. చిత్తుగా మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న వారు వేల సంఖ్యలో వున్నారంటే అతిశయోక్తి కాదు. పోలీసులు సిబ్బంది లేమి, ఇతరత్రా విధుల నిర్వహణ కారణంగా కేవలం రాత్రి వేళల్లో అది కూడా శుక్ర, శని, ఆది వారాల్లోనే డ్రంకన్ డ్రైవింగ్ నిర్వహిస్తుండడంతో ఇతర రోజుల్లో వీరిని ఎవరూ నిలువరించలేకపోతున్నారు. బంజారాహిల్స్, జూబ్లీ హిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి తదితర ప్రాంతాలలో వివిఐపిలు, విఐపిలు ఎక్కువగా వుండడం, సంపన్నులు కూడా ఇక్కడే ఉండడంతో మందు బాబుల ఆగడాలు సైతం ఇక్కడే ఎక్కువగా జరుగుతోంది. జంట నగరాలలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఈ మూడు ప్రాంతాలలోనే మందు బాబుల హంగామా ఎకు ్కవగా వుంటోంది. ఈ క్రమంలోనే ప్రమాదాలు కూడా ఇ క్కడే ఎక్కువగా జరుగుతుండగా, మద్యం సేవించి పోలీసులకు దొరికిపోతున్న వారుసైతం ఈ ప్రాంతాలకు చెందిన వారే అధికంగా ఉంటున్నారు. ఏడాది క్రితం పంజగుట్ట వద్ద ఓ మైనర్ బాలుడు మద్యం సేవించి కారు నడిపుతూ ప్రమాదానికి గురవడంతో ఓ చిన్నారితో పాటు మరో మహిళ మరణించింది. వారం రోజుల క్రితం మద్యం సేవించి కారు నడిపిన వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ఇంకో మహిళ చనిపోయింది. ఇక తాజాగా శుక్రవారం రాత్రి మద్యం మత్తులో వున్న యువకుడు కారును డివైడర్‌కు ఢీ కొట్టడంతో అతను చనిపోగా కారులోవున్న నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి గురైన కారు ఖరీదైనది కావడం, డివైడర్‌ను ఢీకొన్న సమయంలో కారులోని బెలూన్ తెరుచుకున్నా కారును డ్రైవింగ్ చేస్తున్న యువకుడు మరణించడంటే దాని వేగం ఎక్కువగా ఉందని పోలీసులు చెబుతున్నారు.

జాతీయ రహదారులపై తూతూ మంత్రంగా డ్రంకన్ డ్రైవింగ్‌లు మామూళ్లు ఇస్తే సరి, అన్నింటికీ ఓకే అంటున్న అధికారులు

జంట నగరాలు, శివారు ప్రాంతాలలో మందు బాబుల హాల్‌చల్ ఇలావుండగా జాతీయ రహదారులపై వాహనాలు నడుపుతున్న వారిలో ప్రతి పది మందిలో ఇద్దరి నుంచి ముగ్గురు మద్యం సేవించిన వారు వుండడం షాక్‌కు గురిచేసే అంశంగా చెప్పాలి. జాతీయ రహదారుల్లో జరుగుతున్న ప్రమాదాలకు మద్యం మహమ్మారి కూడా ముఖ్య కారణమని ఓ సర్వేలో తేలింది. జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంకన్ డ్రైవింగ్‌లను పటిష్టంగా అమలు చేయాల్సిన రవాణా, పోలీసు అధికారులు ఈ విషయంలో కాసులకు దాసోహమవుతూ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు బలంగావున్నాయి. జాతీయ రహదారులపై రాత్రి వేళల్లో తప్పనిసరి డ్రంకన్ డ్రైవింగ్ చేయాల్సి వున్నా ఇది ఎక్కడా అమలవడం లేదు. ఆఖరుకు టోల్ గేట్ల వద్ద దీనిని అమలు చేసినా పదుల సంఖ్యలో మందు బాబులు పోలీసులకు దొరికిపోతారనడంలో ఎలాంటి సందేహంలేదు. జాతీయ రహదారులపై ఏదో మొక్కుబడిగా ఆటోడ్రైవర్లు, ట్రక్కులు, కార్లు, చిన్నపాటి వాహనాల డ్రైవర్లకు పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు, బస్సులు, లారీల జోలికి వెళ్లడం లేదు. దీనికిగల కారణాలు తెలియకున్నా ఆయా ప్రాంతాల ట్రాన్స్‌పోర్టు నిర్వాహకుల నుంచి దండిగా మామూళ్లు అందుతున్నాయని ఆరోపణలున్నాయి. ఈ కారణంగానే మద్యం సేవించిన డ్రైవర్లు ఇష్టానుసారం వాహనాలు నడుపుతూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నారు. జాతీయ రహదారులపై వరుసగా జరుగుతున్న ప్రమాదాలవల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాల్లో మృతులు, క్షతగాత్రుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో వీటిని నివారించేందుకు డ్రంకన్ డ్రైవింగ్‌ను మరింత పటిష్టంగా అమలు చేయాల్సి వుందని రవాణా రంగ నిపుణులు అంటున్నారు.

బస్సులతో పాటు లారీలు, భారీ వాహనాలను నడిపే డ్రైవర్లు డ్రైవింగ్‌కు వెళ్లే ముందు కచ్చితంగా ఆరు నుంచి ఎనిమిది గంటల విశ్రాంతి తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోను మద్యం సేవించ కూడదని రవాణరంగ నిపుణులు చెబుతు న్నారు. బస్సు డ్రైవర్లతోపాటు లారీ సహాయ డ్రైవర్లకు విశ్రాంతి లభించేలా రవాణాశాఖ అధికారులు చూడాలని నిపుణులు అంటున్నారు. ఈ విషయంలో నిబంధన లను కచ్చితంగా, కఠినంగా అమలుచేయాలని, వాహ నాల యజమానులనుకూడా ఇందులోచేర్చాలని, అప్పు డే మందుబాబుల హంగామా నిరోధించవచ్చని వారంటున్నారు.

పతంగులు ఎగురవేస్తున్నారా.. పారాహుషార్



హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: సంక్రాంతి సందర్భంగా పతంగులుఎగురవేసే యువతసరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదమని విద్యుత్ అధికారుల పేర్కొంటున్నారు. పతంగులు ఎగురవేసే సమయంలో విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్‌పార్మర్ వంటి ప్రమాదకర వస్తువులతో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ స్తంబాలపై ఉన్నటువంటి మంజాలు, పతంగులు తీయడంకోసం పిల్లలు, యువకులు ఎవరైనా స్థంబాలు ఎక్కడం కానీ, వాటికున్న దారాన్ని లాగడం కానీ చేయరాదన్నారు. విద్యుత్ తీగలపై పడిన దారాలను లాగడం ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతున్న తీగులు రెండు ఒకదానికి ఒకటి తాకి షార్ట్ సర్క్యూట్ జరిగి షాక్‌కు గురికావడంతో పాటు విద్యుత్ లైన్‌కు అనుసంధానం చేసి ఉన్న గృహాలు, వాణిజ్య సముదాయాల్లో టీవీలు, ఫ్రిడ్జ్‌లు, ఎసిలు కాలిపోయే ప్రమాదం ఉంది. అంతేకాదు షార్ట్ సర్క్యూట్‌తో ప్రాణనష్టం ఆస్తినష్టం జరిగేఅవకాశంఉందని అధికారులు పేర్కొంటున్నారు. గాలిపటాలు ఎగురవేయడంలో మెటాలిక్ దారాలు ఎలాంటిపరిస్థితుల్లో ఉపయోగించొద్దని, మెటాలిక్ దారాల వలన పక్షులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు విద్యుత్ తీగలకు తగిలినపుడు షాక్ కొట్టే అవకాశం ఉందని లైన్లు సైతం తెగే ప్రమాదం ఉంది. ప్రధానంగా హైదరాబాద్‌లో ప్రతి ఏటా సంక్రాంతి సమయంలో విద్యుత్ ప్రమాదాలు ఏర్పడుతున్నాయి.

షాద్‌నగర్‌లో మాదకద్రవ్యాల పట్టివేత

- నలుగురు అరెస్టు - 935 గ్రాముల డ్రగ్స్, కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం

షాద్‌నగర్, జనవరి 13, ప్రభాతవార్త: అక్రమంగా మాదక ద్రవ్యాలన సరఫరాచేస్తున్న ముఠా సభ్యులను శనివారం షాద్‌నగర్ పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి ఎస్‌ఐ విజయ్‌కుమార్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రం అనంతపూర్ జిల్లా తాడిపత్రికి చెందిన దాసరి బాబు, కడప జిల్లా సింహాద్రిపూర్‌కు చెందిన పెద్ద ఎల్లప్పగారి శ్రీధర్‌రెడ్డి, మల్లేపల్లి మహేందర్‌రెడ్డి, రాగోని అమర్‌నాథ్ లు సిప్ట్ డిజైర్ కారులో అక్రమంగా మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. షాద్‌నగర్ పరిధిలో ఉన్న 44వ జాతీయ రహదారిపై వాహనాలు తనికీలు చేస్తుండగా నిందితులపై అనుమానం వచ్చి పట్టుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. వారి వాహనం నుండి 935 గ్రాముల నాలుగు డ్రగ్స్ ప్యాకెట్లు సా ్వధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మాధక ద్రవ్యాలను అనంతపూర్ జిల్లా మద్దనూరు గ్రామానికి చెందిన మద్దునూరి రాంచందర్ వద్ద నుండి తీసుకొని వచ్చి హైదరాబాద్‌లో అక్రమంగా విక్రయించేందుకు తీసుకెలుతున్నట్లు తెలిపారు. డ్రగ్స్‌ను తీసుకెలుతున్న దాసరి బాబు, పెద్ద ఎల్లప్పగారి శ్రీధర్‌రెడ్డి, మల్లేపల్లి మహేందర్, రాగోని అమర్‌నాథ్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 935గ్రాముల నాలుగు డ్రగ్స్ ప్యాకెట్లు, స్విఫ్ట డిజైర్ కారు (ఎపి26ఎజె 8698), నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రెండున్నర లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

చుక్కలు చూపిస్తున్న పెట్రో ధరలు

- హైదరాబాద్‌లో లీటరు రూ. 75.10, విజయవాడలో రూ. 76.56
- నియంత్రణకు సర్కార్ చర్యలు శూన్యం



హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు వాహన చోదకులకు చుక్కలు చూయిస్తున్నాయి. ప్రతిరోజు ధరలు పైపైకి ఎగబాకుతూనే ఉన్నాయి. తాజాగా శనివారం హైదరాబాద్‌లో పెట్రోల్ ధర లీటరుకు రూ. 75.10కు చేరుకోగా డీజిల్ లీటరుకు రూ. 66.68కి చేరుకుంది. శుక్రవారం ధరలతో పొల్చుకుంటే పెట్రోల్‌పై ఒక్క రోజే 21 పైసలు, డీజిల్‌పై 21 పైసలు చొప్పున ధరలు పెరిగాయి. జనవరి 4వ తేదీ నుంచి ప్రతి రోజూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరుతూనే వస్తున్నాయి. అంతకు ముందుస్థిరంగా కనిపించినా ధరల తగ్గుదల మాత్రం లేకపోవడం గమనార్హం. విజయవాడలోనూ పెట్రో ధరలు భగ్గుమంటున్నాయి. శనివారం విజయవాడలో పెట్రోల్ లీటరుకు రూ. 76.56 కు చేరుకుంది. అంతకుముందు రోజు అంటే శుక్రవారం లీటరు పెట్రోల్ రూ. 76.36 ఉంది. డీజిల్ లీటరు రూ.68.27కు చేరుకుంది. పెట్రో ధరల పెరుగుదల పై వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పరంగానూ, ఇంధన సంస్థల పరంగానూ ధరల పెరుగుదలకు కళ్లెం వేసే ప్రయత్నాలు జరుగక పోవడం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014లో లీటరు పెట్రోల్ ధర రూ.71.50 ఉంది. అప్పట్లో అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 106 డాలర్లు ఉంది. ఆ తర్వాత గత మూడేళ్ళ కాలంలో ముడి చమురు ధర పతనమవుతూ 40 డాలర్లకు చేరుకుంది. అయినా పెట్రోల్, డీజిల్ ధరలను ఆయిల్ కంపెనీలు ఏమాత్రం తగ్గించలేదు. కాగా ముడి చమురు ధర ఆ తర్వాత పెరుగుతూ వచ్చింది. గత ఏడాది జూన్‌లో 45 డాలర్లు ఉన్న బ్యారెల్ ముడి చమురు ధర నేడు 69.87 డాలర్లకు చేరుకుంది. క్రమంగా ముడి చమురు ధరలు పెరుగుతుండడంతో పెట్రోల్, డీజిల్ ధరలను ఆయిల్ కంపెనీలు పెంచుతూ వచ్చాయి. గత ఐదేళ్ళ క్రితంతో పోల్చితే పెద్ద స్థాయిలో ముడి చమురు ధర తగ్గినా దేశీయ మార్కెట్‌లో ఏనాడు పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గలేదు. ఇప్పటికీ లీటర్ పెట్రోల్ ధర రికార్డు స్థాయిలో 75.10కు చేరుకోగా డీజిల్ ధర అదే స్థాయిలో పెరిగి రూ.66.68కు చేరుకుంది. క్రూడాయిల్ ధరలు తగ్గినప్పుడల్లా ఆదాయం తగ్గుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు పెంచుతూ వచ్చాయి. దీంతో ధరలు ఏ మాత్రం తగ్గలేదు. గతంలో 15రోజులకు ఒక సారి పెట్రో ధరలను సమీక్షించేవారు. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గితే వినియోగదారులకు ఆ మేరకు తగ్గిన ధరలు లభించాలని కేంద్రం రోజు వారి ధరల సవరణ కు అవకాశం కల్పించింది. దీని వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గినా దేశీయ మార్కెట్‌లో ఆయిల్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గ ించడం లేదు. మరోవైపు ప్రభుత్వాల అదనంగా వేసే పన్నులు కలిపి ధరలు పెరుగుతూ వస్తున్నాయి. రోజువారి సవరణల వల్ల లబ్దిపొందుతున్నది ఆయిల్ కంపెనీలు మాత్రమేనని విమర్శలు వస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం ఉండాలని జిఎస్‌టిని తెచ్చిన కేంద్ర ప్రభుత్వం పెట్రో ఉత్పత్తులను జిఎస్టీ పరిధిలోకి తేకపోవడం గమనార్హం. పె ట్రోల్, డీజిల్‌పై కేంద్ర సుంకంతో పాటు ఆయా రాష్ట్రాలు వ్యాట్‌ను వసూలు చేస్తున్నాయి. దీని వల్ల ఒక్కో రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ రేట్లు ఒక్కో విధంగా ఉంటున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే విభిన్నంగా ధరలు ఉన్నాయి. హైదరాబాద్ కంటే విజయవాడలో ధరలు ఎక్కువగా ఉన్నాయి. పెట్రోల్, డీజిల్ పై ఆయా రాష్ట్రాలు విధిస్తున్న వ్యాట్‌ను 5 శాతం మేర తగ్గించుకోవాలని కేంద్రం ఇటీవల రాష్ట్రాలకు సూచించింది. కేంద్రం పెట్రోల్‌పై సుంకాన్ని కేవలం రెండు రూపాయలు తగ్గించుకుంది. రాష్ట్రాలను మాత్రం 5 శాతం మేర తగ్గించుకోవాలని సూచించింది. అయితే కేంద్రం సూచనను రాష్ట్రాలు ఖాతరు చేయలేదు. కొన్ని రాష్ట్రాలు మినహా పన్నులు తగిస్తున్నట్లు ఎవరూ ప్రకటించలేదు. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరఖండ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం వ్యాట్‌ను రెండు మూడు శాతం మేరకు తగ్గించుకున్నాయి. అయినా పెట్రో ధరలు దిగిరాక పోవడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఇప్పట్లో దరలు దిగివచ్చే అవకాశాలు కనబడటం లేదనే భావన ప్రజల్లో ఉంది. కాగా పెట్రోల్, డీజిల్‌ను జిఎస్టి పరిధిలోకి తేవడానికి అభ్యంతరం లేదని ఇటీవల కేంద్రమంత్రి ప్రకటించారు. అయితే ఇందుకు ఏ రాష్ట్రం సుముఖత చూపడం లేదు. కారణం వీటి నుంచే ఆయా రాష్ట్రాలకు భారీ ఆదాయం వస్తుంది. కేంద్రానికి కూడా సుంకం ద్వారా భారీగా ఆదాయం వస్తుంది. వ్యాట్ పరిధిలోకి తెచ్చినట్లైతే దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరలు భారీగా పడిపోతాయి. దీని వల్ల వినియోగదారులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వాలు మాత్రం ఆదాయాన్ని కోల్పోతాయి. అందువల్ల ఇందుకు ఏ రాష్ట్రం ముందుకు రావడం లేదని స్పష్టమౌతోంది. అయితే వినియోగదారులు మాత్రం పె ట్రోధరలు అదుపు చేయాలని, జిఎస్టీ పరిధిలోకి తేవాలని కోరుతున్నారు.

విమాన ధరలకు రెక్కలు

- సంక్రాంతి పండగతో విమానాశ్రయాల్లో జనం రద్దీ
- ప్రయాణికులనుంచి సొమ్ము చేసుకుంటున్న ఎయిర్‌లైన్స్
- విశాఖకు రూ.18 వేలు, విజయవాడకు రూ.12,931
- జనంతో కిక్కిరిసిన బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు
- మూడింతలు పెరిగిన బస్సు ఛార్జీలు



హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: ప్రయాణికులను ఆకట్టుకునేందుకు విమానాయాన సంస్థ ఆఫర్ల బాటపట్టాయి. జనం రద్దీ చూసి గతంలో ఎన్నడూ లేనివిధంగా విమాన టిక్కెట్ల ధరలను పెంచి పండగ సందర్భంగా ప్రయాణికులపై ధర మోత మోగిస్తున్నారు. తప్పనిసరి పరిస్దితుల్లో ప్రజలు ఎకు ్కవ ధరలకు కొనుగోలు చేసి సొంతూరు బాట పడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంతో వైభవంగా జరుపుకునే సంక్రాంతి పండగ బస్సులు, ప్రైవేటు ట్రావెల్స్‌లకు కాసుల పంట కురిపిస్తుంది. దీని గమనించిన విమానాయ సంస్థలు కూడా తామే తక్కువ తిన్నామని ప్రయాణికుల బలహీనతను ఆసరగా తీసుకుని పండగ దోపిడీకి తెగపడుతున్నారు. సాదారణ వేళ్లలో ఉన్న ధరలు పండగ ధరలను చూస్తే దిమ్మతిరిగి పోవాల్సిందే. ఢిల్లీ నుంచి హైదరాబాద్ విమాన ప్రయాణానికి సాదారణంగా టిక్కెటు ధర రూ. 3500 ఉండగా. కానీ ఇదే సమయంలో హైదరాబాద్ నుంచి విశాఖకు నేరుగా విమాన సర్వీసు టిక్కెట్ ధర ఎంతో తెలుసా రూ.18వేలలకు పైమాటే. అలాగే హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం రూ.16,373లు, విజయవాడకు రూ. 12,931 టిక్కెట్ ధర పలికింది. సంక్రాంతి పండగకు వివిధ ప్రాంతాల నుంచి ఆంధ్రప్రాంతానికి జనం బారులు తీరుతున్నారు. బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోవడంతో ధరలు అమాంతం పెరిగిపోయాయి. ధనవంతులైతే డబ్బు లెక్క చేయకుండా విమానాల్లో ఎగిరి వెళ్లిపోతున్నారు. దీంతో విమానసంస్దలకు ముందుగానే సంక్రాంతి పండగ వచ్చేసింది. ప్రయాణికుల రద్దీతో గంటగంటలకు ధరలు పెంచుతున్నాయి. అయినా కూడా సంపన్నులు ధర లెక్కచేయకుండా విమానాల్లో తమసొంత ఊళ్లకు వెళుతునా ్నరు. శుక్రవారం హైదరాబాద్ నుంచి కోస్తాకు వెళ్లే విమానాలన్నీ ఫుల్ అయా ్యయి. తక్కువ ధరకే టిక్కెట్లు అంటూ రాజమహేం ద్రవరానికి ఇటీవల కొత్త సర్వీసులు ప్రారంభించిన ఎయిర్‌లైన్స్ సైతం రద్దీ దృష్టిలో పెట్టుకుని ధరలు పెంచేసింది. విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడకు శనివారం ప్రయాణానికి మూడునాలుగ రేట్ల అధికంగా ధరలు పలుకుతున్నాయి. శనివారం టక్కెట్ ధరలు రూ.20వేలకుపైగానే ఉండే అవకాశం ఉంది. శనివారం ప్రయాణపు టిక్కెట్ ధరలు హైదరాబాద్ నుంచి విశాఖపట్నానికి టిక్కెట్ ధర రూ. 16,386లు, విజయవాడకు రూ.14401లు, రాజమహేంద్రవరంకి రూ.16,773లు ధరలు ఉంది. శుక్రవారం రాత్రి 7గంటలకు ఆన్‌లైన్‌లో ఈధరలు ఉన్నాయి. ఆదివారం మరింత పెరుగుతాయని ట్రావెల్స్ సంస్దలు పేర్కొంటున్నాయి. బెంగుళూరు నుంచి హైదరాబాద్ మార్గంలో ధరలు పెరిగాయి. శుక్రవారం రాత్రి బెంగుళూరు హైదరాబాద్ టిక్కెట్ ధర రూ.15,600వరకు పలికింది. ఇక బెంగుళూరు నుంచి విశాఖపట్టంకు శనివారం టికెట్ ధర రూ.11,582కు అమ్ముడు పోయా ్యయి. ఇందులో భాగంగానే ప్రైవేటు ట్రావెల్స్‌లు టికెట్ ధరల జనం రద్దీబట్టి రెండుమూడింతలు పెంచారు. సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విజయవాడకు రూ.350 ఉంటే ప్రస్తుతం రూ.880 చార్జ్ చేస్తున్నారు. హైదరాబాద్ నుండి విశాఖపట్నంకు జనరల్ డేస్‌లో రూ.790 వసూలు చేస్తే ఇప్పుడు రూ.1890. నగరం నుంచి కరీంనగర్‌కు రూ.150 ఉంటే రూ.420 చార్జ్ చేస్తున్నారు. హైదరాబాద్ నుండి రాజమండ్రి రూ.550 ఉంటే పండగ సీజన్‌లో రూ.1200 చేస్తున్నట్లు సమాచారం. కావలికి రూ.500 ఉంటే పండగకు ఏకంగా రూ.800 దండుకుంటున్నారు. చార్జీల రూపంలో వేలకు వేలు ఖర్చు అవుతుండటంతో కుటుంబ సమేతంగా వెళ్లాలంటే సామాన్య ప్రజలు జంకిపోతున్నారు. పండగ ఖర్చులకంటే రవాణ చార్జీలు భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అయ్యో! జేబులు ఖాళీ ఆయెనే!

- తెలంగాణలో రూ.50 వేల కోట్ల కొరత
- 60 శాతం మూతబడిన ఎటిఎంలు
- నగదుపై అప్రమత్తమైన ప్రభుత్వం
- రూ.5 వేల కోట్లు పంపండి
- క్యాష్‌కోసం ఆర్‌బిఐని కోరిన తెలంగాణ

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ ముంగిట ఒక్కసారిగా నగదు కొరత తలెత్తడంతో అవసరాలు తీరక సామాన్యులు దిక్కుతోచక కొట్టుమిట్టాడుతున్నారు. మూడు రోజులుగా ఏటిఎంలలో క్యాష్‌లేక జనం ఇబ్బందులు పడుతున్నారు. డబ్బుల కోసం ఏటిఎంలకు వెళితే నో క్యాష్, ఔటాఫ్ సర్వీసు బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఏటిఎంలలో క్యాష్ లేకపోవడంతో బ్యాంకులకు వెళితే అక్కడా కూడా ఇబ్బందులు తప్పడం లేదని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. పెద్ద నోట్లను రద్దు చేసిన రోజుల్లో కరెన్సీకి ఎన్ని కష్టాలు వచ్చాయో మళ్లీ అవే కష్టాలు ఇప్పుడు కూడా ఎదురయ్యాయి. బ్యాంకుల్లో కనీస నగదు నిల్వలు లేక, ఏటిఎంలలో డబ్బులు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ చూసినా నగదు లేకపోవడంతో తెలంగణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తక్షణమే 5వేల కోట్ల రూపాయల మేర నగదును పంపాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కోరింది. అందులో తక్కువ విలువ కలిగిన చిన్న నోట్లను ఎక్కువగా పంపాలని సూచించినట్లు హైదరాబాద్‌లోని ఆర్‌బిఐ అధికారులు తెలిపారు. బ్యాంకుల నుండి డబ్బులు తీసుకున్న వారు తిరిగి డిపాజిట్ చేయకుండా దాచుకోవడం, ఫిక్స్‌డ్, రికరింగ్ డిపాజిట్లను వాపసు తీసుకుని వివిధ రంగాల్లో పెట్టుబడులకు మళ్లించడంతో నగదు నిల్వలు తరిగిపోయినట్లు బ్యాంకు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. 2,000 నోట్ల రూపాయలు చాలా వరకూ తిరిగి రావడం లేదు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. పెద్ద నోట్ల రద్దు తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాదాపు 15 లక్షల 90 వేల కోట్ల రూపాయల వరకూ ముద్రించగా అందులో కేవలం ఆరు నుండి ఏడు లక్షల కోట్ల రూపాయల వరకూ మాత్రమే ప్రస్తుతం బ్యాంకుల్లో అందుబాటులో ఉన్నట్లు చెబుతున్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఫైనాన్షియల్ రిసల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్స్యూరెన్స్ (ఎఫ్‌ఆర్డీఐ) బిల్లును తీసుకురావాలని నిర్ణయించడంతో చాలా మంది బ్యాంకుల్లో ఉన్న తమ ఫిక్స్‌డ్ డిజపాజిట్లను ఉప సంహరించుకున్నారు. ఇంతవరకూ డిజపాజిట్ల రూపంలో ఉన్న నగదును బంగారం కొనుగోలు, రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్లకు మళ్లించినట్లు బ్యాంకింగ్ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో నగదు నిల్వలు మరింత తరిగిపోయాయి. తెలంగాణ రాష్ట్రంలో 70 వేల కోట్ల రూపాయలు బ్యాంకుల్లో అందుబాటులో ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 20 వేల కోట్ల రూపాయలు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు అంచనా. ఈనేపథ్యంలో బ్యాంకులు ఏటిఎంలలో నగదును ఉంచడం లేదు. ఫలితంగా గత కొన్ని రోజులుగా ఏటిఎంలలో డబ్బులు ఉండడం లేదు. మూడు రోజులుగా ప్రజలు ఏటిఎంల వద్ద బారులు తీరుతున్నారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత సంబంధిత బ్యాంకులు ఆయా ఏటిఎంలలో నగదు ఉంచకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 వేల ఏటింఎలు అలంకార ప్రాయంగా మారాయి. మిగిలినవి సాధారణంగా పనిచేస్తున్నాయి. బ్యాంకులు ఏటిఎంలల గతంలో కంటే తక్కువ నగదు ఉంచుతున్నా గత నాలుగు రోజుల వరకూ పెద్దగా సమస్య ఉత్పన్నం కాలేదు. అయితే సంక్రాంతి పండుగ తదితర కారణాలతో నగదు వినియోగం పెరిగింది. దీంతో మూడు రోజులుగా అసలు నగదు నిల్వలు లేక అన్ని బ్యాంకుల ఏటిఎంలు దాదాపు 60 శాతంవరకూ తలుపులు మూసుకున్నాయి. మూడు రోజులుగా దీనికి తోడు రైతులకు ఎకరానికి నాలుగు వేల రూపాయల చొప్పున అందించనున్న పెట్టుబడి పథకానికి మరో ఆరు వేల కోట్ల రూపాయల వరకూ అవసరం ఉంది. అయితే పెట్టుబడి సాయాన్ని తమకు చెక్కుల రూపంలో ఇస్తే మంచిదని మెజార్టీ రైతులు కోరుతున్నారు. ఈనేపథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం కూడా చెక్కుల రూపంలో పెట్టుబడి సాయాన్ని అందించేందుకు మొగ్గు చూపుతూ మంత్రివర్గ ఉప సంఘం ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఓవైపు పెట్టుబడి సాయం రూపంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ ్యంలో మళ్లీ నోట్ల సమస్య తెరమీదకు వచ్చింది.

తెలంగాణ క్రికెట్ క్రీడలో ఆధిపత్య పోరు

డి.మురళీధర్ అమర్‌నాథ్

భారత్‌లో క్రికెట్ క్రీడకు వున్న ప్రాధాన్యత, జనాధరణ అందరికి తెలిసిందే. ఇటీవల కాలంలో భారత్ అన్ని ఫార్మాట్లలో సాధిసున్న విజయాలు క్రికెట్‌పట్ల మరింత క్రేజీని పెంచాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ క్రేజీని దేశ వ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్రాలు ఎంతోకొంత సొంతం చేసుకోగా తెలంగాణ మాత్రం ఈ విషయంలో పూర్తిగా వెనకబడి పోయిందని చెప్పాలి. ఉమ్మడి ఎపిలో తెలంగాణ తరపున వున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)లో వర్గ పోరు ముదిరి కుమ్ములాటగా మారడంతో రోజుకో ఎపిసోడ్ వెలుగు చూడసాగింది. హెచ్‌సిఎ తరపున ఒకప్పుడు భారత్‌కు ఆడిన ఘనాపాటి లాంటి క్రీడాకారులు సైతం ఈ వర్గపోరును చూడలేక ముక్కున వేలేసుకుంటున్నారంటే పరిస్థితి ఏస్థాయికి చేరిందో ఊహించుకోవచ్చు. హెచ్‌సిఎపై ఆధిపత్యం కోసం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వివేకానంద వర్గంతో పాటు భారత్ మాజీ సారధి, మ్యాచ్ ఫిక్సింగ్ చేసిన ఆరోపణలపై జీవిత కాలం నిషేధానికి గురైన అజారుద్దీన్ వర్గం హోరాహోరీ పోరాడుతుండడం గమనార్హం. అజారుద్దీన్ వర్గానికి ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు పలువురు మద్దతు తెలుపుతుండగా వివేకానంద వర్గానికి బిసిసిఐ మద్దతు వుండడం కొసమెరుపు. తనపై బిసిసిఐ విధించిన నిషేధం తొలగిపోయిందని అజారుద్దీన్ అంటుండడంతో పాటు ఇందుకు సంబంధించినట్లుగా వున్న కొన్ని పత్రాలను ఆయన చూపుతుండగా ఇదంతా అబద్ధమని హెచ్‌సిఎ అధ్యక్షుడు వివేకానంద ఆయనవర్గం చెబుతోంది. మరోవైపు హెచ్‌సిఎకు పోటీగా క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (క్యాట్) అనే సంఘాన్ని స్థాపించిన కొందరు మాజీక్రికెటర్లు ఈ సంఘానికి అజారుద్దీన్‌నుతమ నాయకుడుగా చెప్పుకుంటున్నారు. తమ సంఘానికి బిసిసిఐ అనుమతి లభిస్తుందని క్యాట్ వర్గం పెద్దలు అంటుండగా అజారుద్దీన్‌పై నిషేధం వున్న సమయంలో బిసిసిఐ నుంచి అనుమతి ఎలా లభిస్తుందని హెచ్‌సిఎ పెద్దలు ప్రశ్నిస్తున్నారు. మరో వైపు ఈ మొత్తం ఎపి సోడ్‌లో బిసిసిఐ ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా గుంబనంగా వుండడం మరో విశేషం.

దేశంలో విదర్బ లాంటి చిన్న ప్రాంతంలో వున్న జట్టు కూడా రంజీ ఛాంపియన్లుగా అవతరించగా ఒకప్పుడు అగ్రశ్రేణి జట్టుగా వెలుగొందిన హైదరాబాద్ జట్టు పాలకుల అవినీతి, వర్గ పోరువల్ల నానాటికి తీసికట్టుగా మారింది. నవాబ్ పటౌడి, అబీద్ అలీ, ఎం.వి నరసింహారావు, ఎం.ఎల్. జయసింహా, అజారుద్దీన్, వి.వి.ఎస్ లక్ష్మణ్, వెంకటపతిరాజు, శివలాల్‌యాదవ్ వంటి క్రీడాకారులు హైదరాబాద్ తరపునఆడుతూ దేశానికి ప్రాతినిథ్యం వహించగా మరెందరో క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో తమ సత్తాచాటారు. ఇందులో ఎవరిశైలి వారిది. అయితే హైదరాబాద్ నుంచి చివరగా టెస్ట్‌క్రికెట్ ఆడింది లక్ష్మణ్ కావడం గమనార్హం. ఇటీవల కాలంలో మహమ్మద్ సిరాజ్ వంటి యువ క్రీడాకారులు పోటీ క్రికెట్‌లో సత్తా చాటుతున్నా వీరు మరింత ఎదగాల్సిన అవసరం వుంది. ఇటీవల కాలంలో హైదరాబాద్ క్రికెట్ జట్టు రంజీ ప్రదర్శనపై బిసిసిఐ మాజీ అధ్యక్షుడు ప్రముఖ స్పిన్నర్ శివలాల్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి యువఆటగాళ్లు వస్తేకానీ హైదరాబాద్ జట్టుకు భవిష్యత్తు వుండదని వెల్లడించారు. హైదరాబాద్ జట్టు ప్రదర్శనపై ఒక్క శివలాల్ యాదవ్ మాత్రమే కాదు అనేక మంది పెదవి విరిచారు. ఇలా ఎందుకయ్యిందనే దానిపై ఒకసారి పరిశీలిస్తే దేశంలోని ఏ క్రికెట్ అసోసియేషన్‌లో లేనంతగా కుమ్ములాటలు, కొట్లాటలు హైదరాబాద్ జట్టులో వుండడం చెప్పుకోదగ్గ అంశం. గడచిన కొన్నేళ్లుగా ఇది ముదిరి పాకాన పడిందని చెప్పాలి. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు ఎప్పుడు ఎన్నికలు జరిగినా అదో పెద్దవింతగా అందరు చెప్పుకుంటారు. ఎన్నికల సమయంలో పోలీసుల భారీ బందోబస్తును పరిశీలిస్తే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలను తలపిస్తాయని చెప్పాలి. ఎన్నికల సమయంలో ఒకరిపై మరొకరు చేసుకునే ఆ రోపణలు,ఎత్తి పొడుపులు రాజకీయ నాయకుల హడావిడిని మించిపోతుంటుంది. గత ఏడాది జరిగిన హెచ్‌సిఎ ఎన్నికలు దాదాపు రణరంగాన్ని తలపించాయి. ఈఎన్నికల్లో పాల్గొని గెలవాలని, గెలిచి తన సత్తాను చాటాలని భావించిన మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను ఎన్నికల అధికారి అడ్డుకున్నారు. మ్యాచ్ ఫిక్సింగ్‌లో దోషిగా వుండడం వల్ల అజారుద్దీన్‌ను పాల్గొనేందుకు అనుమతి లేదని ఎన్నికల అధికారి చెప్పడంతో అజారుద్దీన్ నామినేషన్ చెల్లకుండా పోయింది. ఇదే సమయంలో ఈ ఎన్నికలో బలమైన అభ్యర్థిగా బరిలో దిగిన మాజీ పార్లమెంట్ సభ్యుడు, ప్రభుత్వ సలహాదారు వివేకానంద సునాయాసనంగా గెలుపొందారు. ఆయన ప్యానల్‌లో దాదాపు అంద రు గెలుపొందారు. ఆయనకు పోటీగా దిగిన మాజీ రంజీ క్రికెటర్ ఎం.ఎల్ జయసింహా తనయుడు పెద్దగా పోటీ ఇవ్వలేక పోయాడు. ఈ ఎన్నికల్లో వివేకానంద ప్యా నల్ గెలుపొందిన నాటి నుంచి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌పై అజారుద్దీన్ వర్గం గుర్రుగా వుంది. ఇదే సమయంలో అజ రుద్దీన్ వర్గం క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (క్యాట్) పేరిట ఒక సంఘాన్ని నెలకొల్పింది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువక్రికెటర్లను జాతీయ స్థాయిలో ఆడేలా తీర్చిదిద్దేందుకు క్యాట్ కృషి చేస్తుందని ఈ సంఘం నేత సునీల్ బాబు చెబుతు న్నారు. హెచ్‌సిఎ వల్ల ఒక్క హైదరాబాద్‌లోనే కాదు యావత్ తెలంగాణలోని అన్ని ప్రాంతాలలో క్రికెట్ ఆట అంటే యువతకు ఆసక్తి తగ్గిందని ఆయన అంటున్నారు. ఇదే సమయంలో హెచ్‌సిఎలో పెరిగిన పోరాటం కొద్ది నెలలుగా మరింత ముదిరింది. హెచ్‌సిఎ కార్యదర్శి శేష్ నారాయణపై అవినీతి ఆరోపణలపై వేటు వేయడంతో గొడవలు తారా స్థాయికి చేరాయి. ఇదే క్రమంలో ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన హెచ్‌సిఎ పెద్దల సమావేశం రసాభాసగా మారింది. ఈ సమావేశంలో ఒకవైపు హెచ్‌సిఎలోని పెద్దలు ఒకరిపై మరొకరు తీవ్ర స్థాయిలో ఆరోపణ లు చేసుకోగా ఇదే సమయంలో హెచ్‌సిఎపై అజారుద్దీన్‌వర్గం పెద్ద ఎత్తున ఆరోపణలను చేసింది. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్లిన అజారుద్దీన్‌ను అక్కడి సెక్యూరిటీ అడ్డుకుంది. ఇదే సమయంలో సమావేశానికి మాజీ పార్లమెంట్ సభ్యుడిగా హోదాలో హాజరైన వి.హనుమంతరావు హెచ్‌సిఎ పెద్దలపై విరుచుకు పడడంతో పాటు మైకును నేలకు విసిరికొట్టి నిరసనను వ్యక్తం చేశారు. హైదరాబాద్ కు చెందిన మాజీ క్రికెటర్, భారత్ మాజీ సారధి అజారుద్దీన్ సేవ లను వినియోగించుకోవడంలో హెచ్‌సిఎ ఎందుకు వివక్ష చూపు తుందని హనుమంతరావు మండి పడ్డారు. అజారుద్దీన్ మంచి క్రీడా కారుడని, అతనిపై వచ్చిన ఆరోపణలు కూడా సహేతుకంగా లేవని, పాతాళంలో వున్న హెచ్‌సిఎ ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు అజారుద్దీన్ సేవలను వాడుకోవాలని హనుమంతరావు కోరారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు డి.కె.అరుణ కూడా వివేక్ వర్గంపై మండిపడ్డారు. హెచ్‌సిఎ పాలక వర్గాన్ని రద్దుచేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆమెకోరారు. అయితే హనుమంతరావు వ్యాఖ్యలపై హెచ్‌సిఎ అధ్యక్షుడు వివేకానంద మండిపడ్డారు. హెచ్‌సిఎపై హనుమంతరావు చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమని, ఆయనకు వయస్సు అయిపోయిందని, ఏమి మాట్లాడుతున్నారో..? ఆయనకే అర్థం కావడం లేదని వివేకానంద చెప్పిపొడిచారు. అయితే హనుమంతరావు చెప్పినట్టుగా క్రికెట్ అభివృద్ధిలో అజారుద్దీన్ సేవలను వాడుకునేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ఆయనపై బిసిసిఐ నిషేధం వుండడంవల్ల హెచ్‌సిఎలో అనుమతించడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈ సమావేశం మొత్తం మీద ఒకరిపై మరొకరు ఆరోపణలు, ప్రతి ఆరోపణలు చేసుకోవడంతోనే సరిపోయింది. హెచ్‌సిఎ కార్యదర్శి శేష్ నారాయణ్‌పై చర్యలు తీసుకునే విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.



అజారుద్దీన్‌పై నిషేధం వుందా...? తొలగి పోయిందా...? నిషేధం తొలగిపోయిందంటున్న క్యాట్...దీనిపై తమకు సమాచారం లేదంటున్న వివేకానంద

ఇదంతా ఒక ఎత్తయితే మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలపై భారత్ మాజీ సారధి అజారుద్దీన్‌పై బిసిసిఐ విధించిన జీవిత కాల నిషేధం వుందా...? తొలగి పోయిందా....? అనే అంశం ఇప్పుడు తెలంగాణ క్రికెట్ ప్రేమికులను మరింత సందిగ్ధంలో పడేసింది. అజారుద్దీన్‌పై బిసిసిఐ విధించిన జీవితకాల నిషేధం ఎప్పుడో తొలగిపోయిందని, దీనికి సంబంధించి బిసిసిఐ అధికారికంగా వెల్లడించిందని క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (క్యాట్) ముఖ్య నాయకుడు సునీల్ బాబుతో పాటు అజారుద్దీన్ వర్గం పెద్దలు చెబుతున్నారు. హెచ్‌సిఎ ఎన్నికల్లో అజారుద్దీన్‌పై బిసిసిఐ నిషేధం తొలగించినా, హెచ్‌సిఎ పెద్దలు ఒక పద్ధతి ప్రకారం ఆయనపై కక్షగట్టారని క్యాట్ పెద్దలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే గత ఏడాది జరిగిన హెచ్‌సిఎ ఎన్నికల్లో అజారుద్దీన్‌ను పాల్గొనకుండా చేశారని, ఇందుకు ఎన్నికల అధికారి కూడా సహకరించడం బాధాకరమని వారు వెల్లడించారు. ఇటీవల జరిగిన హెచ్‌సిఎ సమావేశాల్లో కూడా అజారుద్దీన్‌ను పాల్గొనకుండా చేయడం దారుణమని వారు వాపోయారు. అయితే వీరి వాదనలను హెచ్‌సిఎ అధ్యక్షుడు వివేకానంద ఖండించారు. అజారుద్దీన్‌పై బిసిసిఐ విధించిన నిషేధం తొలగించినట్లు క్యాట్ పెద్దలు చెబుతున్న మాటలు అవాస్తవమని ఆయన తెలిపారు. ఇలా వుంటే బిసిసిఐ తమకు సమాచారం ఇవ్వలేదని ఆయన తెలిపారు. హెచ్‌సిఎ, బిసిసిఐకి అనుబంధంగా పనిచేస్తుండడంతో అజారుద్దీన్‌పై నిషేధం రద్దయితే తమకు కచ్చితంగా సమాచారం అందుతుందని వివేకానంద తెలిపారు. అయితే ఈ విషయంలో బిసిసిఐ పెద్దలు మాత్రం నోరుమెదవడం లేదు. అజారుద్దీన్‌పై నిషేధం తొలగిపోయిందంటున్న క్యాట్ పెద్దలు దీనిపై బిసిసిఐ పాలకుల నుంచి తాజాగా ఒక ప్రకటన ఇప్పిస్తే కానీ ఈ వివాదానికి ముగింపు లభించే అవకాశాలు లేవు. హెచ్‌సిఎకు నిధుల కొరత తీవ్రంగా వేధించగా హెచ్‌సిఎకు బిసిసిఐ నుంచి నిధులు రావడం లేదని, ఐపిఎల్‌లో వచ్చిన లాభాలతో మాత్రమే అన్నింటిని నిర్వహిస్తున్నామని తెలిపారు.

క్యాట్‌కు బిసిసిఐ అనుమతి లభించే అంశంలో మీమాంస

ఇక తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ క్యాట్‌కు బిసిసిఐ నుంచి అనుమతి లభించే విషయంలో కూడా మీమాంస నెలకొందని చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడ్డ దంతో ఇక్కడి గ్రామీణ ప్రాంతాలలో క్రికెట్ క్రీడను మరింతగా అభివృద్ధి చేసేందుకు తమ సంఘం కృషి చేస్తుందని క్యాట్ పెద్దలు చెబుతున్నారు. క్యాట్‌కు అనుమతి ఇవ్వాలని బిసిసిఐకి లేఖ రాశామని, త్వరలో అనుమతి లభించే అవకాశాలున్నాయని వారంటున్నారు. దేశంలో చాలా రాష్ట్రాల్లో రెండు అంతకు ఎక్కువగా జట్లు వున్నాయని, ఉమ్మడి ఏపిలో కూడా హైదరాబాద్, ఆంధ్ర జట్లు వుండేవని వారు తెలిపారు. తెలంగాణలో క్యాట్ ఏర్పాటవడంతో గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులతో కొత్తగా మరో జట్టును తయారు చేసి, రంజీ బరిలో దింపడం లక్ష్యంగా పనిచేస్తున్నామని వారు వెల్లడించారు. అజారుద్దీన్ లాంటి పెద్ద సహకారం తీసుకుంటామని వారంటున్నారు. అయితే క్యాట్‌కు అజార్ వర్గం అండదండలు వుండడంతో దీనికి బిసిసిఐ నుంచి అనుమతి లభించడం కష్టమని హెచ్‌సిఎ పెద్దలు చెబుతున్నారు. అజారుద్దీన్‌పై బిసిసిఐ విధించిన నిషేధం ఇంకా తొలగిపోలేదని, ఈ నేపథ్యంలో ఆయన వర్గం ఏర్పాటు చేసిన క్యాట్‌కు ఎలా అనుమతి లభిస్తుందని వారు ప్రశ్నిస్తున్నారు. దీనిపై కూడా బిసిసిఐ నుంచి ఇంత వరకు ఎలాంటి స్పందన రాక పోవడం గమనార్హం. మొత్తం మీద హెచ్‌సిఎలో జరుగుతున్న పరిణామాలపై, అజారుద్దీన్‌పై నిషేధం అంశంపై, క్యాట్‌కు అనుమతి విషయంలో బిసిసిఐ గుంబనంగా వుండడం ఎవరికీ అంతుచిక్కడం లేదు.

వేడెక్కిన కర్ణాటక




మిట్టపల్లి శ్రీనివాస్

అసెంబ్లీ ఎన్నికలు సమీపించేకొద్దీ కర్ణాటక రాజకీయాలు వేడెక్కుతున్నాయి. మరో మూడునెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతుండటంతో ఓటర్లపై కులం పేరిట మతంపేరిట, ప్రాంతం పేరిట, భాష పేరిట ఆధిపత్యం సాధించడానికి అటు కాంగ్రెస్, ఇటు బిజెపి మరోవైపు జెడిఎస్‌లు రాజకీయాలు సాగిస్తున్నాయి. ముక్కోణంగా జరగబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు 2019లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు రిఫరెండమ్‌గా అన్నిపార్టీలు అభివర్ణిస్తున్నాయి. కొత్తసంవత్సరంలో మొదట కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు ఆ తర్వాత మేఘాలయ ఎన్నికలు జరగబోతున్నాయి. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ ల్లో గెలిచిన బిజెపి విజయపరంపరను కొనసాగించడానికి కర్ణాటకపై దృష్టి పెట్టింది. ఆ పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా గడచిన వారం కర్ణాటకలో కొన్ని గంటలు కీలకనేతలతో సమావేశం అయ్యారు. గతంలో ఒకసారి దక్షిణాదిన తొలిసారి గా అధికారం చేజిక్కించుకున్న బిజెపి ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా విజయం సాధించాలని దీనికోసం పార్టీలో గ్రూప్‌లను సహించనని ఆయన హెచ్చరిక జారీచేసారు. అమిత్ షా ముందుగా గ్రూప్ నేతలను పిలిచి పార్టీ ప్రయోజనాలేముఖ్యమని ఎవ్వరైనా పార్టీగీతను దాటితే క్రమశిక్షణారాహిత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. ఐదేళ్ల కాంగ్రెస్ పాలనలోని వైఫల్యాలే ప్రధానంగా ఎన్నికల ప్రచారాన్ని బూత్‌స్థాయి నుంచి ఉధృతంచేయాలని త్వరలో బిజెపి భారీ ఎత్తున జనసమీకరణతో బహిరంగ సభ నిర్వహించాలని ఆయన ఆదేశించి వెళ్లిపోయారు.

.2013లో పార్టీ బహిష్కరించడంతో యెడ్యూరప్ప సొంతపార్టీపెట్టి దెబ్బతిని తిరిగి మాతృసంస్థ లోనికి వచ్చారు. కర్ణాటక బిజెపికి ఆయనే సరైన సమర్ధుడైన నాయకుడని భావించి బిజెపి పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడమే కాకుండా, ముఖ్యమంత్రి అభ్యర్ధిగా కూడా ప్రతిపాదించింది. కానీ కర్ణాటకలో బిజెపి పాలనలోఉన్న సమయంలో యెడ్యూరప్ప తర్వాత అధి కారంలో ఉన్న సదానందగౌడ్, జగదీష్‌షెట్టార్‌లు కూడా ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్నారు. వీరు యెడ్యూరప్ప కు వ్యతిరేకంగా పనిచేయడంతో బిజెపి పలు గ్రూప్‌లుగా చీలిపోయింది. దీనితో ముందుగాపార్టీలో ఐక్యత తేవడం కోసం అమిత్‌షా తన తొలిపర్యటనను ఉపయోగించుకున్నారు. మరోవైపు అధికార కాంగ్రెస్ తన పట్టును మరోసారి నిరూపించుకోడం కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాల జోరును పెంచారు. ఒకవైపు కన్నడ భాషను ప్రోత్సహిస్తూ మరోవైపు స్థానికనినాదానికి మద్దతుపలకడం ద్వారా అన్ని సామాజికవర్గాల మద్దతునుకూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. బలహీనవర్గాల ఓటుబ్యాంకు ఉన్న కుమారస్వామి నేతృత్వంలోని జెడిఎస్ కూడా ఎన్నికల్లో గెలుపుసాధించడం



సిద్ధరామయ్య




యెడ్యూరప్ప

లేదా కింగ్‌మేకర్‌గా నిర్ణయాత్మక పాత్ర వహించాలని ఎన్నికల ప్రచారంలోనికి దిగింది.

అన్ని పార్టీలు ప్రజల నాడిని తెలుసుకోడంకోసం ప్రైవేటు ఏజెన్సీలద్వారా సర్వేలు చేయిస్తున్నాయి. ఈ సర్వేలు ఏపార్టీకి అనుకూలంగా వందమార్కులు వేయడం లేదు. సంకీర్ణ ప్రభుత్వం తప్పదేమో అన్నట్లుగా సర్వేఫలితాలను ఇవ్వడంతో కాంగ్రెస్‌బిజెపి జెడిఎస్‌లు సంపూర్ణమెజార్టీకోసం సామాజికవర్గాల సమీకరణను వేగంచేసింది. ఇందులో భాగంగానే సిద్ధరామయ్య బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లను హిందూత్వ ఉగ్రవాదులుగా అభివర్ణించడంతో ఆపార్టీ కాంగ్రెస్‌పై ప్రత్యారోపణలతో ప్రచారాన్ని ఉధృతం చేసింది. దేశంలో ఉగ్రవాదానికి ఊపిరిపోసిందే కాంగ్రెస్ అని బిజెపి తీవ్ర స్థాయిలోవిమర్శలు చేస్తున్నది. 224 అసెంబ్లీ స్థానాలున్న కర్ణాటకలో సంపూర్ణ మెజార్టీ రావాలంటే ఏపార్టీ కైనా కనీసం 113 సీట్లు రావాలి. 2013అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి వ్యతిరేకతతో కాంగ్రెస్ 123 సీట్లు గెలుపు సాధించగా బిజెపి44సీట్లు సాధిం చింది. ఈ ఎన్నికల్లో బిసిల ఓట్లను బిజెపి యెడ్యూరప్ప చీల్చడంతో తన సామాజిక వర్గం మద్దతు దళితులు, మైనార్టీలఓట్లతో సిద్ధరామయ్య గెలుపు సాధించారు. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కర్ణాటకలో 70మాత్రమే అర్బన్ నియోజక వర్గాలుండగా 154దాకా గ్రామీణ నియోజకవర్గాలున్నాయి. గ్రామీణ నియోజకవర్గాలపై పట్టుసాధించడానికి సిద్దరామయ్య ఇందిరాకాంటీన్‌లు అందరికీ ఇళ్లు, ఆరోగ్యాన్ని సబ్సిడీతో ఇచ్చే సంక్షేమపథకాలను విస్తృతం చేసారు. మరోవైపు నవకర్ణాటక నిర్మాణ్‌పేరిట లోగోను ఆవిష్కరించి బెంగళూరును ప్రపంచంలోనే అన్ని రకాలుగా మేలైన మెట్రో నగరంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. అయినా బెంగళూరులో ట్రాఫిక్, వాతావరణం, సరస్సుల విధ్వంసం పై ప్రజలు అసంతృప్తిగా ఉన్న నేపథ్యంలో సిద్ధరామయ్య బెంగళూరు రూపురేఖలుమార్చే ప్రణాళికను ఎన్ని కలముందు తెరపైకి తెచ్చారు. 2018లో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు జరగబోతుండగా మొదటగా జరిగే ఎన్నిక కర్ణాటక కావడంతో బిజెపి కాంగ్రెస్‌లు ఇక్కడ గెలుపు సాధించడానికి అన్ని ప్రయత్నాలు ముమ్మరంచేస్తున్నాయి. సిద్ధరామయ్య బిసి కావడమే కాకుండా పెద్దగా అవి నీతి ఆరోపణలు లేకపోవడం కొంతప్లస్ పాయింట్‌గా ఉన్నా బిజెపి దేశవ్యాప్త ప్రభంజనాన్ని ఇక్కడ కూడా పునరావృతం చేయాలని తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నది. ముక్కోణపు పోటీలో ప్రజలు ఏపార్టీకి పూర్తిస్థాయిలో ఓటేస్తారన్నది పరిశీలకుల అంచనాలకు అందడం లేదు. ఒకవేళ సంపూర్ణ మెజార్టీ రాకపోతే హంగ్ అసెంబ్లీ ఏర్పడితే కింగ్‌మేకర్ పాత్రను పోషించాలనే జెడిఎస్ అభిలషిస్తున్నది. గతంలో జెడిఎస్‌తో బిజెపికి కాంగ్రెస్‌కు చేదు అను భవాలు ఉన్నా ఇపుడున్న పరిస్థితుల దృష్ట్యా రెండు పార్టీలు ఆపార్టీతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నాయి.

కర్ణాటక

స్నేహ గీతం



ఎ.వి.వి. ప్రసాద్

పోరంనష్టం.. పొందులాభం అనే సిద్ధాంతమే శ్రేయస్కరమని భావిస్తూ ఎట్టకేలకు స్నేహగీతం ఆలపించాలను కొంటున్నాయి ఉత్తరకొరియా, దక్షిణ కొరియాలు. ఈ రెండు కొరియాల మధ్య ఇటీవల ఉద్రిక్తతలు గరిష్టస్థాయికి చేరడంతో ఇక శాంతి మంత్రం జపిస్తేనే ఉభయ దేశాల ప్రజలు నిశ్చితంగా బతకగలుగుతారని అనుకొంటున్నాయి. అనుకొనడమే కాదు ఆ దిశగా కొన్ని చర్యలు కూడా ప్రారంభించాయి. వాటిని దృష్టిలో ఉంచుకొని చూస్తే కొత్త సంవత్సర ఆరంభం ఉభయ కొరియాలకు శుభసూచకంగా ఉన్నదనే అనిపిస్తుంది.

కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న వైరాన్ని పక్కన పెట్టి ఉభయ కొరియాల అధినేతల ప్రతినిధులు గత మంగళవారం (9,జనవరి) మనసు విప్పిమాట్లాడు కొనడమేగాక సంవత్సరం పొడవునా శాంతిబాటలో ఎలా నడవాలనే విషయంపై ఒక రూట్‌మ్యాప్‌ను కూడా తయారు చేసుకొన్నారు. ఈ పరిణామంతో ఉభయ దేశాల మధ్య ఒక సుహృద్భావ వాతావరణం ఏర్పడినట్లే కనిపిస్తోంది. వైరంకొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్నా, గతంలో కూడా ఇదే మాదిరి శాంతి చర్చలు జరిగాయి గాని అవి కేవలం మాటలకే పరిమితమయ్యాయి. ముఖ్యంగా ఉ.కొరియా అధినేత కిమ్ గత సంవత్సరమంతా అణుక్షిపణులను ప్రయోగిస్తూనే ఉన్నారు. అమెరికా టార్గెట్‌గా తాము ఆ పరీక్షలు జరుపుతున్నామని ఆయన బాహాటంగానే ప్రకటిస్తున్నారు. ద.కొరియా అమెరికాకు మిత్ర దేశం గనుక కిమ్ దృష్టి ఎక్కువగా దాయాది దేశంపైనే పడుతోంది. ఉ.కొరియా సరిహద్దులలో అమెరికా తన సైనికస్థావరాలను ఏర్పాటుచేయడంతో ద.కొరియాపై కిమ్‌కు ఆగ్రహం మరింతగా పెరిగిపోయింది. అందుకే ద.కొరియా అధ్యక్షుడు మూన్-ఔ-ఇన్ ఇటీవల పలుమార్లుఅధ్యక్షుడు ట్రంప్‌తోచర్చలు జరిపి అమెరికా దళాల సాయంకోరారు. ఆయుధాల సరఫరా, సైనిక బలగాల మోహరింపు ఉభయ కొరియాల సరిహద్దుల్లో ఇటీవలబాగా పెరిగిపోయాయి కూడా. ఈ నేపథ్యంలో అనుకోని విధంగా శాంతి చర్చలు జరగడంతో ప్రపంచ దేశాలు హాయిగా ఊపిరి పీల్చుకున్నాయి.

సియోల్, ప్యాంగ్‌యాంగ్ మధ్య అధికార స్థాయిలో రెండేళ్ల తర్వాత జరిగిన చర్చలు కావడంతో గత మంగళవారం జరిగిన సమావేశానికి రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది. ఫిబ్రవరిలో ద.కొరియాలో జరిగే వింటర్ ఒలింపిక్స్‌కు తమ క్రీడా బృందాలను పంపించడానికి ఈ సమావేశంలో ఉ.కొరియా అంగీకరించింది. క్షిపణులతో మాత్రమే మాట్లాడే ఉత్తరకొరియా ఆటల మాటలకు ముందుకు రావడంతో ద.కొరియా కూడా ఎంతో సంతోషించింది. ఇటీవల నూతన సంవత్సరం సందేశంలో దక్షిణ కొరియాతో సత్సంబంధాలను నెలకొ



కిమ్ జోంగ్ ఉన్



మూన్-ఔ-ఇన్

ల్పడానికి తాము సిద్ధగా ఉన్నామని కిమ్‌జోంగ్ ఉన్ ప్రకటించడంతో తాజాచర్చలు కార్యరూపం దాల్చాయి. ఉభయదేశాల సరిహద్దులలోగల పాన్‌మున్‌జోమ్ ప్రాంతంలో ఈ శాంతి చర్చలు జరగడంతో ఆ గ్రామానికి 'శాంతి గ్రామం' అని పేరుపెట్టడం కూడా ఎంతో సముచితంగా కనిపించింది. ఈగ్రామం నిస్సైనికీకరణ ప్రాంత పరిధిలో ఉండడంతో ఎలాంటిప్రమాదం ఎవరికీ రాకుండా అక్కడ శాంతిచర్చలు నిర్వహించారు. ఉత్తరకొరియా అధికారిక బృందానికి నాయకత్వం వహించిన రిసన్ గ్వాన్, దక్షిణకొరియా తరపున మంత్రి చౌమ్యాంగ్ గ్యాన్ ఈ సమావేశంలో విస్తృతంగా చర్చలు జరపడమేగాక ఒలింపిక్స్ తర్వాత కూడా ఈ శాంతియాత్ర కొనసాగాలంటూ ఉమ్మడి ప్రకటన చేశారు. ఈ సమావేశంలో ఒలింపిక్స్‌తోపాటు అణుకార్యక్రమాలపై కూడా కొద్దిసేపు ఉభయదేశాల ప్రతినిధులు చర్చలు జరిపినా, ఆటలపోటీల తర్వాత మరోసారి భేటీఅయి చర్చల ప్రక్రియ కొనసాగించాలని నిర్ణయించారు. ఈ సమావేశం తర్వాత దక్షిణ కొరియాతో మిలటరీ హాట్‌లైన్ సర్వీసులను పునరుద్ధరించినట్లు కూడా ఉ. కొరియా ప్రకటించింది. ద.కొరియా ఒలింపిక్స్‌లో పాల్గొనే అధికారిక బృందంలో అథ్లెట్లతోపాటు అధికారులు, పాత్రి కేయులు, చీర్ లీడర్లు కూడా ఉండొచ్చని భోగట్టా. అలాగే సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు తగ్గించడానికి ఇరుదేశాలు సైనికచర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించాయి. కొరియా ద్వీపకల్పంలో అణునిరాయుధీకరణ అవసరాన్ని దక్షిణకొరియా సమావేశంలో ప్రత్యేకంగా ప్రస్తావించింది. అయితే దానిపై మరో పర్యాయం చర్చిద్దామంటూ ఉ.కొరియా దాట వేసింది. ఏదిఏమైనా అన్నివిషయాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలనే ఒక సాధారణ ఒప్పందానికి ఈ సమావేశంలో ఇరుపక్షాలురావడం ముదావహం. మిలటరీ చర్చలు, కుటుంబాల కలయికకు సంబంధించిన ద.కొరియా చేసిన ప్రతిపాదనలను మానవతా దృక్పథంతో పరిశీలిస్తామంటూ ఉ.కొరియా సమాధానమివ్వడం కూడా సంతోషకరమే. మార్చిలో మరో దఫాజరిగే చర్చల్లోఇతర అన్ని సమస్యలకు కూడా పరిష్కారాలు లభించవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికాతో కలిసి ద.కొరియా ఉమ్మడిగా జరుపుతున్న సైనికవిన్యాసాలను నిలిపివేయాలనిఉ.కొరియా కోరింది. దీనిపై వెంటనే ఎలాంటి ప్రకటన చేయకపోయినా, తదుపరి చర్చలలోగా ఒక నిర్ణయం తీసుకొంటామని ద.కొరియా తెలిపింది. అలాగేమరికొన్ని ద్వైపాక్షిక అంశాలపై కూడా ఉభయ దేశాల మధ్య విస్తృతంగానే చర్చలు జరిగాయి. ముఖ్యంగా స్తంభించిన రవాణా సౌకర్యాలను పునరుద్ధరించడానికి తీసుకొన్న నిర్ణయం ఉభయ దేశాల ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఉభయ కొరియాలు భవిష్యత్తులో ఈ స్నేహగీతాన్ని ఇలాగే ఆలపిస్తే ఎన్నో ప్రాపంచిక సమస్యలు తేలికగా పరిష్కారమవుతాయి.

కొరియాలు

తెలుగు సంబరాల కాంతి-సంక్రాంతి



తాతపూడి రవీంద్రనాథ్‌టాగోర్

ఒళ్లంతా గజగజావణికించే చలి. దట్టంగా మంచు. కాలుష్యంలేని పల్లె. విరబూసిన బంతి, చామంతి, సంపెంగల సువాసనల గుభాళింపులతో ప్రశాంతమైన వాతావరణం. చలి గిలిగింతలు పెడుతున్నా కొక్కొరోకోయనే కర్తవ్యం మరిచిపోని కోడికూతతో, కొమ్మలపై కీచులాడే పక్షుల కిలకిలారావాలతో అంబాయను లేగదూడల పిలుపులతో పల్లె నిద్రలేచింది. పిల్లలైతే దుప్పట్ల నుంచి బయటకురాలేక దోబూచు లాడుతున్నారు. చలికోటులేసుకొని మఫ్లర్లుచుట్టుకొని లేకపోతే దుప్పట్లు కప్పుకొన్న పెద్దలు, వాకిట్లో కళ్ళాపిచల్లుతున్న ఆడపడుచులు, గొబ్బిళ్లకోసం ఆవుపేడతెచ్చేఅమ్మాయిలు. సంక్రాంతి నెలపట్టారేమో దూరంగా లీలగావినిపించే హరిదాసు తంబుర నాదం, చిడతల చప్పుడు. ఇది సంక్రాంతి నెలలో పల్లెలతీరు. పొలం పనుల ఒత్తిడితగ్గి పండిన పంటలు ఇంటికి చేరి అందరూ సంతోషించే కాలంలో వచ్చే పండుగ సంక్రాంతి. పండుగలన్నింటిలోను సంక్రాంతి కున్న ప్రత్యేకత ఏమిటంటే ఇది రైతుల పండగ అంటే ఉత్పత్తిదారు పండగ అంటే శ్రామికుల పండగ. మరోప్రత్యేకత కూడా సంక్రాంతికి ఉంది. అదేమిటంటే భారతీయ సాంప్రదాయ పండుగలలో సంక్రాంతి మాత్రమే సూర్యగమనాన్ని అనుసరించి వస్తుంది. కాలెండరు కూడా సౌరమానాన్ని అనుసరిస్తుంది కనుక సంక్రాంతి ప్రతి సంవత్సరం ఒకే తేదీన వస్తుంది. మిగిలిన పండుగలన్నీ చాంద్రమానాన్ని అనుసరించి వస్తాయి. కాబట్టి కాలెండరు ప్రకారం ప్రతియేటా వేర్వేరు తేదీల్లో వస్తాయి.

నగరవాసులు పల్లెబాట పట్టేపండుగ సంక్రాంతి. సెలవులకు హైదరాబాద్‌నగరం సగం ఖాళీ అవుతుందంటే అతిశయోక్తికాదు. ప్రత్యేకించి తెలుగువాళ్లు జరుపుకొనే ఈ సంక్రాంతి పూర్వాపరాలు తెలుసుకోవడం ఎంతో ఆసక్తికరం. అన్ని వర్గాల వాళ్లు ఆనందంగా జరుపుకొనే సంక్రాంతి వివరాలు ఈ కంప్యూటరు యుగంలోని యువతకు తెలియచేయడం చాలా అవసరం. ఎందుకంటే ఇది తెలుగువారి ఇంటింటి పండుగేకాక తెలుగు సంస్కృతి కూడా. కనుమరుగైపోతున్న అనేకానేక తెలుగు జానపద కళారూపాలు సంక్రాంతిలో కనువిందు చేస్తాయి. పూర్వరాశి నుంచి ఉత్తర రాశిలోనికి సూర్యుని సంక్రమణమే సంక్రాంతియని, పుష్యమాసంలో హేమంత రుతువులో శీతగాలులు వీస్తూ మంచు కురిసే కాలంలో సూర్యుడు మకరరాశిలోకి మారేదే మకర సంక్రాంతియని, మకర సంక్రాంతి రోజున సూర్యుడు ఉత్తరాయణపథంలో అడుగుపెడతాడని ఈ రోజు నుంచి స్వర్గద్వారాలు తెరచి ఉంటాయని శాస్త్రకారులు చెబుతారు. శాస్త్రం ఎలాఉన్నా తెలుగు ప్రజలంతా సంబరంగా జరుపుకొనే సంకురాతిరి పండగ విశేషాలు తెలుసుకుందాం. చలికాలంలో వచ్చే ధనుర్మాస ప్రారంభంతో సంక్రాంతి నెల మొదలవుతుంది. నెలవంకను చూసిన రోజునుంచీ సంక్రాంతి నెలపడతారు. ఈ నెల రోజులు అనేకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు విధిగా జరుగుతాయి. ఆడపడుచులు తమ ఇళ్ల ముందు కళ్ళాపిజల్లి రంగురంగుల ముగ్గులు వేస్తారు. అమ్మాయిలు ఆవుపేడతో గొబ్బెమ్మలు చేసి పూలతో అలంకరించి పాటలు పాడుతూ గొబ్బెమ్మలను పూజిస్తారు. ఆ గొబ్బెమ్మలు గోపికలనీ, కృష్ణభగవానునికి ప్రియమైన నేస్తాలనీ, వాటిని పూజిస్తే శ్రీకృష్ణుని అనుగ్రహం ప్రాప్తిస్తుందని నమ్మకం. కొత్త పంటలు ఇంటికి చేరుతాయి కనుక కొత్త ధాన్యంతో అటుకులు చేసుకుంటారు. కొత్త బియ్యంతో అనేక రకాల పిండివంటలు ప్రతి ఇంటా తయారు చేస్తారు. సాంప్రదాయ పిండి వంటల్లో సలిమిడి, అరిసెలు పొంగడాలు పాకుండలు కజ్జికాయలు పాలతాలికలు జంతికలు గులాబిపువ్వులు చక్కిడాలు పూతరేకులు పంచదార చిలకలు వగైరాలు తయారు చేసుకుంటారు. తమ ఇంట్లో చేసుకున్న పిండి వంటలు ఇరుగుపొరుగు వారితో పంచుకోవడం ఆనవాయితీ. ఆ కారణంగా ఇంట చేసినవి కొన్ని రకాలే అయినా అందరి ఇళ్లలో అన్నిరకాలు ఉంటాయి. ప్రతి ఇంటా పిండి వంటల ఘుమఘుమలు ఆస్వాదించాలనే గాని చెప్పనలవి కాదు. ప్రత్యేకంగా పులగం వండుకోవడం రివాజు. బియ్యంతో పాటు బొబ్బర్లు కలిపి వండే అన్నమే పులగం. కొంత మంది పొంగలి/ పొంగల్ అనికూడా అంటారు. పిల్లాపెద్దలంతా పులగంలో బెల్లం కోరువేసి నెయ్యిపోసుకొని వేడివేడిగా తింటారు. ఈ వంటలు కూడా జిల్లాలను బట్టి కొంత తేడా వుంటుంది. గోదావరి జిల్లాల్లో అరిసెలు పల్చగా పెద్దవిగాగట్టిగా ఉంటాయి. అవే గుంటూ రుజిల్లాల్లో చిన్నగా బొద్దుగా మెత్తగా ఉంటాయి. పులిహోర, పరమాణ్ణం బూరెలు, గారెలు అల్పాహారాలుగా వుంటాయి.



సంక్రాంతి మాసమంతా వీధికళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తారు. వీరిలో మొదటిగా చెప్పుకోవలసింది హరిదాసులు. 'హరిలో రంగ హరి'-హరిలో రంగ హరి' హరినామ సంకీర్తనలు చేస్తూ ఊరంతా తిరిగి అందర్నీ ఆశీర్వదిస్తారు. ఇచ్చిన దక్షిణ తీసుకొని సంతృప్తి చెందుతారు. హరిదాసు అలంకరణ కూడా ఉంతో ఆక ర్షణీయంగా ఉంటుంది. ఎర్రని పట్టుపంచె కట్టుకుని నడుం చుట్టూ పసుపురంగు కండువా చుట్టుకుంటాడు. కాళ్లకు గజ్జెలు, మెడలో పూలదండ వేసుకొని, నుదిటిపైన భుజాలపైన చాతిపైన తిరునా మాలు చిత్రించుకుంటాడు. ఎడమ భుజాన తంబురను పెట్టుకొని వేళ్లతో మీటుతూ స్వరాలు పలికిస్తాడు. కుడిచేతితో లయబద్ధంగా చిడతలువాయిస్తూ కీర్తనలు పాడుతూ రంగవల్లుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తాడు. కాషాయరంగు తలపాగ చుట్టుకొని తలపై, పసుపు కుంకుమలతోను, తిరునామంతోనూ, పూలతోనూ మామిడి ఆకులతోనూ అలంకరించబడిన రాగిపాత్ర పెట్టుకుంటాడు. భూమిని పోలిన ఆ పాత్రే అతనికి భిక్షాపాత్ర. ఇంటిఇల్లాలు ఇచ్చే భిక్షను మోకాలిపై ఒంగి ఆ పాత్రతోనే స్వీకరిస్తాడు. పొద్దు పొడవకముందే గ్రామాలకు చేరుకొని ఇంటి ముందుశంఖం ఊదుతూ హరహరమహాదేవ శంభోశంకర యంటూ గంటలు ధమరుకాన్ని మ్రోగిస్తూ ఊరిని నిద్రలేపుతాడు.

అందమైన మరో సంప్రదాయం గంగిరెద్దులాట. అయ్యగారికి దండంబెట్టు- అమ్మగారికి దండంబెట్టు'అంటూ కోడెదూడలను ఆడిస్తారు గంగిరెద్దులవాళ్లు. మచ్చిక చేసుకొన్న గిత్తను అలంకరించి తమ మాటలకు తలాడించే విధంగా తర్ఫీదు ఇస్తారు. ఈ బృందంలో గంగిరెద్దుతోపాటు ఇద్దరు వాద్యకళాకారులుంటారు. వారిలో ఒకరు సన్నాయివాయిస్తే మరొకరు డోలుమ్రోగిస్తూ గుడ్డిబూర ఊదుతారు. ఎద్దుకాళ్లకు గజ్జెలుకట్టి లయబద్ధంగా ఆడిస్తారు. ఎద్దును అలంకరించేందుకు పాతకోకలు, ఆడించేవారికి బట్టలు బియ్యం ధాన్యం దానం చేస్తారు గృహస్థులు. బహుమతులందు కొన్ని సన్నాయిఅప్పన్న పొగడ్తల వర్షం కురిపిస్తుంటే గంగిరెద్దు తలాడిస్తుంటే రెండవకళాకారుడు వంతపాటపాడుతాడు. వీరేకాక కొమ్మదాసరి పిట్టల దొరలాంటి కళాకారులెందరో సంక్రాంతి నెలలో పల్లెల్లో దర్శనమిస్తారు. పిల్లలు యువకులు రంగురంగుల గాలిపటాలెగరేస్తూ ఆడుకుంటారు. ఎడ్లపందేలు కోడి పందేలు సరేసరి. ఇప్పుడైతే టీవీలొచ్చి ఇంటినుంచి ఎవరూ బయటకు రావడం లేదు

ఇక అసలు పండగ విషయానికొస్తే తెలుగింట సంక్రాంతిని పెద్ద పండగ అంటారు. ఎందుకంటే ఈ పండుగను మూడు నాలుగు రోజులు చేస్తారు గనుక. పండుగ మొదటిరోజు భోగి. భోగినాడు ముందుగా సర్దిపెట్టుకున్న ఎండుకట్టెలు, ఇంటిలో ఉన్న కర్రలు, చెక్కలు విరిగిపోయిన కుర్చీలు బల్లలువంటి పాతసామాన్లు ఉదయాన్నే నాలుగు వీధుల కూడలికితెచ్చి భోగిమంటవేస్తారు. పాతవి వదిలేసి కొత్త వస్తువులతో సరికొత్త జీవితారంభానికి సూచనగా భోగిమంటలు వేస్తారు. ఈ భోగిమంటలతో పండుగ మొదలవుతుంది. ఇంట్లో స్త్రీలుపిల్లలు బొమ్మల కొలువులు పెడతారు. పిల్లలకు భోగిపళ్లపోస్తారు. పేరంటాళ్లకు వాయినాలిస్తారు. రెండవరోజు అసలైన సంక్రాంతి పండుగ ఆరోజు ఇంటి పెద్దలు పూర్వీకులకు తర్పణాలు పెడతారు. అలా చేస్తే పెద్దలఆత్మలకు శాంతికలుగుతుందని పెద్దలు దీవిస్తారని నమ్మకం. బియ్యంరాశిగాపోసి దానిపై నీళ్లబిందెను పెట్టి పక్కన కొత్త బట్టలు పెట్టి గృహయజమాని, ఒకరి తరువాత ఒకరిగా పిల్లలు రెండు చేతులతో బిందెను పట్టుకొని పెద్దవాళ్లను పిలుస్తారు. పెద్దలకిష్టమైనవారు పిలిచినప్పుడు వారి ఆత్మలు వచ్చి బిందెను అటూ ఇటూ కదిలిస్తారని బలంగా నమ్ముతారు. మూడవ రోజు కనుమ. కనుమ రోజున పాడి పంటలు వృద్ధికావాలని వ్యవసాయంలో తమకు సాయంగా నిలిచిన పశువులకు వ్యవసాయ పరికరాలకు కృతజ్ఞతలు తెలియచేస్తూ ఈ పండుగ జరుపుకుంటారు. దీనినే ముక్కనుమ అనికూడా అంటారు. కనుమరోజు మాంసాహారం తెలుగింటి ఆనవాయితీ. కోడి పందాలు తప్పనిసరి. గోదావరి జిల్లాల్లో కోడి పందాలు భారీ ఎత్తున జరుగుతాయి. పెద్ద పెద్ద నాయకులు కూడా పందెం కోళ్లతో ఫొటోలు తీయించుకొని పేపర్లలో వేయించుకోవడం మనం చూస్తూనే ఉన్నాం. లక్షల్లో పందాలు కాస్తారని లోపటి పందాలు బయటి పందాలు పైపందాలు ఉంటాయని వినికిడి. (ఈ మధ్య కోడి పందాలకు ప్రభుత్వం/కోర్టులు అనుమతి ఇవ్వడం లేదు) ఈ రోజు మాత్రమే ముక్కలు తింటారు. మిగిలిన రెండు రోజులు శాకాహారమే తింటారు. ముక్కలు తిననివారు మాంసకృతులు మెండుగా ఉన్న గారెలు సున్నుండలు లాంటి మినప వంటకాలు తింటారు. అందుకే కనుమనాడు మినుము తినాలనే సామెత వచ్చింది. ఒకవేల కనుమ మాంసాహారం తినని రోజులలో వస్తే మరుసటి రోజు ముక్కనుమ జరుపుకొని మాంసాహార విందుభోజనాలు ఆరగిస్తారు. చివరిగా పక్కింటి ముగ్గులు ఒకదానితో ఒకటి కలిపి ఊరి చివరి వరకు రథం ముగ్గువేసి సంకురుణ్ణి సాగనంపడంతో సంక్రాంతి ముగుస్తుంది.

ప్రజాస్వామ్యానికి అవినీతి పెద్ద శత్రువు

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి: ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

నెల్లూరు (వెంకటాచలం), జనవరి 13 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు ఆరోగ్యకర జీవనానికి మంచి వాతావరణం అవసరమని పర్యావరణ పరిరక్షణకు అందరు భాగస్వాములు కావాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో శనివారం స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చెన్నై గ్లోబల్ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గ్లోబల్ అనుపత్రి చైర్మన్ రవీంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యంతో అనవసరమైన మేర చెట్లు లేకపోవడంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని, తద్వారా సకాలంలో వర్షాలు పడక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లను ప్రతి ఒక్కరు భాధ్యతగా తీసుకొని చెట్లు నాటి వాతావరణాన్ని పరిరక్షించాలన్నారు. ఆధ్యాత్మిక భావనకు ప్రతి రూపం సేవ అని, ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. సేవా కార్యక్రమాలతోనే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. పది మందికి సహాయంచేసి



శనివారం నెల్లూరులో ఉచితవైద్యశిబిరాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య

ఆదలలో ఉన్నవారిని ఆదుకోవాలన్నారు. కులం, మతం, ధనంకన్నా గుణము గొప్పదన్నారు. అందరిని ప్రేమించే తత్వం అలవరచుకోవా లన్నారు. ప్రతి మనిషిలో శక్తి సామర్థ్యాలు ఉంటాయని, వాటిని ఉపయోగించుకుంటే జీవితంలో ఎంతటి స్థానానైన్నా చేరుకోవచ్చున్నారు. ఇందుకు అబ్దుల్‌కలాం, నరేంద్ర మోడీలు ఉదాహరణ మన్నారు. తాను కూడా చిన్నప్పటి నుంచి కష్టపడి నేడు ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగానని అన్నారు. దేశభక్తిని ఎవరూ మరువవద్దని, ప్రతి ఒక్కరు జాతీయ భావం పెంపొందించుకొని కొంత సమయం దేశం కోసం, రాష్ట్రం కోసం పనిచేయాలన్నారు. సేవ చేయలన్న తపన ఉండాలన్నారు. సమాజం కోసం కులమతాలకతీతంగా కష్టపడి పనిచేస్తే నిజమైన దేశభక్తి వస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల వారికి స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం వృత్తి నైపుణ్యం కోర్సుల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమంలో అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమానికి ముందుగా జ్యోతిప్రజ్వలన చేశారు. ఈకార్యక్రమంలో గ్లోబల్ హాస్పిటల్ ఛైర్మన్ రవీంద్రనాధ్, జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు, మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, వైద్యులు తదితరులున్నారు.

వెంకయ్యకు పలువురు సన్మానం: ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో పలువురు నాయకులు, స్థానిక చవటపాళెం గ్రామస్థులు సన్మానించారు. నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోట్టంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, గొలగమూడిఆశ్రమం ఇవో బాలు సుబ్రహ్మణ్యం, వీఎస్‌యు ఉపకులపతి వీరయ్య, రిజిస్ట్రార్ చంద్రయ్య, స్థానిక చవటపాళెం గ్రామస్తులు, చిన్నాటి మిత్రులు వెంకయ్యనాయుడును, ఆయన సతీమణి ఉషమ్మను పూలమాలలతో, శాలువలతో ఘనంగా సన్మానించారు.



శనివారం హైదరాబాద్‌లో ఆలీబాబా కంపెనీ ప్రతినిధులతో సమావేశమైన మంత్రులు లోకేష్, అఖిలప్రియ

ఇ కామర్స్‌లో మరో ముందడుగు

హైదరాబాద్‌లో ఎపి మంత్రుల భేటీ -త్వరలో ఆలీబాబా టాట్ కామ్‌తో ఒప్పందం

హైదరాబాద్,జనవరి 13 ప్రభాతవార్త: ఇ కామర్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ యువతకు ఉపాధి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆలీ బాబా డాట్ కామ్ కంపెనీ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్‌లో నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి కల్పించేందుకు త్వరలో ఒక ఒప్పందం చేసుకోబోతోంది. ఈ ఏడాది నుండి నిరుద్యోగభృతి ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం దాన్ని మొక్కుబడిగా అమలు చేసేందుకు నిరుద్యోగులకు ఇప్పుడు ఉపాధి కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు ఆలీబాబా డాట్ కామ్‌తో చర్చలు జరుపుతోంది. ఇందులో భాగంగా ఆలీబాబా డాట్ కామ్ ప్రతనిధులతో హైదరాబాద్‌లో శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్, పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ చర్చలు జరిపారు. మరో వారం పది రోజుల్లో విజయవాడలో ఆలీబాబా కంపెనీ ప్రతినిధులతో ఎంఒయు చేసుకోనున్నట్లు మంత్రి అఖిలప్రియ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖలో ఉపాధి శిక్షణ కోసం మంత్రులు ఆలీబాబా కంపెనీ చైనా ప్రతినిధులతో ఆంధ్రమంత్రులు సుదీర్ఘంగా సంప్రదింపులు జరిపారు. అయితే ఇది కేవలం తమ శాఖకే పరిమితం కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగ యువత అందరికీ వర్తింపచేయాలని పర్యాటక శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా మంత్రులు చైనా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆలీబాబా కంపెనీ ఇండియా బిజినెస్ డెవలప్‌మెంట్‌హెడ్ వండర్ దాన్, టిడిఐ గ్లోబల్ హెడ్ సంజయ్ శర్మలతో చర్చించిన మంత్రులు ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు ఇది సదవకాశమని పేర్కొన్నారు. ఈ కంపెనీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో వేలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక, ఇ కామర్స్, మార్కెటింగ్‌లో శిక్షణ అందించి ఆ తదుపరి ఉపాధి కల్పిస్తామని ఆలీబాబా కంపెనీ ఇండియా బిజినెస్ డెవలప్ మెంట్ హెడ్ పేర్కొన్నారు. త్వరలో నవ్యాంధ్ర రాజధానిలో ఆలీబాబా కంపెనీ ప్రతనిధులతో ఎంఒయు చేస్తామని, ఇందువల్ల వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని మంత్రి అఖిలప్రియ వివరించారు.

ప్రధాని వల్లే న్యాయవ్యవస్థలో సంక్షోభం: నారాయణ

విజయవాడ సిటి, జనవరి 13 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడీ వికృత చేష్టలతో న్యాయవ్యవస్థలో సంక్షోభానికి కారణమయ్యారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ దుయ్యబట్టారు. దాసరి భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంక్షోభానికి మోడీ బాధ్యత వహించి సుప్రీంకోర్టు న్యాయమూర్తులు చేసిన ఆరోపణలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వాలపై నమ్మకం తగ్గుతున్న తరుణంలో న్యాయవ్యవస్థ సాయపడుతుందని, అటువంటిది దేశ చరిత్రలోనే ప్రథమంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు బహిరంగంగా ఛీఫ్ జస్టిస్‌పై ఆరోపణలు చేయడంతోపాటు రాతపూర్వకంగా, మీడియాద్వారా తమ ధిక్కార స్వరం వినిపించారన్నారు. సిపిఐ ఎంపి డి రాజా ఇటీవల జస్టిస్ చలమేశ్వర్‌ను కలవడం రాజకీయ ప్రాధాన్యత కలుగచేశాయనే విషయం వివాదాస్పదంగా మారిందన్నారు. లీగల్‌గా, టెక్నికల్‌లగా సుప్రీం న్యాయమూర్తులు బహిర్గతం కావడం సరి కాకపోయినప్పటికీ, పరిణితి చెందిన న్యాయమూర్తులైన వీరు ఎంతగా ఆవేదన చెందితేనే ఈ విధంగా తమ బాధను వ్యక్తం చేసి వుంటారని నారాయణ అన్నారు. న్యాయమూర్తులు లేవనెత్తిన అంశాలను ప్రస్తావిస్తూ 2016లో అరుణాచల్



శనివారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న కె.నారాయణ

ప్రదేశ్ ముఖ్యమంత్రి కలిఖోపుల్ ఆత్మహత్యకు పాల్పడ్డారని, గిరిజనుడైన ఆయనను లంచం తీసుకోవాలని వత్తిడి తేవడమే కాకుండా వేధింపులకు గురిచేయడంతోనే 62 పేజీల ఉత్తరం రాసి ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి హోదాలో వున్న వ్యక్తి ప్రధానమంత్రి కార్యాలయం నుండి స్వయంగా లంచాలు తీసుకోవాలని వత్తిడి చేయడంతో ఈ ఘటన చోటు చేసుకుందని లోకం కోడై కూస్తోందన్నారు. ఈ కేసుకు సంబంధించిన ఫైల్‌ను, జడ్జీని మార్చేసి ఉద్దేశపూర్వకంగానే కేసును మాయం చేశారన్నారు. ఒరిస్సాలో వేలకోట్ల మెడికల్ కుంభకోణం కేసును ఛీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా చొరవతో మొత్తం మార్పించేశారని ఆరోపించారు. సోహబుదీన్ ఎన్‌కౌంటర్ కేసును చేపట్టిన సిబిఐ స్పెషల్ జడ్జి లోహియా మరణం కూడా మిస్టరీగా మారడానికి బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా హస్తం వుందన్నారు. కొలిజీయం వ్యవహారంలో కేంద్రం జోక్యం చేసుకోవడంతో వివాదం నెలకొందన్నారు. ఈ కేసులన్నింటిని తిరిగతోడి ఉన్నత న్యాయస్థానానికి అప్పగించాలని నారాయణ డిమాండ్ చేశారు.

ప్రధానితో సిఎం చంద్రబాబు భేటీ వివరాలు వెల్లడించాలి: ప్రధానితో భేటీ అయిన సిఎం చంద్రబాబు ఆ వివరాలను ప్రధాని కార్యాలయం వెల్లడించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఏడాది కాలం తరువాత సిఎం చంద్రబాబు ప్రధానిని కలిశారన్నారు. వివరాలను చంద్రబాబు వెల్లడించారని, కానీ ప్రధాని వేటిని అంగీకరించారు. ఏమిస్తారనే విషయాలను వెల్లడించలేదన్నారు. పోలవరం నిర్మాణానికి రు.32వేల కోట్లు పరిహారం చెల్లించాల్సి వుండగా, దీనిపై మోడీ స్పందన ఏమిటో స్పష్టం కాలేదన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన విద్య, వైద్య సంస్థలకు రు.11,670కోట్లు అవసరమైతే కేవలం రు.421కోట్లు మాత్రమే ఇచ్చారని, దీనిపై ప్రధాని ఏమన్నారో సిఎం స్పష్టంగా చెప్పలేదన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న దానికి భిన్నంగా ప్రపంచ బ్యాంక్ రుణంతో అమరావతి రాజదాని నాబార్డు అప్పుతో పోలవరం నిర్మాణం చేపట్టడం సమర్ధనీయం కాదన్నారు.

సంక్రాంతి తర్వాత ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించి ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు రామకృష్ణ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్య దర్శి జెవి సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.



శనివారం నారావారిపల్లెఓల నారా భువనేశ్వరిని సన్మానిస్తున్న చిత్తూరు జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లంకెళ్ళ లలిత

నారావారి ఇంట సంక్రాంతి సంబరాలు

మగువలకు ముగ్గులు...ఆటల పోటీలు

విజేతలకు నారా భువనేశ్వరి ప్రోత్సాహక బహుమతులు

చంద్రగిరి, జనవరి 13 ప్రభాతవార్త: నారావారి ఇంటి ముంగిట శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలుగింటి సంస్కృతీ సంప్రదాయాలకు పెట్టింది పేరు సంక్రాంతి పండుగలు. ప్రతి ఒక్కరూ ఇంటిల్లిపాది జరుపుకునే సంక్రాంతి సంబరాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ మహిళలకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఆరేపల్లి రంగంపేట నుండి మూలపల్లి వరకు గల మహిళలు, యువతులు పెద్దఎత్తున హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. కళ్యాణ మండపం ఆవరణలో మహిళలువేసిన ముగ్గులు (రంగవళ్ళులు) అబ్బురపరిచాయి. అదేవిధంగా యువతులు, మహిళలు మ్యూజికల్ ఛైర్ విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో పాల్గొన్న వారికి నారా భువనేశ్వరీ ప్రోత్సాహక బహుమతులు అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లంకెళ్ళ లలిత నారా భువనేశ్వరీని ఘనంగా సన్మా నించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆమె లంకెళ్ళ లలితకు అభినందనలు తెలిపారు.

వేటకొడవళ్లతో వెంటాడి హతమార్చిన 'భూ' కక్ష

నరికిన కొడవళ్లతో కక్ష తీర్చుకున్నామంటూ లొంగిన నిందితులు - గోరంట్ల మండలం గుంటిపల్లిలో సంఘటన



హత్యకు గురైన లక్ష్మీపతి,



పోలీసులకు లొంగిపోయిన నిందితులు

గోరంట్ల, జనవరి 13 ప్రభాతవార్త: దాయాదులు కావచ్చు లేదా అన్నదమ్ములు కావచ్చు భూముల దగ్గర మాత్రం మన, తన అనే తేడా లేదు. కక్షలు కక్షలే అనే తరహాలో సమీప బామ్మరుదులు వేట కొడవళ్లు చేతబూని పట్టపగలు గ్రామ నడిబొడ్డున వెంటాడి వెంటాడి నరికి చంపిన సంఘటన శనివారం గోరంట్ల మండలంలోని గుంటిపల్లిలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో గుంటిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీపతి(32) అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటనకు కారకులైన అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి, రాజారెడ్డిలు హత్యచేసిన వేటకొడవలితోపాటు పోలీసులకు స్వచ్ఛందంగా లొంగిపోవడం విశేషం. వివరాల్లోకెళితే గ్రామానికి చెందిన నారాయణప్ప కుమారుడు మృతుడు లక్ష్మీపతికి అదే గ్రామానికి చెందిన సమీప బంధువులు నిందితులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజారెడ్డిల కుటుంబాల మధ్య భూ వివాదంతోపాటు ఇంటి స్థలంపై గత కొంతకాలంగా వివాదం నడుస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల భూ వివాదాన్ని రెవెన్యూ కార్యాలయాన్ని, ఇంటిస్థల వివాదాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గ్రామపెద్దల సహకారంతో రాజీ కుదిరినట్లు సమాచారం. అయితే మృతుడు లక్ష్మీపతి మాటల ద్వారా నిందితులను రెచ్చగొట్టడంతోనే హత్యకు దారితీసినట్లు నిందితులు తెలియజేశారు. ఈ తరుణంలో శనివారం మధ్యాహ్నం దాదాపు 4.30 గంట ప్రాంతంలో మృతుడు లక్ష్మీపతి దినచర్యల్లో భాగంగా గ్రామంలోని ఓ ఇంటి వద్ద మట్టి పని చేసుకుంటుండగా నిందితులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజారెడ్డి వెంట తెచ్చుకున్న వేట కొడవళ్లతో మృతుడిని చంపేస్తామంటూ వెంబడించినట్లు తెలిపారు. అయితే ఈ నేపథ్యంలో గ్రామ నడిబొడ్డున నూతనంగా నిర్మాణ దశలో గల నరసింహారెడ్డి ఇంటి వద్ద వరకు మృతుడు లక్ష్మీపతి పరుగులు తీస్తూ ప్రాణాన్ని కాపాడుకునేందుకు ఆ ఇంటిలోనికి వెళ్లడంతో నిందితులు ఒక్కసారిగా వేటకొడవళ్లతో గుమ్మంపై మెడ భాగంలో నరకడంతో దాదాపు 70 శాతం పైగా మెడ తెగిన సంఘటన చోటు చేసుకుంది. అయితే తలపై మరో రెండు తీవ్రమైన గాయాలు ఉన్నాయి. అయితే హత్యకు గురికాబడ్డ లక్ష్మీపతి ఎలాగైన ప్రాణానాన్ని కాపాడుకోవాలని రక్తపు మడుగులోనే నడి వీధిలోకి చేరుకుని తుదిశ్వాస విడిచాడు. అయితే వీటన్నంటికి భూములు, ఇంటి స్థలం సమస్యే కారణంగా తెలుస్తోంది. ఈ ఘటనపై మృతుని తండ్రి నారాయణప్ప, తల్లి రంగమ్మ, భార్య సునీతమ్మలు మాట్లాడుతూ చిన్నపాటి భూ సమస్యను పెద్దమనుషుల సహకారంతో పరిష్కరించుకున్నా కక్షకట్టి వెంటాడి చంద్రశేఖర్‌రెడ్డి, రాజారెడ్డి అనే వ్యక్తులు హత్య చేశారని శవం ముందు పడి రోదించారు. వీరికి వెంకట శివారెడ్డి, లక్ష్మినర్సిరెడ్డిలు ప్రోత్సహించి పంపించారని ఆరోపించారు. మృతుని వెంబడించే సమయంలో ఆ గ్రామానికి చెందిన కేశవరెడ్డి(ఎంపిటిసి) పై సైతం నిందితులు దాడి చేసేందుకు యత్నించారని ఆ సమయంలో గ్రామస్తులు అడ్డు తగలడంతో ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు కేశవరెడ్డి పాత్రికేయులకు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కొత్త చెరువు సిఐ రవికుమార్, ఎస్ఐ సుధాకర్ యాదవ్‌లు సంఘటన స్థలానికి చేరుకుని హత్యజరిగిన తీరును పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం లొంగిపోయిన నిందితులను అదుపులోకి తీసుకుని , మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండకు తరలించారు.



బొమ్మల కొలువుకు పూజలు నిర్వహిస్తున్న కమిషనర్ అనురాధ

నేటినుండి ఇంద్రకీలాద్రిపై సంక్రాంతి సంబరాలు

విజయవాడ (ఇంద్రకీలాద్రి), జనవరి 12, ప్రభాతవార్త దుర్గమ్మ చెంత ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ చెంత ఈనెల 14, 15, 16 తేదీల్లో సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించేందుకు కనుల పండువగా ఏర్పాట్లు పూర్తి చేశారు. సంక్రాంతి సంబరాలను ఆలయంలో వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ ఇఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న అనురాధ సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు ఆలయమంతా రంగవల్లికలతో శనివారం నాటికి అలంకరించారు. బొమ్మల కొలువులను ఏర్పాటు చేసి గొబ్బెమ్మలతో సంక్రాతి ఉత్సవాలకు స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న అనురాధ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో పలువురు చిన్నారులు పాల్గొని ఉత్సాహంగా వేడుకలు చేసుకున్నారు. ఈ వేడుకలను 14వ తేదీ ఉదయం 6గంటలకు ప్రారంభిస్తారు. 3 రోజులపాటు వైభవంగా నిర్వహిస్తామని ఆలయ అధికారులు వివరించారు.

హెరిటేజ్‌ను కాపాడేందుకే చిత్తూరు పాల డైరీ మూత

ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు 45 ఏళ్లకే పెన్షన్ - ప్రతి పేదవాడికి సొంతిల్లు నిర్మించి ఇస్తా: చిత్తూరు జిల్లా, రామచంద్రాపురంలో వైఎస్ జగన్

రామచంద్రాపురం, జనవరి 13 ప్రభాతవార్త: హెరిటేజ్ పాల ఉత్పత్తుల సంస్థను కాపాడుకునేందుకే చిత్తూరు సహకార పాలడైరీ (విజయా డైరీ)ని చంద్ర బాబు పథకం ప్రకారమే మూసివేశారని వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. చిత్తూరు జిల్లా, రామచంద్రాపురం మండల కేంద్రంలో శనివారం ప్రజా సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు 45 ఏళ్ళకే పెన్షన్ అందివ్వడంతో పాటు అవ్వతాతలకు 60 ఏళ్ళకే రూ.2 వేలు పించన్ అందించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు సొంతిల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్‌తో పాటు హాస్టల్ ఖర్చులకు ఏడాదికి రూ. 20 వేలు చెల్లించనున్నట్లు ప్రకటించారు. మండలంలో జరుగుతున్న ప్రజా సంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. జగన్‌ను చూడాలనే ఉత్సాహంతో వృద్ధులు, మహిళలు సైతం ఆయనవెంట అడుగులో అడుగు వేస్తున్నారు.

పోటెత్తిన జనసందోహం నడుమ జగన్ ప్రచారశైలి పరిశీలకులను సైతం ఆకట్టుకుంటున్నది. ఈపర్యటనలో ఆయన వెంట ఎంఎల్‌ఏలు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నారా యణ స్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి, చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ జంగాలపల్లి శ్రీనివాసులు వున్నారు.



శనివారం రామచంద్రాపురంలో జరిగిన సభలో మాట్లాడుతున్న వైఎస్సార్సీ అధినేత జగన్

ఫిబ్రవరి 3న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



విజయవాడ (ఇంద్రకీలాద్రి), జనవరి 12, ప్రభాతవార్త: ఫిబ్రవరి 3న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని విశాఖపట్నంలో నిర్వహించనున్నామని హనుమాన్ సేవాసంఘం ప్రతినిధులు పరిమిగిరి, కృష్ణ ప్రసాద్‌లు తెలిపారు. గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమంలో శనివారం స్వామీజి ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా స్వామీజీ అనుగ్రహ భాషణం చేస్తూ లోకకళ్యాణార్థం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేప డుతున్నామని, 500సంవత్సరాల పురాతన మైన 40దోహాలు కల హనుమాన్ చాలీసాతో భవిష్యత్ బ్రహ్మ అయిన ఆంజనేయుని పూజిస్తే సకల దురితాలు దూరమై, మానవ జీవితం సుఖవంతమవుతుందన్నారు.

2015లో తెనాలిలో 1,29,918మందితో సామూహిక పారా యణ చేయించి గిన్నీస్ రికార్డు సాధించా మని, అనంతరం దేశ,విదేశాల్లో 1008 కోట్లమార్లు సామూహిక పారాయణ నిర్వహించామని, ఈ క్రమంలో ఫిబ్రవరి 3న విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌వద్ద నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

సొంతూరుకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

కుటుంబ సభ్యులతో సంక్రాంతి సంబరాలు



చంద్రగిరి, జనవరి 13 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సాయంత్రం తన స్వగ్రామం నారావారిపల్లికి చేరుకున్నారు. సంప్రదాయాన్ని అనుసరించి తన కుటుంబ సభ్యులతో కలసి సంక్రాంతి సంబరాలకు నారావారిపల్లి లోని తన స్వగృహంలో జరుపుకు నేందుకు ఆయన ఇక్కడి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న స్వయంగా ఏరాక్పట్లను పర్యవేక్షిస్తూ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి తనయుడు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఇక్కడికి చేరుకు న్నారు. రెండు రోజుల పాటు నారావారిపల్లిలోనే సంక్రాంతి సంబరాలు జరుపుకోనున్నారు. కాగా ఆదివారం ముఖ్యమంత్రి తన కుటుంబ సభ్యులతో కలసి సంప్రదాయం ప్రకారం తిరుమల శ్రీవారిని దర్శించుకునున్నట్లు సమాచారం.

విదేశాలకు వెళ్లే వారిని మోసం చేస్తే చర్యలు తప్పవు

నకిలీ ఏజంట్లపై చర్యలకు సర్కార్ శ్రీకారం, రిజిస్టర్ చేసుకునేందుకు నెల రోజుల గడువు

లేకుంటే పిడి కేసుల నమోదుకు ఆదేశాలు, మానవ అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: బతుకుదెరువు కోసం విదేశాలకు వెళ్లే వారిని మోసం చేస్తున్న ఏజంట్లపై చర్యలు తీసుకునేందుకు సర్కార్ సిద్ధమైంది. ఏజంట్లను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఎన్నారైశాఖ మంత్రి కేటీ.రామరావు, హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మైగ్రేట్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు ఏజంట్లకు నెల రోజుల సమయాన్ని ఇవ్వాలన్నారు. నెల రోజుల్లో నమోదు చేసుకోని వారందరినీ అక్రమ ఏజంట్లుగా గురిస్తామని తెలిపారు. రిజిస్టర్ చేసుకోని ఏజంట్లపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. తమ ఆదేశాలతో పాటు నిబంధనలను పాటించకుండా పదే పదే మోసాలకు పాల్పడే ఏజంట్లపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రంలో విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి ఆధ్వర్యంలో గత వారం ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను రాష్ట్ర స్థాయిలో అమలు చేసేందుకు సచివాలయంలో ఎన్నారై, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు కేటీఆర్, నాయిని మాట్లాడుతూ అక్రమ ఏజంట్లపై చర్యలు తీసుకునే విషయంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని మంత్రులు విజ్ఞప్తి చేశారు. "సురక్షితంగా వెళ్లండి... సుశిక్షితులై వెళ్లండి" అనే కేంద్ర ప్రభుత్వ విదేశాంగ శాఖ నినాదానికి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం టామ్‌కాం కంపెనీ ద్వారా చట్టప రంగా విదేశాలకు వెళ్ళాలని సూచించారు. దీంతో పాటు రాష్ట్రంలో ఉన్న రిజిస్టర్డ్ ఏజంట్ల ద్వారానే వెళ్ళాలని మంత్రులు సూచించారు. రిజిస్టర్ లేని ఏజంట్లపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు కఠినంగా వ్యవహరించాలన్నారు. దీనికి స్పందించిన పోలీసు అధికారులు అక్రమ ఏజంట్లపై చర్యలు తీసుకుంటామని మంత్రులకు హామీనిచ్చారు. దీనికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలను కూడా జారీ చేస్తామని వివరించారు.



శనివారం సచివాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రులు కెటిఆర్, నాయిని

విదేశీ భవన్‌కు శంకుస్థాపన: హైదరాబాద్‌లో విదేశీ భవన్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రులు తెలిపారు. ఫిబ్రవరి రెండవ వారంలో భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు ఎన్నా రైశాఖాధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నారైలకు, వసల కార్మికుల కోసం చేపడుతున్న చర్యలు, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలని సూచించారు. గల్ఫ్ దేశాలకు జరుగుతున్న మహిళల అక్రమ

ఎన్నారై శాఖపై సమీక్షించిన మంత్రులు

రవాణా, మోసపూరిత వివాహాలపైన మరింత కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో రాష్ట్ర పోలీసుశాఖ గత కొంతకాలంగా తీసుకుంటున్న చర్యలను మంత్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులను అభినందించారు. ఇలాంటి మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు మైనార్టీ సంక్షేమం, కార్మిక, ఎన్నారై, పోలీసుశాఖలు సంయుక్తంగా సమన్వయ బృందాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇక్కడ పోలీసుల చర్యలతో ముంబాయి, కలకత్తా తదితర ప్రాంతాల ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల అధికారుల సహాయం తీసుకోవాలన్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఏజంట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఈ మేరకు పాస్‌పోర్ట్ కార్యాలయాధికారుల సహకారం కూడా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డీజీపీ మహేందర్‌రెడ్డి, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజీవ్ త్రివేది, ఎన్నారై, పోలీసుశాఖాధికారులు పాల్గొన్నారు.

చెన్నారెడ్డికి ఘనంగా నివాళులు



శనివారం హైదరాబాద్‌లోని చెన్నారెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న స్పీకర్ మధుసూదనాచారి, కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ, మాజీ మంత్రి శశిధర్‌రెడ్డి తదితరులు



శనివారం హైదరాబాద్‌లో చెన్నారెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి గీతారెడ్డి, ఎపి కౌన్సిల్ చైర్మన్ చక్రపాణి తదితరులు

69లో తెలంగాణ ఉద్యమానికి నాంది పలికింది మర్రిచెన్నారెడ్డి: పుదుచ్చేరి సిఎం నారాయణస్వామి



చెన్నారెడ్డి సమాధి నివాళులు అర్పిస్తున్న పుదుచ్చేరి సిఎం నారాయణస్వామి, మాజీ మంత్రి శశిధర్‌రెడ్డి

హైదరాబాద్ (కవాడిగూడ), జనవరి 13, ప్రభాతవార్త: మాజీ గవర్నర్, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి రాజకీయ దార్శనికుడు, గొప్ప పరిపాలనాదక్షుడని పాండిచేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి కొనియాడారు. తాను చెన్నారెడ్డి అభిమానినని, ఆయన గవర్నర్‌గా ఉన్నప్పుడు సన్నిహితంగా ఉండేవాడినని పేర్కొన్నారు. మర్రి చెన్నారెడ్డి 99వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఇందిరాపార్కులోని మర్రిచెన్నారెడ్డి మెమోరియల్ రాక్‌గార్డెన్‌లోని ఆయన సమాధివద్ద పాండిచేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి, మాజీ గవర్నర్ డాక్టర్ కొనిజేటి రోశయ్య, శాసనసభాపతి మధుసూదనాచారి, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ చక్రపాణి, కేంద్ర మాజీ మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యులు బండారు దత్తాత్రేయ, ఎంపి కొండావిశ్వేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సిపి ఎంపి మేకపాటి రాజ్ మోహన్‌రెడ్డి, టి.సుబ్బిరామిరెడ్డి, మాజీ ఎంపిలు వి.హనుమంతరావు, ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యేలు జె.గీతారెడ్డి, డి.కె.అరుణ, ఎమ్మెల్సీ షబ్బీర్‌అలీ, మాజీ స్పీకర్ సురేష్‌రెడ్డి, మాజీ మంత్రులు డి.కె.సమర సింహారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్యేలు కాట్రగడ్డ ప్రసూన, బద్దం బాల్‌రెడ్డి,మాజీ మేయర్ బండకార్తీకారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ గోల్కొండ రాజ్‌కుమార్, పిసిసి కార్యదర్శి నిరంజన్, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, చెన్నారెడ్డి కుమారులు మర్రి శశిధర్‌రెడ్డి, మర్రి రవీంధర్‌రెడ్డి, మనవలు ఆధిత్యరెడ్డి, పురోవర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శీలం ప్రభాకర్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శశిధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాండిచేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి చెన్నారెడ్డి శతజయంతి ఉత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడుతూ 69లో తెలంగాణ ఉద్యమానికి నాంది పలికింది మర్రిచెన్నారెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఉద్యమం ఉవ్వెత్తున సాగిందన్నారు.

రాజకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి చెన్నారెడ్డి: స్పీకర్ మధుసూదనాచారి

మర్రిచెన్నారెడ్డి తన విలువైన వ్యక్తిత్వంతో రాజకీయాలను ప్రభావితం చేశారని, ఏది చేసినా ఆ పనిలో తనదైన ముద్రవేసేవారన్నారు. చెన్నారెడ్డికి ముందు ఆయన తర్వాత రాజకీయాలకు చాలా తేడా ఉందన్నారు. ప్రస్తుతం రాజకీయాల చుట్టూ నాయకులు తిరిగే పరిస్థితులు ఉన్నాయని, చెన్నారెడ్డి సమయంలో తనదైన శైలిలో రాజకీయాలను తన చుట్టూ తిప్పుకున్నారన్నారు.

తిరుగులేని పోరాట యోధుడు చెన్నారెడ్డి: హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

నాడు 69 తెలంగాణ ఉద్యమంలో చెన్నారెడ్డి కీలకపాత్ర పోషించారని, ముందుండి విద్యార్థులను, ఉద్యోగులను నడిపించి ఉద్యమాన్ని పతాకస్థాయికి చేర్చారన్నారు. జీవితంలో నేను తెలంగాణ రాష్ట్రం చూస్తానని అనుకోలేదని, సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. వచ్చిన తెలంగాణను అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామన్నారు.

కెసిఆర్ జాక్‌పాట్‌లో సిఎం అయ్యారు: వి.హనుమంతరావు

తెలంగాణ రాష్ట్ర సాధనకోసం 69లో చెన్నారెడ్డి పునాదివేస్తే, సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే కెసిఆర్ జాక్‌పాట్‌లో ముఖ్యమంత్రి అయ్యారని కాంగ్రెస్ సీనియర్‌నేత వి.హనుమంతరావు అన్నారు. కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మర్రిచెన్నారెడ్డి చేసిన కృషి ఎనలేదనిదని కొనియాడారు. జాతీయ స్థాయిలో చెన్నారెడ్డికి గుర్తింపు తీసుకువచ్చేందుకు తన వంతు కృషిచేస్తానన్నారు.

పంచాయతీరాజ్ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి

అనుగుణంగా ఉండాలి: పొంగులేటి

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: పంచాయతీరాజ్ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలని మండలి విపక్ష ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయితీ చట్టం వ్యక్తిగత ఎజెండాతో కాకుండా ప్రజల ఎజెండాతో చేయాలన్నారు. అఃల పక్షాన్ని పిలిచి అభిప్రాయాలను, సూచనలు, సలహాలు తీసుకోవాలని అన్నారు. కర్ణాటకలో పంచాయితీ చట్టం తీసుకువచ్చే ముందు వివిధ వర్గాలతో చర్చించి అధ్యయనం చేసి కొత్త చట్టాన్ని తెచ్చిందని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికలను నేరుగా ఎన్నుకునే ప్రక్రియను తొలగించడానికి ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. 14వఫైనాన్స కమిషన్ ఏం చేస్తుందో అర్థం కావడం లేదన్నారు.

కుటుంబంలో నెలకొన్న విషాదం

తండ్రి, ఇద్దరు కుమారులు ఆత్మహత్య

కేసు నమోదు చేసిన జిఆర్‌పి సిఐ చంద్రమోహన్



ఆత్మహత్యకు పాల్పడిన కాశీవిశ్వనాథ్, జయంత్, అజయ్ (ఫైల్)

ఖమ్మం క్రైం, జనవరి 13, ప్రభాతవార్త: పండుగ ముందు కుటుంబంలో విషాదం అలుముకుంది. తండ్రి, ఇద్దరు కుమారులు ఆత్మహత్యకు పాల్పడటంతో కుటుంబంతో పాటు ఆ ప్రాంతంలో విషాదచాయలు అలుముకున్నాయి. వివరాల్లోకెళ్తే... తిరువూరుకు చెందిన నేరెళ్ళ కాశీవిశ్వనాథ్ (42) కొర్లగూడెంకు చెందిన సరితను వివాహం చేసుకొని కల్లూరులో నివాసం ఉంటున్నారు. వారికి జయంత్, అజయ్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వారు జయంత్ ఏడవ తరగతి చదువుతుండగా, అజయ్ 6వ తరగతి చదువుతున్నాడు. 2007లో హోంగార్డుగా రిక్రూట్ అయిన విశ్వనాథ్ సత్తుపల్లిలో విధులు నిర్వహిస్తున్నాడు. జిల్లా విభజన జరగగా విశ్వనాథ్ సత్తుపల్లి నుండి కొత్తగూడెంకు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో కల్లూరులో నివాసం ఉంటూ కొత్తగూడెంలో విధులు నిర్వహించసాగాడు. కొంత కాలం క్రితం నుండి కుటుంబంలో కలహాలు చోటు చేసుకున్నాయి. కాగా శనివారం ఉదయం తన ఇద్దరు కుమారులు జయంత్ (14), అజయ్ (13) లను తీసుకొని విశ్వనాథ్ ఖమ్మం వచ్చి స్థానిక పోలీస్ కార్యాలయం సమీపంలో తన ఇద్దరు కుమార్తెలతో కలిసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులతో కలిసి తండ్రి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చూసిన స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కాగా సమాచారం అందుకున్న జేఆర్‌పీ సీఐ చంద్రమోహన్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కనీసం బంధువులు కూడా లేని ఖమ్మం వచ్చి ఆత్మహత్యకు పాల్పడటంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సినిమా తరహాలో ప్రేమజంట కష్టాలు

- ఆ జంటను తీసుకెళ్లే ప్రయత్నంలో కారు చేజింగ్

గోపాలపురం వద్ద ఘోర దుర్ఘటన, వ్యక్తి మృతి, అపస్మారక స్థితిలో నలుగురు



ప్రమాదంలో నుజ్జునుజ్జైన కారు, మృతి చెందిన డ్రైవర్ రాజు, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రేమికురాలు షాహిదా, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రేమికుడు సుమన్‌గాంధి

ఖమ్మం అర్బన్, జనవరి 13, ప్రభాతవార్త: సినిమా కథను తలపించిన విధంగా స్నేహితుల తంటాలు ఓ సినిమాలో వ్యవహరించిన ఆ సినిమా కథను తలపించే రీతిలో ప్రేమ జంటను ఒక్కటి చేసి కలిపే ప్రయత్నంలో స్నేహితులందరూ నిజజీవితంలో అవస్థలు పడుతుంటారు. శంభోశివశంభో ఈ సినిమాను చూస్తే అదే తరహాలో కారుల చేజింగ్ సీన్ కామన్ రీతిలో రియల్ స్టోరీ మాదిరిగా ప్రేమ జంటను కలపాలనే తాపత్రయంతో స్నేహితులకు చేదు అనుభవం ఎదురయ్యింది. కారుల చేజింగ్ విఫలం కావడంతో ప్రేమ జంటతో వెళ్తున్న కారు అదుపు తప్పి అతి వేగంగా దూసుకెళ్ళి చెట్టును ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారు నడిపే డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రేమికులకు చెందిన ఇద్దరు స్నేహితుల పరిస్థితి విషమంగా మారింది. ప్రేమ జంటకు తీవ్ర గాయాలయ్యాయి. మొత్తం అయిదుగురిలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన నలుగురు అపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతున్న సంఘటన ఇది. ఖమ్మం జిల్లా అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురం వద్ద శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఇల్లందు రెండో నెంబర్ బస్తీకి చెందిన ఎం.డి. షాహీదా అదే ప్రాంతానికి చెందిన శ్రీపతి సుమన్‌గాంధి ఇద్దరు ప్రేమికులు. షాహిదా స్థానికంగా ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుకుంటుంది. సుమన్‌గాంధి కూడా సమీపంలోని వాటర్‌ప్లాంట్‌లో వర్కర్‌గా పని చేస్తున్నాడు. వారి ఇరువురు మనసులు ఒక్కటి కావడంతో గత అయిదేళ్ళుగా ప్రేమలో పడ్డారు. ఒక్కటవుదాం, పెళ్ళి చేసుకుందాం అన్న రీతిలో వారిద్దరూ ప్రేమ విషయమై సదరు యువతి కుటుంబ సభ్యులకు తెలియడంతో పలు దఫాలుగా హెచ్చరించడం జరిగింది. షాహిదాకు ఇంట్లో వేరే పెళ్ళి ప్రయత్నాలు చేస్తుండటంతో తాను మనసిచ్చిన సుమన్‌గాంధిని పెళ్ళి చేసుకుని తనకు జీవితంగా భావించి పెళ్ళికి ఒత్తిడి చేసింది. ఈ క్రమంలో సుమన్‌గాంధి తన స్నేహితుల సహాయంతో పెళ్ళి ఏర్పాటు చేశాడు. ఇంట్లో నుంచి బయటకు వచ్చిన షాహీదాను సుమన్‌గాంధి ఈనెల 12న మహబూబాబాద్ జిల్లా అనంతారంలోని శ్రీ స్వయంభు జగన్నాథ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వారు ఇరువురు పెళ్ళి చేసుకున్నారు. అక్కడ దేవాలయంలో దేవాలయ అధికారికి అధికారికంగా వివాహం చేసుకున్నట్లుగా రూ. 3500 రుసుము చెల్లించి సంప్రదాయబద్ధంగా రశీదును పొంది ఉన్నారు. వివాహం అనంతరం అక్కడి నుంచి నేరుగా చేరుకొని పోలీసులను ఆశ్రయించారు. తనకు కుటుంబ సభ్యులతో ప్రాణహాని ఉందంటూ యువతి ఇల్లందు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారు ఇరువురు మేజర్లు కావడంతో ఇల్లందు సీఐ సాధుల సారంగపాణి యువతి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేసి పంపారు. దీంతో పెళ్ళి చేసుకున్న ప్రేమ జంట అదే రోజు రాత్రి స్నేహితుని ఇంట్లో తలదాచుకున్నారు. తాము ఇల్లందులో ఉంటే కుటుంబ సభ్యులతో ప్రమాదం ఉంటుందని భావించి ముందుగానే ప్రేమికులిద్దరూ హైదరాబాద్ వెళ్ళి అక్కడ స్థిరపడేందుకు నిర్ణయించుకున్నారు. స్నేహితుల సహాయం కోరి ఓ కారును కిరాయి మాట్లాడుకొని హైదరాబాద్‌కు బయల్దేరారు. విషయం తెలుసుకున్న యువతి మేనమామ ప్రేమ జంట వెళ్తున్న కారును వెంబడించారు. ఈక్రమంలో వెంబడిస్తున్న కారును తప్పించుకొని వేగంగా వెళ్తున్న సుమన్‌గాంధి కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొనడంతో వాహనం నడుపుతున్న డ్రైవర్ మద్దెన రాజు (22) అక్కడికక్కడే మృతి చెందాడు. తరుణ్ తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ప్రేమికులు సుమన్‌గాంధీ, షాహిదా, రవిలకు గాయాలు కావడంతో ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న అర్బన్ ఎస్ఐ రామారావు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి రాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న షాహిదా మాట్లాడుతూ తమకు ప్రాణహాని ఉందని ఇల్లందు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు.

జూబ్లీహిల్స్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

మృతి చెందిన బాసర దేవాలయ పూజారి

మరో నలుగురికి తీవ్రగాయాలు, తప్పతాగి వాహానం నడిపిన యువకులు

హైదరాబాద్ (పంజాగుట్ట), జనవరి 13 ప్రభాతవార్త: మద్యంమత్తు మరోవ్యక్తి ప్రాణాలు బలికొంది. తప్పతాగి అతివేగంగా వాహానం నడిపి ఏకంగా దేవాలయ పూజారి ప్రాణాలు కోల్పోగా అతనితోపాటు ప్రయాణిస్తున్న మరో నలుగురు తీవ్రగాయాల పాలయ్యారు. జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రశాసన్‌నగర్‌లో శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ సంఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రముఖ పుణ్యక్షేత్రం బాసర దేవాలయంలో పూజారిగా పనిచేసిన విశ్వజీత్‌శర్మ శుక్రవారం రాత్రి మణికొండలో నలుగురు స్నేహితులతో కలిసి పార్టీ చేసుకున్నారు. వీరంతా తప్పతాగి ఫిలింనగర్ నుంచి రాయదుర్గం వైపు తమ వోక్స్‌వ్యాగన్ (టిఎస్ 09 ఈబీ 9225) కారులో తెల్లవారుజామున మూడు గంటలకు బయలుదేరారు. అత్యంతవేగంతో ఫిలింనగర్ చౌరస్తానుంచి రోడ్‌నెంబర్ 78 వైపుకు వెళ్తుండగా మూలమలుపువద్ద అదుపుతప్పి ఫుట్‌పాత్ మీదకు దూసుకుపోయింది. కొన్ని మీటర్లవరకు ఫుట్‌పాత్ వైపే వెళ్లిన కారు ఓ చెట్టుకు ఢీకొట్టి ఆగిపోయింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న బాసర పూజారి విశ్వజీత్ అక్కడికక్కడే చనిపోగా.. వారితోపాటు ప్రయాణిస్తున్న స్నేహితులు వివేక్‌రాజ్(29) పృధ్వీరాజ్(29) చెన్న కేశవశెట్టిలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉంటే ప్రమాదంలో మరణించిన విశ్వజీత్‌పైనా విగ్రహాల తరలింపు వ్యవహారానికి సంబంధించి ఆరోపణలు ఎదుర్కొకున్నారు. గత యేడాది బాసర ఆలయం లోని విగ్రహాలను తరలించారన్న ఆరోపణలపై విశ్వజీత్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. 20 రోజుల క్రితం ఈ సస్పెన్షన్‌ను ఎత్తివేయగా విధుల్లో చేరేందుకు ఈవోను కలిసినట్లు సమాచారం. ఐతే నగరానికి వచ్చి స్నేహితులతో కలిసి పార్టీ చేసుకోవడం డ్రంక్ అండ్‌డ్రైవ్‌ను తప్పించుకునేందుకు మూడుగంటల తర్వాత బయలుదేరినట్లు తెలిసింది. ఏదిఏమైనా మద్యంమత్తులో మరో ప్రమాదం జరుగడం చర్చనీయంశమైంది.



ప్రమాదానికి గురైన కారు

అతి పెద్ద రంగవల్లికి అరుదైన పురస్కారం

1800 స్క్వేర్ యార్డ్స్‌లో ముగ్గు ఏర్పాటు, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



శనివారం గోదావరి ఖనిలో అతిపెద్ద రంగవల్లిని వేస్తున్న మహిళలు

గోదావరిఖని, జనవరి 13, ప్రభాతవార్త: మొన్న అతి పెద్ద జాతీయ జెండా ఏర్పాటు... నిన్న వంద నిమిషాల కళాప్రదర్శన... నేడు అతి పెద్ద రంగవల్లి... ఇలా ఎన్నో... మరెన్నో... కార్యక్రమాలను చేపడుతూ పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం వండర్ బుక్ ఆఫ్ రికార్డులో తనకంటూ కొన్ని పేజీలను లిఖించుకుంటూ పోతోంది. తాజాగా రామగుండం జడ్పిటిసి కందుల సంధ్యారాణి పోశం దంపతులు ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన అతి పెద్ద ముగ్గుకు వండర్ బుక్ ఆఫ్ రికార్డు పురస్కారం దక్కింది. గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రు స్టేడియం వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని రామగుండం మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రారంభమైన ముగ్గు ఏర్పాటు సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. మహిళలు ఉత్సాహంగా ఈ రంగవల్లిని ఏర్పరిచారు. 1800 స్క్వేర్ యార్డ్‌లో ఈ ముగ్గును వేశారు. సుమారు 500 మంది మహిళలు ఇందులో పాల్గొన్నారు. 1939 చుక్కలతో ఈ ముగ్గులను ఏర్పాటు చేశారు. సింగరేణి, రామగుండం కార్పొరేషన్, ఎన్టీపీసీతోపాటు ఇతర లోగోతో ఈ ముగ్గు కూడుకొని ఉంది. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా వండర్ బుక్ ఆఫ్ రికార్డులో అతి పెద్ద ముగ్గు చోటు దక్కించుకోవడం విశేషం. అనంతరం వండర్ బుక్ ఆఫ్ రికార్డు బాధ్యురాలు జ్యోతి చేతుల మీదుగా జడ్పిటిసి సంధ్యారాణి పోశంకు రికార్డు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి అపూర్వ రావు, సామాజిక కార్యకర్త డాక్టర్ పెంట రాజేష్, ఎల్కల్లపల్లి సర్పంచ్ పల్లె శ్రీనివాస్ యాదవ్, కుందనపల్లి సర్పంచ్ మేకల సరస్వతీ మైసయ్య, కార్పొరేటర్లు తానిపర్తి గోపాల్ రావు, పెద్దెల్లి ప్రకాష్, పాముకుంట్ల లలిత భాస్కర్, కుంట సాయి, బద్రి రజిత రాజు, నారాయణదాసు మారుతి, నాయకులు కెంగర్ల మల్లయ్య, దాసరి శ్రీనివాస్ తదితరులు న్నారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కడం పట్ల సంతోషంగా ఉందని జడ్పిటిసి కందుల సంధ్యారాణి పేర్కొన్నారు.

ఇసుక పాలసీలో పెద్దపల్లిజిల్లా నం.1

ఇసుక పాలసీని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి:

విడియో కాన్ఫరెన్స్‌లో ఐటి మంత్రి కెటిఆర్

పెద్దపల్లి ప్రతినిధి , జనవరి 13, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇసుకను పారదర్శకంగా ప్రజలకు అందిస్తూ అక్రమాలను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని రాష్ట్ర వ్యాప్తంగా పెద్దపల్లి జిల్లా ఇసుక పాలసిని అనుసరించాలని రాష్ట్ర ఐటి మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో హోంశాఖ మంత్రి నాయిని నర్సింహరెడ్డి, డిజిపి మహేందర్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి మైనింగ్ శాఖపై విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసంధర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఇంజనీరింగ్ పనులు మిషన్ భగీరథ, ఇరిగేషన్ ప్రాజెక్టులు, పంచాయతిరాజ్, ఆర్‌అండ్‌బి పనులు జరుగుతున్నాయన్నారు. 2004 నుండి 2014 వరకు తెలంగాణ ప్రాంతంలో ఇసుకపై రాష్ట్ర ఖజానాకు రూ.39 కోట్ల 40 లక్షలు ఆదాయం సమకూరిందని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇసుక విధానంతో గత మూడన్నరెళ్ళుగా రూ.1307 కోట్ల ఆదాయం ఖజానాకు జమ అయిందని పేర్కొన్నారు. ఖజానా లాభదాయకంతో పాటు ప్రజలకు అందుబాటులో తక్కువ ధరకే ఇసుక సమకూరిందని తెలిపారు. కేంద్రంలోని అధికారులు, 6 రాష్ట్రాల అధికారులు తెలంగాణ అనుసరిస్తున్న ఇసుక విధానంపై అధికారులను అధ్యాయానికి పంపించారని తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను దేశ వ్యాప్తంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంకా ఎమైనా సమస్యలు ఉంటే వాటిని అదిగమించడానికి జిల్లాలోని రెవెన్యూ, రవాణ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గనుల శాఖలో పెరుగుతున్న టెక్నాలజీని ఉపయోగించి ఇకపై మీసేవ, ఆన్‌లైన్, మరియు టెలిఫోన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో ఇసుక సొసైటిలను ఏర్పాటు చేసి ప్రజల ఇంటివద్దకు ఇసుక రవాణ అందిస్తున్నారని దీనిలో భాగంగా పెద్దపల్లి, పాలమూర్ జిల్లాలు ముందున్నాయని అధికార యంత్రాంగం దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.



విడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్, కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా అధికారులు

భోగభాగ్యాల భోగి

భోగభాగ్యాలను తెచ్చేది భోగిపండుగ. పౌష్యలక్ష్మి ధనరాశులు ఇంటికి చేరే వేళ భోగిపండుగ రోజున ఇంద్రునికి పూజ చేయాలి. మేఘాధిపతి ఇంద్రుడు కనుక ఆయనను ప్రసన్నం చేసుకోవడానికే ఈ పూజలని పౌరాణికులు చెప్తుంటారు. ధనుర్మాసదీక్ష పూర్తయిన దక్షిణాయనం చివరిరోజు ఇదే కనుక గోదాకళ్యాణం జరుగుతుంది. ఈ కళ్యాణం చేసినా, చేయించినా, తిలకించినా దోషాలు పోతాయి. లక్ష్మీనారాయణుల అనుగ్రహం దొరుకుతుంది. భోగిరోజున రాత్రి సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. అదే మకర సంక్రాంతి. నువ్వులతో పిండి వంటలు చేసుకోవడం ప్రాధాన్యత. చాలా ఇళ్లల్లో అరిసెలు చేసుకుంటారు. గోదారంగనాథుల కల్యాణం కనువిందు కమనీయం. సుకృతం. సురులు నరుల అదృష్టం. మార్గళి మాసం అంటేనే మహాలక్ష్మి రూపమైన గోదాదేవి పుట్టుట. మెట్టుట. హిందూ సాంప్రదాయాలు, సంస్కృతులతో సమ్మిళితమైన ఈ పండుగ ప్రాముఖ్యం గొప్పది. ముఖ్యంగా ముదితలను మురిపించే ముగ్గుల పండుగ. సంక్రాంతి నిల(నెల)బెట్టినప్పటి నుండి ముదితల ముగ్గుల ముచ్చట్లు, ఆ ముగ్గుల్లో



గౌరమ్మలు. (గొబ్బెమ్మలు)తెలంగాణలో గౌరమ్మ అంటారు. ఆంధ్రలో గొబ్బెమ్మ అంటారు. ఎలా పిలిచినా అమ్మ "గౌరీదేవి" ఒక్కతే. ఆ గౌరమ్మలపై బంతి పూల అలంకారాలు, అమ్మాయిల అందాల సందళ్ల ముగ్గుల ముత్యాల పందిళ్ల వాకిళ్లు. ఆడవారి కళా నైపుణ్యాన్ని తెలిపే అందమైన ముగ్గులతో ముదతలను పోల్చడం సబబు. చుక్కలాంటి చక్కనైన అమ్మాయి అంటారు. ధనుర్మాసం ప్రారంభమైన సంక్రాంతి మాసమంతా ధరణి (భూమి)పై తళతళ మెరిసే ముత్యాలముగ్గుల మెరుపులే విరజిమ్ముతూ కళకళలాడే వాకిళ్లు కనువిందు. ఆ వాకిళ్ల ముందు హరిదాసుల హరినామస్మరణలు. గంగిరెద్దుల మేళతాళాలు. బుడుబుక్కుల గంటానాదాలు. తెల్లవారకముందే ప్రతి పల్లె ప్రతి ఇల్లు పచ్చని పేడ జల్లిన వాకిళ్లలో రంగురంగుల కాంతులతో రతనాల ముగ్గుల దర్శనం. "ముగ్గును" లక్ష్మీదేవి అంటారు. ఏ ఇంటి ముందు అందమైన ముగ్గు ఉంటే ఆ ఇంట్లోకి లక్ష్మీదేవి వస్తుందనే సూక్తి. భారతీయ సంస్కృతిలో ముగ్గుకెంతో ప్రాముఖ్యత ఉంది. అన్ని శుభాలకు, "శుభం" సూచన ముగ్గు. ఈ ధనుర్మాసాన్ని, మార్గశిరమాసం, "మార్గళి" మాసం అని కూడా అంటారు. మాసానాం మార్గశీర్షోహం ధనురాశితో మొదలైన మార్గశిరమాసంలో ప్రతిరోజు భగవతారాధన పర్వదినం కనుకనే భగవంతుడు ఈ మాసాన్ని తనతో పోల్చుకున్నాడని భగవద్గీత సారాంశం. "కృష్ణం వందే జగద్గురుమ్' అని ద్వాపరయుగంలో గీతోపదేశం చేసినది. ఈ మార్గళిమాసంలోనే ఈ మాసమంతా ప్రతి వైష్ణవ దేవాలయాలన్నీ గోవింద, కృష్ణ అనే భక్తిభావంతో మారుమ్రోగుతాయి. లక్ష్మీదేవికి ప్రతిరూప మైన అవతారమూర్తిగా కీర్తింబడిన గోదాదేవి ఆండాళ్ శూడకొడుత్త నాచియార్ అనే నామాలతో ప్రసిద్ధిగాంచి బ్రాహ్మి (పొద్దున్నే) సమయంలో నిదురించే కృష్ణ పరమాత్ముని లేపాలనే సంకల్పంతో మార్గశిరమాసమంతా ముప్పది పాశురాలు పాడి తిరుప్పావై వ్రతాన్ని ఆచరించి యోగనిద్రలో ఉన్న అది మధ్యాంత రహితుడు అవతార పురుషుడైన శ్రీకృష్ణ భగవానున్ని మేల్కొలిపి, తన వ్రత విధానాన్ని విన్నవించుకుని కోరిక సఫలం చేయమని ప్రార్థించి తరించిన భక్తురాలు గోదాదేవి. భక్తి, రక్తి మేళవించి భగవంతున్ని భర్తగా పొందిన ఆమె సాక్షాత్తు శ్రీదేవి, భూదేవి, నీళాదేవి అంశ. భగవంతుని సన్నిధికి చేర్చే గోదాదేవి రచించి పాడిన తిరుప్పావై సంకీర్తనాలు ప్రతిరోజు ప్రాతఃకాలంలో పఠించడం పవిత్రం. పరమపదానికి సోపానం. ప్రాచీనకాలం నుండే సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను సంతరించుకుని ఉంది. సంక్రాంతి నెలరోజులు గుళ్లల్లో,

ఇళ్లల్లో స్మరణ,

సందడి, సంతోషం.

గోదా రంగనాథుల కల్యాణం రోజే భోగిపండుగ. మరునాడు సంక్రాంతి పండుగ. మూడోరోజు కనుమ పండుగ. సృష్టిలోని అనంతకోటి జీవరాశు లకు వెలుగును శక్తిని ప్రసాదించే సప్తాశ్వరుని (సూర్యుడు) గమనానికి సంబంధమైన పర్వదినమే సంక్రాంతి. ద్వాదశరాశులతో ధనురాశిలో నుంచి మకరరాశిలోకి మార్తాండుని ప్రవేశం. సంక్రాంతికి నాంది మకర సంక్రాంతి పండుగ. మకర సంక్రమణతోనే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం కాబట్టి ఈ మార్గశిరమాసం. పూజలు వ్రతాలతో దేవుని స్మరణతో దేవాలయాలన్నీ కనువిందు చేస్తాయి. దేవతలకు అత్యంత ప్రీతివంతమైన రోజులు సంక్రా ంతి మాసం. సంక్రాంతి పండుగ తర్వాత కనుము పండుగ. పశువుల పండుగ. పసుపు, కుంకుమ పూలతో గోపూజ చేస్తారు. "భోగి రోజు గోదా కల్యాణం, సంక్రాంతి రోజు సూర్యోపాసన, కనుము రోజు గోపూజ" మూడు రోజుల ముచ్చటకాదు. నెలరోజుల సందడిగల సంక్రాంతి. సంతోషానికి నిలయం. తులసి పూజ కూడా సంక్రాంతి రోజులలో ముఖ్యమైనదే. గోదాదేవి తులసివనంలోనే పెరిమాళ్వారు విష్ణుచిత్తుడనే భక్తునికి చిన్నపాపలా ప్రత్యక్షమై అతని పెంపకంలోనే పెరిగి శ్రీరంగనాథున్ని నాధునిగా పొందుతుంది కాబట్టి తులసి, గోదా రెండు లక్ష్మి అంశనే కాబట్టి ఈ నెల రోజులు తులసి చెట్టు దగ్గర దీపం పెట్టడం ఆచారంగా పాటించాలి.

భోగి రోజు చిన్నపిల్లలకు భోగి. బోడపండ్లు పోయడం కూడా సాంప్రదాయం. రేగుపండ్లు చెరకు ముక్కలు, బియ్యం నువ్వులు, కలిపి చిల్లర నాణాలు అన్నీ కలిపి పిల్లలకు కొత్త బట్టలేసి తలపై నుండి బోడపండ్లు పోయాలి. దీనిని సాయంత్రం ఆచరిస్తారు.

ముత్తయిదువలతో పేరంటం పెట్టి వారి ఆశీర్వచనం తీసుకుంటారు.

భోగి, సంక్రాంతి పండుగలరోజు వాకిళ్లలో వేసిన అందమైన ముగ్గుల మధ్య గౌరమ్మలను పెట్టాలి. అవుపేడతో గౌరమ్మలను చేసి పసుపు కుంకు మలు అద్ది పూలు, గరికతో పూజించి, నువ్వులు,



రేగుపండ్లు నైవేద్యంలా గౌరమ్మల పైన పోయాలి. ఆవుపేడతో చేసిన గౌరమ్మలు ముగ్గురమ్మలకు ప్రతిరూపం కాబట్టి, గౌరీదేవి ఆడబిడ్డల్ని ఆడపడుచులని చల్లంగాచూస్తుంది. సుమంగళిగా దీవిస్తుందని ఆడవారందరి నమ్మకం. సంతోషాల సంక్రాంతి పండుగకు స్వాగతం సుస్వాగతం.

- తార



పిల్లలకు అభ్యంగన స్నానం

చిన్న పిల్లలున్న ఇళ్లల్లో భోగినాడు పిల్లలకు ఉదయాన్నే అభ్యంగన స్నానం చేయిస్తారు. నువ్వులనూనెతో మసాజ్ చేసి కుంకుడుకాయతో తలంటు పోయాలి. చివరి చెంబులో రేగిపళ్లు, పైసలు వేసి దిష్టితీయాలి. ఈ సమయంలో ఈ క్రింది రక్షామంత్రం చదువుకోవాలి. ఆ రేగిపళ్లు ఎవరూ తినరాదు. బయట ఎవరూ తొక్కని చోటపడేయాలి. రేగిపళ్లు పోసేటపుడు నారాయణ మంత్రం పఠించి ఈశ్వరుని స్మరించుకోవాలి.

రక్షరక్ష మహాదేవ
నీలగ్రీవ జటాధరా
గ్రీహైస్తు సహితోరక్ష
ముంచ ముంచ కుమారకం

ఇది చదువుతూ భోగిపళ్లు పోస్తే పిల్లల మీద ఉండే దిష్టిదోషాలు పోతాయి.

గోదా కల్యాణం

ఇలలో శ్రీవైకుంఠంగా విరాజిల్లుతూ శ్రీమన్నారాయణుడు "వటపత్రశాయిగా" కొలువు తీరి ఉన్న పుణ్యధామం "శ్రీవిల్లిపుత్తూరు". శ్రీగోదాదేవిచేత పూజలందుకున్న ప్రాచీన దివ్య క్షేత్రం ఇదే! పూర్వం భూమండలం అంతా జలరాశిలో మునిగిపోయి ఉండగా, దాన్ని ఉద్ధరించడానికై శ్రీహరి వటపత్రశాయియై నీటిపైన తేలియాడిన ప్రాంతం ఇదేనని, భూమి జలరాశి నుంచి బయటపడిన తరువాత, స్వామి ఆ రూపంలోనే స్వయంభువుగా వెలిశా డని, ఈ క్షేత్రం స్థలపురాణం చెబుతోంది. పురాణకాలం నుండీ ఈ దేవుడు మహర్షుల చేత పూజింపబడుతూ, కలియుగంలో 'పెరియాళ్వారు' పూర్వీకులకు స్వప్నంలో సాక్షాత్క రించి తన ఉనికిని తెలిపి, తనకు నిత్యపూజాదులు నిర్వహించాల్సి ందిగా ఆదేశించాడట! అలాగే వారు ఈ ప్రాంతానికి వచ్చి, స్వామిని కనుగొని, పూజలు జరుపుట ప్రారంభిం చగా, పాండ్యనాడును పాలించే రాజులు స్వామివారికి ఆలయాన్ని నిర్మింపజేసి, వలసిన ఏర్పాట్లు పూర్తిచేసేరట! ఇది ఇలా ఉండగా ఇంకొక కథనం ఏమిటంటే, పూర్వం ఈ ప్రాంతంలో "విల్లిమారియ పుట్టన" అనే ఇరువురు వేటగాళ్ళు ఈ గ్రామాన్ని నిర్మింపజేశా రని, వారి పేరుతోనే దీనికి ఈ పేరువచ్చినట్లు, శ్రీమహావిష్ణువు ఇక్కడ కొలువుతీరడం వల్ల శ్రీవిల్లిపుత్తూరుగా పిలువబడుతున్నట్లు స్థలపురాణం అంతేకాక మరొక విషం ఏమి టంటే, పూర్వం ఈ ప్రాంతాన్ని "విల్లి రాజు"అనే అతడు పరిపాలించాడని, అందువల్ల ఈ పేరు వచ్చిందని స్థలపురాణం. శ్రీవిల్లిపుత్తూరులో క్రీ.శ.725వ సంవత్సరములో శ్రీముకుందా చార్యులు-పద్మావతి దంపతులు ఉండేవారు. వారికి భట్టనాథుడు అనే పుత్రుడు కలిగాడు. అతడు నిరంతరమూ విష్ణుమూర్తినే మనసులో ధ్యానిస్తూ ఉండడం వల్ల విష్ణుచిత్తుడు అనేపేరు వచ్చింది. ఆయన అనేక పూలమొక్కలను పెంచి, పూలుకోసి, స్వయంగా మాలలను అల్లి, వటపత్రశాయికి అలంకరించి, ఆనందించేవాడట! ఒకనాడు గరుడవాహనమెక్కి, లక్ష్మీనాథుడు ఆయనకు దర్శన మివ్వగా,ఆ సౌందర్యానికి ముగ్ధుడై, స్వామికి దృష్టి దోషం



లేకుండా ఉండాలని, సహస్ర వర్షములు అలాగే వర్ధిల్లాలని, కోరుకుంటూ తిరుప్పల్లాండు పాడాడట! అప్పటినించీ ఆయనకు పెరియాళ్వారు అంటే పెద్ద ఆళ్వారుపేరు సార్థక నామ ధేయమయ్యింది. ఈ తిరుప్పల్లాండులో 12పాశురాలు ఉంటాయి. ఇవి ఎంతో పేరు పొందాయి. శ్రీవిష్ణుచిత్తుడు ఒకరోజున తోటలో పూలు కోస్తూండగా, తులసీవనంలో దివ్యతేజస్సుతో ప్రకాశిస్తున్న ఒక ఆడపిల్ల దొరికింది. ఆయన ఎంతో సంతోషించి,సీతాదేవియే తన ఇంటికి వచ్చినట్లుగా భావించి, ఆ పాపకి "కోదై" (పూలమాల) అనే పేరు పెట్టి, అల్లారుముద్దుగా పెంచసాగాడు. ఆ కోదై పేరు క్రమంగా "గోదా"గా స్థిరపడింది. నిత్యమూ విద్యార్థులు నేర్చుకునే వేద ఘోషలు, నిరంతరమూ జరిగే భగవన్నామ సంకీర్తనలు, ప్రసంగాలతో ఆ ఇంటి వాతావరణం ఎంతో భక్తిమ యంగా ఉండేది. గోదాదేవి పెరిగి పెద్దదవుతున్న కొద్దీ, ఆమెకు శ్రీకృష్ణునిపై భక్తి కూడా ఎక్కువవుతూ ఉండేది. తండ్రి భాగవతాన్ని పఠిస్తూ, కృష్ణుని లీలలను వర్ణిస్తూ ఉంటే, తానూ ఒక గోపికగా మారి మైమరచిపోతూ ఉండేది. క్రమంగా, అది మధురభక్తిగా మారి, కృష్ణుడినే భర్తగా భావించి, ఆయననే వివాహం చేసుకోవాలని నిశ్చయించుకుంది. తండ్రికి వలెనే, ఆమెకి కూడా కవిత్వంలో ప్రావీణ్యత ఉండడం వల్ల "శ్రీవిల్లిపుత్తూరు, శ్రీరంగం, తిరుమల, బృందావనం, మధుర, మొదలైన క్షేత్రాల్లో వెలసిన దివ్యమూర్తులపై కవిత్వాలు అల్లేది పాటలు పాడేది. స్వామి సౌందర్యానికి తాను సరితూగగలనా? అని తలుస్తూ స్వామికి అల్లిన మాలలను ధరించి, అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకుంటూ ఉండేది. ఆ మాలలను పెరియాళ్వారు సమర్పించగా, స్వామి మరింత అందంగా కానవచ్చేవాడు. ఒకరోజున, మాలలను ధరించి ఉండగా విష్ణుచిత్తుడు చూడడం జరిగింది. గోదాదేవిని మందలించి, మళ్లీ మాలలను అల్లి, అపరాధాన్ని మన్నించమని స్వామిని ప్రార్థించి, తీసుకువెళ్లాడు. విచారించవద్దని, విష్ణుచిత్తుడు సాక్షాత్తూ, గరుత్మంతుని అంశయేనని, శ్రీమహావిష్ణువు సౌందర్యానికి ముగ్ధుడై, ఆయనకు మామగారు కావాలని కోరుకోవడం వల్లనే తాను ఈ లీల జరిపానని తెలియజేశాడట! ఒక ప్రక్క తన బిడ్డ దూరం కావడం, మరొక ప్రక్క శ్రీమన్నారా యణుడు అంతటివాడికి తను కన్యాదానం చెయ్యగలగడం, విష్ణుచిత్తునికి ఆనందాన్ని బాధని కలిగించాయి. శ్రీగోదాదేవి శ్రీరంగనాధుడిని పెండ్లియాడినది. "భోగి"నాడేనని అంటారు. అందుకే ఆనాడు వైష్ణవాలయాన్నింటిలో గోదా-రంగనాధుల కళ్యాణాన్ని కనులవిందుగా జరిపించుతారు! **- ఎస్. సి. మణి**

బొమ్మల కొలువుల పండగ

బొమ్మలకొలువు పెట్టడం అలవాటున్నవారు ఏడాది పొడగుతా బజార్లో దొరికే బొమ్మలు సేకరించడం పనిగా పెట్టుకుంటారు తెలుగు మహిళలు.

ఈ కొలువులో అన్ని రకాల బొమ్మలు అమరుస్తారు. దేవుడి బొమ్మలు, కృత్రిమంగా పార్కులు సిద్ధం చేయడం, దేవాలయం, బుట్టబొమ్మలు విమానం, జంతువులు, పండ్లు, ఫలాలు ఎలా ఉంటాయన్నదీ ఆ బొమ్మలతో నింపేయవచ్చు. అల్లికబొమ్మలు, కాగితాలతో చేసే బొమ్మలు ఎంబ్రాయిడ్ అండ్ డిజైన్‌లతో కూడిన తెరలు చుట్టూ అలంకరించి మూడు నాలుగైదు మెట్లుగా బల్లలతో అమర్చి దానిపై తెల్లటి వస్త్రాలను వేసి ప్రతి అరలోనూ బొమ్మలతో అలంకరిస్తాడు. అతి చిన్న వయసులో పిల్లలకు బొమ్మల కొలువు పెట్టడంతోనే వారిలో నలుగురు పేరంటాళ్లను, ముత్తైదువలను పిలుచుకుని పేరంటం పెట్టుకోవడం పెద్దలు ఆశీర్వచనం తీసుకోవడం ద్వారా వాళ్లలో సంప్రదాయ సందర్భాలు అలవరచడం మొదలవుతుంది. వారిలో ఉత్సాహం ద్విగుణీకృతమవు తుంది. ఏటా అట్లతద్ది, ఉండ్రాళ్ల తద్దికి, ఆటలు ఆడుతూ గెంతులేసే బాలికలు పండగలొచ్చాయంటే ఉత్సాహంగా, ఉల్లాసంగా కొత్తబట్టలు కట్టుకొని అందంగా తయారై చూడముచ్చటగా పెద్దవాళ్లు మురిసిపోయేలా తయా రౌతారు. అదే పండుగ వాతావరణం. బొమ్మల కొలువు పెట్టాలంటే అదో ఉద్యమంలా సాగుతుందంతే. పండుగ ముందురోజే బొమ్మలను పద్ధతిగా అలంకరించి మరుసటి రోజు ఉదయమే పూజలు కూడా నిర్వహిస్తారు. పండో, ఫలమో నివేదన చేయడం సాధారణం. సంప్రదాయాన్ని పాటించేవారే ఇలాంటివి నిర్వహించేందుకు ఉత్సాహం చూపిస్తారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికే ఈ సంప్రదాయం తప్పక పాటిస్తున్నారు.



నగరాల్లో, మెగా సిటీల్లో ఇలాంటివి ఏదో నామమాత్రంగానే ఉన్నాయి. అంతమాత్రాన తెలుగువారు ఇలాంటి సంప్రదాయాలు మరచిపోయారని చెప్పలేం. కావాల్సిన బొమ్మలు దొరక్క పోవడం, కార్పొరేట్ చదువులు, ఇంట్లో తల్లీతండ్రీ, ఉద్యో గాలకు పోవడం వంటి కారణాల చేత బొమ్మల కొలువు లకు సమయం చాలక ఆ సంప్రదాయాన్ని పక్కన పెట్టేస్తున్నారు. మూడు రోజుల పాటు బొమ్మల కొలువు పూర్తయ్యాక నాలుగో రోజున ఉద్వాసన పలుకుతారు. పూర్వం ఈ బొమ్మల కొలువు కోసమేనా అన్నట్లు కొండపల్లి బొమ్మలు, నిర్మల్ బొమ్మలు అన్న ప్రాంతా ల్లోనూ మార్కెట్‌లో దొరికేవి. రానురాను బొమ్మలకొలువు సంప్రదాయం.

కనుమరుగైన కొద్దీ స్థానికంగా ఈబొమ్మలు దొరక్కపోవడంతో బాగా ఆసక్తి ఉన్నవాళ్లు మాత్రమే పెద్ద పెద్ద నగరాలకు వెళ్లినపుడో, ఏ లేపాక్షి, బొమ్మల షోరూ మ్‌లలోనే కొన్ని బొమ్మలు కొనుక్కొంటారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, మట్టితో చేసిన బొమ్మలు వీటిలో ఎక్కువగా చోటు చేసుకుంటాయి. ఇలాంటి సంస్కృతిలోని గుణ దోషాలను గుర్తించి సంప్రదాయాన్ని కొనసాగించాల్సి న అవసరం ఉంది. పిల్లల చేత బొమ్మల కొలువులు పెట్టించి పేరంటాలను పిలుచుకుని ఆశీర్వాదం అందుకోవడం వలన ఆడపిల్లలకు మంచి కలుగుతుందని నమ్ముతుంటారు. ❐

ముత్యాల ముగ్గు



జాస్తి భాగ్యలక్ష్మి,
జయపురం,
బంటుమిల్లి
కృష్ణాజిల్లా



17 చుక్కలు
అటు, ఇటు
ఒక్కటి వదిలి 3
చుక్కలు
వచ్చేవరకు






యం.సునంద
తాతయ్యనగర్
తిరుపతి



ఎస్.జ్యోతిలక్ష్మిరెడ్డి,
దేవరకొండ
కర్నూలు జిల్లా

21 చుక్కలు
11 వరకు
సందుచుక్కలు



టి.యమ్.దమయంతి
సనత్‌నగర్

30 చుక్కలు 4
వరుసలు
సరిచుక్కలు



కామిడి శ్రీదేవిరెడ్డి,పరకాల,
వరంగల్ రూరల్ జిల్లా



30వ పాశురం

వంగక్కడల్ కడైంద మాధవనై క్కేశవనై
తింగళ్ తిరుముగత్తు చ్చేయిళై యార్
శెన్టిరైంజి,
అంగప్పఱై కొండవాత్తై, యణిపుదువై
ప్పైంగమల తణ్డైరియల్ పట్టర్‌పిరాన్ కోదై
శొన్న శంగ త్తమిళ్ మాలై ముప్పదుం
తప్పామే ఇంగు ఇప్పరిశురైప్పార్ రిరండు
మాల్వరైత్తోళ్,
శెంగణ్ తిరుముగత్తు చ్చెల్వత్తిరుమాలాల్
ఎంగుం తిరువరుళ్ పెత్తు ఇన్బురువలో
రెమ్బావాయ్॥
ముప్పయ్యవ పాట

తిరుప్పావై

క్షీరసముద్రము చిలికి శ్రీలక్ష్మి చేపట్టి
రేపల్లె వెలసిన, మాధవుని కేశవుని,
చంద్రబింబము వంటి చెలియలొచ్చి
రత్నహారములున్న రమణులొచ్చి
పాదసేవలు చేసి రత్నహారతులిచ్చి
పొందవలసిన ముక్తి పొందినట్లు, నోము
పండినట్లు,
శ్రీ విల్లిపుత్తూరి శ్రీవిష్ణు చిత్తుని పుత్రికై
వడిని పెరిగెను ఒక గొప్ప వరముగాను
శ్రీరంగనాథుని సేవించి ప్రేమించి,
పెళ్లాడకోరి, ఆముక్త మాల్యదై అవతరించి
ఆనతిచ్చిన శ్రీసూక్తి మాలికలను
ప్రతిదినము పఠియించు ప్రతివారికి



కమల నేత్రుడెపుడు కరుణించుచుండు
దివ్యకరముచేత దీవించుచుండు
అవని అంతయు ఆనంద నిలయమగును. ❐

టిఎస్సార్ 'కాకతీయ కళా వైభవ మహోత్సవం'





కళాబంధు టి సుబ్బరామిరెడ్డి, టిఎస్సార్ లలిత కళా పరిషత్ ఆధ్వర్యంలో హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, బెంగళూరు , విశాఖపట్నం నగరాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలన ఆయన నిర్వహించారు. ఇపుడు కాకతీయుల వైభవాన్ని చాటేలా 'కాకతీయ కళా వైభవ మహోత్సవం' నిర్వహించనున్నట్టు తెలిపారు. టిఎస్సార్ కాకతీయ లలిత కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 17న హైదరాబాద్‌లో జరగనున్న ఈ వేడుక వివరాలను శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాకతీయుల పరిపాలన స్వర్ణయుగమన్నారు. 600 ఏళ్ల క్రితమే తెలుగు సంస్కృతి, నాగరికతలు ఘనంగా చాటారన్నారు. కళలను పోషించారన్నారు. ఎన్నో గొప్ప దేవాలయాలను శిల్పకళా నైపుణ్యం, చాతుర్యంతో నిర్మించారని తెలిపారు శ్రీకృష్ణదేవరాయుల కంటేముందు నుంచి తెలుగుజాతికి వారసత్వాన్ని అందించారన్నారు. వరంగల్ రాజధానిగా 300 ఏళ్లు తెలుగువారిని పరిపాలించారన్నారు. వాళ్ల పేరు మీద కాకతీయ కళా వైభవ మహోత్సవం చేయటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈనెల 17న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఈవేడుక నిర్వహిస్తామన్నారు. మహారాష్ట్ర గవర్నర్ సిహెచ్ విద్యాసాగరరావుచే వేడుక ప్రారంభమవుతుందన్నారు. ఈ వేడుకలోనే సుమారు 560 చిత్రాల్లో నటించి, చిత్రపరిశ్రమలో 42 ఏళ్లు పూర్తిచేసుకున్న మోహన్‌బాబును 'విశ్వ నట సార్వభౌమ' బిరుదుతో సత్కరించనున్నామని తెలిపారు. పలువురు ఆధ్యాత్మిక, రాజకీయ, సినీ, సాంస్కృతక ప్రముఖులు ఈ మహోత్సవానికి హాజరుకానున్నారని తెలిపారు. ఆ తర్వాత తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర తదితర ప్రాంతాల్లో రెండు మూడు నెలలకు ఒకసారి కాకతీయ సాంస్కృతిక మహోత్సవాలు నిర్వహిస్తామని వివరించారు. మోహన్‌బాబు మాట్లాడుతూ, కళాకారులను, కళలను గౌరవించే వారిలో సుబ్బరామిరెడ్డిగారు ముందు ఉంటారని అన్నారు.. కాకతీయుల కళా వైభోగాన్ని ప్రజలకు చాటా చెప్పాలనుకోవటం ఎంతో అభినందనీయమని అన్నారు. తనకు ఇవ్వనున్న బిరుదుగురించి ముందు చెప్పగానే, బిరుదులు నాకు ఎందుకు అని అన్నానని, వద్దని విశాఖలోల చెప్పానని, మళ్లీ ఇపుడు ఇస్తున్నట్టు చెప్పారు. దాంతో ఆయన అభీష్టాన్ని కాదనలేకపోయానని అన్నారు. కార్యక్రమంలో రచయిత, నటుడు పరుచూరి గోపాలకృష్ణ, లయన్ క్లబ్ సభ్యులు,కాకతీయ కళావైభవ మహోత్సవం ఉత్సవ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్, కూచిపూడి, నృత్యకళాకారిణిలు పద్మజ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



ఆలోచనలవల్లే అవకాశాలు

సౌత్‌లో స్టార్‌హీరోయిన్‌గా నిలదొక్కుకోవటం అంలేచాలా కష్టమైనపని.. కానీ ఎవరు ఎలా ఉన్నా కూడ కాజల్‌మాత్రం గత కొన్నేళ్లుగా రిజల్ట్స్‌తో సంబంధం లేకుండా సినిమాలనుచేస్తున్నారు.. ప్రస్తుతం సౌత్ స్టార్ హీరోలందరిని కవర్‌చేసేసింది.. మెగా యువ హీరోలతో ఆడిపాడిన చాలా ఏళ్ల తర్వాత మెగా బ్రదర్స్‌ని కవర్ చేసేసింది., చేతిలో ప్రస్తుతంచాలా సినిమాలే ఉన్నాయి.. కళ్యాణ్ రామ్, ఎమ్మెల్యే, సినిమాతోపాటు కోలీవుడ్ పారిస్ పారిస్ సినిమాలో కూడ చేస్తోంది. ఆసినిమా బాలీవుడ్ క్వీన్ చిత్రానికి రీమేక్ అయితే కాజల్ మొన్నటివరకు సినిమా ఏదైనా సరే రెమ్యూనరేషన్‌లో తేడా రానిచ్చేది కాదట.. కానీ ఇపుడు ఆ విషయంలో కొంచెం తగ్గిందంటున్నారు.

రంజిత్ డైనమిక్‌గా కన్పించాడు: చిరంజీవి

రంజిత్, పాలక్ లల్వానీ జంటగా దిక్కులు చూడకు రామయ్య ఫేం త్రికోటి పేట దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం జువ్వ.. ఎస్‌వి రమణ సమర్పణలో సొమ్మి ఫిలింస్‌పై డాక్టర్ భరత్ సోమి నిర్మిస్తున్న



ఈ సినిమా ఫస్ట్‌లుక్, టీజర్‌ను శనివారం ఉదయం మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ, హీరో రంజిత్, ప్రొడ్యూసర్ భరత్ అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీక అన్నారు.. టీజర్‌లో రంజిత్ డైనమిక్‌గా , హుషారుగా కన్పించాడని,క్యారెక్టర్ పరంగా పక్కా మాస్ అని అర్ధమవుతోందన్నారు. .హీరోయిన్ పాలక్ లల్వానీ రొమాంటిక్‌గా, అందంగా కన్పించిందన్నారు. రాజమౌళి శిష్యుడు త్రికోటి దర్శకత్వం వహించిన ఈసినిమా తప్పకుండా మంచి హిట్ అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. హీరో రంజిత్ మాట్లాడుతూ, చిరంజీవిగారితో ఒక్క ఫొటో దిగితే చాలు అని అనుకునేవాడినని అన్నారు.. ఎప్పుడైన లోన్లీగా ఫీలైనపుడు యూ ట్యూబ్‌లో చిరంజీవిగారి పాటలే చూస్తానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు త్రికోటి, ప్రొడ్యూసర్ భరత్, మాట్లాడుతూ, 2017లో సినిమా పూర్తయిందని, ఈ నెలాఖరున ఆడియో, ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేయనున్నామని తెలిపారు.

తెలుగు ప్రేక్షకులతో సంక్రాంతి సంబరాలు


సంక్రాంతి కానుకగా సూర్య నటించిన గ్యాంగ్ చిత్రం ప్రేక్షకుల ముందుకు ఈనెల 12న వచ్చిన సంగతి విదితమే.. సూపర్ పాజిటివ్ టాక్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తూ భారీ కలెక్షన్లుతో దూసుకెళ్తోంది.. అటు తమిళంతోపాటు తెలుగులోనూ ఒకేసారి రిలీజ్ కావటం. సంక్రాంతి పండగకు విడుదలైన చిత్రాల్లో సూపర్బ్ టాక్ సొంతం చేసుకుని విజయయాత్ర చేసేందుకు తీరతీశారు హీరో సూర్య.. ఈసారి హీరో సూర్య తెలుగు ప్రేక్షకులతో సంక్రాంతి సంబరాల్లో పాల్పంచుకోనున్నారు.తెలుగులో భారీగా ప్రమోట్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.. అంతేకాదు.. ఇంతటి భారీ విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకుల్ని స్వయంగా పలకరించనున్నారు. హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్‌తోపాటు, రెండు తెలుగు రాష్ట్రాల్లో విజయయాత్ర చేయబోతు న్నారు. సినిమాకు వస్తున్న స్పందనతో థియేటర్స్ కూడ పెరగటం విశేషం.. నిర్మాతలు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ చిత్రాలోల అద్భుతమైన ఘన విజయం అందించిన తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. కృతజ్ఞతలు చెప్పుకు నేందుకు హైదరాబాద్‌లో అభిమానులసమక్షంలో గ్రాండ్‌గా సక్సెస్ మీట్ ఏర్పాటు చేయబోతు న్నామన్నారు. దీంతోపాటు హీరో సూర్య సక్సెస్ టూర్‌లో పాల్గొను న్నారని తెలిపారు. ఇప్పటి వరకు తనను ఆదరించిన తెలుగు ప్రేక్షకుల్ని స్వయంగా పలకరించబోతున్నారన్నారు. గ్యాంగ్ చిత్రంతో ఇంత మంచి విజయం అందించిన తెలుగు ప్రేక్షకుల్ని స్వయంగా కలుసుకోబోతున్నారని తెలిపారు. భారీ ఓపెనింగ్స్ రావటంతో డిస్ట్రిబ్యూటర్లు కూడ చాలా హ్యాపీగా ఉన్నారని తెలిపారు.

బాలయ్యకు కోపం ఎక్కువ అని చెప్పారు .. కానీ..



తనకు వేగంగా చిత్రాలురూపొందించే దర్శకుడిగా పేరుందని, అయితే ఈవేగాన్ని మరింత పెంచాలనుకుంటున్నట్టు దర్శకుడు కెఎస్ రవికుమార్ తెలిపారు. ఈ దర్శకుడి పలుచిత్రాలు పలుచిత్రాలు కోలీవుడ్‌లో అద్భుత విజయాలు సాధించాయి.. వాటిలో నరసింహా, ముత్తు లాంటిచిత్రాలు తెలుగులో ఘన విజయం సాధిం చాయి.. తాజాగా కెఎస్ రవికుమార్ తెలుగులో దర్శకత్వం వహించిన చిత్రం జై సి ంహా.. బాలకృష్ణ నయనతార జంటగా నటించిన జైసింహ ఈ వారమే ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. సికె ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.కల్యాణ్ ఈచిత్రాన్ని నిర్మించారు.. జైసింహా విజయంపై దర్శకుడు కెఎస్ రవికుమార్ సంతోషం వ్యక్తం చేశారు. జై సింహాకు మంచి స్పందన వస్తోంది. సినిమా హిట్ అని చెబుతున్నారు.. సంతోషంగా ఉంది. బాలకృష్ణ గారికి ఇలాంటి విజయాలు రావాలి. ఆయనతోసినిమా చేస్తానని చెప్పినపుడు కొందరు బాలకృష్ణకు కోపం ఎక్కువ అని చెప్పారు. కానీ నేను సినిమా చేస్తున్నపుడు అలాంటి సందర్భాలు రాలేదు.. మొత్తం చిత్రీకరణలో చెప్పినట్టు నటించారు. ఇది ఎందుకు మార్చండి అని ఏ రోజూ చెప్పలేదు.. సాధారణంగా సన్నివేశాలను నటించి చూపించటం నాకు అలవాటు. బాలకృష్ణకూ అలాగే చెప్పాను ఆయన తన తరహాలోనే మార్చుకుని నటించారు. నయనతార, ప్రకాష్‌రాజ్ తమ పాత్రలను చక్కగా పోషించారు. చిన్నపిల్లాడి పాత్రకూడ ప్రేక్షకులకు బాగా నచ్చుతోంది.. సంగీత దర్శకుడు చిరంతన్ భట్ మంచి స్వరాలు అందించారు..భవిష్యత్తులో మరింత వేగంగా సినిమాలు చేస్తాను. తర్వాతి చిత్రం ఏంటన్నది త్వరలో చెబుతాను అని అన్నారు.

సరికొత్త పాత్రలో శ్రియ



శ్రియ ముఖ్యపాత్రలో కొత్త చిత్రం ప్రారంభమైంది.. సుజన దర్శకురాలిగా పరిచయం కాబోతున్న ఈచిత్రాన్ని కంచకె, గౌతమిపుత్ర శాతకర్ణి వంటి చిత్రాలకు ఛాయాగ్రహకుడు జ్ఞానశేఖర్ విఎస్. నిర్మాతగా మారనున్నారు.. ఈచిత్రంలో పేద కుటుంబానికి చెందిన అమాయకురాలైన యువతిగా శ్రియ నటించనుంది.. ఇదివరకు మిడ్నైట్ చిల్డ్రన్ అనే హాలీవుడ్ చిత్రంలో ఆమె త ఈరహా పాత్రలో కన్పించారు.. సంగీతం ప్రధానంగా సాగే ఈచిత్రానికి లెజెండరీ సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతం అందిస్తారు. సాయిమాధవ్ బుర్రా ఈచిత్రానికి మాటలు రాస్తుండటం మరో విశేషం.. ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈచిత్రం మార్చి నెలలో ప్రారంభమై సెట్స్‌పైకి వెళ్లనుంది.

సంక్రాంతి పొంగలి 'రంగుల రాట్నం'

ప్రముఖ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ తాజాగా రాజ్‌తరుణ్ హీరోగా, చిత్ర శుక్లా హీరోయిన్‌గా తెరకెక్కించిన చిత్రం 'రంగుల రాట్నం'. శ్రీరంజనిని దర్శకురాలిగా పరిచయం చేస్తున్నారు.. జనవరి 14న సంక్రాంతి కానుకగా రెడీ అవుతోంది.. ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున మీడియాతో మాట్లాడారు.. రంగుల రాట్నంచిత్రాన్ని మా అన్నపూర్ణ వాళ్లు వడ్డించే సంక్రాంతి పొంగలి అని తాము అనుకుంటున్నామన్నారు.. తాను సినిమా చూశానని, మా సినిమా బొబ్బట్లుగా



ఉంటుందన్నారు. చాలా తీపిగా, చాలా బాగుంటుం దన్నారు. ఒక రియల్ ఫిల్మ్ అన్నారు. రియల్ అంశాలతో తీసిన సినిమా అన్నారు. తల్లీ కొడుకుల మధ్య ఎమోషన్స్ , ఒక కుర్రాడికి, అతనికి కాబోయే భార్యకు మధ్య వచ్చే సన్నివేశాలను చూస్తుంటే నా కళ్లముందే పాత్రల న్నీ కదులుతున్నట్టు అన్పించిందన్నారు. లక్కీగా నాకు సంక్రాంతికి డేట్ దొరికిందని, సినిమాను నెల రోజుల క్రితమే రెడీ చేసి పెట్టామని, సంక్రాంతికి లక్కీగా డేట్ దొరికేసరికి ఫ్రీజ్ చేశామన్నారు. కుటుంబం మొత్తం కలిసి చూడదగ్గ సినిమా అన్నారు.. రాజ్‌తరుణ్ బాగా చేశాడని అన్నారు.. మా నాయి చిత్ర సినిమాలోనూ చాలా అందంగా ఉందన్నారు. ఈసంక్రాంతికి నేచురల్ కామెడీ ఉన్న సినిమా అని రంగులరాట్నంలా హాయిగాచూడొచ్చు అని అన్నారు.



పాఠశాల విద్యార్థులతో సంక్రాంతి వేడుక

ప్రముఖ సినీనటి, నిర్మాత మంచులక్ష్మీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.. ఒక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జంటనగరంలోని 38 ప్రభుత్వ పాఠశాలల నుంచి సుమారు 50 మంది విద్యార్థులు మంచులక్ష్మి ఇంట సందడి చేశారు.. ఈ సందర్భంగా లక్ష్మి విద్యార్థులతో కలిసి సంక్రాంతి విందు భోజనం వడ్డించారు. విద్యార్థులతో కలిసి సంక్రాంతి వేడుక జరుపుకోవటం బాగుందని ఆనందం వ్యక్తం చేశారామె..



చెలామణికోసం కొత్త నాణేల ముద్రణ

కోల్‌కతా, జనవరి 13: కేంద్రప్రభుత్వం నిలిపివేసిన నాణేలముద్రణను తిరిగి ప్రారంభిస్తోంది. దేశంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్ననాలుగు ముద్రణాలయాల్లో ఈ నాణేల ఉత్పత్తిని ప్రారంభించాలని చూస్తోంది. అయితే కొంతమేర తక్కువ స్థాయిలోనే ఈముద్రణ ఉంటుందని ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. ప్రభుత్వరంగంలోని సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్‌మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను ఇందుకుగాను పురమాయించింది. ప్రస్తుతం కోల్‌కతా, ముంబై, నోయిడా హైదరాబాద్‌లలో ముద్రణాలయాలున్నాయి. కేవలం ఒక్క షిఫ్ట్‌లోమాత్రమే పనిచేసేవిధంగా ఈ నాణేల ముద్రణ కొనసాగుతుంది. అలాగే వివిధ డినామినేషన్లలో కూడా నాణేలను తీసుకురావాలని కేంద్రంయోచిస్తోంది. శుక్రవారం నుంచే ముద్రణాలయాల్లోనాణేల ముద్రణ ప్రారంభించారు. అన్ని డినామినేషన్ల నాణేలను ఉత్పత్తిచేయాలని ప్రభుత్వం కోరిందని కోల్‌కతా మింట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ బిజన్‌డే వెల్లడించారు. భారతీయ రిజర్వుబ్యాంకు 7712 మిలియన్ల నాణేలను ప్రభుత్వరంగంలోని ముద్రణాలయాలకుఆర్డర్ ఇచ్చిందని, వీటిలో 5900 నాణేలను ఇప్పటికే ఉత్పత్తిచేసామని అన్నారు. ఈ మిగిలిననాణేల ముద్రణ రానున్న రెండున్నరనెలల్లో పూర్తిచేస్తామని ఆయనఅన్నారు. ఆర్‌బిఐ నాణేలు, బ్యాంక్ నోట్లను ఈ ముద్రణాలయాల నుంచి తీసుకోవాలని నిర్ణయించింది. మార్కెట్లలో పంపిణీకి వీటిని సిద్ధంచేస్తోంది. ప్రభుత్వం నాణేలముద్రణ చేస్తామని జనవరి తొమ్మిదవ తేదీనే నిర్ణయించింది. అయితే నిల్వసామర్థ్యం కొరత వల్ల ఇప్పటికి వాయిదా వేసింది. దీనితో ఎస్‌పిఎంసిఐఎల్‌ను ఉత్పత్తిని నిలిపివేయాలని ఆదేశించింది. సాధారణ పనిగంటలను మాత్రమే కొనసాగించాలని, ఎలాంటి ఓవర్‌టైమ్ సిబ్బందిని వినియోగించవద్దని సూచించింది. నాణేలతోపాటు బ్యాంక్‌నోట్లను కూడా ముద్రణాలయాల్లోనే చేపట్టారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై మింట్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తంచేసారు. దీనివల్ల తమ వేతనాల్లో తేడా వస్తుందని ఆరోపించారు. కేంద్రానికి ఈ వేతన చెల్లింపులపై ఇప్పటికే వినతపత్రాలు పంపించామని, ప్రభుత్వం తమ విజ్ఞప్తులను అనుసరించే నాణేలముద్రణను తిరిగిప్రారంభించిందని అన్నారు. అయితేనాణేల ముద్రణను సమయానుకూలంగా చేపడతామని, నిల్వసామర్థ్యం, ప్రస్తుతం మార్కెట్లలో చెలామణిలో ఉన్న నాణేల విలువను మదింపుచేసి వసరమైనంతమేరకు మాత్రమే ఉత్పత్తిచేస్తామని, అయితే నిల్వకు కొరత ఉన్నందున బ్యాంకుల్లోను, ఆర్‌బిఐలో కూడా ఆనాణేలను నిల్వచేసేందుకు తగినంత గోదాము సౌకర్యంలేదు దీనితో నాణేలముద్రణను నిలిపివేయాలని కూడా ప్రభుత్వం ఆదేశించడానికి ఒకకారణం అయింది. ఈ నెల 8వ తేదీనాటికి 2528 మిలియన్‌నాణేలు చెలామణీలోకి రావాల్సినవి ప్రభుత్వ ముద్రణాలయాల్లో పడిఉన్నట్లు తేలింది. వీటిని ఆర్‌బిఐ తీసుకోవాల్సి ఉండగా చేపట్టలేదని ముద్రణాలయ సిబ్బంది చెపుతున్నారు. పెద్దనోట్లరద్దు తర్వాత బ్యాంకుల్లో చిన్ననోట్ల మార్పిడి కూడా చెలామణి అంతంతమాత్రంగానే ఉంది. వీటికితోడు బ్యాంకు ఎటిఎంలలో పది, 50నోట్లు అంతగా రావడంలేదు. కొత్తగాప్రవేశపెట్టిన 200 నోట్లు ఎటిఎంలలో అంతంతమాత్రంగానే కనిపిస్తున్నాయి. వీటికి కారణం ఎటిఎంయంత్రసామగ్రిని ఈనోట్లకు అనుగుణంగా మార్చాల్సి ఉంటుంది. వీటిని మారిస్తే కొత్త ఐదువందలు, రూ.2వేల నోట్లు తీసుకోవడం కష్టం అవుతున్నది. అందువల్లప్రత్యామ్నాయంగా నాణేలను సైతంముద్రించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఏఏ డినామినేషన్లలో నాణేలనుముద్రిస్తున్నారన్న అంశం మాత్రం అత్యంత గోప్యంగా ఉంచుతారు. అన్నీ పూర్తయి రిజర్వుబ్యాంకుకు చేరిన తర్వాత మాత్రమే అధికారికంగాప్రకటన జారీచేస్తారని తేలింది.



కార్పొరేట్ ఫలితాలే దిక్సూచి

గతవారం అంతా రికార్డులే!

ముంబై, జనవరి 13: గడిచిన వారం దేశీయ స్టాక్ మార్కెట్లలో సరికొత్త రికార్డుల పర్వం నడిచింది. శుక్రవారంతో ముగిసిన వారంలో సెన్సెక్స్, నిఫ్టీ పలుమార్లు చరిత్రాత్మక గరిష్ఠాలను అందుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 438 పాయింట్లు పెరిగి 34,592వద్ద నిలవగా, నిఫ్టీ 122 పాయింట్లు పెరిగి 10,681 వద్ద ముగిసింది. వెరసి కొత్త గరిష్ఠాల రికార్డులు నెలకొల్పాయి. ఈ బాటలో బిఎస్ఇలో మిడ్‌క్యాప్ సూచీలు 0.4శాతం పుంజుకోగా, స్మాల్‌క్యాప్ సూచీలు మరింత అధికంగా 1.5శాతం దూసుకెళ్లింది. సెన్సెక్స్ దిగ్గజాలలో కోల్‌ఇండియా 10.5శాతం పెరిగి నాన్‌కోకింగ్ కోల్ ధరలను పెంచ డం ఈ కౌంటర్‌కు జోష్‌నివ్వగా, మూడవ త్రైమాసి క అంచనాలతో ఇన్ఫోసిస్ 6.5శాతం ఎగసింది. ఈ బాటలో టిసిఎస్, విప్రో 3శాతం బలపడగా, ఆర్‌ఐఎల్ 2.5శాతం పుంజుకుది. అయితే భారతీఎయిర్ టెల్ దాదాపు 6శాతం పతనం కాగా, ఎస్‌బిఐ, యాక్సిస్ 1.5శాతం చొప్పున డీలాపడ్డాయి. వచ్చే వారం దేశీయ స్టాక్ మార్కెట్లలో కార్పొరేట్ ఫలితాలే ప్రధానంగా ట్రెండ్‌ను నిర్దేశించే అవకాశమున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. సెంటిమెంటును ప్రభావితం చేసే ప్రధాన అంశాలు కొరవడటంతో ఇన్వెస్టర్లు కంపెనీల మూడవ త్రైమాసిక ఫలితాలపై దృష్టిపెట్టనున్నట్లు తెలియజేశారు. శుక్రవారం 12న మార్కెట్లు ముగిశాక సాఫ్ట్‌వేర్ సేవల దిగ్గజం ఇన్ఫోసిస్ మూడవ త్రైమాసిక పనితీరును వెల్లడించింది. పటిష్ట ఫలితాలతోపాటు ఆశావహ గైడెన్స్ ప్రకటించడంతో సోమవారం 15న ఇన్ఫీ కౌంటర్ వెలుగులో నిలిచే వీలున్నట్లు నిపుణులు పేర్కొన్నారు. వచ్చే వారం మూడవ త్రైమాసికం పనితీరును వెల్లడించనున్నట జాబితాలో భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌యుఎల్, జీ, అల్ట్రాటెక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, కొటక్ మహీంద్రా బ్యాంకు, విప్రో, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదాని పోర్ట్స్, ఎస్‌బ్యాంకు తదితర పలు కంపెనీలున్నాయి. డిసెంబరు నెలకు టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణ గణాంకాలను ప్రభుత్వం సోమవారం విడుదల చేయనుంది. నవంబర్‌లో డబ్ల్యూపిఐ 8 నెలల గరిష్టం 3.9 శాతాన్ని తాకిన సంగతి తెలిసిందే. కాగా, డిసెంబరు నెలకు రిటైల్ ధరల ద్రవ్యోల్బణం 5.21శాతానికి ఎగసింది. ఇది మార్కెట్లకు ప్రతికూల అంశం కాగా, పారిశ్రామికోత్పత్తి నవంబర్‌లో 8.4శాతానికి పెరగడం సానుకూల పరిణామమని విశ్లేషకులు పేర్కొన్నారు. ప్రభుత్వం శుక్రవారం ఈ గణాంకాలు విడుదల చేసింది. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్‌డే సందర్భంగా 15న అమెరికా మార్కెట్లకుసెలవుప్రకటించారు. యూకే రిటైల్ ధరల ద్రవ్యోల్బణ గణాంకాలు మంగళవారం వెల్లడికానున్నాయి. ఇదేరోజు చైనా జిడిపి డేటావిడుదల కానుంది. అంతర్జాతీయ మార్కెట్లలో ఇప్పటికే మూడేళ్ల గరిష్టానికి చేరినముడిచమురు ధరలు, విదేశీ పెట్టుబడులు, డాలరుతో మారకంలో రూపాయి కదలికలు వంటి పలు అంశాలుసైతం మార్కెట్లకు ప్రభావితం చేయగలవని విశ్లేషకులు తెలియజేశారు.



ప్రపంచ కుబేరుని భారీ విరాళం

న్యూఢిల్లీ, జనవరి 13: బిల్‌గేట్స్‌కు దాటేసి ప్రపంచ కుబేరుడిగా నిలిచిన అమెజాన్ సిఇఒ జెఫ్ బెజోస్ భారీ విరాళం ప్రకటించారు. లాభాపేక్షలేని సంస్థ ది డ్రీమ్‌డాట్‌యూఎస్‌కు 33 మిలియన్ డాలర్లను (రూ.209కోట్లను) విరాళంగా అందించినట్లు తెలిసింది. ఈ మొత్తాన్ని శరణార్థ విద్యార్థులకు కాలేజీ స్కాలర్‌షిప్‌లుగా అందించనున్నారు. జెఫ్ బెజోస్, ఆయన భార్య మెకంజీ అతిపెద్ద విరాళం అందించారని ది డ్రీమ్ డాట్‌యూఎస్‌తెలిపింది.



వెయ్యి స్కాలర్‌షిప్‌లకు ఈ నిధులను వాడనున్నట్లు పేర్కొంది. ఈ సందర్భంగా జెఫ్ బెజోస్ అమెరికాకు వచ్చిన తొలి రోజుల్ని గుర్తుచేసుకున్నారు. నాకు 16ఏళ్ల వయసున్నప్పుడు మా నాన్న అమెరికా వచ్చారు. ఒకడే ఈ దేశంలోకి అడుగుపెట్టారు. కనీసం ఇంగ్లీష్ మాటాడటం కూడా రాదు. డెలావేర్‌లో కొన్ని గొప్పన సంస్థల సాయంతో మా నాన్న ఓ గొప్ప పౌరుడిగా ఎదిగారు అని తెలిపారు. 105 బిలియన్ డాలర్లతో జెఫ్ బెజోస్ ఇటీవలే ప్రపంచ కుబేరుడయ్యారు. ఈ ఏడాది తొలి ఆరు ట్రేడింగ్ రోజుల్లోనే బెజోస్ 6.1 బిలియన్ డాలర్లను ఆర్జించినట్లు బ్లూమ్‌బర్గ్ బిలీనియర్ ఇండెక్స్ రిపోర్టు చేసింది. మైక్రోసాఫ్ట్ బిల్‌గేట్స్‌ను దాటేసి బెజోస్ ఈ స్థానాన్ని దక్కించుకున్నారు. అమెజాన్‌షేర్లు పెరుగుతూ ఉండటంతో ఆయన నికర సంపద కూడాఅంతకంతకు పెరుగుతోంది.

రికార్డుస్థాయికి విదేశీ కరెన్సీ నిల్వలు

ముంబయి, జనవరి 13: భారత్ విదేశీ కరెన్సీ నిల్వలు 1.758 బిలియన్ డాలర్ల వరకూ పెరిగి 411.124 బిలియన్‌డాలర్లకు పెరిగాయి. జనవరి ఐదవ తేదీతో ముగిసిన వారంలో కరెన్సీ నిల్వలు భారీస్థాయిలో పెకరిగినట్లు రిజర్వు బ్యాంకు వెల్లడించింది. అంతకుముందు వారంలో విదేశీ కరెన్సీ నిల్వలు 4.444 బిలియన్ డాలర్లుగా నిలిచాయి. తాజా గరిష్టంగా ముందువారం 409.366 బిలియన్ డాలర్లుగా నిలిచాయి. ఈ నిల్వలు 400 మిలియన్‌మార్కును మొదటిసారిగా గత ఏడాది సెప్టెంబరు 8వ తేదీ అధిగమించాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు కూడా 2.045 బిలియన్ డాలర్లు పెరిగి 387.149 బిలియన్‌డాలర్లకు పెరిగాయి. డాలర్ల విలువల్లో విదేశీ కరెన్సీ ఆస్తులంటే వివిధ దేశాల కరెన్సీ మార్పిడివిలువల్లో ఉన్నతేడాలను కరెన్సీ ఆస్తులుగా పరిగణిస్తారు. యూరో. పౌండ్, యెన్ వంటి కరెన్సీల మారకం విలువల్లో ఉన్న తేడాలే కరెన్సీ ఆస్తులని చెపుతున్నారు. గడచినకొన్ని వారాలుగా బంగారం నిల్వలు క్షీణించాయి. 294.4 మిలియన్‌డాలర్లు తగ్గి 20.421 బిలియన్‌డాలర్లకు చేరాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వద్ద భారత్ ఎస్‌డిఆర్‌లు 3.2 మిలియన్ డాలర్లు పెరిగి 1.514 బిలియన్ డాలర్లకు పెరిగాయి. దేశ రిజర్వుస్థాయి ఐఎంఎఫ్ వద్ద 4.2 మిలియన్‌లు పెరిగి2.039బిలియన్‌డాలర్లకు పెరిగాయి.



హెచ్‌డిఎఫ్‌సి రూ.11వేల కోట్ల నిధుల సమీకరణ

ముంబయి,జనవరి 13: హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రాధాన్యతా షేర్ల కేటాయింపు ద్వారా రూ.11,100 కోట్లు సేకరించాలని నిర్ణయించింది. సింగపూర్ ప్రభుత్వ ఇన్వెస్టరు జిఐసి, ప్రైవేటు ఈక్విటీ కెకెఆర్ అండ్‌కో ఎల్‌పిలకు వాటాలు కేటాయించి నిధులు సమీకరించే కసరత్తులు ప్రారంభించింది. తనఖాసంస్థ డైరెక్టర్ల కమిటీ శనివారం 64.3 మిలియన్ల వాటాలను ఒక్కొక్కటి రూ.1726 చొప్పున విక్రయించేందుకు నిర్ణయించారు. హెచ్‌డిఎఫ్‌సి అధికారికంగా స్టాక్ ఎక్స్ఛేంజిలకు సైతం నివేదించింది. హెచ్‌డిఎఫ్‌సి షేర్లు 1760.95వద్ద నిలిచాయి. హెచ్‌డిఎఫ్‌సి వేరుగా విడిగా కూడావాటాలను సంస్థాగత ఇన్వెస్టర్లకు కేటాయిస్తుంది. అర్హత కలిగిన సంస్థాగత ప్లేస్‌మెంట్ కింద 18.96 బిలియన్ రూపాయలు కేటాయించాలని నిర్ణయించింది. హెచ్‌డిఎఫ్‌ఇ నిధుల సమీకరణ ప్రత్యేకించి ప్రనాధాన్యత షేర్ల కేటాయింపుకే ప్రాధాన్యతనిస్తోంది. హెచ్‌డిఎఫ్‌సి తనఖా సంస్థ బ్యాంకులో 21వాతం వాటాలు కలిగి ఉంది. గతనెలలో ఈ తనఖాసంస్థ 13000 కోట్ల రూపాయలు సమీకరించేందుకు డైరెక్టర్లబోర్డు ఆమోదం పొందింది. ఆరోగ్యబీమాకు నిధులు అవసరం అవుతాయని, అలాగే బీమా సంస్థల కొనుగోలు, సమస్యాత్మక, రియల్‌ఎస్టేట్‌రంగంలో పెట్టుబడులకు నిధులు అవసరమని సంస్థచెపుతోంది. ప్రాధాన్యతాషేర్ల కేటాయింపుమొత్తం షేర్లలో 3.9 శాతంగా ఉంటుందని అంచనా. జిఐసి అనుబంధ సంస్థ 30.1 మిలియన్ల వాటాలను కొనుగోలు చేస్తుంది. కెనడాలోనిఒంటారియోమున్సిపల్ ఉద్యోగులు కూడా 10మిలియన్ వాటాలను కొనుగోలు చేస్తున్నారు. కెకెఆర్ అనుబంధ సంస్థ 9.3మిలియన్ వాటాలనుకొనుగోలుచేస్తాయని హెచ్‌డిఎఫ్‌సి వెల్లడించింది. ఫ్రాన్స్‌కుచెందిన కార్మిగ్నాక్ గ్రూప్ ప్రాధాన్యతా షేర్లుకొనుగోలు చేస్తోంది. అలాగే భారత్‌కు చెందిన ప్రేమ్‌జీ ఇన్వెస్ట్ పాల్గొంటున్నది.



జాయింట్ వెంచర్‌గా ఐడిఎఫ్‌సి, కేపిటల్ ఫస్ట్

ముంబై, జనవరి 13: ఐడిఎఫ్‌సి బ్యాంకు, కేపిటల్ ఫస్ట్ విలీనంపై ఎట్టకేలకు స్పష్టతవచ్చింది. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థ కేపిటల్ ఫస్ట్, ఐడిఎఫ్‌సి సంస్థలు శనివారం ధృవీకరించాయి. ఈ విలీనం ద్వారా ఒక జాయింట్ వెంచర్‌గా ఏర్పడనున్నట్లు వెల్లడించాయి. వీటి ఆమోదానికి సంబంధించిన అన్ని అనుమతులను పొందిన తరువాత సుమారు 64లక్షల మంది వినియోగదారులు రూ.1.4కోట్ల ఆస్తులతో ఈ జాయింట్ సంస్థ ఆవిర్భవిస్తుంది. మరోవైపు ఈకంపెనీకి బిపిల్ జెమానీ మధ్యంతర సిఇఒగా ఉండనున్న నేపథ్యంలో తక్షణమే ఆయన ఐడిఎఫ్‌సి సిఎఫ్ఒ పదవికి రిజైన్ చేశారు. అలాగే కేపిటల్ ఫస్ట్ ఫౌండర్ వైద్యనాథన్ కొత్త సంస్థకు ఎండీ, సిఇఒగాను, ఐడిఎఫ్‌సికు చెందిన రాజీవ్‌లాల్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఉంటారు. ఈఒప్పందం ప్రకారం20కేపిటల్ ఫస్ట్ షేర్లకుగాను, ఐడిఎఫ్‌సి 139షేర్లు దక్కను న్నాయి. కొత్త ఇటీవల శ్రీరామ్ సిటీ యూనియన్‌తో విలీనాన్ని రద్దుచేసుకున్న ఐడిఎఫ్‌సి ఇదేవిధంగా కేపిటల్ ఫస్ట్‌తో విలీనాన్ని కూడా రద్దు చేసుకోనుందని వార్తలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో కంపెనీ అధికారిక ప్రకటన ప్రాధాన్యతను సంతరించుకుంది.



గో ఎయిర్ సంక్రాంతి ఆఫర్!

న్యూఢిల్లీ, జనవరి 13: విమానయాన సంస్థ గో ఎయిర్ డిస్కౌంట్ ధరల్లో విమాన టికెట్లను ఆఫర్ చేస్తోంది. అన్ని ఛార్జీలు కలుపుకొని రూ.1157లకే టికెట్లను అందిస్తున్నట్లు ప్రకటించింది. ఫ్లై స్మార్ట్, సేవ్ మోర్ స్కీం కింద ఈ ఆఫర్ తీసుకొచ్చింది. ముఖ్యంగా పండగసీజన్, న్యూ ఇయర్, లాంగ్ వీకెండ్ సందర్భంగా తమ కస్టమర్లకు గొప్ప అనుభవాన్ని అందించాలని భావిస్తున్నామని గో ఎయిర్ ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. ఈ డిస్కౌంట్ పాటు గోఎయిర్ యాప్ ద్వారా టికెట్లను బుక్ చేసుకుంటే 10శాతం అదనపు తగ్గింపు కూడా లభ్యం. ఇలా వన్ వేలో రూ.250 తగ్గింపును, రిటర్న్ టికెట్ బుకింగ్‌పై 500ఆఫర్ చేస్తోంది. జనవరి 22తో ఈ ఆఫర్ బుకింగ్స్ ముగుస్తాయి. ఇలా బుక్ చేసుకున్న టికెట్ల ద్వారా 1, ఫిబ్రవరి నుంచి 15, ఏప్రిల్ దాకా ప్రయాణించవచ్చు. గోఎయిర్ వెబ్‌సైట్ ప్రకారం హైదరాబాద్-లక్నో రూ.3002, హైదరాబాద్-అహ్మదాబాద్ రూ.3362, లక్నో-హైదరాబాద్ టికెట్ ధర రూ.3574గాను నిర్ణయించింది. అలాగే లక్నో-ఢిల్లీ టికెట్ రూ.1,455, ఢిల్లీ-లక్నో రూ.1,588, బెంగళూరు-కొచ్చి రూ.1,703, పుణె-బెంగళూరుకురూ.2,196, గౌహతి-కోల్‌కతా రూప.2,244, పుణె-అహ్మదాబాద్ రూ.2,405, ఢిల్లీ-పాట్నా రూ.3,104ధరల్లో టికెట్లను అందిస్తోంది. వీటితో పాటు ఇతర మార్గాల్లో అందిస్తున్న తగ్గింపు ధరల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. సాధారణ కాన్సిలేషన్, రీ బుకింగ్ ఈ ఛార్జీలు వర్తిస్తాయి. గ్రూప్ బుకింగ్‌లకు ఈ తగ్గింపు వర్తించదని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది.



తమిళ చెరకు రైతులకు ఒకే విడతగా బకాయిలు

మంత్రి తంగమణి అధ్యక్షతన మిల్లర్లతో సమావేశం

చెన్నై,జనవరి 13: తమిళనాడులోని ప్రైవేటురంగంలో ఉన్న చక్కెరమిల్లులన్నీ ఒకే విడతగా చెరకు రైతుల బకాయిలను చెల్లించేందుకు నిర్ణయించాయి. వీటిమొత్తం రూ.8-12 కోట్ల రూపాయలు ఉంటాయని అంచనా. దీనివల్ల రాష్ట్రప్రభుత్వం సూచించిన ధరతో వచ్చిన తేడాను మిల్లర్లు రైతులకు నేరుగా చల్లించేందుకు వెసులుబాటు కలిగింది. స్వల్పకాలికంగా ఇబ్బందులన్నా చెరకుధరల నిర్ణయంలో దీర్ఘకాలిక స్థిరత్వం కోసం వడ్డీనిసైతం భరించాల్సి వస్తోంది. తమిళనాడులో మొత్తం మిల్లర్ల సంఘం చెరకు ధరలపరంగా రెవెన్యూ షేరింగ్ విధానాన్ని అనుసరించాలని నిర్ణయించాయి. ప్రస్తుతం అక్టోబరు-నవంబరు సీజన్ నుంచే రెవెన్యూషేరింగ్ పద్ధతిలో ముందుకు వెళ్లాలని యోచిస్తున్నాయి. పరిశ్రమ వర్గాల అంచనాలప్రకారం రూ.200కోట్లవరకూ రైతులకు చెల్లించాలిసి ఉంటుంది. చెరకు రైతులతో జరిగిన బకాయిల ఒప్పందం ప్రకారం కంపెనీలు ఈ మొత్తం రాబడిషేరింగ్‌పద్ధతిని అనుసరించాలని చూస్తున్నాయి. దక్షిణభారత చక్కెర మిల్లుల సంఘం అధ్యక్షుడు జి.పెరియస్వామి మాట్లాడుతూ కంపెనీలు టన్నుకు 40 వంతున ప్రతి ఏటా సరఫరాచేసిన చెరకుకు నాలుగేళ్లపాటు చెల్లిస్తారు. 2013-14నుంచి 2016-17 చెరకు సీజన్లలో ఈ ధరలు ఉంటాయి.రాష్ట్ర ప్రభుత్వం, చెరకు రైతులతో జరిగిన సమావేశంలో రాష్ట్రప్రభుత్వ సలహా ధరను నాలుగేళ్లపాటు అమలుచేయరని ఆయన అన్నారు. ఈ నాలుగేళ్లకాలంలో చక్కెర కంపెనీలు ఈ మద్దతుధరను చెల్లించవు. సలహాధర కేవలం సిఫారసు ధర మాత్రమేనని, సూచించిన ధర కాదని మిల్లర్లు వాదిస్తున్నారు. చక్కెరధరల ఆధారంగాను, వాటి ఉప ఉత్పత్తుల ధరల ఆధారంగా రెవెన్యూ షేరింగ్ ఫార్ములాను అనుసరించాలని ధృఢంగా నిర్ణయించాయి. అయితే రైతులు మాత్రం రాష్ట్రప్రభుత్వ సలహాధర కింద బకాయి ఉన్న రూ.1200 కోట్లు చెల్లించాలని డిమాండ్‌చేస్తున్నారు విద్యుత్‌మంత్రి పి.తంగమణి ఆధ్వర్యంలో గత వారంలో ఈ సమావేశాలు జరిగాయని తేలింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ బకాయిలను వన్‌టైమ్ పరిష్కారం కింద చెల్లించాలనినిర్ణయించింది. పండుగ సందర్భంగా చక్కెరమిల్లులు రైతులకు ఈబకాయిలు చెల్లింపులను ప్రారంభించాలని మంత్రిసూచించారు. తమిళనాడులో చక్కెర ఉత్పత్తి 12 లక్షల టన్నుల చక్కెరను ఉత్పత్తిలక్ష్యంగా నిర్దేశించింది. చెరకు రైతుల నుంచి మొత్తం 119 లక్షల టన్నుల చెరకును సేకరిస్తోంది. ప్రస్తుతం 2018-19చెరకు సీజన్‌లో ఈ ఉత్పత్తి సగానికి పైగా తగ్గుతుందని అంచనా. సాగునీటి సరఫరా కొరత గడచిన నాలుగేళ్ల నుంచి కొనసాగుతుండటంతో వచ్చే సీజన్‌లో ఉత్పత్తి తగ్గుతుందని వ్యవసాయ రంగ నిపుణులు సైతం అంగీకరిస్తున్నారు.



అమెజాన్‌కు ఐదుశాతం వాటాల విక్రయం

ముంబయి, జనవరి 13: షాపింగ్‌రిటైల్‌చైన్ షాపర్స్ స్టాప్ మొత్తం షేర్లలో ఐదుశాతం అమెజాన్ డాట్‌కామ్‌కు కేటాయించినట్లు వెల్లడించింది. దీనివల్ల రూ.179.26 కోట్లు రాబడివస్తున్నట్లు వెల్లడించింది. ఎన్‌వి ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్స్ ఎల్‌ఎల్‌సి అమెజాన్‌కు పెట్టుబడుల విభాగంగా వ్యవహరిస్తోంది. బిఎస్ఇలో దాఖలుచేసిన ఫైలింగ్ ఆధారంగా ఈ వివరాలు వెల్లడిఅయ్యాయి. మొత్తం 43,95,925 ఈక్విటీ వాటాలను రూ.5ముఖ విలువ కలిగినవి రూ.407.78 మార్కెట్ ధరకు కేటాయించింది. ఈమొత్తం రూ.179.26 కోట్లుగా ఉంటుందని షాపర్స్‌స్టాప్ వెల్లడించింది. కంపెనీ అమెజాన్ డాట్‌కామ్ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్స్ ఎల్‌ఎల్‌సితో సెప్టెంబరులోనే నిరవధిక ఒప్పందం చేసుకుంది. ప్రాధాన్యతా క్రమంలో వాటాలనుజారీ చేస్తుంది. ఈ డీల్ ప్రకారం షాపర్స్ స్టాప్ అవె ఎజాన్ మార్కెట్ ప్లేస్‌పై సొంత బ్రాండ్‌స్టోర్‌ను కలిగి ఉంటుంది. 2016 నుంచి కూడా ఈరెండు కంపెనీలు భాగస్వామ్యం కొనసాగుతోంది. షాపర్స్‌స్టాప్ ప్రైవేటు, సొంతబ్రాండ్లు, స్టాప్ కాషిస్, హాట్‌కర్రీ,ఆర్ వంటివిరాకోస్టార్ ఇతర ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తోంది. అమెజాన్‌లో ఏర్పాటయ్యే స్టోర్‌లో మొత్తం 400 కేటగిరీల ఉత్పత్తులను మార్కెట్ చేస్తుంది. వీటిలోదుస్తులు, పాదరక్షలు, సౌందర్య రక్షణ ఉత్పత్తులు, ఇతర సామగ్రి ఉంటాయి.

ఏడువారాల గరిష్టస్థాయికి బులియన్ మార్కెట్

న్యూఢిల్లీ, జనవరి 13: బంగారం ధరలు బులియన్ మార్కెట్లలో ఏడువారాల గరిష్టస్థాయికి పెరిగాయి. పదిగ్రాముల బంగారం రూ.30,750లకు పెరిగింది. విదేశీ మార్కెట్ల ధోరణులు, స్థానిక కొనుగోళ్లు ఇందుకు మద్దతునిచ్చాయి. వెండిధరలు కూడా కిలో ఒక్కింటికి రూ.100లు పెరిగి రూ.39,900లుగా ట్రేడింగ్ కొనసాగింది. పారిశ్రామిక యూనిట్లు, నాణేల తయారీదారులు కొనుగోళ్లు పెంచడమే ఇందుకు కారణం. స్పాట్‌మార్కెట్ల లో కూడా బంగారంధరలు కొంత పెరిగినట్లు బులియన్‌ట్రేడర్లు వెల్లడించారు. అంతర్జాతీయంగా కూడా పసిడి ధరలు1.17శాతం పెరిగి ఔన్స్ ఒక్కింటికి 1337.40 డాలర్లుగా నిలిచాయి. వెండిధరలు కూడా 1.44 శాతంపెరిగి ఔన్స్ ఒక్కింటికి 17.21 డాలర్లుగా నమోదయ్యాయి. దేశరాజధాని పరిసర బులియన్ మార్కెట్లలో బంగారం 99.9 కేరట్లు, 99.5స్వచ్ఛమైన బంగారం రూ.100 పెరిగి 30,750, 30,600 రూపాయలుగా కొనసాగింది. గడచిన నవంబరు 18వ తేదీ నాటిధరలు తిరిగి నమోదయ్యాయి. గడచిన రెండురోజుల్లో పసిడి రూ.175 లు లాభపడింది. సవర్లలో చూస్తే పసిడి ఎనిమిదిగ్రాములు రూ.24,700గాట్రేడింగ్ జరిగింది. అదేరీతిలో వెండిధరలు కూడా బలపడ్డాయి. కిలో ఒక్కింటికి రూ.100 పెరిగి రూ.39,900గా నమోదయింది. వారం వారం పంపిణీకింద రూ.40 పెరిగి రూ.39,120గా కిలో ధరలు పలికాయి. వెండి నాణేలు కూడా ప్రతి వందనాణేల కొనుగోలుకు 74 వేలు, విక్రయాలకు 75 వేలు చొప్పున పెరిగాయి.



ఐడియా కస్టమర్లకు బూస్ట్

న్యూఢిల్లీ, జనవరి 13: టెలికాం రంగంలో వొడాఫోన్- ఐడియా మెగా విలీనానికి మరో కీలక ముందడుగు పడింది. తాజాగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ఆమోదం తెలిపిందని ఐడియా సెల్యూలార్ తెలిపింది. ఇక ఫైనల్‌గా రెండు కంపెనీలకు టెలికామ్ విభాగం నుంచి తుది ఆమోదం రావాల్సి ఉంది. దీంతో ఈ డీల్ అమల్లోకి వస్తుంది. టెలికాం రంగంలోకి దూసుకొచ్చిన రిలయన్స్‌జియో పోటీని తట్టుకునే వ్యూహంలో భాగంగా ఈ మెడాడీల్‌కు పునాది పడింది. గత ఏడాది మార్చిలో బ్రిటన్ టెలికం దిగ్గజం వొడాఫోన్ గ్రూపునకు చెందిన భారతీయ విభాగం, ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన ఐడియా సెల్యూలార్‌తో విలీనం కాబోతున్నట్లు వెల్లడించాయి. 23 బిలియన్ డాలర్ల విలువైన, 35 శాతం మార్కెట్ వాటాతో ఈ అతిపెద్ద విలీనానికి ఇరు సంస్థలు అంగీకరించాయి. అటు అక్టోబర్‌లో ఐడియా వాటాదారులు వొడాఫోన్‌తో విలీనానికి ఆమోదం తెలిపారు. ఇప్పటికే మార్కెట్ రెగ్యులేటరీ సెబి, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్స్ ఇచ్చే తుది ఆమోదంతో ఏడాది జూన్ నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని రెండు కంపెనీలు యోచిస్తున్నాయి. ఈ ఉమ్మడి సంస్థలో బ్రిటిష్ కంపెనీ 45.1 శాతం వాటా, ఐడియా పేరెంట్ సంస్థ ఆదిత్య బిర్లా గ్రూపు 26శాతం వాటా కలిగి ఉంటుంది. మిగిలిన 28.9శాతం ఇతర వాటాదారుల సొంతం. ప్రస్తుతం భారతదేశంలో నంబర్ 2, 3 స్థానాల్లో కొనసాగుతున్న వొడాఫోన్ ఇండియా, ఐడియాల జాయింట్ వెంచర్ సంస్థ ఆవిష్కారంతో ప్రపంచ రెండవ అతిపెద్ద టెలికాం భారతి ఎయిర్‌టెల్‌కు గట్టిపోటీగా నిలుస్తుందని అంచనా.

హెచ్‌టి మీడియా నికరలాభం రూ.124.3కోట్లు

ముంబయి, జనవరి 13: హిందూస్థాన్‌టైమ్స్,మింట్ దినపత్రికలముద్రణ సంస్థ హెచ్‌టిమీడియా డిసెంబరునెల త్రైమాసికంలో నికరలాభాలను 36శాతంపెరిగినట్లుప్రకటించింది. ముడిసరుకుల ధరలు తగ్గడం, ఇతర వ్యయాలను నియంత్రించడం వల్లనే లాభాలుపెరిగాయి నికరలాభాలు మూడోత్రైమాసికంలో రూ.91.3 కోట్లనుంచి రూ.124.3 కోట్లకు పెరిగాయి. రాబడులు మాత్రం స్వల్పంగా తగ్గాయి. 2.19శాతం క్షీణించి రూ.689.3 కోట్లకు తగ్గినట్లు తేలింది. గతఏడాది ఇదే కాలంలో రూ.704.7 కోట్లవరకూ తగ్గాయి. కంపెనీ దినపత్రికలతోపాటుఎఫ్‌ఎం రేడియో స్టేషన్లను కూడా నిర్వహిస్తోంది.ఫీవర్ 104, రేడియో నష్టాల పేరిట ఎఫ్‌ఎంరేడియోలు పనిచేస్తున్నాయి. వ్యాపార ప్రకటనల ద్వారారాబడులు 3శాతం తగ్గిరూ.452కోట్లకు చేరినట్లు కంపెనీ వివరించింది. అయితేముడిసరుకులధరలు తగ్గడం వల్ల ఈ తగ్గుదలను జీర్ణించుకోగలిగింది. అంతేకాకుండా ఇతర వ్యయాలు కూడా 178.9 కోట్లనుంచి రూ.168.3 కోట్లకు తగ్గాయి. ఉద్యోగుల ఖర్చులు కూడా 10.2శాతం తగ్గి రూ.129.9 కోట్లకు చేరాయి. ఇతర ఖర్చులు 14.1 శాతం తగ్గి రూ.185.1 కోట్లకు చేరాయి. ఎబిట్‌డా ప్రకారం చూస్తే 20.4శాతంపెరిగింది. అంతకుముందు ఏడాది 165.2 కోట్లు ఉంటే ఈ ఏడాది 199.1 కోట్లకు పెరిగింది. ఎఫ్‌ఎంరేడియోఫీవర్ 104ప్రకారంచూస్తే రాబడులు నాలుగు స్టేషన్లు ఢిల్లీ,ముంబయి, కోల్‌కతా, బెంగళూరుల్లో ఐదు శాతంపెరిగి రూ.47 కోట్లకు చేరాయి హెచ్‌టి మీడియాలో డిజిటల్‌రాబడులు చూస్తే వెబ్‌సైట్ షైన్‌డాట్‌కామ్ రాబడులు 24శాతం తగ్గి రూ.28కోట్లకు పెరిగాయి. ఆంగ్ల పత్రిక బిజినెస్ తగ్గితే హిందీ బిజినెస్ మాత్రం వృద్ధితో ఉందని హెచ్‌డి మీడియా ఛైర్‌పర్సన్ శోభనాభర్తియా వెల్లడించారు.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	90
డ్రెస్డ్	(Dressed)	112
విత్ స్కిన్	(with skin)	162
స్కిన్‌లెస్	(Skinless)	185

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (14 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60		(Retail Price Rs.4.60)
విజయవాడ	400	Vijayawada
గోదావరి	400	Godavari
విశాఖపట్నం	400	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	444	Mumbai
న్యూఢిల్లీ	443	New Delhi
కోల్‌కతా	440	Kolkata
బెంగళూరు	405	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	13 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30180	30090
22 క్యారెట్లు (10గ్రా)99.5	28300	28210
వెండి .999 (కేజీ)	41832	42051
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30150	30070
22 క్యారెట్లు (10గ్రా)99.5	28270	28190
వెండి .999 (కేజీ)	41815	42045
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30210	30090
22 క్యారెట్లు	28330	28210
వెండి బార్ (కేజీ)	41824	42066
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30250	30010
22 క్యారెట్లు (10గ్రా)	28370	28220
వెండి (కేజీ)	41864	42074
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30210	30090
22 క్యారెట్లు (10గ్రా)99.5	28330	28210
వెండి .999 (కేజీ)	41832	42051
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30210	30090
22 క్యారెట్లు	28330	28210
వెండి బార్ (కేజీ)	41832	42059

హెలికాప్టర్ కూలిపోవడంతో ఏడుగురి మృతి

మృతుల్లో ఒఎన్‌జిసి అధికారులు

ముంబయి, జనవరి 13: ప్రభుత్వరంగంలోని ఒఎన్‌జిసి ఉద్యోగులతోపాటు ఏడుగురుని తీసుకుని వెళుతున్న హెలికాప్టర్ ముంబయి తీరంలో కుప్ప కూలిపోవడంతో మొత్తం ఏడుగురు ఒఎన్‌జిసిఉద్యోగులతోసహా చనిపోయారు. ఇప్పటివరకూ ఐదు మృతదేహాలను వెలికితీసారు. పవన్‌హ్యాన్స్ హెలికాప్టర్ జుహూఎయిర్‌పోర్టునుంచి ఉదయం 10.20 గంటలకు పైకిలేచిన వెంటనే అదృశ్యమైందని అంచనా. ఒఎన్‌జిసి వివరాల ప్రకారం చూస్తే హెలికాప్టర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థతో ఒఎన్‌జిసి చెక్ పాయింట్ పాపా వద్దకు వెళ్లేంతవరకూ టచ్‌లోనే ఉందని వెల్లడైంది. తీరానికి 30 నాటికల్ మైళ్ల దూరానికి వెళ్లిన 15 నిమిషాల తర్వాత సంకేతాలు అందలేదని తేలింది. వివరాల ప్రకారం చూస్తే విటి పిడబ్ల్యుఎ రిజిస్ట్రేషన్‌తో ఉన్న హెలికాప్టర్ డాఫిన్ ఎన్ 3 బయలుదేరి ముంబయి తీరంలోని ఆయిల్ రిగ్‌ను చేరుకోవాల్సి ఉంది. ఒఎన్‌జిసి డిజిఎం పంకజ్ గార్గ్, వికె బిందులాల్‌బాబు మృతదేహాలు రికవరీ అయ్యాయి. హెలికాప్టర్ శకలాలనుంచి ఆర్. శరవణన్, పిఎన్‌శ్రీనివాసన్, జోస్‌యాంథోనీ మృతదేహాలుకూడా లభించాయి. పైలట్లు కెప్టెన్ ఒహాత్కర్, కెప్టెన్ కాటోచ్‌లుకూడా హెలికాప్టర్ కూలిన సంఘటనలోనే చనిపోయినట్లు తేలింది. ఒఎన్‌జిసి కోస్ట్‌గార్డు, ఇండియన్ నేవీ నౌకలు చనిపోయిన వారికోసం అన్వేషణ సాగిస్తున్నాయి. భారత నౌకాదళంలో ఉన్న స్టీల్త్ ఫ్రిగేట్ ఐఎన్‌ఎస్ తేగ్‌ను అన్వేషణకువినియోగిస్తున్నట్లు తెలిపింది. అలాగే నిఘా విమానం పి 8 ఐ కూడా మృతదేహాలను గుర్తించే పనిలో ఉంది. దామన్ సమీపంలో దహాను వద్ద డార్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్ హెలికాప్టర్లు కూడా అన్వేషణకు నియమించినట్లు వెల్లడించారు. కొన్ని శకలాలను గుర్తించామని అధికార ప్రతినిధి వెల్లడించారు. కేంద్ర పెట్రోలియం మంత్రి ధర్మేంద్రప్రధాన్ మాట్లాడుతూ రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడామని, కోస్ట్‌గార్డ్ సహాయం అవసరమని కోరిన వెంటనే రంగంలోకి దిగాయని అన్నారు. ఒఎన్‌జిసి సిఎండి ఇప్పటికే ముంబయి తీరానికి వెళ్లారని అన్నారు. పౌర విమానయానశాఖ డైరెక్టర్ జనరల్ అధికారులు మాట్లాడుతూ హెలికాప్టర్ విమాన ప్రమాద విచారణ విభాగం పవాన్‌హ్యాన్స్ కుప్పకూలిన సంఘటనపై విచారించి నివేదిక ఇస్తుందని వెల్లడించింది. తీవ్రస్థాయి ప్రమాదాలు జరిగిన తరుణంలో ఎఎఐబి విమానశాఖలో అత్యున్నతస్థాయి సంస్థగా విచారణ చేపట్టి మంత్రిత్వ శాఖకు నివేదిక ఇస్తుంది. పౌర విమానయానశాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.

ఇండియా కోస్ట్ గార్డు నౌక సమాచారం అందుకున్న వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి వెంటనే శకలాలను గుర్తించి ఒక మృతదేహాన్నిసైతం తీసుకురాగలిగిందని సిన్హా వెల్లడించారు. 2003లో కూడా డజను మందికి పైగా ఒఎన్‌జిసి హెలికాప్టర్ కుప్పకూలిన సంఘ టనల్లోనే మృతిచెందారు. సముద్ర గర్భంలో చము రు అన్వేషణ స్థలాలకు వెళుతున్న తరుణంలోనే ఈ హెలికాప్టర్ కూలిపోయింది.



ముంబయి తీరంలో హెలికాప్టర్ కుప్పకూలిపోయిన సంఘటనలో మృతిచెందిన ఒఎన్‌జిసి ఉద్యోగులకోసం గాలిస్తున్న ఇండియా కోస్ట్‌గార్డు నౌకాదళం సిబ్బంది

న్యాయవ్యవస్థ పరిరక్షణకోసమే మాట్లాడా

సుప్రీం జడ్జి జోసెఫ్ కురియన్



జోసెఫ్ కురియన్

న్యూఢిల్లీ, జనవరి 13: సుప్రీంకోర్టులో కేసుల కేటాయింపులో ప్రధాన న్యాయమూర్తి కొందరు జడ్జిలకే కేటాయింపులు చేస్తుండటంపై విమర్శించిన నలుగురు సీనియర్ న్యాయమూర్తుల్లో ఒకరైన జస్టిస్ కురియన్ జోసెఫ్ శనివారం మాట్లాడుతూ తాము లేవనెత్తిన అంశాలు సత్వరమే పరిష్కారమౌతాయని భావిస్తున్నట్లు వెల్లడించారు. న్యాయవ్యవస్థ, న్యాయంకోసం మాత్రమే తాను మాట్లాడానని అన్నారు. తాము ఇచ్చిన సలహాలు, సూచనలనుసైతం ఆయన తిరస్కరించి క్రమశిక్షణ ఉల్లంఘించారని, తాము లేవనెత్తిన అంశాలతో ఇకవయందు పాలనా యంత్రాంగంలో మరింత పారదర్శకత వస్తుందని భావిస్తున్నట్లు వెల్లడించారు. కేవలం న్యాయవ్యవస్థ పరిరక్షణకోసం, న్యాయంకోసం మాత్రమే తాము మాట్లాడామని, అంతకుమించి మరేమీలేదన్నారు. జోసెఫ్ తన మాతృభాష మళయాళంలో స్థానిక ఛానెళ్లకోసం మాట్లాడారు. ఆయన వంశీకుల సొంత ఇల్లు కలాడీలోనే ఉంది. కొన్ని కీలక అంశాలను లేవనెత్తామని, ఖచ్చితంగా ఇది పరిష్కారమౌతుందనే భావిస్తున్నట్లు జోసెఫ్ వెల్లడించారు. న్యాయ వ్యవస్థపై ప్రజలు మరింత నమ్మకం పెంచుకు నేందుకు వీలుగానే తాము ఈ అంశాలను లేవనెత్తామన్నారు. సుప్రీం న్యాయ వ్యవస్థను పరిరక్షించలేనిపక్షంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగించలేదని అన్నారు. సీనియర్ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్, ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రాను ముందురోజు ఉదయమే కలిసి సంస్థకు నష్టం కలిగించే అంశాలను ప్రస్తావించారు. కొన్ని కీలక అంశాలను ప్రస్తావిస్తూ సిజెఐకు లేఖ కూడా రాసినట్లు వెల్లడించారు.

సుప్రీంతరహాలోనే కేంద్ర మంత్రులు నోరు విప్పాలి

కేంద్ర మాజీ మంత్రి, బిజెపి ఎంపి యశ్వంత్ సిన్హా

న్యూఢిల్లీ, జనవరి 13: భారతీయ జనతా పార్టీకి చెందిన నాయకులు, కేంద్ర మంత్రులుసైతం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల తరహాలో నోరు విప్పాలని కేంద్ర మాజీ మంత్రి ఎంపి యశ్వంత్ సిన్హా పిలుపునిచ్చారు. భయాన్ని వదిలి స్వతంత్రంగా తమ వాణి, బాణి వినిపించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు రావాలని ఏ తరహాలో చీఫ్ జస్టిస్‌కు వ్యతిరేకంగా నలుగురు న్యాయమూర్తులు గళం విప్పారో అదేతీరున రావాలని ఆయన కోరారు. కేంద్ర మాజీ మంత్రి అయిన సిన్హా 1975-77 నాటి అత్యవసర పరిస్థితులను అధిగమించేందుకు ప్రతిఒక్కరూ ముందుకురావాలన్నారు. పార్లమెంటు స్వల్పకాలిక సమావేశాలపై కూడా ఎంపిలు ముందుకు రావాలన్నారు. పార్లమెంటు రాజీపడిపోతోందని, సుప్రీంకోర్టు సజావుగా సాగకపోతే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అన్నారు.



యశ్వంత్ సిన్హా

నలుగురు సీనియర్ న్యాయమూర్తులు ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని చెపితే.. తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని అన్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థ ఉందని విశ్వసించిన ప్రతిఒక్కరూ గళం విప్పాలని కోరారు. భయాలను వదిలి స్వేచ్ఛగా మాట్లాడాలని అన్నారు. సిన్హా సుప్రీం విషయమై మాట్లాడుతూ అది సుప్రీంకోర్టు వ్యవహారమని అన్నారు. సుప్రీం చీఫ్ జస్టిస్ ఎలాఅయితే వ్యవహరిస్తున్నారో.. ప్రధాని నరేంద్ర మోడీకూడా అదే సమానత్వంతో ఉన్నారని, ఎంపిలు, మంత్రులు కూడా గళం విప్పి మాట్లాడాలని అన్నారు. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి, కాశ్మీర్‌పై తన నిరసన గళం విప్పి అధికారపక్షాన్ని ఇరుకునపెట్టిన యశ్వంత్ అదే బాణిని కొనసాగిస్తూ తమ ప్రభుత్వంలోని కేంద్ర మంత్రివర్గ సభ్యులు కూడా ఇదే భావనలో ఉన్నారని అన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంలో సిన్హా కేబినెట్ మంత్రిగాకూడా పనిచేసారు. ఆర్థిక, విదేశాంగమంత్రిత్వశాఖలు నిర్వహించారు. రాజకీయ నాయకులు న్యాయవ్యవస్థలో ప్రమేయం ఉండకూడదని అన్నారు. ఇది ఎంత మాత్రం అంతర్గత వ్యవహారం కాదని, ప్రతి పౌరుడు 29వ తేదీ ప్రారంభం అవుతున్న బడ్జెట్ సమావేశాలపరంగా సిన్హా మాట్లాడుతూ తానెప్పుడూ గతంలో ఇలా స్వల్పకాలిక సమావేశాలు నిర్వహించడం చూడలేదని, వినలేదని ఇది ప్రజాస్వామ్యానికి ఒక హెచ్చరిక వంటిదేనన్నారు కొన్ని కేసులను కొన్ని ప్రత్యేక బెంచ్‌లను కేటాయిస్తున్న వైనంపై నలుగురు న్యాయమూర్తులు ఏఏ కేసులను ఏఏ బెంచ్‌లకు కేటాయించారో కూడా వివరించాలని ఆయన పట్టుబట్టారు. కొన్ని సునిశిత అంశాలపై పరిస్థితి అదుపు తప్పుతున్నపుడు బహిరంగంగా ప్రజల్లోకి రావడం మంచిదేనన్నారు. అయితే ప్రజలకు ఏఏ కేసులు ఏఏ బెంచ్‌లకు వెళ్లాయన్నది కూడా తెలియాలని యశ్వంత్‌సిన్హా పేర్కొన్నారు.

పటీదార్ ఉద్యమనేత హార్దిక్ పటేల్‌పై కేసు



పటీదార్ ఉద్యమనేత హార్దిక్ పటేల్

జామ్‌నగర్, జనవరి 13: విద్యారంగం, రైతుల సంక్షేమానికి సంబంధించిన జరిగిన కార్యక్రమంలో పటీదార్ ఉద్యమనేత హార్దిక్ పటేల్ రాజకీయాలు మిళితం చేసిన ప్రసంగం చేయడంతో మరో కేసును నమోదుచేసారు. జామ్‌నగర్ జిల్లాలో రెండు నెలలక్రితం జరిగిన ఈ సంఘటనపై పోలీసుల తాజా ఎఫ్‌ఐఆర్ నమోదుచేశారు. జామ్‌నగర్ గ్రామీణ సబ్‌డివిజనల్‌మేజిస్ట్రేట్ ఆర్‌కె పటేల్ మాట్లాడుతూ విద్యాసంబంధితమైన, రైతుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమానికి అనుమతినిచ్చామని, ధుతార్‌పర్‌గ్రామంలో ఈ సమావేశం కాస్తా రాజకీయ కార్యక్రమంగా నిర్వహించారని, హార్దిక్‌పటేల్ రాజకీయాలుమాట్లాడారని పటేల్ తన ఫిర్యాదులో వెల్లడించారు. జామ్‌నగర్ ఎ డివిజన్ పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఈ కేసును నమోదు చేసారు. హార్దిక్ ఆయన సన్నిహితుడు అంకిత్ ధధియా నిబంధనలను ఉల్లంఘించారని, అనుమతులు ఇచ్చిన సమావేశంకు భిన్నంగా వ్యవహరించారని అన్నారు. దధియా స్వయంగా ఎస్‌డిఎంను బహిరంగ సభేర్పాటుకు ధుతార్‌గ్రామంలో నిర్వహించేందుకుగత ఏడాది నవంబరు 4వతేదీ అనుమతికోరారని అన్నారు.

దరఖాస్తుచేసిన విధంగా కాకుండా రాజకీయాలు మాట్లాడారని ఎస్‌డిఎం తన ఫిర్యాదులో వెల్లడించారు. తాము విద్యారంగానికి సంబంధించి, రైతుల సంక్షేమానికి సంబంధించి సమావేశంకోసం అనుమతిఇస్తే అందుకుభిన్నంగా రాజకీయాలు మాట్లాడటం నిబంధనలు ఉల్లంఘించడమేనని ఎస్‌డిఎం వెల్లడించారు. జామ్‌నగర్ ఎ డివిజన్ పోలీసులు హార్దిక్ పటేల్, ధధియాలపై గుజరాత్ పోలీస్‌చట్టం 134లోని సెక్షన్ 36(ఎ), 72(2) ప్రకారం కేసులు నమోదు చేశారు.



తనిఖీలు నిర్వహిస్తున్న ఇడి అధికారులు

కర్ణాటక ఎన్నికల ప్రచారానికి రాహుల్

ఫిబ్రవరి 10-12 తేదీల్లో తొలి పర్యటన



కర్నాటకలో ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీతో కరచాలనం చేస్తున్న ప్రజలు

న్యూఢిల్లీ, జనవరి 13: కర్నాటక అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తన మొదటి పర్యటనను కర్నాటకలో వచ్చే నెల 10న నిర్వహించనున్నట్లు పార్టీ యూనిట్ ఇన్‌ఛార్జి జి. పరమేశ్వర వెల్లడించారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లోనే కర్నాటక ఎన్నికలు జరుగనున్నాయి. 225 మంది సభ్యులున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించాల్సి ఉంది. రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు పరమేశ్వర ప్రస్తుతం దేశరాజధానిలో రాహుల్ గాంధీతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలకు పార్టీపరమైన సన్నద్ధతను ఎన్నికల వ్యూహాలపై సీనియర్ నాయకులతో చర్చలు జరిపారు. ఫిబ్రవరి 10-12 తేదీల్లో రాహుల్‌గాంధీ కర్నాటకలో పర్యటిస్తారని అన్నారు. బెంగళూరు నుంచే రాహుల్ గాంధీ తన పర్యటనను ప్రారంభిస్తారు. మూడు రోజులపాటు జరిగే పర్యటనకు సంబంధించి కార్యక్రమాలను కూడా ఖరారు చేస్తున్నట్లు వివరించారు. రాహుల్ గాంధీ రైతులు, మేధావులు, విద్యార్థులు ఇతర విభిన్నరంగాలకు చెందినవారినుద్దేశించి ప్రసంగిస్తారని అన్నారు. పరమేశ్వరతోపాటు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, రాష్ట్రకాంగ్రెస్‌వర్కింగ్ అధ్యక్షుడు ఎస్‌ఆర్ పాటిల్, దినేష్ గూండూరావుకూడా పాల్గొన్నారు. పార్టీకర్నాటకఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ కూడా రాహుల్‌తో జరిగిన సమావేశంలో ఉన్నారు. మల్లిఖార్జున్ ఖర్గే, కె.రహమాన్‌ఖాన్, కెహెచ్‌మునియప్ప, ఆస్కార్ ఫెర్నాండెజ్, వీరప్ప మొయిలీ వంటి కేంద్ర మాజీ మంత్రులు, ప్రస్తుత ఎంపిలు, నాయకులు పలువురు పాల్గొన్నారు. దేశంలో పంజాబ్, కర్నాటక రాష్ట్రాలుమాత్రమే కాంగ్రెస్ పాలనలో ఉన్నాయి. వీటిని తమ పరిధిలోనికి లాక్కోవాలని బిజెపి తాపత్రయపడుతోంది.

ఎయిర్‌సెల్ మాక్సిస్ కేసులో కార్తి చిదంబరం ఇళ్లపై ఇడి దాడులు

న్యూఢిల్లీ, జనవరి 13: ఎయిర్‌సెల్ మాక్సిస్‌కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఢిల్లీ, చెన్నైలలో ఉన్న కేంద్రమాజీ మంత్రి పి.చిదంబరం కుమారుడు కార్తి చిదంబరం నివాసాలపై దాడులు నిర్వహించారు. అప్పటి ఆర్థిక మంత్రి పి.చిదంబరం మంజూరుచేసిన ఎఫ్‌ఐపిబి ఆమోదంకు దారితీసిన పరిణామాలపై ఆరా తీసారు. శనివారం ఇడి అధికారులు కార్తి చిదంబరం పలు నివాసాలపై దాడుల ఎనిర్వహించారు. ఎయిర్‌సెల్ మాక్సిస్ కేసులో మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారిక సమాచారం ప్రకారం ఢిల్లీ,చెన్నైలలో శనివారం ఉదయంనుంచి దాడులు కొనసాగాయి. గత ఏడాది డిసెంబరు ఒకటవ తేదీ ఇడి అధికారులు ఇదేతరహా దాడులను కార్తి బంధువులు, మిత్రుల ఇళ్లపై కూడా దాడులుచేసారు. విదేశీపెట్టుబడుల ప్రోత్సాహకమండలి 2006లో మంజూరుచేసిన అనుమతులపై విచారణచేస్తోంది. ఆనాటి ఆర్థిక మంత్రిగా పి.చిదంబరం పనిచేసారు. కేంద్ర మాజీ మంత్రి చిదంబరం మాట్లాడుతూ ఇదంతా తప్పుల తడకల కామెడీగా నడుస్తోందని వ్యాఖ్యానించారు. అధికారులు అందరూ కూడా క్షంతవ్యపూరిత ధోరణితో వెనుదిరిగారని అన్నారు. చెన్నై ఆవరణనుమళ్లీ తనిఖీచేసారని, జోర్బాగ్‌లో ఉన్న తన ఇంటిని కూడా తనిఖీచేసేందుకు వచ్చారన్నారు. కార్తి ఈ ఇంటిని కొనుగోలుచేసినట్లు విశ్వసించామని చెప్పారన్నారు. అయితే తాను కార్తి చెన్నైకు చెందిన నివాసితుడని, తాను ఈ ఇంటిలో ఉంటున్నానని చెప్పినట్లు చిదంబరం వివరించారు. కార్తి గుర్‌గావ్‌లో ఉన్న ఒక స్థిరాస్థిని విక్రయించారని అంతకుముందు ఈ భవనాన్ని ఒక బహుళజాతి సంస్థకు అద్దెకు ఇచ్చారన్నారు. అదే సంస్థకు 2013లో విదేశీ ప్రత్యక్షపెట్టుబడుల ప్రోత్సాహకమండలిపరంగా అనుమతులు లభించాయని ఇడి వెల్లడించింది. కార్తిచిదంబరంపై ఆరోపణలుచేసిన ఇడి ఆయనకు ఉన్న బ్యాంకు ఖాతాలు,మూసివేసేందుకు ప్రయత్నించిన బ్యాంకు ఖాతాలను స్తంభింపచేసింది. వీటికి సంబంధించి అటాచ్‌మెంట్ విధానానికి అనుగుణంగా మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో ఇడి దర్యాప్తులుచేస్తోంది. ఎయిర్‌సెల్ మాక్సిస్‌కేసులో 2006 మార్చిలో ఎఫ్‌డిఐ మంజూరయింది. కేవలం600 కోట్లకు మాత్రమే ఆమోదించే అధికారాలు అప్పటి ఆర్థిక మంత్రికి ఉన్నాయి. పరిమితులు దాటిన వాటిని ఆర్థికవ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదిస్తుంది. అయితే ఎయిర్‌సెల్ మాక్సెప్:కేసులో 800 మిలియన్ డాలర్లు అంటే రూ.3500 కోట్ల విలువైన పెట్టుబడులను అప్పటి ఆర్థికమంత్రి ఆమోదించారు. ఆర్థికవ్యవహారాల కేబినెట్ కమిటీకి వెళ్లకుండానే వీటిని మంజూరుచేసారు. ఆమోదం తర్వాతకూడా సిసిఇఎ అనుమతులను పొందలేదని ఇడి ఆరోపించింది.



కార్తి చిదంబరాన్ని ప్రశ్నిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

ఆంధ్రాబ్యాంకు మాజీ డైరెక్టర్‌పై ఇడి కేసు నమోదు

న్యూఢిల్లీ, జనవరి 13: గుజరాత్‌కేంద్రంగా పనిచేస్తున్న స్టెర్లింగ్ బయోటెక్ కంపెనీకి సంబంధించి ప్రభుత్వరంగ బ్యాంకులను మోసం చేసినందుకుగాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆంధ్రాబ్యాంకు మాజీ డైరెక్టర్ అనూప్ గార్గ్‌ను అరెస్టుచేసారు. స్టెర్లింగ్‌బయోటెక్‌మరికొందరికి ప్రభుత్వరంగ బ్యాంకులను మోసగించి రూ.5383 కోట్ల లబ్ధిని చేకూర్చారని ఇడి అనుమానించింది. ఈకేసులో మాజీ డైరెక్టర్‌కనీసం రూ.1.5కోట్లు సొమ్ము అందుకున్నట్లు ఇడి అనుమానిస్తోంది. అంతేకాకుండా ఈ సొమ్మును కోల్‌కత్తా కేంద్రంగా ఉన్న డొల్లకంపెనీల ఆధారంగా బదిలీచేసారని సందేహాలు వ్యక్తం అయ్యాయి. స్టెర్లింగ్ బయోటెక్‌గ్రూప్ డైరెక్టర్లు, వారి స్వంత చార్టెడ్ అకౌంటెంట్లు, ఆంధ్రాబ్యాంకు డైరెక్టర్ గార్గ్‌లపై కేసులు నమోదుచేసారు. ఇడి దర్యాప్తులో స్టెర్లింగ్‌బయోటెక్‌గ్రూప్‌కంపెనీలు కనీసం ఐదువేల కోట్లకుపైబడిన రుణాలను ఆంధ్రాబ్యాంకు ఆధ్వర్యంలోని బ్యాంకుల కన్సార్టియంనుంచి పొందారు. తదనంతరం వాటినినిరర్థక ఆస్తులుగా మార్చేశారు. 2016 డిసెంబరు 31వ తేదీ మొత్తం కంపెనీల రుణం స్టెర్లింగ్‌బయోటెక్, పిఎంటి మెషిన్స్ లిమిటెడ్, స్టెర్లింగ్ ఆయిల్ రీసోర్సెస్ లిమిటెడ్, స్టెర్లింగ్ సెజ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్‌లపరంగా రూ.5383 కోట్లుగా ఉంది. వీటిపై కంపెనీ సొంత ఛార్టెడ్ అకౌంటెంట్లు, కంపెనీ డైరెక్టర్లు రికార్డులు తారుమారుచేసి టర్నోవర్, పెట్టుబడులను కూడా తప్పుగా చూపించారని తేలింది. స్వదేశంలోను, విదేశాల్లోను ఉన్నవివిధ సంస్థల ఆధారంగా ఈ రికార్డుల తారుమారుజరిగిందని ఇడి అంచనావేసింది. తాజాగా సుమారు 300కిపైగా ఇలాంటి డొల్లకంపెనీలపై ఇడి నిఘావేసి దర్యాప్తుచేస్తోంది.

సుప్రీం ఫుల్ బెంచ్ సమస్యను పరిష్కరించాలి

సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్



సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశంలో పాల్గొంటున్న సభ్యులు

న్యూఢిల్లీ, జనవరి 13, ప్రభాతవార్త: సుప్రీకోర్టు ప్రధాన న్యాయమూర్తికి నలుగురు న్యాయమూర్తుల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఫుల్ బెంచ్‌ను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ శనివారం అభిప్రాయం వ్యక్తం చస్తూ ఒక తీర్మానాన్ని చేసింది. శుక్రవారం సుప్రీంకోర్టులోని నలుగురు సిట్టింగ్ న్యాయమూర్తులు ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రాపై విమర్శల వర్షం కురిపించిన సంగతి విదితమే. శనివారం ఢిల్లీలో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అత్యవసరంగా సమావేశమై ఇకనుంచి ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలు అన్నింటినీ ప్రధాన న్యాయమూర్తితో పాటు కొలీజియమ్‌లో సభ్యులుగా ఉన్న బెంచ్‌కు కేటాయించాలని, ఈ విధానం జనవరి15 నుండి అమలులోకి రావాలిని తీర్మనంలో సుప్రీంను కోరింది. దేశంలో అత్యుత్తమ న్యాయస్థానంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, ఇది దేశానికి న్యాయవ్యవస్థకు మంచిది కాదని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వికాశ్‌సింగ్ అన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు అందరం సమావేశమై సుదీర్ఘంగా అన్ని విషయాలూ చర్చించామని.. సుప్రీంకోర్టులోని అంతర్గత వ్యవహారాలపై గందరగోళం నెలకొనటం విచారకరమని అన్నారు. సమస్యను సామరస్యంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని అందుకు ఎస్‌సిబిఎతో పాటు వివిధ బార్ అసోసియేషన్లు సహకరించటానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు.

మాపై ప్రజావ్యతిరేకత లేనేలేదు: సిఎం సిద్ధరామయ్య

న్యూఢిల్లీ, జనవరి 13: కర్నాటక ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఎక్కడా లేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీని కలిసి చర్చలు జరిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ సులువుగామెజార్టీ సీట్లుసాధించుకోగలదని ధీమా ప్రకటించారు. బిజెపిపై ఆయన సంధించిన విమర్శల దాడికి ఎట్టిపరిస్థితుల్లోను క్షమాపణ చెప్పేదేలేదని అన్నారు. అంతేకాకుండా ఆపార్టీ అధ్యక్షుడు అమిత్‌షా చేసిన హిందూ వ్యతిరేక ప్రభుత్వమని కాంగ్రెస్‌పై చేసిన విమర్శలను ఆయన కొట్టిపారేసారు. అర్ధరహితమైన అంశాలకు అమిత్‌షా విస్తృతప్రాధాన్యం ఇస్తారన్నారు. కర్నాటక ప్రభుత్వం పనితీరుపై రాహుల్‌గాంధీ సంతోషం, సంతృప్తి వ్యక్తంచేశారన్నారు. తమ ప్రభుత్వంపై ఎక్కడా వ్యతిరేకతలేదన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చగలిగామని సిద్ధరామయ్య వెల్లడించారు. కెపిసిసి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఇన్‌ఛార్జి కార్యదర్శులు రాహుల్‌ను కలిసామని తామందరికీ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోనికివస్తుందన్నపూర్తి నమ్మకం ఉందనిఅన్నారు. హిందూత్వ అంశాలపై బిజెపి విమర్శలపై ఆయన సమాధానం ఇస్తూ బిజెపికి ప్రత్యేక అంశాలేమీ లేవని, అర్ధరహితమైన అంశాలనే లేవనెత్తుతున్నారనిఅన్నారు. యుపి ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్‌కూడా ఇదే అంశాన్ని లేవనెత్తారని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ సైతం ఇదే అంశాన్నిలేవనెత్తుతారని, ఎందుకంటేకాంగ్రెస్‌ను విమర్శించేందుకు వారికి అవకాశాలే లేవని అన్నారు. ఉగ్రవాదులుగా బిజె పినేతలను వ్యాఖ్యానించడంపై ఆయన మాట్లాడుతూ తాను వారిని ఉగ్రవాదులని సంబోదించలేదని, హిందూత్వ పేరుతో మతతత్వాన్ని ప్రేరేపిస్తున్నారని అన్నారు. తాను కూడా హిందూవునేనని, అయితే తాను హిందూ మానవతావాదినని హిందూత్వం కోరుకునేది అదేనని సిద్ధరామయ్య అన్నారు. తన వ్యాఖ్యలపై క్షమాపణలు చెపుతారా అంటే ఎందుకు అని ఆయన బదులిచ్చారు అసెంబ్లీ ఎన్నికల్లో నేతలు పార్టీ అతిరధులుమొత్తం సమిష్టిగా విజయంకోసం పనిచేయాలనినిర్ణయించినట్లు పార్టీఇన్‌ఛార్జి కెకె వేణుగోపాల్ వెల్లడించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య,బిజెపి అధ్యక్షుడు అమిత్‌షాలమధ్య నెలకొన్న పరుషపదజాలందృష్ట్యా అసలు పరిణామాలను తెలుసుకునేందుకు రాహుల్ సమావేశాన్ని ఏర్పాటుచేసారు. సిద్ధరామయ్య ఆర్‌ఎస్‌ఎస్ ను హిందూ ఉగ్రవాదులని అన్నారు. అదే తరుణంలో అమిత్‌షా కర్నాటక ప్రభుత్వాన్ని హిందూ వ్యతిరేకప్రభుత్వం అని అభివర్ణించారు. వ్యక్తిగత విమర్శలు, అసభ్యకరమైన పదజాలంతో వ్యాఖ్యలు చేయవద్దని గతంలోనే పార్టీనేతలను రాహుల్ గాంధీ హెచ్చరించిన దరిమిలా వీటిపై రాహుల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూడా సమీక్షించారు.



కర్ణాటక సిఎం సిద్ధరామయ్య

ఇసుక నుంచి కోట్లు పిండుకొంటున్న మాఫియా

దేశంలో ఎక్కడ నదులుంటే అక్కడ ఇసుక మాఫియా రాజ్యమే లుతోంది. టన్నులకొద్దీ ఇసుకను తవ్వేస్తున్నారు. ఒక్కో రాష్ట్రంలో ఏటా 10వేల కోట్ల నుంచి 15వేల కోట్ల రూపాయల వరకు ఇసుక మాఫియా అక్రమ ఆర్జన గడిస్తోందని అంచనా. శాస్త్రవేత్తలు ప్రతి నదినీ ఒక పర్యావరణ వ్యవస్థగా భావిస్తున్నారు. ఇసుక రేణువులు నదీతీర ప్రాంతాల్లో ఉంటేనే ఆ నది మనుగడకు జీవం, జవం. తేమను పట్టి ఉంచడం ఇసుక రేణువుల సహజ లక్షణం. ఇటువంటి ఇసుక ఒక సెంటీమీటరు మేర రూపొందాలంటే కనీసం 30 సంవత్సరాలు పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంతర ప్రవాహాలు సమతుల్యంగా సాగడానికి, జలకళతో భూగర్భజలాలు సమృద్ధిగా ఉండడానికి ఇసుక రేణువులు దోహదపడతాయని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. ఇంతటి విలువైన ఇసుక నిల్వల్ని నదీ గర్భంలోంచి తవ్వేస్తే భూగర్భజలాలు కనుమరుగై నేలంతా చౌడుబారి ఎడారిగా మారిపోతుందని, అలాగే భూమి కోత ఎక్కువవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలకు, ఇతర కట్టడాలకు ఇసుక ఎక్కువగా వాడుతుంటారు. నిజంగా ఇసుక అవసరమనుకునేవారికి ఉచితంగా ఇసుక అందిస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రకటించడం కూడా ఇసుక మాఫియాకు రెక్కలు వచ్చినట్టు అయింది. ఈ ఇసుక మాఫియా వెనుక రాజకీయ నేతల అండ దండలే ఉంటున్నాయన్న ఆరోపణల్లో వాస్తవం లేకపోలేదు. నదుల్లోంచి ఇసుక తవ్వుకుపోవడం అరికట్టాలంటే ఇసుక వినియోగాన్ని బాగా తగ్గించవలసిన అవసరం ఉంది. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర ల్లో ఇటీవల రాతిఇసుక వాడకం పెరుగుతోంది. ఆనకట్టల పరిసరాల్లో పేరుకుపోయే ఇసుక, వ్యర్థాల గుట్టలను నిర్మాణాలకు వినియోగిస్తే కొంతవరకు మేలు జరుగుతుందని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ సూచిస్తోంది. పరిశ్రమల నుంచి విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడే ఫ్లైయాష్‌ను కూడా నిర్మాణాలకు వినియోగించవచ్చు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తే ఇసుకవాడకానికి తెరదించవచ్చు. బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల నుంచి ఏటా 176 మిలియన్ టన్నుల ఫ్లైయాష్ ఉత్పత్తి అవుతోంది. అయినా చాలా స్వల్పంగా దీన్ని వినియోగించి మిగతాది వృధాగా విడిచిపెడుతున్నారు. ఫ్లైయాష్‌తో ఇటుకలు తయారీ చేయవచ్చు. రోడ్లు నిర్మించవచ్చు. ఆ దిశలో సాంకేతిక ప్రక్రియలు ప్రారంభించి ఇసుక వినియోగాన్ని తగ్గించవలసి ఉంది. ఉపగ్రహ చిత్రాల ద్వారా ఎక్కడ ఎంత వరకు ఇసుకఅందుబాటులో ఉందో గుర్తించి తవ్వకాలపరిమితిని నిర్ణయించ డానికి జిల్లాలవారీగా మ్యాపింగ్ జరపాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రాలు కూడా అన్ని కోణాల్లో పరిశీలించి పర్యావరణానికి హాని కలగనిరీతిలో ఇసుక తవ్వకాలను నియంత్రించగలగాలి. ఎడాపెడా ఇసుకతవ్వకాలు సాగిస్తున్న మాఫియాల ఆట కట్టించడానికి ఇసుక క్వారీ వాహనాలను జప్తు చేయడం, కేసులుపెట్టి దోషులను కఠినంగా శిక్షించడం వంటివి పకడ్బందీగా జరిగితే కానీ ఈ ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్టపడదు. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ తదితర జిల్లాల్లో ఇసుక మాఫియా ఎలాంటి ఆగడాలకు దౌర్జన్యాలకు పాల్పడుతున్నదో ఇటీవల జరిగిన సంఘటనలే సాక్ష్యం చెబుతాయి.

ఏదెలాగున్నా దేశంలో ఇసుక వినియోగం అవధులు దాటింది. రోజురోజుకు పెరుగుతున్న గిరాకీని అందుకోవడానికి ఎడాపెడా ఇసుకసరఫరా కొనసాగిస్తే పర్యావరణ సమస్యలుమరింతగా ముదురుతాయి. ఆలస్యం చేయకుండా వినియోగాన్ని క్రమబద్ధీకరించాలి. ఇసుకకు ప్రత్యామ్నాయాలను వాడాలి. దేశనిర్మాణ రంగం సంవత్సరానికి నాలుగు లక్షలకోట్ల వ్యాపారం చేస్తున్నది. ఇంకా పెరిగే అవకాశాలున్నాయి. ప్రత్యామ్నాయ పదార్థాలను తయారు చేసి వాడగల స్థాయికి నిర్మాణరంగం ఎదిగింది. ప్రభుత్వ మెతక వైఖరి ఈ రంగానికి లాభాల పంట పండిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా అనేక చోట్ల దొరికే సహజ వనరుల్లో ఇసుక ఒకటి. పైగా చౌకైనది. కాంక్రీటు మోటారు సులువుగా తిరగడానికి ప్లాస్టరింగ్, గచ్చు చేయడానికి అనువైనది. ప్రపంచనిర్మాణ రంగం ఇసుకకు బదులుగా ఎన్నో రకాలైన కృత్రిమ ప్రత్యామ్నాయలు వినియోగిస్తున్నది. వీటిలో కృత్రిమంగా రాళ్లతో తయారుచేసిన ఇసుక ఒకటి. ప్రపంచవ్యాప్తంగా దాని వాడకం విస్తారంగానే ఉంది. ఇసుక కొరత ఎదుర్కొంటున్న దేశాల్లో సింగపూర్ ఒకటి. కొరతను ఎదుర్కోవడానికి ఇసుకను దిగుమతి చేసుకొంటూనే ప్రత్యామ్నాయలపై దృష్టి సారించింది. రాతి పరిశ్రమలో మిగిలిన వ్యర్థాన్ని మరపట్టి ఇసుకగా వాడుతున్నది. హాం కాంగ్‌లో గాజు పెంకులను ఇసుకగామార్చి వినియోగిస్తున్నారు. అమెరికా లోహపు కొలుముల్లో మిగిలిన చిట్టెంను ఉపయోగిస్తున్నది. నిర్మాణ వ్యర్థాలను వాడి ఇసుక వాడకాన్ని తగ్గించుకోవచ్చు. ఏడాదికి10-12 కోట్లటన్నుల నిర్మాణశిథిలాలు పోగవుతున్నట్లు అంచనా. పురపాలక సంఘాలు సేకరించిన చెత్త నుండి నిర్మాణవ్యర్థాలు వేరు పరచి ఉపయోగించుకో గల అవకాశముంది. దేశంలోని అన్ని నదుల నుండి ఇదే స్థాయిలో ఇసుక తవ్వకాలు చాలాజోరుగా జరుగుతున్నాయి. గుజరాత్‌లోని అంబికా, పూర్ణ, తాపి, కావ్రా నదుల్లో శృతిమించిన మైనింగ్‌తో ఈ నదీగర్భాల్లో కంతలు ఏర్పడ్డాయి. ఉప్పు మోతాదు పెరిగింది. ఈ నదుల నుండి ఇసుక తరలింపుపై మధ్య ప్రదేశ్‌లో ఆంక్షలు లేవు. మైనింగ్ ప్రదేశాలను కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించలేదు. ఫలితంగా చంబల్, నర్మదా, బిట్వా, కెన్ నదులు ఇలా చెప్పుకుంటూపోతే పెద్ద చిట్టానే అవుతుంది. ఆంధ్ర రాష్ట్రంలో గోదావరి, తుంగభద్ర, వంశధార, నాగావళి, మహేంద్ర తనయ, నుండి లారీలతో ఇసుక తరలింపు రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. కార్మికులను, ఎద్దుబండ్లను వినియోగించి ఇసుక తీసుకోవా లని పేర్కొంది. కొన్ని ప్రాంతాల నుండి ఇసుక వెలికితీతను రాష్ట్ర హైకోర్టు వద్దని చెప్పింది. తవ్వకందారులు కోర్టు ఉత్తర్వులను సైతం లెక్క చేయడం లేదు. వీరు ప్రమాదకర ముఠాలుగా వ్యవహరిస్తున్నారు. ఈ ముఠాలకు రాజకీయ అండదండలున్నాయన్నది బహిరంగ రహస్యం. ఇసుకరాళ్ల మైనింగ్‌పై కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ఏవీ లేవు. బొగ్గు, ఇనుము, వంటి ముఖ్యఖనిజాల వెలికితీతపై ఉండే కేంద్ర నియమనిబంధనలు క్వారింగ్‌కు వర్తించవు. క్వారీయింగ్ అదుపు, పర్యవేక్షణా, సంరక్షణాలు రాష్ట్ర ప్రభుత్వాలకే. నిర్మాణాల గట్టితనానికి సిమెంటు, ఇనుములు ఎంతఅవసరమో ఇసుక కూడాఅంతే ముఖ్యం. ఇసుక సహజంగా తయారై నదీ ప్రవాహం వెంబడి విస్తరిస్తుంది. అలాగే అనేక జీవులకు ఆవాసం, విచక్షణారహితంగా ఇసుక తవ్వకంతో నీటి ప్రవాహవేగంలో మార్పులొస్తాయి. నేలకోతకు గురవుతుంది.

ఇసుక అక్రమరవాణా నివారణకు ప్రభుత్వపాలసీలో మార్పులు చేశారు. ఇకనుంచి డబుల్ బెడ్ రూమ్‌లస్కీం, ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన అసుక రీచ్‌ల పర్యవేక్షణను కూడాఖనిజాభివృద్ధి సంస్త పర్యవేక్షిస్తుంది.గనుల శాఖ మంత్రి కెటిఆర్ ఇసుక విధానంపై నిర్వహించిన సమీక్షలో స్థానిక నిర్మాణాల అవసరాల కోసం ఇసుక రవాణా చేస్తే ఎలాంటి అభ్యంతరం లేదని కాని వాటి ద్వారా డంపులు తయారు చేస్తే ఆవాహనాలను సీజ్ చెస్తామని హెచ్చరించారు. ఇసుక ఇతర ఖనిజాల తవ్వకాలు, రవాణాలో మరింత పారదర్శకంగా ఉండాలని, టెక్నాలజీ వినియోగించుకోవాలని డ్రోన్ల సహాయంతో పర్యవేక్షించాలని అధికార యంత్రాంగానికి సూచించారు



—వార్త రిసెర్చ్ డెస్క్

ప్రమాదకరంగా 'ఈ'వ్యర్థాలు!

ఏడాదికి పేరుకుపోతున్న 32వేల టన్నుల వ్యర్థాలు

ఈ వ్యర్థాల ఉత్పత్తిలో హైదరాబాద్‌ది ఏడవస్థానం

హైదరాబాద్, జనవరి13, ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల ఉత్పత్తి పెరుగుతోంది. ఇప్పటికే వాయు, శబ్ద, జల కాలుష్యంతో దూసుకుపోతున్న హైదరాబాద్ నగరం ఇప్పుడు ఎలక్ట్రానిక్ వ్యర్థాల ఉత్పత్తిలోనూ ముందు వరుసలో దూసుకుపోతుంది. ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ వస్తువులు ఉపయోగించే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. అంతే స్థాయిలో ప్రతి ఇంటి నుంచి ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ఉత్పన్నం అవుతున్నాయి. వేల టన్నుల కొద్దీ ఎలక్ట్రానిక్ వేస్టేజ్ ఉత్పన్నమవుతుంది. ప్రతి ఏడాది దేశంలో 12.5 లక్షల టన్నుల 'ఈ' వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటే నగరంలో ఏటా 32 వేల టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని ఓ సంస్థ చేసిన సర్వేలో తేలింది. ఒకపక్క పరిశ్రమలు విడుదల చేసే విషకారకాలతో జనం విలవిలలాడుతుంటే మరోపక్క గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాల ఉత్పత్తి ప్రమాదకర స్థాయిలో మించిపోతుంది. ఎలక్ట్రానిక్ వ్యర్థాల ఉత్పత్తిలో టాప్ టెన్ నగరాల్లో ఏడవ స్థానంలో మన హైదరాబాద్ నగరం ఉంది. వరుసగా మొదటి మూడు స్థానాల్లో ముంబాయి, ఢిల్లీ, బెంగుళూరు 'ఈ' వ్యర్థాల ఉత్పత్తిలో నిలిచాయి. ఆ తరువాత చైన్నై, కోల్‌కతా, అహ్మదాబాద్ నిలిస్తే ఏడో స్థానంలో హైదరాబాద్ నగరం నిలిచినట్లు ఇటీవలే ఓ సంస్థ చేసిన నివేధికలో తేలింది. 2010లో 2,800 టన్నులు వెలువడిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలు 2017లో అదికాస్త 32,000 టన్నులకు చేరుకోవడం ఆందోళన కల్గించే విషయం. టెలివిజన్, కూలర్లు, కంప్యూటర్లు, వాషింగ్‌మెషిన్, ఫోన్లు, ఎయిర్ కండిషన్లు ఇతర గృహోపకరణాలు లాంటి వేస్టేజ్ ప్రతి రోజు సాధారణ చెత్తతోనే బయటికి పారేస్తున్నారు ప్రజలు. మరో రెండేళ్లలో 50వేల వరకు వ్యర్థాల ఉత్పత్తి చేరుకునే అవకాశం ఉన్నదని పర్యావరణ వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టన్నుల కొద్దీ వెలువడుతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలు రీసైక్లింగ్ చేయాల్సి ఉంటుంది. కానీ అధిక స్థాయిలో రీసైక్లింగ్ కాకుండా భూగర్భంలోకి అడుగంటిపోతుంది. ఇది పర్యావరణానికి దారితీస్తుంది. ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువుల్లో ఉపయోగించే మూలకాల నుంచి విషకారక రసాయనాలు వెలువడి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం మెండుగా ఉంది. గుండె, నాడీ, కిడ్నీ, గ్రంథులు, రక్త ప్రసరణ వ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. ఇక జలాశయాల్లోనైతే నీటిపైన వ్యర్థాలు, ప్లాస్టిక్, చెత్తచెదారాలు పేరుకుపోతోంది. దీంతో నీటిలో ఉండే జీవాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇంటి నుంచి వెలువడుతున్న చెత్తను విడి విడి పద్ధతుల్లో వేరు చేసి సేకరించాలి. పరిశ్రమల నుంచి ఉత్పన్నం అవుతున్న 'ఈ' వ్యర్థాలు పక్కదారి పట్టకుండా నేరుగా రీసైక్లింగ్ యూనిట్లకు చేరవేసే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టాలి. ఎలక్ట్రానిక్ వ్యర్థాల ఉత్పత్తి ఎక్కువగా మెట్రో నగరాల్లోనే ఉంది. రానున్న రోజుల్లో ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వాడకం ఇంకా పెరగనుంది. ఆ దిశలో పకడ్బందీగా పిసిబీ చర్యలు తీసుకుంటే గానీ వ్యర్థాల పారబోతను నివారించలేని పరిస్థితి.



ఉద్యోగాలు లేకుండానే పరిపాలనా!

ఎన్నికల హామీలపై నిలదీయాలన్న ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య

విద్యానగర్, జనవరి 13, ప్రభాతవార్త: ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులు లేక తెలంగాణ పరిపాలన స్తంభించిందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటికొక ఉద్యోగం ఇవ్వకుండానే తిరిగి ఓట్ల కోసం వచ్చే అధికార పార్టీ నేతలను నిలదీయాలని పిలుపునిచ్చారు. విద్యానగర్‌లోని బిసిభవన్‌లో శనివారం నిరుద్యోగ జెఎసి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఓయు, శాతవాహన, కాకతీయ యూనివర్సిటీల విద్యార్థి సంఘాల ప్రతినిధులు, నిరుద్యోగ సంఘర్షణ సమితి, బిసి యువజన సంఘాల నాయకులు పాల్గొన్న ఈ భేటీలో నిరుద్యోగ ఉద్యమంపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసినపుడే సంక్షేమ పథకాల అమలు వేగవంతం అవుతుందన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా కొత్తగా జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేస్తే ఏం ప్రయోజనమని ప్రభుత్వాన్నిప్రశ్నించారు. 14 లక్షల మంది ఉపాధికోసం ఎదురుచూస్తుంటే ప్రభుత్వ కార్యాలయాలన్ని ఖాళీ కుర్చీలతో బోసిపోతున్నా అధికారపార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. లక్షా 12 వేల ఉద్యోగాలను భర్తీచేస్తామన్న హామీని ఎపుడు నిలబెట్టుకుంటారని సిఎం కెసిఆర్‌ను కృష్ణయ్య నిలదీశారు. కొత్త జిల్లాలతో 30 వేల ఉద్యోగాలు వచ్చాయని, పదవీ విరమణలతో ఖాళీలు ఏర్పడినా భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వ శాఖల్లోని మొత్తం ఖాళీలపై శ్వేపత్రం ఇవ్వాలని, టీచర్‌పోస్టులు సహా రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా ఇక ముందు ఉద్యోగాల కల్పనకై నిరుద్యోగ జెఎసి నేతృత్వంలోనే ఉమ్మడిగా ఉద్యమాలు చేయాలని ఈ సమావేశంలో తీర్మానించింది. జెఎసి అధ్యక్షుడు నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గుజ్జ కృష్ణ, ర్యాగ అరుణ్, మన్నె వెంకటేష్, జి.రమేష్, సి.రాజేందర్, జి.రామకృష్ణ, అశోక్, రాంబాబు, మహేందర్‌గౌడ్, జి.కృష్ణ, సహా వివిధ యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



జెఎసి బేటీలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య



పాండిచ్చేరిముఖ్యమంత్రి నారాయణస్వామికి తెలంగాణ కాంగ్రెస్ తరపున స్వాగతం పలికి కండువా వేసి అభినందిస్తున్న పిసిసికోశాధికారి గూడురు నారాయణరెడ్డి

పాండిచ్చేరి ముఖ్యమంత్రికి పిసిసి స్వాగతం

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: పాండిచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామికి తెలంగాణ కాంగ్రెస్ తరపును టిపిసిసికోశాధికారి గూడురు నారాయణరెడ్డి స్వాగతం పలికారు. శనివారం మర్రి చెన్నారెడ్డి శతజయంతి ఉత్సవాలకు హాజరయ్యేందుకు నారాయణస్వామి హైదరాబాద్ వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలోనారాయణరెడ్డిసాదర స్వాగతంపలికారు. అక్కడి నుంచి పార్క్ హయత్ చేరుకున్ననారాయణస్వామిఅక్కడినుంచినేరుగాఇందిరా పార్క్‌లోనిచెన్నారెడ్డిస్మారక సమావేశంలో పాల్గొన్నారు

సంక్రాంతి రద్దీ నేపథ్యంలో రైల్వే స్టేషన్లను పరిశీలించిన జిఎం

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి సందర్భంగా ప్రత్యేకంగా ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఇతరత్రా అంశాలపై ఆరా తీశారు. ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో చేసిన ప్రత్యేక ఏర్పాట్లపై జీఎం సంతృప్తిని వ్యక్తం చేశారు. శనివారం ఆయా రైల్వే స్టేషన్లను పరిశీలించిన జీఎం సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్ల మేనేజర్లతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడూ పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సాధారణ బోగీలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణికులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టంల ద్వారా రైళ్ల రాకపోకలకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేయాలన్నారు. దీంతోపాటు రైళ్లవివరాలను స్కీనింగ్ బోర్డులలో ప్రదర్శించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందుఆయాస్టేషన్లలోబుకింగ్ కౌంటర్లు, క్యాటరింగ్ స్టాల్స్, స్టేషన్ ప్రాంగణంలో పరిశుభ్రతతో పాటు ఎక్స్‌ప్రెస్ రైళ్లకోచ్‌లు, గుంపు నివారణ చర్యలు, భద్రత ఏర్పాట్లు, రైల్వేప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందిపర్యవేక్షణను చూస్తారనితెలిపారు. ఈ సందర్భంగా రైళ్లల్లో అందుబాటులో ఉన్న క్యాటరింగ్ ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.

సికింద్రా బాద్ రైల్వే స్టేషన్ నెంబర్ వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన లిఫ్ట్ నిర్వహణ తీరును తనిఖీ చేసిన జీఎం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా 55 లక్షలను అందించినట్లు చెప్పారు

కర్ణాటకలో లింగాయత్ మతానికి ప్రత్యేక గుర్తింపు కోసం పోరాటం

బెంగలూరు,జనవరి 13, ప్రభాతవార్త : కర్ణాటకలో జనాభా రీత్యా రెండో పెద్ద కులంగా ఉన్న లింగాయత మతానికి ప్రత్యేక గుర్తింపు హోదా కోసం కొనసాగుతున్న ఆందోళన కొత్త పుంతలు తొక్కుతోంది. ఇన్నాళ్లు దక్షిణ కర్ణాటక ప్రాంతంలో వీరశైవులుగాను, ఉత్తర కర్ణాటకలో లింగాయత సముదాయంగా కొనసాగుతున్న వీరు ఏకమై ఒకే కులం క్రింద లింగాయత మతంగా నమోదు చేసుకునేందుకు జరిగిన ప్రయత్నాలు ఒక కొలిక్కి రాకపోవటంతో ఉత్తరకర్ణాటక ప్రాంతంలోని లింగాయత మతస్తులు వేరుగా విశ్వలింగాయత పరిషత్ కింద సంఘటిత మయ్యేందుకు ఈనెల 23న బెంగళూరులో జ్ఞానభారతి సభాంగణంలో సమావేశం కానున్నారు. వీటి వివరాలను మాజీ ఐఎఎస్ అధికారి ఎస్ఎం.జామదార్ శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గత శతాబ్దం ప్రారంభం నుంచి ఈ కులం విద్యార్థులు తమ జన్మదిన వివరాలను తెలిపే పాఠశాల దాఖలు పత్రాల్లో లింగాయత మతంగా దాఖలు చేసి వాడుకలో వీరశైవ కులంగా పిలవబడుతున్న విషయాన్ని జామదార్ గుర్తుచేశారు. వీరు ప్రాంతాల వారుగా వీరశైవ కులంగాను లింగాయత కులంగా రిజిస్టర్ అయ్యారు.

రెండింటిని లింగాయత మతంగా రిజిస్టర్ చేసింట్టయితే ప్రత్యేక మతంహోదా లభిస్తుందని చెప్పారు. దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక మతం హోదా ఇచ్చేందుకు వీలు కలుగుతుంది. లింగాయత మతానికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని గత ఎనిమిదినెలలుగా కర్ణాటకలో కొనసాగుతున్న ఆందోళనలు, పోరాటం ఇక ఒక దశకు చేరుకునే లక్షణాలు కనిపించకపోవటంతో తాము విశ్వలింగాయత పరిషత్‌ను ఏర్పాటుచేసుకుని ప్రత్యేక మతంగుర్తింపు కోసం సంఘటితం అవుతామని చెప్పారు. వీరశైవ మతం సంప్రదాయాలను పాటించేవారిని మేం దూరంచేసుకో వాలనికోరుకోవటంలేదు. వీరశైవ కులస్తులకుదారి చూపే పంచపీఠాల స్వామిజీలను కూడా మాతో కలుపుకుని వెళ్లేందుకు చేసిన ప్రయత్నాలు సరైన ఫలితాలను ఇవ్వకపోవటంతో ఇక వేరు దారి లేకపోవటంతోఉత్తరకర్ణాటక ప్రాంతంలో పెద్దసంఖ్యగా ఉన్న లింగాయత మతాన్ని బలోపేతంచేసేందుకు విశ్వ లింగాయత పరిషత్ ను అస్తిత్వంలోనికి తెస్తునట్లు చెప్పారు. లింగాయత మతాన్ని స్థాపించిన బసవేశ్వరుడును ఏకమేవగురువుగా అంగీకరించి, ఆయన ప్రవచించిన వచనధర్మశాస్త్రాన్ని దారిదీప గ్రంథంగా అంగీకరించేవారంతా తమతో కలసివస్తే వారి నందరినిలింగాయతులుగా సంఘటితం చేస్తాము. మత సంప్రదాయాల ప్రకారంలింగాయతులు హిందూమతంలో భాగం కాదు. దీనికి కట్టుబడేవారేమాతోరావచ్చు.

ఈనెల 23న కొత్త సంఘం స్థాపన సభ్యత్వాల చేర్పింపు కార్యక్రమం ప్రారంభిస్తాము. జనవరి నెలాఖరులోగా విశ్వలింగాయత పరిషత్ పూర్తిస్థాయిలో పనిచేయటం ప్రారంభించనుంది. ఇప్పటివరకు పనిచేస్తున్న బసవసేన ఇకమీదట కొత్త పరిషత్ పరిధిలోయువ వేదికగా సేవలు అందించనుంది. తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో ఉన్న లింగాయత వైద్యులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, రాజకీయనాయకులు, న్యాయవాదులు న్యాయమూర్తులు సంఘటితంచేసేందుకు వృత్తిపరమైన సంఘాన్ని కూడా ఏర్పాటు చేస్తాము.

వీరంతా తమ పరిధిలో లింగాయత మతస్తులను ఏకం చేసేందుకు కృషి చేయాలని పిలుపిచ్చారు. దక్షిణ కర్ణాటక ప్రాంతంలో ఉన్న వీరశైవులు కూడా కొత్త పరిషత్‌లో సభ్యులుగా చేరవచ్చని తెలిపారు. వీరశైవులకు నాయకత్వం వహించే అఖిలభారత వీరశైవ మహాసభ నాయకులు కూడా మరోసారి కొత్త సంఘం ఆవిర్భావం గురించి ఆలోచించుకోవాలనిమనవి చేశారు. సమావేశంలో డాక్టర్.సి.జయణ్ణ, జిబి.పాటిల్ పాల్గొన్నారు.

విభజన హామీలు మంటకలుపుతున్నారు

ఇంకా చంద్రబాబు సిఎంగా ఉంటే 25 ఏళ్లు వెనక్కే

మీడియా సమావేశంలో వైఎస్సార్సీ నేత బొత్స సత్యనారాయణ

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: విభజన చట్టంలోని హక్కులను వద్దనే అధికారం మీకు ఎవరిచ్చారని వైఎస్సార్ సిపి సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ముఖ్యమంత్రి చంరదబాబు నాయుడిని ప్రశ్నించారు. దుగ్గరాజుపట్నం పోర్టుకు బదులుగా రెరండు ఎకనామిక్ జోన్లు ఇవ్వాలని కోరే హక్కు నీకు ఎక్కడిదని నిలదీశారు. చంద్రబాబు నాయుడు స్వార్థం కోసం ప్రత్యేక హోదాను కూడా తాకట్టుపెట్టి వుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ప్రధానమంత్రి మోడీని కలిసింది స్వార్థ రాజకీయాల కోసమేనా అని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బొత్స సత్యనారాయణ మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధానితో భేటీ తర్వాత చంద్రబాబు విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలు కొత్తవేమి కాదన్నారు. విశాఖపట్నం రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్, దుగరాజపట్నం, రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం, 13వ షెడ్యూల్ అంశాలే తప్ప కొత్త అంశాలేమి అడుగలేదని, అడిగిన వాటిల్లో ప్రధాని దేనికి అంగీకరించారో కూడా చంద్రబాబు ఇవ్వలేదని మండిపడ్డారు. 45 నిముషాలు ప్రధానితో ఏఏ అంశాలు చర్చించారో చెప్పాలని బొత్స డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా మీ భాగస్వామియేనని, లెఫ్ట్, రైట్ మంత్రులు ఉన్నారని మీడియా సమావేశంలో చెప్పారని అయితే రాష్ట్రానికి ఏం సాదించారని చంద్రబాబును ఆయన ప్రశ్నించారు. ఎప్పుడూ చెప్పిందే మళ్ళీ చెప్పారని మండిపడ్డారు.

దేశంలోనే సీనియర్ ముఖ్యమంత్రినని చెప్పుకునే చంద్రబాబు నాలుగేళ్లుగా కేంద్రం నుంచి సాధించిందేమిటో చెప్పాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఎఫ్ఆర్‌బిఎం చట్టానికి వెసులుబాటు కల్పించాలని కోరినట్లు చెబుతున్న చంద్రబాబు మీరడిగిన 20 అంశాల్లో ప్రధాని దేనిని త్వరగా నేరవేరుస్తానని చెప్పారో స్పష్టం చేయాలన్నారు. గత వైఎస్ ప్రభుత్వ హాయంలోనూ ఎఫ్ఆర్‌బిఎం చట్టాన్ని రాష్ట్రానికి వెసులుబాటు ఇవ్వాలని కోరడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు రూ.లక్షా 20 వేల కోట్లు అప్పుచేశారని అందులో ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఖర్చు చేసింది కేవలం రూ.16 వేల కోట్లేనని మిగితా డబ్బులు ఎక్కడ ఖర్చు చేశారో లెక్కలు చూపించాలని డిమాండ్ చేశారు. విభజేన చట్టంలో పెట్టిన అంశాలు కాకుండా రాజ్యసభలో అప్పటి ప్రధాని ఇచ్చిన ప్రత్యేక హోదా హామీని తాకటు పెట్టి ప్యాకేజీ ని తీసుకువచ్చారని బొత్స విమర్శించారు. మళ్లీ ఇపుడు ప్యాకేజీ కూడా ఇవ్వలేదని చంద్రబాబే అంటున్నారని ఎద్దేవా చేశారు.

దుగ్గరాజపట్నం ఇవ్వకపోయినా ఫర్వాలేదా.?

విభజన చట్టంలో 30 షెడ్యూల్ సెక్షన్ 93లో దుగ్గరాజపట్నం ఎప్పటిలోపు పూర్తి చేయాలో కూడా స్పష్టంగా వివరించారని బొత్స తెలిపారు. అలాంటి దుగ్గరాజపట్నం పోర్టు ఇవ్వకపోయినా ఫర్వాలేదు... దానికి ప్రత్యామ్నయంగా రెండు ఎకనామిక్ జోన్లు ఇవ్వాలని అడిగే హక్కు చంద్రబాబుకు ఎక్కడిదని ప్రశ్నించారు. పోర్టు కట్టి రెండు ఎకనామిక్ జోన్స్ అడిగినా తప్పులేదని కాని విభజన చట్టంలోని అంశాలను వద్దంటారా అని నిలదీశారు. తన స్వార్థానికి రాష్ట్రాన్ని తాకట్టు పెడుతావా ? ఇదేనా నీ రాజకీయ చతురత ? అని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వలాభమే చంద్రబాబు ఎజెండా అని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు భూ సేకరణ చట్ట ప్రకారం రూ.33 వేల కోట్లు అవసరం అవుతాయని దానిమీదైనా ప్రధాని నుంచి హామి తీసుకున్నారా ? కాఫర్ డ్యాం కడితే ముంపు అవుతుంది కదా.. దాని మీదైనా హామి తీసుకున్నారా అని బొత్స నిలదీశారు. రైల్వే జోన్ పెట్టి తీరాలనే మాట సీఎం నోటి నుంచి రాలేదన్నారు. ప్రధాని మోడితో 45 నిముషాల భేటీలో చంద్రబాబు ఏమి సాధించారని బొత్స ప్రశ్నించారు.

చంద్రబాబు సేవారంగం, జీడిపి లెక్కలు రాజుగారి చేపలచెరువులా ఉన్నాయన్నారు. చంద్రాబాబు ఇంకా ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కు వుళ్తుందన్నారు. వైఎస్సార్‌సిపి అధికారంలోకి వస్తే తప్ప రాష్ట్రం అభివీద్ధి చెందదన్నారు.

రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి నిధుల కొరత

హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త: రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి నిధుల కొరత ఏర్పడనుంది. ఎన్నో ఉద్యమాలు, ఆందోళనల తర్వాత పునర్నిర్మాణం జరుగుతున్న ఈ ఫ్యాక్టరీ ఇప్పుడు నిధుల సమస్యతో సతమతమవుతోంది. ఈ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు అవసరమైన నిధుల గండం పొంచి ఉందన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. మొత్తం 5,600 కోట్ల రూపాయల వ్యయంతో పునర్నిర్మాణం జరుగుతున్న రామగుండం ఎరువుల కర్మాగారం ఇంకా బాలరిష్టాలను అధికమించ లేదు. అంచనా వ్యయంలో 74 శాతం పెట్టుబడికి వాటాలు కూడా పూర్తయ్యాయి. మిగిలిన 26 శాతం వాటా పెట్టుబడుల కోసం ఎదురు చూపులు తప్పడం లేదని ఫ్యాక్టరీ అధికారవర్గాలు ఆంఒదలన చెందుతున్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ ప్రశ్నార్థకంగా మారుతోందని అంటున్నారు. ఇప్పటి వరకూ చేపట్టిన పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని అయోమయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. కాగా దశాబ్దం క్రితం మూతపడిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ పనులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. రామగుండం ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ పేరును రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌గా మార్చిన తదుపరి 2015 ఫిబ్రవరి నెలలో పునరుద్ధరణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు 5,600 కోట్ల రూపాయల అంచనా వ్యయంలో 74 శాతం పెట్టుబడుల వాటా పూర్తి అయ్యింది. ఎన్ఎఫ్ఎల్, ఈఐఎల్ సంస్థలు 26 శాతం వాటా తీసుకున్నాయి. ఎఫ్‌సిఐ, తెలంగాణ ప్రభుత్వం చెరో 11 శాతం వాటాలను తీసుకున్నాయి. మిగిలిన 26 శాతం వాటా తీసుకునేందుకు ఏ సంస్థా ముందుకు ముందుకు రావడం లేదని సంబంధిత అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. దీని ప్రభావం కర్మాగారం పునరుద్ధరణ పనులపై చూపుతోందని చెబుతున్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో సింగరేణి సంస్థ తరపున పెట్టుబడులు పెట్టించేందుకు చేసిన ప్రయత్నాలు కూడా ఫలించ లేదు. ఈ ప్లాంటు నుంచి ఉప ఉత్పత్తులుగా వచ్చే పేలుడు పదార్థాలను సింగరేణి తీసుకునే విధంగా పెట్టుబడులకు చేపట్టిన చర్యలు ఫలితాలను ఇవ్వలేదు. దీంతో వాటాదారుల కోసం సంస్థ చేస్తున్న ప్రయత్నాలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. యూరియా, అమ్మోనియా ప్లాంటు నిర్మాణానికి సాంకేతిక సహకారం అందిస్తున్న డెన్మార్క్ కంపెనీలు హాల్దర్స్ టాప్స్, సైఫమ్‌లను వాటాదారులుగా మార్చేందుకు ఆర్ఎఫ్‌సిఎల యాజమాన్యం చర్యలు చేపట్టింది. ఈ సంస్థలకు చెందిన ముగ్గురు ప్రతినిధుల బృందం ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయనున్నాయి. ఈసందర్భంగా 13 శాతంపెట్టుబడులకు అవగాహన ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. అయితే ఇంకా మిగిలిన 13 శాతం వాటా నిధులను ఎక్కడ నుండి సమకూర్చుకోవాలన్న అంశంపై ఆర్ఎఫ్‌సీఎల్ అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాకపోయినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండయా రుణమే శరణ్యమవుతుందన్న భావంతో రామగుండం ఎరువుల కర్మాగారం అధికారులు ఉన్నారు.

బో'ధన' వ్యాపారంలో చదువుల విలువెంత?

పాలక వర్గాలు విద్యారంగాన్ని సమూలంగా మార్చి వేయాలని ప్రయత్నాలు మొదలుపెట్టినా ఒ కొలిక్కిరాలేదు. యుపిఏ ప్రభుత్వం నుచి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ప్రభుత్వ అజమాయిషిలో ఉండా ల్సిన విద్యారంగం పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. పూర్తిగా వాణిజ్యమయమై విస్తరి స్తోంది ఏ విద్యాకమిషన్ కానీ, కమిటీ కాని ప్రైవేట్ విద్యాసంస్థలను నియంత్రించే సూచనలు చేయడం లేదు సరికదా ప్రైవేట్ విద్యాలయాలకు అవకాశం ఇచ్చే విధంగా నివేదికలు రూపొందుతున్నాయి. ప్రజాప్రయోజనాలకు సంబంధించి కొన్ని సూచనలు కమిషన్‌లు చేసినా అవి ఆచరణలోకి రావడం లేదు. పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్యా పరిశోధన వరకు ప్రమాణాలు అడుగంటి పోతు న్నాయి. అర్హతలేని ఉపాధ్యా యులతో ప్రైవేట్ విద్యాసంస్థలు మనుగడ సాగిస్తున్నాయి. దీనికి సాక్ష్యంగా నగరాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న విద్యాసంస్థలనే పేర్కొనవచ్చు. భాగ్యనగరంలో విద్యాబోధనా కేంద్రాలకు లోటు లేదు. ఎటొచ్చీ వీటిలో ఎన్ని అధికారికంగా నమో దయ్యాయి? ఎన్ని గుర్తింపు పొందాయి? అని ప్రశ్నిస్తే సమాధా నాలు దొరకవు. మొత్తం450 విద్యాబోధనా కేంద్రా లు (కోచింగ్ సెంటర్లు) నగరంలో ఉండగా వీటిలో 39 మాత్రమే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నమో దు చేసుకున్నాయి. 1997లో విడుదలయిన జి.వో 200 ప్రకారం రాష్ట్రంలో అన్ని ట్యూటోరియల్

ఫీజులు పెంచవద్దని ప్రభుత్వం ఆదేశించినా ప్రైవేట్ పాఠశాల యజమానులు ఖాతరు చేయడం లేదు. 2018-19 సంవత్సరానికి గాను ఫీజుల వసూలుకు సన్నాహాలు ప్రారంభించారు. సిబిఎస్‌ఇ, ఐసిఎస్‌ఇ, కేంబ్రిడ్జి సిలబస్ పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. అదే సమయంలో ఫీజులు పెంచవద్దని ఆదేశించింది. అయితే ప్రభుత్వ ఆదేశాలను కొన్ని పాఠశాలలు బుట్ట దాఖలు చేస్తున్నాయి. వచ్చే విద్యా సంవత్సరానికి ఫీజులు భారీగా పెంచేశాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో సిబిఎస్‌ఇ, ఐసిఎస్‌ఇ, కేంబ్రిడ్జి పాఠశాలలు 150 వరకు ఉంటాయి. తిరుపతిరావు కమిటి నివేదిక పై నిర్ణయం తీసుకునేంత వరకు 2017-18 ఫీజులను ఈ ఏ డాది కూడా కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ ప్రైవేటు యాజమాన్యాలు 2017-18 ఫీజులపై 30-40 శాతం పెంచడం గమనార్హం.



కాలేజీలు, కోచింగ్ సెంటర్లు తమకు తామే మీసేవా కేంద్రాల్లో రిజిస్టర్ చేసుకోవలసి ఉంది. 2015లో పాఠశాల విద్యావిభాగం ఈ నిబంధనను గుర్తు చే స్తూ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవా లని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. కానీ కొన్ని మాత్రమే దరఖాస్తులు సమర్పించాయి. ఏటా విద్యా శాఖ పబ్లిక్ నోటీస్‌లు జారీ చేస్తుంది. ఆ మేరకు అన్ని కోచింగ్ సెంటర్లు రిజిస్టర్ చేసుకో వాలి. కానీ ఈసారి గత 15 రోజుల్లో 39 ఆన్‌లైన్ దరఖాస్తులు మాత్రమే దాఖలయ్యాయని విద్యాశాఖ వెల్లడించిం ది. దీని బట్టి ఆయా బోధనా కేంద్రాల తీరు ఎలా ఉందో తెలుస్తోంది. కేవలం వ్యాపార ధోరణే తప్ప విద్యార్థులకు న్యాయ మైన చదువులు చెప్పా లన్న తపన కనిపించడం లేదు.

ఐఐటి-జెఇఇ, నీట్, యుపిఎస్‌సి, టిఎస్‌పిఎస్‌సి, తదితర పరీక్ష లలో హాజరుకాడానికి దాదాపు ఐదు లక్షల మంది ఈ కోచింగ్ సెంటర్ల ద్వారా సిద్ధ మవుతున్నారు. కోచింగ్ సెంటర్ల ప్రమాణాలు, మార్గదర్శకాలు ఎలా ఉండాలో 1997 జివోలో ప్రత్యేకంగా పేర్కొన డమైంది. కనీస మౌలిక వనరులు, సదుపాయాలు, పరిశుభ్రత బోధ నస్థా యి, గురించి కూడా ఆ జి.వోలో స్పష్టం చేయడ మైంది. అయి నా ఇవేవీ పట్టించుకోకుండా చాలా సెంటర్లు తమకు నచ్చిన రీతిలో నిర్వహిస్తున్నాయి. అమీర్‌పేట తదితర ప్రాంతాల్లో ఎలాంటి వెంటి లేషన్ శుభ్రత లేని చిన్న చిన్న గదుల్లో చాలా కోచింగ్ సెంటర్లు ఉంటున్నాయి. అర్హత కలిగిన బోధకులు లేకపోవడమేకాదు ఆయా సంస్థలను నియంత్రించే వారు కూడా లేరు. ఎలాంటి గుర్తింపు లేకుండా పుట్టగొడుగుల్లా పట్టుకొస్తున్న ఇలాంటి కోచింగ్ సెంటర్లు, ట్యుటోరియల్ కాలేజీల వ్యవ హారంపై ఈఏడాది ఫిబ్రవరిలో సుప్రీం కోర్టులో స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) పిటిషన్ దాఖలు చేసింది. విద్యాహక్కు పరిధిలో నిర్ణయించిన ఆదేశాలను, నిబంధనలను ఇవి పాటిం చడంలేదని ఆరోపించింది. తక్షణం వీటిని నియం త్రించాలని కోరింది. దీనిపై సరైన మార్గదర్శకాలు రూపొందించాలని కేంద్ర ప్రభుత్వానికి కోర్టు సూ చించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం లో ఎలాంటిచొరవ తీసుకోకపోవడమే పుట్ట గొడుగు కోచింగ్ సెంటర్లు విస్తరించడానికి అవకాశం కలుగు తోంది. ఇదే విధంగా ఎలాంటి గుర్తింపు లేకున్నా,ఏ విద్యాసంస్థకు అనుబంధం కాకున్నా హైదరాబాద్ నగరంలో పుట్టగొడుగుల్లా కాలేజీలు ముఖ్యంగా జూనియర్ కాలేజీలు పుట్టుకొస్తున్నాయి. తెలంగాణ ఇంటర్మీడియేట్ బోర్డు (టిఎస్‌బిఇఇ) అధికార యంత్రాం గానికి ఇవన్నీ పరిశీలిం చడానికి లేదా తగిన చర్య తీసుకోడానికి తీరిక దొరకడం లేదు. దాదాపు 200 జూనియర్ కాలేజీలు నిబంధనలను పక్కన పెట్టి గుర్తింపు కలిగినఏవిద్యాసంస్థతో అనుబంధం లేకుం డా తమకు తోచినట్టు వ్యవహరిస్తున్నాయి. ఉండవ లసిన విద్యార్థులకన్నా ఎక్కు వ మంది విద్యార్థు లను చేర్చుకొంటున్నాయి. పరీక్షల సమయంలో ఈ కాలేజీలు మిగతా కాలేజీల్లోని విద్యా ర్థులతో కలిసి పరీక్షలు రాయించడం పరిపాటి అయింది.

ఉదాహరణకు ఇటీవల వార్తలకెక్కిన ఒక జూనియర్ కాలేజీకి ఇంటర్మీ డియేట్ బోర్డు విధించిన నిబం ధనలు, గుర్తింపు లేవీ లేవు. అయినా గత రెండే ళ్లుగా విద్యార్థులను చేర్చుకుని తరగతులు నిర్వహి స్తోంది. 240కు మించి విద్యార్థులకు అడ్మిషన్ కల్పించింది. అయినా నిబంధనలు పాటించడం లేదు. తెలంగాణ స్టేట్ బోర్డు ఆఫ్ ఇంటర్మీ డియేట్ ఎడ్యుకేషన్ (టిఎస్‌బిఇఇ) రీజినల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీ సర్ ఆ కాలేజీకివ్యతిరేకంగా ఏనాడూ చర్య తీసుకోలేదన్న ఆరోపణ లు ఉన్నాయి. ముడుపులు ముట్టడం వల్లనే తనిఖీ చేయడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. 200 కాలేజీలను తనిఖీ చేయాలంటే తగిన సిబ్బంది లేదని అధికారులు చెబుతున్నారు. ఇంటర్మీడియేట్ బోర్డు అధికారుల లాలూచీ వల్లనే ఇవన్నీ జరుగుతున్నాయన్నది ప్రధాన ఆరోపణ. బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోడాని కి బదులు తల్లిదండ్రులే తమ పిల్లలను ఏ కాలేజీ లో చేర్పిస్తున్నామో పరిశీలించుకోవాలని సంబంధిత అమాత్యులు భిన్నంగా మాట్లాడడం విస్మయం కలిగిస్తోంది. ఇందులో ఇంటర్ బోర్డు అధికార యం త్రాం గం బాధ్యత కూడా ఉందని అటువంటి కాలే జీలను ఏవి ధంగా తరగతులు నిర్వహణకు వీలు కల్పిస్తారని విద్యార్థుల తల్లి దండ్రులు ప్రశ్ని స్తున్నారు. ఇంటర్మీడియేట్ బోర్డు వెబ్‌సైట్‌లోనైనా ఇటు వంటి కాలేజీల సమాచారం లేకపోవడం గమ నార్హం. చాలామందిఅధికారులుఆయాకాలేజీల యాజ మాన్యాలతో చేతులు కలుపుతుం టారు. ఇటువంటి అధికారులపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలే తప్ప మౌనంగా ఉండడం మంచిది కాదని విద్యా ర్థుల తల్లిదండ్రు లు ఆక్షేపిస్తున్నారు. రాష్ట్ర ప్రభు త్వం ఈ కళాశాలల రెన్యువల్ ఎఫిలి యేషన్, గు ర్తింపులకు సంబంధించి పకడ్బందీగా నిబంధనలు రూపొందించినా వాటిని పక్కన పెట్టేస్తున్నారు. కొన్ని కళాశాలలకే గుర్తింపు పొంది మరికొన్ని కళా శాలల బ్రాంచీలను ఎలాంటి నిబంధనలు పాటించ కుండా నడుపుతున్నాయి.**-వార్త రిసెర్చ్ డెస్క్**

పంచాయతీలను టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: తెలంగాణలో రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పంచాయ తీరాజ్‌వ్యవస్థను నాలుగేళ్ల అధికారంలో నిర్వీర్యం గురిచేసి..ఈనాడు హడావుడిగా కొత్త చట్టం కోసం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. 2013లో పంచాయతీ ఎన్నికల్లో జరిగినాయని ఈఏడాదిలో జూన్‌లో జరగాల్సి ఉన్నాయన్నారు. గిరిజన తండా లను, గొండుగూడెలను గ్రామ పంచాయతీలుగా చేస్తామని చెప్పి ఆ విధి విధానాలను ప్రకటించ కుండా ఏ సంస్కరణలు చేస్తారని ప్రశ్నించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధికార ప్రతినిధి డా. ప్రకాశ్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌శర్మ, ప్రసాద్‌రావులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. 14 ఆర్థిక సంఘం నిధులను కేంద్రం పంపిస్తే కూడా ఈప్రభుత్వం దారిమళ్లించి గ్రామ

నాగం వ్యాఖ్యలపై స్పందించను!

బిజెపి ఎల్‌పి నేత జి. కిషన్‌రెడ్డి

పంచాయతీల అభివృద్ధిని పణంగా పెట్టి, జనాలకు మళ్లించిందన్నారు. ప్రతి పంచాయతీకి కేంద్రం 80 లక్ష చొప్పున మంజూరు చేస్తే ఇందులో 30, 40 శాతం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క నయాపైసా ఇవ్వలేదన్నారు. ఒక్కరూపాయి కూడా నాలుగేళ్లుగా. సర్పంచ్‌లకు ఎలాంటి అధికారాలు ఇవ్వకుండా కాలయాపన చేశారని మండిపడ్డారు. వీటిపై ప్రభు త్వం సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి సవాల్ చేశారు. రాజ్యాంగం ఇచ్చిన అధికారాలను సర్పంచ్‌లకు ఈ ప్రభుత్వం ఇవ్వడంలేదు..ఈనాడు వారికి ఎదో చేస్తానని జబ్బలు చరుచుకుంటుందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన సర్పంచ్‌లను సస్పెండ్ చేయటం..బెదిరింపులకు గురిచేసి టిఆర్ఎస్‌లోకి వచ్చేలా కు ట్రలు



మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతున్న బిజెపి నేత కిషన్‌రెడ్డి

చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పంచాయతీరాజ్‌చట్టంలో కొత్త విధా నాలు తేవాలంటే సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీ టిసిలను భాగస్వాములను చేయాలని బిజెపి కోరు కుంటుందని కిషన్‌రెడ్డి తెలిపారు. 73, 74 రా జ్యాంగ సవరణ ద్వారా వచ్చిన అధికారాలను సర్పంచ్‌లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, టిడిపిలు గ్రామ పంచాయతీలను నీరుగార్చే విషయంలో పోటీ పడ్డారని విమర్శించారు. ఎంపిటిసిలు, జెడ్పీటిసిలు పార్టీ గుర్తుపై ఎన్నికలను నిర్వహించారని, కొత్త చట్టంలో పార్టీ ఫిరా యింపులపై చర్యలు తీసుకునేలా మార్పులు చేయా లని డిమాండ్ చేశారు. దీనిపై క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య చర్చ పెట్టిన తర్వాత పొందుపర్చాలన్నారు. కొత్త పంచాయతీరాజ్ చట్టంలో ప్రజాస్వామ్యబద్ధం గా రూపొందించాలని కిషన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా..రాజకీయాల్లో ఏ పార్టీకి. .నాయకులకు భవిష్యత్తు ఎమిటి? ఎవరే మిటో..అంతిమంగా ప్రజలే నిర్ణయిస్తారని బిజెపి శాసనసభా పక్ష నాయకుడు జి. కిషన్‌రెడ్డి వ్యాఖ్య నించారు. తెలంగాణలో బిజెపికి ఎదురులేదు. .కార్యకర్తల ఒత్తిడి ఉన్నా..ఊగాది వరకు వేచి చూ స్తానని అన్న నాగం జనార్దన్‌రెడ్డి తాజా ప్రకటనపై స్పందించడానికి ఆయన నిరాకరించారు. నాగం సీనియర్ అని, ఆయన వ్యాఖ్యలపై పార్టీలో చరి ్చించాకే స్పందిస్తానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

మాదిగల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు

ఉపకులాలకు వాటా కావాలన్న ఎంఆర్‌పిఎస్

విద్యానగర్, జనవరి 13, ప్రభాతవార్త: మాదిగలు, ఉపకులాల అభ్యున్నతి కోసం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంఆ ర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేంద్రంతోపాటు రెండు తెలుగు రాష్ట్రాలలోను జనాభా ప్రాతిపదికన సబ్‌ప్లాన్‌ను అమలుచేయాలన్నారు. శనివారం విద్యానగర్‌లోని ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో వంగపల్లి మాట్లాడుతూ బడ్జెట్‌లో ఉమ్మడిగా నిధులివ్వడం ద్వారా మాదిగలు, ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గత పాలకుల తప్పిదాల వల్లనే దళితుల మధ్య విభేదాలు పెరిగా యని, కేవలం ఒక వర్గానికే లబ్ధి జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మాదిగలు, ఉపకులాల సంక్షేమం కోసం పాలకులు చిత్తశుద్ధి చూపాలని, జనాభా ప్రాతిపదికననిధులను కేటా యించాలన్నారు. తెలంగాణ, ఎపిల్లో సబ్‌ప్లాన్ నిధులపైన స్పష్టత ఉండాలని, ముందుగా ఉపకు లాలు, తర్వాత మాదిగలు, మాలలకు నిధులను ఇచ్చేలా కార్యాచరణను అమలుచేయాలని వంగపల్లి శ్రీనివా



శనివారం ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న వంగపల్లి

స్ సూచించారు. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌లోను మాదిగల అభివృద్ధి కోసం ప్రత్యేకం గా నిదులు ఇవ్వాలన్నారు. సంక్షేమంలో జనాభా ప్రాతిపదికన వాటా దక్కకపోతే ఆందోళనలు తప్పవని , అత్యంత వెనుకబడిన ఉపకులాల అభ్యున్నతికి పాలకులు కృషిచేయాలని వంగపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జన్ను కనకరాజు, దండు సురేందర్, చాపకృష్ణ, గడ్డం అంజయ్య ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో సీట్ల గందరగోళం

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో తీవ్ర గందరగోళం చెలరేగింది. సీట్ల కోసం ప్రయాణీకులు రైల్వే అధికారులతో ఆందోళకు దిగారు. నగరం నుంచి ప్రయాణికులు భారీ సంఖ్యలో స్వగ్రామాలకు వెళ్లేందుకు సిద్ధమ య్యారు. అయితే నెల రోజుల నుంచి వెయింటింగ్ లిస్టు జాబితా పెరుగుతుందే తప్ప.... తగ్గే పరిస్థితి కనిపించలేదు, దీంతో వేలాది మంది ప్రయాణికులకు సీట్లు లభించలేదు. తెల్లవారితే పండుగ కావడంతో తప్పనిసరిగా సొంత వెళ్లేందుకు ప్రయాణి కులు సన్నద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ల భారీగా వచ్చిన ప్రజలు తమకు సీట్లు కేటాయించాలని, కనీసం నిలబడి వెళ్లేందుకైనా అవకాశం కల్పించాలని ప్రయాణికులు రైల్వే అధికారులకు విజ్ఞ ప్తి చేశారు. వారు ససేమిరా అనడంతో ఆందోళన మొదలైంది. తాము చేసేందేమి లేదని రైల్వే అధికారులు చెతులేత్తేయడంతో ప్రయాణికులు రిజర్వేషన్ బోగీలతో పాటు అన్ని బోగీల్లో ఎక్కారు. దీన్ని రైల్వే పోలీసులు అడ్డుకునే ందుకు ప్రయత్నించారు. మరోవైపు రిజర్వేషన్ బోగీలలో ఎక్కిన వారికి కిందకు దిపేందుకు టీసీలు తమ ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో వాగ్వివాదం చేసుకుంది. ఇటు ప్రయాణీకులు అటు రైల్వే, పోలీసులు, టీసీల మధ్య తోపులాట జరిగింది. ఈ వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో తోపులాట.... ఆందోళన మధ్య ఉద్రిక్తత దారితీసింది, చివరకు పోలీసు అధికారులతో పాటు పలువురు రైల్వే అధికారులు ప్రయా ణికుల సర్ధిచెప్పి వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీని వ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది. అప్పటి వరకు ఆగిన రైళ్లు ఆ తర్వాత రాకపోకలు సాగించాయి. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి అతి పెద్ద పండుగ కావడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ప్రతి ఏటా సంక్రాంతి పండుగ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి చెందిన నగరవాసులంతా వారంతా కుటుంబ సమేతంగా స్వగ్రామాలకు వెళ్లడం అనవాయితీ. దీంతో సంక్రా ంతికి నగరం ఖాళీ అవుతుంది.

టీసీలు, పోలీసులతో ప్రయాణికుల వాగ్వాదం

తోపులాట, ఉద్రిక్తత, ఆందోళన

ప్రయాణీకులతో కిటకిటలాడుతున్న రైళ్లు, బస్సులు

కాలు కదపలేం... అడుగు ే నూేం...

టోల్‌గేట్ల వద్ద స్తంభించిన ట్రాఫిక్..



ఇప్పటికే నగరం నుంచి 15 లక్షల మంది ప్రయా ణికులు స్వగ్రామాలకు వెళ్ళినట్లు అంచనా. ఈ రెండు రోజుల్లో మరో పది లక్షల మంది ప్రయా ణికులు నగరం నుంచి వెళ్ళే అవకాశముందనే అభి ప్రాయాలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికుల అవసరాలకు తగినట్లుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. అవసరాలకు తగినట్లుగా రైళ్లు, బస్సు లు లేకపోవడంతో ప్రస్తు తం పండుగ కోసం సొంత ఊళ్ళకు వెళ్లేందుకు సిద్ధమైన ప్రయాణీకులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ప్రయాణికులతో రైళ్లు, బస్సు లు కిటకిట లాడుతున్నాయి. స్టేషన్లు, బస్టాండ్‌లు కిక్కిరిపో యాయి. వాహనాల రద్దీతో టోల్‌గేట్ల వ ద్ద ట్రాఫిక్ భారీగా స్తంభించింది. గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. పిల్ల పాపలతో సొంత వాహనాలతో వెళ్లే ప్రయాణికులు టోల్‌గేట్ల రద్దీతో నరకయాతనను అనుభవిస్తున్నారు. పండుగు సమీపిస్తుండడంతో రద్దీ మరింత పెరుగుతోంది. దేశంలోనే అతి పెద్ద రవాణా రంగంగా పేరుగాంచిన రైల్వే ప్రయాణంపై ప్రజలు అమితాసక్తిని ప్రదర్శించడం సహజంగా మారింది. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులు అనివార్యంగా రైల్వే ప్రయాణం పట్ల నే అధికంగా మక్కువ చూపుతున్నారు. ఒక పండుగులు, ప్రత్యేక దర్శనాలకు రైల్వే ప్రయాణం అనివార్యంగా మారుతుంది. దీంతో రైళ్లకు ప్రయాణికుల తాడికి భారీగా పెరుగుతుంది. ఎప్పటికప్పుడూ ప్రజల అవసరాలను దృష్టి లో ఉంచుకొని ప్రత్యేక రైళ్లను నిర్వహించేందుకు రైల్వేశాఖ అవసరమైన చర్యలు తీసుకుంటున్నా.... ప్రజల అవసరాలకు మాత్రం సరిపోవడం లేదు. ప్రయాణీకుల అవసరాలకు తగిన రీతిలో ఇటు రైల్వే, అటు ఆర్టీసీ ప్రత్యేక స ర్వీసులు ఏర్పాటు చేసినా ఏర్పాటు చేసినా... అవసరాలకు ఏ మాత్రం సరిపోవడం లేదు. ఇక రైల్వేల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. దూర ప్రా ంతాలకు వెళ్లే ప్రయాణికులు రెగ్యులర్ రైళ్లల్లో రెండు, మూడు నెలల కిందటనే రిజర్వేషన్లు చేసుకున్నారు. దీంతో రెగ్యులర్ సర్వీసుల్లో సీట్లు, బెర్తులు ఖాళీ లేవు. అదనపు ఛార్జీలతో నిర్వహిస్తున్న ప్రత్యేక రైళ్లల్లోనూ సీట్లు నిండిపోయాయి. ఈ నేపథ్యంలో సంక్రాంతికి ఊరేళ్లే ప్రయాణికలతో సికింద్రాబాద్‌తో పాటు నాంపల్లి, కాచిగూడ స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. జోన్ పరిధిలో కర్ణాటక, మహారాష్ట్ర పరిధిలో తిప్పే రైళ్లను కేరళ, ఇతర రాష్ట్రాలకు పండుగలతో సంబంధం లేకుండా నడిపే వీక్లీ ప్రత్యేక రైళ్లను ఈ జాబితాలో కలిపేశారు. ఇప్పటికే నగరంలోని సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్ల నుంచి ప్రత్యేక రైళ్లను నిర్వహిస్తున్నది. ప్రత్యేక రైళ్ల సరిపడ లేకపోవడంతో ప్రయాణికులు స్వగ్రామాలకు వెళ్లేందుకు తీవ్రస్థాయిలో ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారు. హైదరాబాద్ నగరం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరుతున్నారు. పండుగ సమీపిస్తుండడంతో ప్రయాణికుల రద్దీ మరింత భారీగా పెరుగుతోంది. ఇప్పటికే అనేక ప్రత్యేక రైళ్లను నడుపుతున్న దక్షిణ మధ్య రైల్వే పలు ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లలో అదనపు కోచ్‌ల ఏర్పాటుకు కూడా చర్యలు చేపట్టింది. పండుగ రద్దీ నేపథ్యంలో ఆర్టీసీ సైతం భారీగానే ప్రత్యేక బస్సు లను ఏర్పాటు చేసింది. రైల్వే, ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల రద్దీని తగ్గిన ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారిస్తున్నారు. దీంతో ప్రైవేటు బస్సు లతో పాటు ఇతర రవాణా వాహనాలు చార్జీలను ఇబ్బడిముబ్బడిగా పెంచి ప్రయాణికులను ముప్పతిప్పలకు గురిచేస్తున్నారు.

కాలుష్య నివారణలో భారత్,చైనాల ముందంజ

ఐరాస కార్యదర్శి

న్యూఢిల్లీ,జనవరి13,ప్రభాతవార్త: ప్రపంచ పర్యా వరణ కాలుషా ్యన్ని తగ్గించేందుకు భారత్,చైనాల కృషి అమోఘమని, ఇతర దేశాలు కాలుష్య నిరవా రణలో విఫలం చెందుతున్నా ఇరు దేశాలు పట్టుదలతో కాలుష్య నివారణకు కృషి సల్పు తున్నాయని ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ఆంట ోనియో గుటెర్రెస్ అన్నారు. ఈజిప్టు,చైనాల అధ్యక్షతన ఈక్వెడార్‌లో జరిగిన జి77 దేశాల సమావేశంలో శుక్రవారం ఆయన ప్రసంగించారు. ప్రపంచ కాలుష్యం వల్ల ప్రధానంగా ఆఫ్రికా దేశాల పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు. ఆఫ్రి కాలోని సముద్ర తీరప్రాంతాలలో ఉన్న చిన్న చిన్న దేశాలలో గ్లోబల్ వార్మింగ్ వల్ల హారికేన్లు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. ప్రపంచంలో అతి ఎక్కువ జన సాంద్రత కలిగిన భారత్,చైనాలు కాలుష్యాన్ని నిరవారించటంలో ముందడుగులు వేయటం ప్రపంచానికి శుభ పరిణామంమని ప్రసం శించారు. భారత్,చైనాల కృషి గమనిస్తే కాలుష్యాన్ని ప్రపంచం నివారించగలదన్న నమ్మకం ఏర్పడుతోందని చెప్పారు.

అధిక జనాభా ఉన్నా కృషి లోపం లేదు 1964లో ఏర్పడిన జి-77 దేశాల సముదాయంలో ప్రస్తుతం ఐక్యరాజ్య సమితిలోని 134దేశాలు సభ్యులుగా ఉన్నాయి. సభ్యదేశాల మధ్య ఆర్థిక,వ్యాపార,వ్యవసాయ రంగాలలో సహకారం, దక్షిణ దేశాలల మధ్య పరస్పర అభివృద్ధికోసం సహకరించుకుంటాయి, ఐక్యరాజ్య సమితిలో సభ్యదేశాల మధ్య తలెత్తే సమస్యల పరిష్కారానికి కృషి వంటి పలు అంశలపై సభ్య దేశాలు సహకారాన్న అందిచుకునేందుకు జి-77 ఏర్పడింది.ఇందులో భారత్ కూడా సభ్యదేశం.

నృపేంద్రమిశ్రా, సిజె భేటీ వివరాలు వెల్లడించాలి

కాంగ్రెస్ పార్టీ డిమాండ్

న్యూఢిల్లీ, జనవరి 13: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి ఇంటికి పిఎంఒ ప్రిన్సిపల్ కార్యదర్శి నృపేంద్రమిశ్రాను పంపించడాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నివాసంలో మిశ్రా కనిపించారని, ఆయన సిజెను కలవడంలో ఆంత ర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్‌చేసింది. నృపే ంద్ర మిశ్రా కొత్తఢిల్లీలోని జస్టిస్‌మిశ్రా నివాసం ముందు కారులో కూర్చుని ఉండటాన్ని పలువురు గమనించారు. ప్రధాన మంత్రి ప్రిన్సిపల్‌కార్యదర్శిగా నృపేంద్రమిశ్రా చీఫ్ జస్టిస్ నివాసానికి వెళ్లారని, నెంబరు,5, కృష్ణమీ నన్‌మార్గ్‌లో ఉన్న సిజె నివాసానికి ఎందుకు వెళ్లినట్లని కాంగ్రెస్ ప్రశ్నించిం ది. ప్రధాన న్యాయమూర్తి ఇంటికి ఈ ప్రత్యేక దూతను పంపించడంలో ఆంతర్యం ఏమిటని కాంగ్రెస అధికార ప్రతినిధి రణదీప్ సింగ్ సూర్జేవాలా పేర్కొన్నారు. జస్టిస్ జె చలమేశ్వర్, మరోముగ్గు రు ఇతర న్యాయమూర్తులు రోస్టర్ విధానం, జస్టిస్ లోయా మృతి సంఘటనలపై ధ్వజమెత్తిన సంఘటన జరిగిన తర్వాత నృపేంద్రమిశ్రా సిజెను కలవడం తీవ్రస్థాయిచర్చలకు దారితీసింది. అంత కుముందురోజే నలుగురు జడ్జిలు బాహాటంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసి కేసుల కేటా యిం పుల్లో నియమనిబంధనలు పాటించడం లేదని, క్రమశిక్షణ తప్పుతున్నదని విమర్శించారు. వీటిపై ఎలాంటి అవకతవకలు లేవని, సిబిఐ జడ్జి లోయా మృతికి సంబంధించిన అన్ని దస్త్రాలను నివేదించాలని కూడా సుప్రీంకోర్టు మహారాష్ట్ర హైకోర్టు, ప్రభుత్వాలను ఆదేశించిన నేపథ్యంలో సుప్రీం చీఫ్‌పై న్యాయమూర్తులు విమర్శలు చేయ డం సంచలనం కలిగించింది. ఈనేపథ్యంలో ఆచి తూచి వ్యవహరించినకాంగ్రెస్ పార్టీ ప్రత్యేక స్వతం త్ర ఏజెన్సీతోదర్యాప్తుచేయించాలని ప్రకటించింది. అంతేకాకుండా తాజాగా నృపేంద్రమిశ్రా ఛీఫ్‌జస ్టిస్‌ను కలిసిన వైనం అధికారికంగాప్రకటించి వాస్త వాలు వెల్లడించాలని కాంగ్రెస్ డిమాండ్‌చేయడం సుప్రీం అంశానికి మరికొంతమద్దతు లభించినట్లయింది.

సిఎంకు సిఫార్సులు అందజేసిన కేబినెట్ సబ్ కమిటీలు

హైదరాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త: పంట పెట్టుబడి మద్దతు పథకం అమలు, పంచాయి తీరాజ్ చట్టంలో తేవాల్సిన మార్పులకు సంబం ధించి ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘాలు శనివా రం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తమ సిఫార్సు లు అందించాయి. పంట పెట్టుబడి మద్ద తు పథకంపై పోచారం శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం, పంచా యితీరాజ్ పై ఏర్పాటైన మంత్రి జూపల్లి కృష్ణా రావు నాయకత్వంలోని మంత్రివర్గ ఉప సంఘం పలు సూచనలు, సిఫార్సు లు చేశాయి. ముఖ్య మంత్రిని కలిసిన వారిలో మంత్రివర్గ ఉప సంఘా ల సభ్యులు ఈటల రాజేందర్, హరీష్‌రావు, కెటి రామారావు, తుమ్మల, తరులున్నారు.

జల వనరులకు రూ.2 వేల కోట్ల రుణం

హైదరాబాద్ జనవరి 13, ప్రభాతవార్త: ఆంధ్రప్ర దేశ్‌లో జలవనరుల అభివృద్ధికి జపాన్ ఆర్థిక సా యాన్ని అందించేందుకు ముందుకు వచ్చింది. రా ష్ట్రంలోని 23 మధ్య తరహా వనరులు, కొన్ని చిన్న నీటి పారుదల వనరుల సమగ్ర అభివృద్ధికి 2 వేల కోట్ల రూపాయల మేర రుణాన్ని అందిం చేందుకు జపాన్ అంగీకరించింది. ఈమేరకు ఇప్పటికే అవగాహన ఒప్పందం కూడా కుదిరినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. వీటికి సంబం ధించి ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చేసింది. రాష్ట్రంలోని వెంగళరాయ సాగర్, వట్టిగెడ్డ, పెద్ద గడ్డ తదితర ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి పాదనలను సాంకేతిక సలహా కమిటీకి సమ ర్పించినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి.

'సుప్రీం' సంక్షోభానికి సత్వరమే పరిష్కారం

అటార్నిజనరల్

న్యూఢిల్లీ, జనవరి 13: సుప్రీంకోర్టులోనలుగురు సీనియర్‌న్యాయమూర్తుల నిరసన, న్యాయ వ్యవస్థలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు సత్వరమే పరిష్కారం అవుతాయని అటార్నిజనరల్ కెకెవేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ సంక్షోభం త్వరలోనే సమసిపోతుందన్న ఆశాభావం వ్యక్తంచేసారు. అతితక్కువ వ్యవధి లోనే పరిష్కారంఅవుతుందన్న నమ్మకంతనకు ఉందని ఆయన అన్నారు. న్యాయమూర్తులు బహిరంగంగాప్రజల్లోనికిరావాల్సి న అవసరం రాకూడదని చీఫ్‌జస్టిస్ దీపక్‌మిశ్రాతో ఉన్న విభేదాలుఅంతర్గతంగా పరిష్కరించుకోవాల్సి ఉందన్నారు. న్యాయమూర్తులకు ఎంతోప్రతిష్ట ఉంటుందని వారు ఒకవిధంగా చెప్పాలంటే రాజనీతిజ్ఞులని అన్నారు.

వారంతట వారే సమస్యలు పరిష్కరించగలరని కూడా ధీమా వ్యక్తంచేసారు. ప్రధాని నరేంద్రమోడీప్రిన్సి పల్ కార్యదర్శినృపేంద్రమిశ్రా శనివారం ప్రధానన్యాయమూర్తినివాసం వద్ద కనిపించారు. మిశ్రా ఆయనకారులోసిజెఐ నివాసప్రాంగణంలో కూర్చుని ఉండగా కనిపించారని కొందరు అధికారులు వెల్లడించారు. ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించినతర్వాత ఆయనబయటికి వస్తుండగా కారులో కనిపించినట్లు కొందరు న్యాయప్రతినిధులుచెప్పారు.

అంతర్గత పరిష్కారమే 'సుప్రీం' సమస్యకు కీలకం

బిసిఐ అధ్యక్షుడు మన్నన్‌కుమార్ మిశ్రా

న్యూఢిల్లీ, జనవరి 13: సుప్రీంకోర్టుకు చెందిననలుగురు సీనియర్ న్యాయమూర్తులుబహిరంగంగా మీడియా సమావేశంలో ప్రధా నన్యాయమూర్తి దీపక్‌మిశ్రాపై విమర్శలుచేయడాన్ని భారత న్యా యవాదులసంఘం (బిసిఐ) విమర్శించింది. బిసిఐ అధ్యక్షుడు మన్నన్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ అంతర్గతంగానే ఈస మస్యను పరిష్కరించుకోవాలని, ఇటువంటి వాటిని బహిరంగ వేదికపైకి తీసుకురాకూడదని అన్నారు. రోస్టర్ విధానం వంటి అతిచిన్న అంశాలపైమీడియా సమావేశాలు ఏర్పాటుచేయడం సహేతుకం కాదని మిశ్రా వెల్లడించారు. ఇప్పటికీ బార్ కౌన్సిల్ అంతర్గతంగా పరిష్కరించుకోవాల్సి న అంశంగానే పరిగణ ిస్తున్నదని అన్నారు. ఏకాభిప్రాయానికి రానిపక్షంలో ఇతర న్యాయమూర్తులు, బార్‌కౌన్సిల్ వంటి వాటిని కూడా భాగస్వాములను చేయాలని అన్నారు. ఇలాంటి అంశాలను బహిరంగ వేదికపై చర్చించకూడదని దీనివల్లఅత్యున్నతస్థాయి న్యాయవ్యవస్థ ప్రతిష్ట దిగజారుతుందని ఆయనఅన్నారు. అంతే కాకుండాప్రజాస్వామ్యానికి కూడా మచ్చఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. బార్‌కౌన్సిల్ సభ్యులతో సమావేశం నిర్వహిస్తున్నామని, ప్రధాన న్యాయమూర్తి వద్దకు ఒకప్రతినిధి బృందం వెళ్లి చర్చలు జరపాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. దీపక్‌మిశ్రాతోపాటు ఇతర సీనియర్ న్యాయమూర్తులను సైతం కలుస్తామని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండాచూసేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లువ వెల్లడించారు. సుప్రీం సి జెఐను కలవడంతోపాటు ఇతర న్యాయ మూర్తులను కూడా కలిసి ఇలాంటి అంశాలను బహిరంగ పరచవ ద్దని విజ్ఞప్తిచేయాలనినిర్ణయించినట్లు తెలిపారు. జస్టిస్ బి.మదన ్‌లోకూర్, కురియన్‌జోసెఫ్, రంజన్ గగోయ్, జాస్తి చలమేశ్వ ర్‌లు ముందురోజు మీడియా సమావేశం ఏర్పాటుచేసి ప్రధాన న్యాయమూర్తి వైఖరిని ప్రశ్నించారు. ఆయనకు నచ్చచెప్పేప్రయ త్నాలన్నీ విఫలంఅయ్యాయని,సుప్రీం వ్యవస్థను పరిర క్షించేందు కుతాముచేపట్టినకార్యాచరణఅంతాకూడానిష్ప్రయోజనం అయింద న్నారు. సిబిఐ న్యాయమూర్తి లోయా మృతికి సంబంధించినదా అని ప్రశ్నిస్తే జస్టిస్ గగోయ్ సానుకూలంగా స్పందించారు.

పశ్చిమలో కోడిపందేలపై పోలీసుల ఉక్కుపాదం

రాజకీయ నీడలో పందేల నిర్వహణకు సన్నాహాలు: కోర్టు ఉత్తర్వులు తు.చ తప్పకుండా పాటిస్తామన్న ఎస్పీ

ప్రభాతవార్త-ఏలూరు: పశ్చిమగోదావరి జిల్లాలో కోడిపందాల నిర్వహణ రాజకీయ నాయకులకు పోలీసుల మధ్య పెద్ద వివాదాన్నే రేపుతోంది. కోర్టు ఆదేశాలతో పశ్చిమలో కోడిపందాలను అడ్డుకునేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తుంటే రాజకీయ నీడలో పలువురు ఎమ్మెల్యేల అనుచరులు కోడిపందాలను నిర్వహించేందుకు చకచకా సన్నాహాలు చేస్తున్నారు. ప్రతి ఏడాది ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కోడిపందాలపై ఇంతటి సందిగ్ధత నెలకొనడంపై ఒకింత రాజకీయ నేతలు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడెప్పుడా అంటూ ఎదురుచూసే తరుణం ఆసన్నమైనప్పటికీ కోర్టు ఆదేశాలతో పందాల నిర్వహణను అడ్డుకునేందుకు పశ్చిమ యంత్రాంగం గట్టిగానే పోరాడుతుంది. కోడిపందాల నిర్వహణను అడ్డుకునే విషయంలో పోలీసులదే కీలకపాత్ర కావడంతో పోలీసు శాఖకు ఈ వ్యవహారం కత్తిమీద సాములాగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు ప్రధానంగా జిల్లాలో 15 మండలాల్లోనే భారీ బరులు సిద్ధమయ్యాయి. ఈ బరుల్లోనే కోట్ల రూపాయల్లో కోడిపందాలు జరుగుతాయనేది పోలీసులకు అందిన సమాచారం మేరకు ప్రధానంగా ఈ 15 మండలాలపైనే ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని పెదపాడు, పెదవేగి, భీమవరం, నరసాపురం, ఉండి, కాళ్ళ, పాలకోడేరు, పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెం,



పశ్చిమగోదావరి జిల్లా ద్వారకాతిరుమల మండలం కొమ్మర గ్రామంలో సిద్ధం చేసిన బరుల చుట్టూ వున్న పెన్సింగ్, సిమెంట్ స్తంభాలను తొలగిస్తున్న ఏలూరు డీఎస్పీ కె.ఈశ్వరరావు, ప్రక్కనే పొలం యజమానికి కౌన్సెలింగ్ ఇస్తున్న దృశ్యం

కొవ్వూరు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, నిడదవోలు, ఉంగుటూరు మండలాల్లో 55 భారీ బరులను పోలీసులు గుర్తించారు. వీటిలో అత్యధికంగా బరులు కలిగిన మండలాలుగా పెదవేగి, భీమవరం, నరసాపురంలను పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. ఈ ఒక్కొక్క మండలంలోనే సుమారు 5 నుండి 8 వరకు భారీ బరులు సిద్ధం చేసినట్లు పోలీసులకు స్పష్టమైనట్లు తెలిసింది. మిగిలిన 13 మండలాల్లో రెండు, మూడు కంటే ఎక్కువగా భారీ బరులు లేనట్లు పోలీసులు నిర్ధారించుకున్నట్లు సమాచారం. ఈ మేరకే పోలీసులు ఈ ప్రాంతాల్లోనే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తూ కోడిపందాలను అడ్డుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కాగా పశ్చిమ గోదావరి జిల్లాలో కోర్టు ఉత్తర్వులు తు.చ తప్పకుండా పాటిస్తామని, తమ ఉద్యోగ బాధ్యతలు తాము బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తామని ఎస్పీ రవిప్రకాష్ శనివారం ఏలూరులో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించడం పందాల నిర్వాహకుల్లో కొంత ఆందోళన రేకెత్తించింది. ఒకవైపు జిల్లాకు చెందిన బిజెపి నేత రఘురామకృష్ణంరాజు సుప్రీంకోర్టు డింకీ పందాలు నిర్వహించుకోవడానికి అనుమతి ఇచ్చిందని ప్రకటిస్తే మరోవైపు పశ్చిమ ఎస్పీ రవిప్రకాష్ మాత్రం కోడిపందాలే కాకుండా డింకీ పందాలకు సైతం సుప్రీంకోర్టు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేస్తున్నారు. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పే అమలులో వుంటుందని, కేవలం కోళ్ళ పెంపకందారుల జోలికి వెళ్ళవద్దని, ఇళ్ళలో కోళ్ళను స్వాధీనం చేసుకోవద్దని మాత్రమే సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని చెబుతున్నారు. 2016వ సంవత్సరం డిసెంబర్ 26వ తేదీన హైకోర్టు కోడిపందాల నిర్వహణపై ఏమి తీర్పు ఇచ్చిందో అదే తీర్పు అమలులో వుంటుందని చెప్పారు. ఈ ప్రకారం చూస్తే ఎటువంటి కోడిపందాలు నిర్వహించడానికి అనుమతి లేదని చెప్పారు. ఇందులో భాగంగానే కోడిపందాలు నిర్వహించేందుకు జిల్లాలో సిద్ధం చేసిన బరుల చుట్టూ వున్న పెన్సింగ్‌ను సైతం శనివారం నుండి పోలీసులు తొలగిస్తుండటంతో జిల్లాలో కోడిపందాల నిర్వహణపై గందరగోళ వాతావరణం నెలకొంది. ఇప్పటికే జిల్లాలో 55 భారీ బరులను సిద్ధం చేసినట్లు పోలీసులు గుర్తించి ఆయా స్థల, పొల యజమానులకు నోటీసులు జారీ చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో కోడిపందాల నిర్వహణను అడ్డుకునేందుకు జిల్లా ఎస్పీ రవిప్రకాష్ 60 చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతో పాటు 200 పికెట్స్, 60మొబైల్‌పార్టీలతోపాటు 60 జాయింట్ ఇన్‌స్పెక్షన్ టీమ్‌లు రంగంలోకి దింపారు. శనివారం రాత్రి కూడా ఈ పందాల బరుల వెతుకులాటలో పోలీసు శాఖ పూర్తిగా నిమగ్నమైంది. ఇలా పోలీసులు కోడిపందాలను అడ్డుకోవడానికి ఇన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ నిర్వాహకులు మాత్రం వెనుకంజ వేయడం లేదు. మరి 14వ తేదీ అయిన భోగి రోజు నుండి పశ్చిమలో కోడి పందాలు ప్రారంభమవుతాయా? లేదా అనేది వేచి చూడాల్సిందే.

పడవ పోటీలను నిర్వహించుకోవడం ఆనందదాయకం: మంత్రి కొల్లు

విజయవాడ సిటి, జనవరి 13, ప్రభాతవార్త: రాష్ట్రంలోని సుందర సాగర తీర ప్రాంతం నాగాయలంకలో సనాతన సంప్రదాయమైన పడవల పోటీలను నిర్వహించుకోవడం ఆనందంగా వుందని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం నాగాయలంకలో రు.3కోట్లతో నిర్మించబోయే రాష్ట్ర జలక్రీడల అకాడమీ భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం సంక్రాంతి సంబరాల సందర్భంగా కృష్ణాజిల్లా నాగాయలంక శ్రీరామపాద క్షేత్రంలో సంప్రదాయకంగా పడవల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని వివరించారు. గత పుష్కరాల్లో ఇక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, జలక్రీడలపై ఆసక్తిగల వారికి శిక్షణ ఇచ్చేలా ఇక్కడ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. జల క్రీడలను ప్రోత్సహిస్తూ 4 ప్రాంతాల్లో కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం, నాగాయలంక, పశ్చిమగోదావరి జిల్లా ఎర్రకాలువ, విజయనగరం జిల్లా తాడిపూడి వద్ద జలక్రీడల అకాడమి ని ప్రభుత్వం మంజూరు



పడవలో నుండి పోటీలను వీక్షిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్

చేసిందన్నారు. ఒలింపిక్స్ లాంటి అంతర్జాతీయ ఈవెంట్స్‌లో జలక్రీడలను సంబంధించి 58 పతకాలున్నాయని, ఇక్కడ ఏర్పాటు చేయబోయే శిక్షణా కేంద్రాల్లో శిక్షణ తీసుకున్నవారు రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్ర ప్రతిష్ట ఇనుమడింపచేయాలని ఆకాంక్షించారు. సభాధ్యక్షులు ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ పడవ పందేల్లో కేరళ అంతర్జాతీయ ఖ్యాతి గడించిందని, యాత్రికులను విశేషంగా ఆకర్షిస్తుందన్నారు. మన రాష్ట్రానికి గల అపారమైన సముద్ర తీరంలో జలక్రీడలను ప్రోత్సహించి గత ఏడాదినుండి ఇక్కడ పడవల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. నాగాయలంక లైట్‌హౌస్‌ను కేంద్రం సాగరమాల క్రింద గుర్తించిందన్నారు. ఇక్కడ హౌస్ బోట్స్ ఏర్పాటు చేయాలనే ఆలోచన వుందన్నారు. టెంపుల్ టూరిజానికి నాగాయలంక పెట్టింది పేరని ఫిబ్రవరి 10, 11 తేదీల్లో శ్రీకాకుళంలో తెలుగుభాష బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఘంటసాలలో శయన బుద్ధ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధిపథంలో నడిపేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా కృష్ణాజిల్లాకు సాగునీటిని సకాలంలో అందించిందన్నారు. దీంతో రైతులందరు ఈ సంవత్సరం అధిక దిగుబడులు సాధించి సంతోషంగా సంక్రాంతి సంబరాలు హర్షాతిరేకల మధ్య జరుపుకుంటున్నారన్నారు. సంప్రదాయాలను ప్రతిబింబించేలా పడవ పోటీలు నిర్వహించడానికి సహకరించిన ప్రతి వ్యక్తికి అభినందనలు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో జలక్రీడల్లో పతకాలు సాధించిన కోడూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన దాసరి సీతా మహాలక్ష్మి, కర్నూలు జిల్లాకు చెందిన కె తేజేశ్వర రెడ్డిలను మెమొంటోలతో సత్కరించారు. రు.42వేలతో కొనుగోలు చేసిన బోటును కోచ్ చైతన్యకు జలక్రీడల శిక్షణ నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడల యువజన సర్వీసుల శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎల్‌వి సుబ్రహ్మణ్యం, శాప్ ఎండి బంగరురాజు, టూరిజం కార్పొరేషన్ ఇడి మల్లిఖార్జునరావు, ఏపి టూరిజం ఎండి హిమాన్షుశుక్లా, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 4న రాయదుర్గంలో ప్రజావేదిక ప్రారంభం

ఎంఎల్‌సి దీపక్ రెడ్డి సంచలన నిర్ణయం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 13 ప్రభాతవార్త: తాడిపత్రి ఎంఎల్‌ఏ జెసి ప్రభాకర్‌రెడ్డి అల్లుడు ఎంఎల్‌సి దీపక్ రెడ్డి రాజకీయాలకు అతీతంగా ప్రజావేదిక ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో పెను సంచలనం కలిగిస్తోంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరడం లేదని ఆరోపిస్తూ ఫిబ్రవరి 4న రాజకీయాలకు అతీతంగా రాయదుర్గంలో ప్రజావేదికను ప్రారంభించనున్నట్లు దీపక్ రెడ్డి బహిరంగంగా ప్రకటించారు. నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి దీపక్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం, వైకాపా, ఇతర పార్టీలలో ఉన్న వారికి అండగా ప్రతినిధులు ఉన్నారని సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాజకీయాలకు అనుబంధంగా కేవలం 15 శాతం మంది మాత్రమే ఉంటారని, మిగిలిన 85 శాతం మంది అమాయక ప్రజలగోడు ఎవరితో వెల్లబోసుకోవాలన్నారు. దీంతో తాను కామన్‌మెన్ ప్రజావేదిక ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, ఆ తరువాత పార్టీలకు అతీతంగా సేవ చేసి, ప్రజాసమస్యలు ఎక్కడికక్కడ కనుమరుగు కావాలనే ఆశయంతో కామన్ ప్రజావేదికను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఎల్‌సి దీపక్ రెడ్డి స్పష్టం చేశారు. ఎంఎల్‌సి దీపక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తన మామలు ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, ఎంఎల్‌ఏ జెసి ప్రభాకర్‌రెడ్డిల తెరవెనుక ప్రోద్బలంతోనే బహిరంగ ప్రకటనలు చేశారా అనే విషయం సంచలనంగా మారింది. అయితే జెసి సోదరుల ప్రమేయం ఏమాత్రం లేదని, స్వతంత్ర నిర్ణయం అని జెసి బ్రదర్స్ సన్నిహితులు ఎస్‌వి రవీంద్రారెడ్డి తెలిపారు.



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దీపక్ రెడ్డి

జన్మభూమి కార్యక్రమం ఫిర్యాదులు ఇవ్వడానికి, అధికారులు తీసుకోవడానికి మాత్రమే పనికి వస్తుందని ఎంఎల్‌సి దీపక్‌రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అలాగే జన్మభూమి కమిటీలపై పలు ఫిర్యాదులు వస్తున్నాయని, కేవలం ఒక పార్టీకి మేలు చేకూర్చే విధంగా వ్యవహరించడం మంచి పద్ధతికాదని తమ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేసినట్లు ఆయన వివరించారు. జన్మభూమి కమిటీలు నిష్పక్షపాతంగా పనిచేయకపోవడం కూడా తాము ప్రజావేదిక ఏర్పాటు చేయడానికి ఒక కారణంగా ఎంఎల్‌సి ప్రకటించారు. ఇప్పటికే ప్రభుత్వం 1100 కమిటీ పరిష్కార వేదికగా ఉందన్న విషయాన్ని ఆయన వద్ద ప్రస్తావించగా, ప్రభుత్వానికి అధికారులు కుంటిసాకులు చెప్పి తప్పించుకొంటున్నారన్నారు. కాగా ప్రస్తుతం గ్రామాల్లో 20 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రజావేదిక కమిటీ వద్దకు సమస్యలు తీసుకువస్తే తనకు ఈ సమస్యను కమిటీ అధ్యక్షులు తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర రాజధానిలో సిఎం ఉంటే అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయకుంటే ఆయన ఏమిచేస్తారని, క్షేత్రస్థాయిలో పనిచేయించడానికే ఈ ప్రజావేదిక అని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి సమాంతరంగా రాయదుర్గం నియోజకవర్గంలో తన ప్రాబల్యం పెంచుకోవడా నికే ఈ ప్రజావేదికను ఏర్పాటు చేసినట్లు వస్తున్న ఆరోపణలను ఎంఎల్‌సి దీపక్ రెడ్డి ఖండించారు. ఈ ప్రజావేదికలో వివిధ పార్టీలకు చెందిన సిపిఐ కాటమయ్య, లోక్ సత్తా పార్టీ బాబు, ప్రహల్లాద రావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ మొదలైన డబ్బుల కొరత

ప్రభాతవార్త ప్రతినిధి-జగిత్యాల: పండగ రోజుల్లో ఖాతాదారులు డబ్బుల కొరకై బ్యాంకు రాగా బ్యాంకుల్లో డబ్బుల కొరత, ఎటిఎంలు పనిచేయకపోవడంతో పండగపూట రైతులు, సామాన్య ఖాతాదారులు జగిత్యాల జిల్లాలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డబ్బులు అవసరం ఉన్న ఖాతాదారులు ఉదయం కొన్ని, సాయంత్రం కొన్ని డబ్బులు తీసుకోవడంతో ప్రతిరోజు బ్యాంకులలో లావాదేవీలు దిన దిన గండంగా మారడంతో ఖాతాదారులు, బ్యాంక్ సిబ్బంది తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పెద్దనోట్లు రద్దుచేసి సంవత్సరం దాటిపోయింది. మొదట్లో డబ్బుల కోసం తీవ్ర ఇబ్బందులు పడగా, మధ్యలో కొంత సరుకున్నప్పటికి మళ్ళీ మే నెల నుండి డబ్బుల కొరతతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డిసెంబర్ 15 నుండి రిజర్వు బ్యాంకు నుండి సక్రమంగా డబ్బులు సరఫరా కాక, వ్యాపారులు బ్యాంకులలో డబ్బులు డిపాజిట్ చేయకపోవడంతో బ్యాంకులలో డబ్బుల కొరతతో ప్రజలతోపాటు రైతాంగం, చిరువ్యాపారులు ప్రతి రోజు రెండు మూడు సార్లు బ్యాంకుల చుట్టు తిరుగుతూ అనేక అవస్థలకు గురి అవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నల్లధనం అరికట్టేందుకు నవంబర్ 8న పెద్దనోట్లు 500, 1000 రూ. రద్దు చేసిన విషయం తెలిసిందే. 20 రోజుల నుండి బ్యాంకులకు డబ్బులు రిజర్వు బ్యాంక్ నుండి రాకపోవడంతో బ్యాంకులలో డబ్బులు లేక బ్యాంకు అధికారులు ఖాతాదారులకు సమాధానం చెప్పలేక సతమతమవుతున్నారు. ప్రతి రోజు అన్ని బా ్యంకులలో రోజంతా వ్యాపారం చేసుకున్న వ్యాపారులు, ప్రజలు తమ వద్ద ఉన్న డబ్బును సాయంత్రం లోపు బ్యాంకులలో జమ చేయగా ఒక్కొక్క బ్యాంకులో కోటి నుండి కోటి యాభై లక్షల రూపాయల వరకు బ్యాంకులో జమకావస్తుండేది. కాని ఇప్పుడు వ్యాపారులు 500, 2000 పెద్దనోట్లు బ్యాంకుల్లో జమ చేయడం లేదు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో ఇదే పరిస్థితి నెలకొనడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంక్ పెట్టిన 2 లక్షలు 3 నుండి లక్షలు ఆపైన జమచేస్తే ఖాతాదారుకి నోటీసులు వెళ్లడం, అధిక పన్నులు కట్టడం, తదితర నిబంధనలు పెట్టడంతోనే వ్యాపారులు బ్యాంకులలో డబ్బులు జమచేయడం లేదు. అంతే కాకుండా బ్యాంకులో డబ్బులు జమచేసి క్యూలైన్లు కట్టి 5 నుండి 10 వేలు డబ్బులు తీసుకోవడం ఏమిటని ముందు జాగ్రత్తగా వ్యాపారులు కూడా డబ్బులు బ్యాంకులో జమ చేయడం లేదు. దీనితో బ్యాంకులో డబ్బులు జమకాక పోవడంతోపాటు డబ్బుల రిజర్వు బ్యాంక్ నుండి బ్యాంకులకు డబ్బులు రాకపోవడంతో బ్యాంకులలో డబ్బులు నిల్వలేక బ్యాంకుల పరిస్థితి దిన దిన గండంగా లావాదేవీలు జరుగుతున్నాయి. రైతులు చిరువ్యాపారులు, బ్యాంకులో డబ్బులు తీసుకోవడానికి వస్తే డబ్బులు లేకపోవడంతో వ్యాపారాలు స్థంబించిపోతున్నాయి. జిల్లాలో అనేక ఎటిఎంలు ఉన్నప్పటికి ఎటిఎంలో డబ్బులు సంబందిత అధికారులు పెట్టకపోవడంతో ఖాతాదారులు ఎటిఎం వద్దకు వచ్చి తిరుగుముఖం పడుతున్నారు. తెరిచిన ఎటిఎంలు గంటలోపే డబ్బులు ఐపోతున్నాయి. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని బ్యాంకులకు సెలవు కావడంతో ఎటిఎంలో డబ్బులు లేకపోవడంతో ఖాతాదారులు ప్రజలు డబ్బుల కొరకై తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇప్పపికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రిజర్వు బ్యాంకు స్పందించి, వ్యాపారులు బ్యాంకులలో డబ్బులు జమచేసేలా చర్యలు తీసుకోవాలని, రిజర్వు బ్యాంక్ నుండి అధిక మొత్తంలో డబ్బులు సరఫరాచేసి డబ్బుల కొరత ఇబ్బందిని తొలగించాలని పలువురు కోరుతున్నారు.

ఎపిలో ఎటిఎంలు ఖాళీ

ప్రభాతవార్త/పాలకొల్లు: ఆంధ్రప్రదేశ్‌లో గత వారం రోజులుగా కరెన్సీ కష్టాలు మొదలయ్యాయి. ఎక్కడ ఏ బ్యాంకు చూసినా నగదు కొరతను చెబుతున్నారు. బ్యాంకుల్లో అయితే రూ.10వేలకు మించి ఖాతాదార్లకు ఇవ్వడంలేదు. ఇక బ్యాంకులు కూడా శనివారం, ఆదివారం సెలవులు వచ్చేశాయి. దీంతో చేసేదిలేక అప్పుల కోసం పరుగెత్తక తప్పడం లేదంటున్నారు పలువరు. రాష్ట్రంలో దాదాపు 13వేలకు పైగా ఎటిఎంలు ఉన్నప్పటికీ అన్నిఎటిఎంల పరిస్తితి ఇంతేనంటున్నారు.

కోడిపందాలకు, పండుగఖర్చులకు ముందే ఉపసంహారణ: సంక్రాంతి పండుగ ఖర్చుల కోసం మరియు కోడిపందాలల్లోను, ఇతర బెట్టింగులు కోసం ముందుగానే కోట్లాది రూపాయిలు నగదును ఉపసంహరించుకున్నట్లుగా తెలుస్తోంది.

అటవీశాఖ మంత్రి శిద్దా సంక్రాంతి శుభాకాంక్షలు

విజయవాడ సిటి, జనవరి 13, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సంక్రాంతిపండుగకు రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, ఆనందోత్సాహాలతో సంక్రాంతిని జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని రైతులంతా పంటలు సమృద్ధిగా పండి ఆనందంగా వున్న ఈ పండుగకు తెలుగువారి లోగిళ్ళు ధాన్యరాశులతో, గంగిరెద్లతో సంప్రదాయాలను కొనసాగిస్తున్నారన్నారు. సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చంద్రన్న కానుక పంపిణీ చేశారని, ఇటీవల నిర్వహించిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో రాష్ట్రంలో సంక్రాంతికళముందే వచ్చేసిందనిమంత్రి పేర్కొన్నారు.



ఖాళీ అయిన ఎటిఎం

ఎంపిటిసి ఉపఎన్నికల్లో గంగాధర బిజెపి, ఆచంపెల్లి కాంగ్రెస్ పార్టీల హవా

-రెండుస్థానాలలో టిఆర్ఎస్‌కు చుక్కెదురు

గంగాధర, జనవరి 13, ప్రభాతవార్త: గంగాధర మండలంలోని రెండు ఎంపిటిసి స్థానాలలో బిజెపి,కాంగ్రెస్ పార్టీలు గెలుపొందగా అధికార టిఆర్ఎస్ పార్టీకి మాత్రం రెండుస్థానాలలో ఓటమి చవిచూడటం, ఆశించిన విధంగా ఓట్లు కూడా సాధించకపోవడం చర్చనీయాంశంగా మారింది. గంగాధర మండలంలో రెండు ఎంపిటిసి స్థానాలో గంగాధర స్థానంలో పెరుక మల్లారెడ్డి, ఆచంపెల్లి స్థానంలో సర్యాయి జనార్ధనరావులు అకాల మరణాలతో ఖాళీ అయ్యాయి. వాటి ఎన్నికలు అనివార్యం కావడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం గత నెల27న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసింది. దీనికి ఈనెల 11న ఎన్నికలు నిర్వహించగా శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. ఎన్నికల ఫలితాల ప్రకారంగా గంగాధర స్థానంలో పెరుక శ్రావణ్ కుమారుడు పెరుక శ్రావణ్ అధికార టిఆర్ఎస్ పార్టీ నుండి మల్లెపెల్లి శ్రీనివాస్ బరిలోకి దిగారు దీనితో బిజెపి అభ్యర్థి శ్రావణ్ తన తండ్రి మరణం తీరని లోటని తండ్రి ప్రజలకు చేసిన సేవలను ముందు ఉంచగా టిఆర్ఎస్ పార్టీ అధికార ధీమాతో గెలుస్తామని ముందుకెళ్ళారు. గంగాధర స్థానానికి మొత్తం 3323ఓట్లు ఉండగా 2296 ఓట్లు పోలయ్యాయి.ఇందులో బిజెపి అభ్యర్థి శ్రావణ్‌కు 1752ఓట్లు సాధించి గెలుపొందారు.అధికారపార్టీ టిఆర్ఎస్ అభ్యర్థి మల్లెపెల్లి శ్రీనివాస్ కంటే 1252ఓట్లు తేడాతో గెలుపొందడం టిఆర్ఎస్‌కు 5వందల ఓట్లుతో డిపాజిట్‌కూడా పోగొట్టుకుంది.ఆచంపెల్లి స్థానంలో కూడా టిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవడం మరింత చర్చనీయాంశంగా మారింది. ఆచంపల్లి స్థానానికి 2553 ఓట్లు ఉండగా 1760ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల మనోహర్ 1154సాధించి గెలుపొందగా, అధికార టిఆర్ఎస్ పార్టీ420 ఓట్లతో సరిపెట్టుకొని రెండో స్థానంలో ఓటమి చవిచూసింది.



గంగాధర ఎంపిటిసి స్థానంలో గెలుపొందిన బిజెపి అభ్యర్థి పెరుక శ్రావణ్

ఆచంపెల్లి ఎంపిటిసి స్థానంలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల మనోహర్



శనివారం శ్రీవారిని దర్శించుకున్న ఉత్తమకుమార్ రెడ్డి కుటుంబసభ్యులు

శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషాలతో వర్ధిల్లాలి

తెలంగాణ పిసిసి-చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

తిరుమల,జనవరి 12 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి కరుణాకటాక్షాలు, ఆశీస్సులతో తెలుగుప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణాకాంగ్రెస్ నాయకుడు ఉత్తమకుమార్‌రెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం శనివారం ఉదయం ఉత్తమకుమార్‌రెడ్డి కుటుంబసమేతంగా కొండకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆయన ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. నూతన సంవత్సరం క్యాలెండర్లు బహుకరించారు.

6గంటల్లోనే స్వామివారి దర్శనం

తిరుమల,జనవరి 13 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండపై శనివారం భక్తుల రద్దీ పెరిగింది. భక్తులు స్వామివారి దర్శనానికి పెద్దగా రావడంతో స్వామివారి సర్వదర్శనానికి 6గంటలు సమయం పట్టింది. సాయంత్రానికి వైకుంఠం-2లో 28కంపార్టుమెంట్లునిండి స్వామివారి దర్శనానికి 6గంటలు సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రం 6గంటలవరకు సుమారు 48,454వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు.శ్రీవారి హుండీ ఆదాయం 1.81కోట్లు చేకూరింది.

సాగర్‌లో సిఎల్‌పి నేత జానారెడ్డికి ఎదురుదెబ్బ

ఎంపిటిసి ఉప ఎన్నికలో టిఆర్ఎస్‌దే గెలుపు



విజయం సాధించిన అభ్యర్థులను అభినందిస్తున్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

నల్లగొండ, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి: నల్లగొండ జిల్లాలో రెండు ఎంపిటిసి స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ పార్టీకి కంచు కోటగా చెప్పుకునే సిఎల్‌పి నేత జానారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ఎర్రబెల్లి ఎంపిటిసి స్థానాన్ని కూడా టిఆర్ఎస్ కైవసం చేసుకుంది. జిల్లాలో నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు మండలం ఎర్రబెల్లితో పాటు మునుగోడు నియోజకవర్గంలోని మునుగోడు మండలం కిష్టాపురం ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఎర్రబెల్లి ఎంపిటిసి ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్వర్లు పై టిఆర్ఎస్ అభ్యర్థి వెంకన్న 563ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మునుగోడు మండలం కిష్టాపురంలో కా ంగ్రెస అభ్యర్థి మునుకుంట్ల గోపాల్ పై టిఆర్ఎస్ అభ్యర్థి కదిర లింగయ్య 508ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ రెండు ప్రాంతాల్లో టిడిపికి చాలా తక్కువ ఓట్లు వచ్చాయి.

ఎర్రబెల్లిలో టిడిపికి 147ఓట్లు రాగా, కిష్టాపురంలో 29ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ రెండు ప్రాంతాల్లో టిడిపి ఓట్లు టిఆర్ఎస్‌వైపు మళ్ళినట్లు ప్రచారం జరుగుతోంది.

ఆ నలుగురికి రిమాండ్

వాణిజ్య పన్నుల కేసులో నిందితులను అరెస్ట్ చేసిన అధికారులు

విజయవాడ సిటి, జనవరి 13, ప్రభాతవార్త: లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు శుక్రవారం కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో పట్టుబడ్డ డిప్యూటి కమీషనర్ ఏడుకొండలుతో పాటు సూపరిటెండెంట్ అనంతరెడ్డి, లంచం ఇవ్వచూపిన ఐటిడి సిమెంట్ ఇండియా లిమిటెడ్ కన్సల్టెంట్ గోపాలశర్మ, కంపెనీ డిప్యూటి మేనేజర్ సత్యనారాయణలపై ఏసిబి అధికారులు కేసు నమోదు చేసి శనివారం కోర్టుకు హాజరు పర్చారు. వీరికి కోర్టు రిమాండ్ విధించింది. ఈడుపుగల్లుకమీషనరేట్‌లో రు.22.50 లక్షల లంచం తీసుకొంటూ ఏడుకొండలు ఏసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఈ కేసును ఏసిబి డిజి ఠాకూర్ స్వయంగా పర్యవేక్షించారు. ఏడుకొండలును అదుపులోకి తీసుకుని ఆయన నివాసంలో సోదాలు నిర్వహిస్తామని డిజి ఆర్‌పి ఠాకూర్ విలేకరులకు వివరించారు. ఏసిబి డిజి తెలిపిన వివరాల ప్రకారం అవినీతి నిరోధక శాఖకు వచ్చిన సమాచారం మేరకు అధికారులు ఏడుకొండలు కార్యకలాపాలపై నిఘా వుంచారు. దేశవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహించే ఐటిడి సిమెంట్రేషన్ ఇండియా లిమిటెడ్ కంపెనీకి సంబంధించి సేల్ ట్యాక్స్ రిటర్న్‌లు సమర్పించగా, కంపెనీకి ట్యాక్స్ క్రెడిట్ రిఫండ్ రు.4కోట్ల 67లక్షలు ఇవ్వడానికి గాను ప్రతినిధులవద్ద ఏడుకొండలు లంచం డిమాండ్ చేశాడు. కంపెనీ ప్రతినిధులు ఏసిబి అధికారులకు సమాచారం అందజేయగా వారు ఈ మేరకు ఏడుకొండలు కార్యాలయ ఉద్యోగుల వద్ద కాపు కాశారు. ఆ సమయంలో కంపెనీ ప్రతినిధులు ఏడుకొండలుకు లంచం ఇస్తుండగా రెడ్‌హ్యాం డెడ్‌గా పట్టుకున్నారు.

అనంతరం కార్యాలయంలో సోదాలు నిర్వహించగా రు.23లక్షల 20వేలు పట్టుబడ్డాయి. రాష్ట్రంలోనే ప్రథమంగా ఇంతపెద్ద మొత్తంలో లంచం తీసుకుంటూ పట్టుబడడం విశేషమని ఏసిబి డిజి పేర్కొన్నారు.

సంక్రాంతి వచ్చింది సంబురాలు తెచ్చింది

బోగితో మొదలైన వేడుకలు



హైదరాబాద్, జనవరి 13,ప్రభాతవార్త: తెలుగువారు గొప్పగా జరుపుకునే పండుగైన సంక్రాంతి మొదటి రోజున వచ్చేది బోగి. మూడు రోజుల పాటు జరిగే పండుగలో మొదటి బోగిపండుగకు తొలినాడు అనే అర్ధముంది. అనగా పండుగ మొదటిరోజు అని అర్థం.బోగి రోజున ఇంటిముందు మంటవేస్తే ఇంటిలో దారిద్ర్య దేవతను తరిమినట్లేనని హిందువుల విశ్వాసం. దక్షిణాయానంలో ప్రజలు తాము పడిన కష్టాలను బాధలను అగ్ని దేవుడికి ఆహూతి చేస్తూ రాబోయే ఉత్తరాయాణంలో సుఖ సంతోషాటను ఇమ్మని కోరుతూ వేసే భోగి మంటలు. బోగిరోజున తెల్లవారు జామున బోగిమటలు వేయటం,సాయంత్రం బోగి పండ్లు పోయించు కోవడంతో హుషారుగా ఉంటారు. భగ అనే పదం నుండి బోగి అన్న మాట పుట్టిందని చెబు తారు. 'భగ' అంటే 'మంటలు' లేదా 'వేడి'ని పుట్టించడం అని అర్థం. పంట అయిపోయిన తర్వాత కుప్పలు నూర్పడం అవగానే మిగిలిన పదార్థాలను మంటగా వేయటం వలన పుష్యమాస లక్షణమైన చలి తగ్గి వాతావరణం కొంచెం వేడెక్కుతుంది. బోగి రోజు సాయంత్రం బోగి పళ్లు, బంతి పూరేకలు, అక్షింతలు, చిల్లర నాణేలు, పాలకాయలు కలిపి పిల్లల తలపై పోస్తారు.

బోగిమంటలు..చాలా మంది ఇది చలికాలం కనుక వెచ్చదనం మంటలు వేస్తారని అనుకుంటారు.. కానీ నిజానికి బోగి మంటలు వెచ్చధనం కోసం మాత్రమే కాదు...ఆరోగ్యం కోసం కూడా ..ధను ర్మాసంలో నెలంతా గొబ్బెమ్మలను పిడుకలుగా చేసి వాటినే ఈ భోగి మంటలలో వాడుతారు. దేశీఆవు పిడకలని కాల్చడం వలన గాలి శుద్ధి అయ్యి సూక్ష్మక్రిముల నశిస్తాయి.ఈమంటల ద్వారా ప్రాణవాయువు గాలిలోకి అధికంగా విడుదల అవుతుంది. దాని గాలి పీల్చడం ఆరోగ్యానికి మంచిది. అసలే చలి కాలంలో అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా శ్వాసకు సంబంధించిన అనేక రోగాలు మనల్ని పట్టి పీడిస్తాయి. వాటికి ఔషధంగా ఈబోగి పనిచేస్తుందని పూర్వికుల నమ్మకం. బోగి మంటలు పెద్దవిగా రావడానికి అందులో రవి, మామిడి, మేడి మొదలైన ఔషధ చెట్ల బేరళ్లు వేస్తారు. అవి కాలడానికి ఆవు నెయ్యిని జోడిస్తారు. బోగి పండుగ కులాలకు అతీతంగా అందరుఒక చోట చేరడం ప్రజల మధ్య అంతరాలను తగ్గించి ఐక్యతను పెంచుతుందని నమ్మకం. ఇది ఒక రకంగా అగ్నిదేవుడికి ఆరాధనా మరోరకంగా గాలిని శుద్ధిచేస్తూ వాయు దేవుడికి ఇచ్చే గౌరవం. కానీ మన ఫ్యాషన్,సృజనాత్మకత పేరుతో రబ్బరు టైర్లను పెట్రోల్ పోసి తగుల బెట్టి, దాని విషవాయువులను పీలుస్తూ కాలుష్యాన్ని అధికం చేస్తూ మన ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నాం. నిజానికి బోగిమంటల్లో కాల్చవల్సింది పాత వస్తువులు కాదు. మనలోని పనికి రాని అలవాట్లు ,చెడు లక్షణాలు అప్పుడే మనకున్న పీడ పోయి మానసిక విజయాలు వస్తాయి.

బోగిపళ్లు.. బోగిపర్వదినం రోజు బోగిపళ్ల పేరుతో (రేగుపండ్లను)పిల్లలపై పోస్తారు.రేగుచెట్ల పండ్లు శ్రీమన్నారాయణస్వామికి ప్రతి రూపమని పండితులు చెబుతున్నారు. ఇది సూర్యునికి ప్రీతి ప్రాతమైన ఫలం. సూర్యుని రూపం, రంగు పేరు కలిగిన రేగుపళ్లతో నాణేలను కలిపి పిల్లల తలపై పోస్తారు. వాటిని తలపై పోయడం వలన శ్రీలక్ష్మీ నారాయణ అనుగ్రహం మన పిల్లలపై ఉంటుందని, పిల్లలకి ఉన్నదిష్టి తొలగిపోయి వారి ఎదుగుదలకు తోడ్పడుతుందని మన పెద్దల విశ్వాసం. బాహ్య నేత్రాలకు కనిపించని బ్రహ్మర ంధ్రం మన తలపై భాగంలో ఉంటుంది. ఈబోగి పండ్లను పోసి ఆబ్రహ్మరంధ్రాన్ని ప్రేరేపితం చేస్తే పిల్లలు జ్ఞానవంతులు అవుతారని. రేగు పండ్లు సూర్యకిరణాలలోని ప్రాణశక్తిని అధికంగా గ్రహించి నిల్వ ఉంచుకుంటాయి కనుక వీటని తల మీద పోయడంతో ..వీటిలోని విద్యుచ్ఛక్తి,శరీరంపై ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపి మంచి ఫలితాలు ఇస్తాయని నమ్ముతారు. అందువల్లే పిల్లలకు బోగి పండ్లు పోసి ఆశీర్వదిస్తారు. మన ప్రతి సాంప్రదాయం వెనుక అనేక అర్థాలు, అంతర్దాలు రహస్యాలు దాగి ఉంటాయని పండితులు తెలుపు తున్నారు.

తెలంగాణ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించండి

కర్ణాటక సిఎస్‌కు కెఆర్‌టిఎ వినతి

హైదరాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త : కర్నాటక రాజధాని బెంగళూరులో తెలంగాణ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కన్నడ రాష్ట్ర తెలంగాణ అసోసియేషన్ (కెఆర్‌టిఎ) కర్నాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కెఆర్‌టిఎ ప్రతినిధి భృందం శనివారం కర్నాటక సిఎస్ కె.రత్నప్రభను కలిసి వినతిపత్రం సమర్పించింది. సాంస్కృతిక,సెమిసోషల్, పారి శ్రామిక, టూరిజం లకు కేంద్రంగా తెలంగాణ భవ న్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కెఆర్‌టిఎ సభ్యులు వెల్లడించారు.

ఇది కర్నాటక రాష్ట్రంలోని తెలుగు ప్రజలకు ఆకర్శించేదిగా ఉంటుందన్నారు. తమ విన తిని సిఎస్ రత్నప్రభ సానుకూలంగా స్పందించా రని, స్థలం కేటాయించే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారని వెల్లడించారు. తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల మధ్య సంభందాలను మరింత బలోపేతం చేసేందుకు ఇది దోహదపడుతుందని సిఎస్ అభిప్రాయపడినట్లు వారు వెల్లడించారు. తెలంగాణ భవన్ నిర్మాణం అంశాన్ని కర్నాటక ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆమె హామినిచ్చినట్లు తెలిపారు. తెలంగాణ భవన్ పర్యాటక రంగానికి బూస్టింగ్‌లా పనిచేస్తుందని కెఆర్‌టిఎ అధ్యక్షులు సందీప్ కుమార్ మఖ్తాలా చెప్పారు. పర్యాటక, సాంస్కృతిక అంశాలను రెండు రాష్ట్రాలు పరస్పరం ఎక్స్చేంజ్ చేసుకోవడం, రెండు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరేలా ఉంటుందన్నారు.

ఈ భవనాన్ని పంపణ తెలంగాణ భవన్‌గా నామకరణం చేయనున్నట్లు తెలిపారు. కన్నడ కవి అయిన పంప తెలంగాణకు చెందిన బోధన్ ప్రాంతానికి చెందిన వాడని అతని పేర ఈ భవనానికి పంపన తెలంగాణ భవన్‌గా పేరు పెట్టనున్నట్లు తెలిపారు. సిఎస్‌ను కలిసిన వారిలో ఇవి సతీష్‌కుమార్; సరత్ చంద్ర బైరు, చక్కినాల రాజేందర్ ఉన్నారు.

మందకృష్ణ, ప్రతాపరెడ్డిని

పరామర్శించిన టిటిడిపి నాయకులు



మందకృష్ణ, ప్రతాప్‌రెడ్డిలను కలిసి వస్తున్న టిటిడిపి నాయకులు

సైదాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: చంచల్‌గూడ జైలులో ఉన్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ, టిడిపి నాయకులు ఒంటేరు ప్రతాప్‌రెడ్డిని తెలంగాణా టిడిపి నాయకులు పరామర్శించారు. టిటిడిపి నాయకులు ఎల్.రమణ, మోత్కుపల్లి నర్సింహులు, పెద్దిరెడ్డి, రావుల చంద్రశేఖర్, శోభారాణిలు చంచల్‌గూడ జైలులో ఉన్న మందకృష్ణ మాదిగ, టిడిపి నాయకులు ఒంటేరు ప్రతాప్‌రెడ్డిని పరామర్శించారు. అనంతరం టిటిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ మీడియాతో మాట్లాడుతూ రైతు నాయకుడు, ప్రజా నాయకుడు అయిన ప్రతాప్‌రెడ్డి భూములు కోల్పోతున్న వారి పక్షాన, నిరుద్యోగుల పక్షాన, పేదల పక్షాన పోరాటం చేస్తుంటే అయనపై అక్రమ కేసులు పెట్టి ఒకే కేసులో రెండవ సారి అరెస్టు చేసి దుర్మార్గంగా జైలుకు పంపారని అన్నారు. ఒంటేరు ప్రతాప్‌రెడ్డి ఒంటరి వ్యక్తి కాదని, తెలుగుదేశం కుటుంబంలో ఒకరని, ముఖ్యమైన వ్యక్తి అని అన్నారు. పండుగనాడు మౌన దీక్ష, నిరాహార దీక్ష చేస్తానని ప్రతాప్‌రెడ్డి చెప్పారని, తామంతా ఆయనకు అండగా ఉంటామన్నారు. ప్రతాప్‌రెడ్డికి టిడిపి అండగా ఉండి న్యాయపరంగా, చట్టపరంగా బయటకు తీసు కురావడానికి కృషి చేస్తామన్నారు. దీని గురించి గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందని, ఒక వేళ ఇక్కడ తమకు న్యాయం జరుగకపోతే కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలుస్తా మన్నారు. కెసిఆర్ కుటుంబ కూటమి పరిపాలనలో పేదలు, ప్రజానాయకులు, ప్రతిపక్షాలను నిర్భంధించి గొంతు నొక్కాలని చూస్తున్నారని ఆయన అన్నారు. 25 ఏళ్లుగా ఉద్యమం చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకుడు మందకృష్ణను టిఆర్‌ఎస్ ప్రభు త్వం అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టిందని అన్నారు. మందకృష్ణపై ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవ హరిస్తుందన్నారు. అరెస్టులతో ఉద్యమాలు ఆగవని ప్రభుత్వం గుర్తించాలన్నారు. మందకృష్ణను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని టిడిపి డిమాండ్ చేస్తుందన్నారు.

బిసి నిరుద్యోగులకు రుణాలు ఇవ్వరా?

రెండేళ్లుగా అందని కార్పొరేషన్ సహాయం

ఈసారి యాక్షన్ ప్లాన్ మాట జాడే లేదు

నిరాశలో కొట్టుమిట్టాడుతున్న నిరుద్యోగ యువత

హైదరాబాద్,జనవరి 13 ప్రభాతవార్త : నగరంలో నిరుద్యోగ యువతకు ప్రోత్సాహం కరువైంది. జీవితంలో స్ధిరపడేందుకు కావాల్సిన సహకారం కొరవడింది.ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు కార్పోరేషన్ ద్వారా నిరుద్యోగ అభ్యర్దులకు ప్రతి ఏటా రుణాలు పొందుతున్నారు.కార్పొరేషన్ రుణాలను అందిపుచ్చుకుని ఆర్దికాభివృద్ది చెందుతున్నారు.కానీ బీసిలు ఏపాపం చేశారు. 2015-16 సంవత్సరంలో మంజూరైన బీసీ కార్పొరేషన్ రుణాలు నేటికి అభ్యర్దుల దరిచేరుకోలేవు.కొంతమంది అభ్యర్దులకు రుణాలు తీసుకున్నారు.మరికొందరు మంజూరైన బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.దీంతో పలువురు యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సబ్సిడీ పొందేందుకు అధికారులు వేడు కుంటు న్నారు. రెండేళ్ల కితం మంజూరైన రుణాలు కూడ పూర్తిస్దాయిలో అర్హులకు అ ందలేదు.రేండేళ్ల కితం 1130 ఇవ్వాల్సింది ఉండగా,అందులో 1106మందికి మంజూరు చేశారు. మంజూరైన వాటిలో సగమందికి కూడా రుణాలకు సంబంధించిన సబ్సిడీ అందలేదు.ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు రుణాలు నోటిపికేషన్ వేసిన మూడునెలలోపు అర్హులకు అందజేయగా, బీసి కార్పొరేషన్ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంపై యువకులు మండిపడుతున్నారు. మంజూరైన పాతరుణాలకు కొర్రీల పెట్టి వాపసు తీసుకోవాలి సర్కార్ భావిస్తే సహించేదిలేదని, త్వరగా పేద యువతకు అందిస్తే స్వయం ఉపాధి ద్వారా ఆర్దికంగా బలపడుతారని పేర్కొంటున్నారు.గ్రేటర్ పరిధిలోని మలక్‌పేట, తిరుమలగిరి, అమీర్‌పేట, రాజేంద్రనగర్, మీర్‌పేట, హయత్‌నగర్ మండలాలకు చెందిన పలువురు దరఖాస్తులు చేసుకోగా,605మందికి మంజూరు అయ్యాయి. అందులో 460మందికి సబ్సిడీ విడుదల నిలిచిపోయింది.83మందికి వరకు రుణాల మంజూరు పత్రాలు ఇవ్వలేదు. అప్పట్లో నోటీ సుబోర్డుల్లో మంజూరైనట్లు ప్రకటన చేసి నేటి వరకు కొంత మందికి ఇవ్వడం, కొంతమందిపై నిర్లక్ష్యం చేయడం బిసి యువకులపై ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో స్పష్టమైతుందని ఆరోపిస్తున్నారు. అత్యధిక జనాబా ఉన్న వెనకబడి తరగతులు ప్రజలను చిన్న చూపు చూడటం సరికాదంటున్నారు. ఈఏడాది జాడలేని యాక్షన్ ప్లాన్ : 2015-16 సంవత్సరంలో బిసి కార్పొరేషన్ రుణాలు మంజూరైనప్పటికీ అవి పూర్తిస్ధాయిలో అభ్యర్దులకు అందలేదు. 2016-17 సంవత్సరంలో బీసీ కార్పొరేషన్ రుణాల ఊసే ఎత్తలేదు. 2017-18 సంవత్సరానికి సంబంధించిన ఇప్పటివరకు యాక్షన్ ప్లాన్ తయారు చేయలేదు.

ఈసారి బిసి కార్పొ రేషన్ రుణాలు ఇస్తారా, ఇవ్వరా, అనే విషయం తెలియటం లేదు. కానీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ కార్పొ రేషన్లకు సంబంధించిన రుణ ప్రణాళిక తయారు చేశారు. అభ్యర్దుల నుంచి దరఖాస్తులను కూడా ఆహ్వానించారు.ఈఏడాది చివరిలోగా కేటాయించిన వారికి రుణాల అందజేయనున్నారు.కానీ నేటివరకు బీసీ కార్పొరేషన్ భర్తీ చేయలేదు.ఇక బిసిలకు రుణాల ఇస్తారా అనేది అనుమానమేని ,భవిష్యత్తులో కార్పొరేషన్ కూడా రద్దు చేసే చాన్స్ ఉందంటు న్నారు. ఏడాది కితం ఎంబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన అత్యంత వెనకబడిన కులాలకు ఇస్తామని ప్రకటన చేసి ఇప్పటివరకు అతిగతిలేదు. బిసి విద్యార్దులు ప్రతి ఏటా ఉన్నత చదువుల కోసం ఇస్తున్న ఫీజురియంబర్స్ మెంటు దశలవారీగా విడు దల చేస్తున్నారు.నేటివరకు పూర్తిస్దాయిలో ఉపకార వేతనాలు అంద జేయకపోవడంపై విద్యార్దులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బిసి సంఘాల నాయకులు ఫీజురియంబర్స్ మెంటు, కార్పోరేషన్ల రుణాలు వంటి సమస్యలపై పలుమార్లు సంబందిత మంత్రులకు విన్నతి పత్రాలు అందజేశారు.అయిన ఇప్పటివరకు ప్రభుత్వంలో కదిలిక లేదు.త్వరలో ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని హెచ్చ రిస్తున్నారు.తోటి విద్యార్దులకు అన్ని రకాల సహా యం అందిస్తూ, బీసీలను విస్మరిస్తే సహించేలేదని విరుచు కపడ తున్నారు.

రబీ రుణం తూచ్!

చేయిచ్చిన బ్యాంకులు...వడ్డీ వ్యాపారులే గతి

పెట్టుబడుల కోసం రైతుల పాట్లు

సన్న, చిన్నకారు రైతులకు పుట్టని అప్పులు



హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త ప్రస్తుత రబీ సీజనులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయ రుణాలను మంజూరు చేయడంలో రైతులకు బ్యాంకులు మొండిచెయ్యి చూపుతున్నాయి. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశాల్లో రైతులకు సరిపడా రుణాలను సకాలంలో మంజూరు చేయాలని ప్రభుత్వాల సూచనలను తుచ తప్పకుండా అమలు చేస్తామని చెబుతున్న బ్యాంకర్లు అనంతరం వాటిని ఖాతరు చేయడం లేదు. వ్యవసాయ పెట్టుబడి విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను బ్యాంకులు ఖాతరు చేయడం లేదు ఈ సమావేశాల్లో రైతులకు రుణాలను మంజూరు చేసే విషయమై బ్యాంకుల వ్యవహారాన్ని మంత్రులు తప్పుపడుతున్నా వారి తీరులో మాత్రం మార్పులు రావడం లేదు.. రికవరి కాకపోవడం, వాయిదా మీరిన రుణాలు ఉండడం, మాఫీ నిమిత్తం విడుదల చేసిన సొమ్మును వడ్డీలకు జమ చేసుకుని, మిగిలిన సొమ్మును అసలుకు జమ చేయ టడంతో బకాయిలు మిగిలిపోవడం తదితర కారణాలతో వ్యవసాయానికి రుణాలు ఇవ్వలేక పోతున్నట్లు బ్యాంకర్లు చెబుతున్నారు. దీంతో రుణాల కోసం కాళ్లరిగేలా తిరిగినా బ్యాంకులు మాత్రం మొండికేస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో పలు బ్యాంకుల ఎదుట రైతులు పడిగాపులు పడుతున్నారు. రుణం పొందాలని పనులన్నీ వదిలేసి చివరకు ఇల్లు, భార్యా పిల్లలను సైతం వదలి బ్యాంకుల ఎదుట నిరీక్షిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో రుణ ప్రణాళిక ఆశలను ప్రభుత్వాలు కల్పించినా క్షేత్ర స్థాయిలో మాత్రం అమలుకాక రైతులకు నిరాశే మిగులుతోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వరి, మొక్కజొన్న, మినుము, కంది, వేరుశెనగ, కూరగాయలు తదితర పంటలను సాగు చేస్తున్నారు. ఈ సమయంలోనే రైతులకు రుణాలు అవసరం ఉంటాయి. అయితే బా ్యంకులు వాటిని సమ కూర్చేందుకు నిరాకరిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. దీంతో రబీ సాగుకు అవసరమైన పెట్టుబడుల కోసం రైతులు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రబీ నాట్లు 80 శాతం పూర్తి అయినా రుణాలు మాత్రం అందకపోవడంతో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించారు. ప్రధానంగా సన్న, చిన్నకారు రైతులకు రబీ సీజనులో పంట రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుత రబీ సీజనులో వ్యవసాయానికి అవసరమైన పంట రుణాలను వాణిజ్య, సహకార, ప్రైవేటు బ్యాంకులు పూర్తిగా నిలిపివేయడంతో రైతాంగానికి సాగు కష్టాలు తప్పడం లేదు. రుణాలు మంజూరు చేయకపోవడంతో రబీ సాగు డోలాయమానంలో పడిదని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పలువురు రైతులు వాపోతున్నారు. రుణాలు మాఫీ కాకపోవడంతో బకాయిలు ఉన్నాయనే పేరుతో రెండు రాష్ట్రాల్లోనూ బ్యాంకులు రైతులకు కొత్తగా పంట రుణాలను మంజూరు చేయడం లేదు. దీంతో రైతులకు సాగుకు అవసరమైన పెట్టుబడులు లభించక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏటా రైతులకు ఇచ్చే వ్యవసాయ రుణాల మొత్తాన్ని 2017-18 సంవ త్సరం రబీ సీజనులో 36,552 కోట్ల రూపా యలను రుణాలుగా ఇవ్వాలని లక్ష్యాన్ని పెట్టు కుంది. అయితే ప్రస్తుత రబీ సీజను ప్రారంభ మైనప్పటి నుండి ఇప్పటి వరకూ 80 శాతం సాగు పూర్త అయినా కేవలం 15,580 కోట్ల రూపాయలు మాత్రమే మంజూరు చేసినట్లు బ్యాంకు అధికారులు వెల్లడిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రబీ సాగు సాధారణ విస్తీర్ణం 23.81 లక్షల హెక్టార్లు కాగా, 25.42 లక్షల హెక్టార్లలో సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యాన్ని నిర్థారించింది. ఈనెల 11వ తేదీ వరకూ 19.49 లక్షల హెక్టార్లలో సాగైంది. ప్రస్తుత రబీ సీజనులో అత్యధికంగా వరి పంట 7.50 లక్షల హెక్టార్లలో సాగు చేయాల్సి ఉండగా, ఇప్పటికే 5.44 లక్షల హెక్టార్లలో నాట్లు పడినట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. అయితే ఇందుకు అనుగుణంగా రుణాలు మాత్రం రైతులకు మంజూరు చేయలేదు. కాగా తెలంగాణలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైతులకు రుణాలు అందని పరిస్థితి నెలకొంది. పలువురు రైతులకు 30 వేల రూపాయల రుణం ఇవ్వాలి ్స ఉండగా, కేవలం 13 వేల రూపాయలను ఇచ్చిన బ్యాంకులు చేతులు దులుపుకొన్నట్లు చెబుతున్నారు. 2017-18 సంవత్సరానికిగాను రబీ సీజనులో 35,435 కోట్ల రూపాయల మేర పంట రుణాల కింద ఇవ్వాలనే లక్ష్యంగా కలిగి ఉండగా, ఇప్పటి వరకూ దాదాపు 15.20 వేల కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు బ్యాంకు వర్గాలు వెల్లడిస్తున్నాయి. గత ఖరీఫ్ సీజనులోనూ తెలంగాణలో రైతులకు పూర్తి స్థాయిలో రుణాలు అందని పరిస్ ్థితి నెలకొంది. ఎస్‌ఎల్‌బీసీ నివేదిక ప్రకారం 2016-17 సంవత్సరంలో ఖరీఫ్ రుణ లక్ష్యం 17,460 కోట్ల రూపాయలు కాగా, బ్యాంకులు 15,205 కోట్ల రూపాయల మేర పంట రుణాలను ఇచ్చాయి. అంటే 87.08 శాతం మేర పంట రుణాలు ఇచ్చినట్లు కనిపించినా తక్కువ మొత్తంలో రుణాలు తీసుకునే ఎక్కువ మంది సన్న, చిన్నకారు రైతులకు రుణాలు అంద లేదు. దీనికితగినట్లుగా ప్రస్తుత రబీ సీజనులోనూ రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదన్న విమర్శలు ఉన్నాయి. సాగువిషయానికి వస్తే తెలంగాణ రాష్ట్రంలో రబీ సాధారణ విస్తీర్ణం 23.80 లక్షల హెక్టార్లు కాగా, రిజర్వాయర్లు, కుంటల్లో నీటి నిల్వలు ఉండ డంతో పాటు, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాతో ప్రస్తుత రబీ సీజనులో 25.42 లక్షల హెక్టార్లలో సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యాలను నిర్ణయించింది. ఈనెల 10వ తేదీ నాటికి 6.66 లక్షల హెక్టార్లలో రబీ సాగు అయ్యింది. ఇందులో ప్రధానంగా వరి సాగు రాష్ట్ర వ్యాప్తంగా 6.15 లక్షల హెక్టార్ల లక్ష్యానికిగాను ఇప్పటి వరకూ 31 శాతం చొప్పున 1.44 లక్షల హెక్టార్లలో నాట్లు వేశారు. మరోపక్క రెండు రాష్ట్రాల్లోనూ రుణ మాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీల నిమిత్తం ప్రభుత్వాలు ఇటీవల నిధులను నేరుగా రైతుల ఖాతాలకు జమ చేసినా రబీ పెట్టుబడులకు అవి అందనీయకుండా బ్యాంకులు అడ్డుపడుతున్నాయి. బకాయిలకు సంబఓధించిన వడ్డీలకు వాటిని జమ చేసుకుంటున్నారు. అప్పోసప్పోచేసి రబీ పైర్లు సాగు చేద్దామన్నా ఎవరి దగ్గరా డబ్బులు లేకుండా పోయాయయని అంటున్నారు. బ్యాంకులు రుణాలు ఇవ్వ కపో వడంతో కీలకమైన రబీ సీజనులో విత్తనాలు, ఎరు వులు, ఇతరత్రా వ్యవసాయానికి అవసరైన వాటిని కొనుగోలు చేసేందుకు ఇబ్బందులు ఎదుర వుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. సన్న, చిన్న, మధ్య తరగతి రైతులకు ఏదో ఒక కొర్రీలు పెడుతూ బ్యాంకుల ఛాయలకు రావడానికే భయపడేలా చేస్తున్నారు. భూమి యజమాని రుణం తీసుకుంటేనే కౌలుదారులకు రుణాలిస్తామని బ్యాంకర్లు మెలిక పెడుతున్నట్లు రైతులు అంటున్నారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కొత్త రుణాల మంజూరుకు రుణ మాఫీ ప్రధాన అడ్డంకిగా మారిందని బ్యాంకు అధికారులు అంటున్నారు. వడ్డీతో సహా పూర్తి రుణం కడితేనే కొత్త అప్పు ఇస్తామంటూ బ్యాంకులు కొర్రీలు పెడుతున్నట్లు రైతులు వాపోతున్నారు. గత ఏడాది 87 శాతం రుణ లక్ష్యాన్ని సాధించినట్లు బ్యాంకర్ల కమిటీ ప్రకటించింది. అయితే వాస్తంగా రుణ మాఫీ సొమ్మును పాత అప్పులు, వాటి వడ్డీల కింద తీసుకుని పుస్తకాల్లో మాత్రం కొత్త రుణాలను ఇచ్చినట్లుగా లెక్కలు రాసినట్లు బ్యాంకు అధికారులే అంగీకరిస్తున్నారు. దీనికి తగినట్లుగా రుణ మాఫీ విడతల వారీగా అమలుకావడంతో కొత్త రుణాలు ఇవ్వకుండా ఇచ్చినట్లుగా బ్యాంకులు రికార్డుల్లో నమోదుకే ప్రాధాన్యత నిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా వ్యవసాయ పెట్టుబడులకు రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్ర యిస్తున్నారు. మరోపక్క రికవరీ లేక బ్యాంకులు రుణాలు మంజూరు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. ఈనేపథ్యంలో పంట రుణాలను సకాలంలో, సరిపడా బ్యాంకులు ఇవ్వకపోవడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అత్యధిక మంది రైతులు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం ప్రైవేటు సంస్థలు, ఫైనాన్స్ కంపెనీలు, వడ్డీ వ్యాపారుల వద్ద 15 నుండి 25 రూపాయల వరకూ వడ్డీకి అప్పులు తెస్తున్నట్లు పలువురు రైతులు అంటున్నారు. రెండు రాష్ట్రాల్లో రైతులు వ్యవ సాయం నిమిత్తం దాదాపు 45 వేల కోట్ల రూ పాయల వరకూ ప్రైవేటు అప్పులు తీసు కుంటు న్నట్లు రైతు సంఘాలు చెబుతున్నాయి. ఖరీఫ్ సీజనులో బ్యాంకులు వ్యవ హరి స్తున్న తీరును పలువురు తప్పు పడుతున్నారు. ప్రస్తుత రబీ సీజనులో వ్యవసాయ పెట్టు బడులకు కావా ల్సిన రుణాలు అందక రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది.

బాల కార్మికుల్లో 'స్మైల్'



హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:నేటి బాలలే రేపటి పౌరులు. అలాంటి బాల,బాలికలు.. పరిశ్రమల్లో, ఇటుక బట్టీల్లో, హోటల్స్‌లో మగ్గుతున్నారు. చిన్నతనంలో బాలలను చాలా మంది తల్లి దండ్రులు నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. ముఖ్యంగా ఇలాంటి సంఘటనలు.. నిరుపేద, మధ్య కుటుంబాలలో అధికంగా జరుగుతున్నాయి. భావి భారత భవిష్యత్ కోస ం పిల్లల్లో స్ఫూర్తి నింపాల్సిన కొంత మంది తల్లిదండ్రులు, పిల్లల భవిష్యత్‌కు అడ్డుకట్ట వేసే దిశగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. దాంతో చాలా మంది పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయి. కొంత మందైతే వారి పిల్లలను వారితో పాటు పని, వ్యాపారం తదితర సొంత వృత్తి పనులు చేయిస్తున్నారు. మరి కొంత మందైతే ఏకంగా ఇతర దుకాణాల్లో, కార్యాలయాల్లో, ఇండ్లల్లో, వాహనాల కర్మాగారం తదితర వాటిలో పనికి పంపుతున్నారు. ఇప్పటికే మన చట్టాల్లో బాల కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలున్నప్పటికి, కొంత మంది తల్లి దండ్రులు అవేమి పట్టించుకోకుండా, పిల్లలను ఇష్టానుసరంగా పనిలో పెడుతున్నారు. ఎలాంటి కల్మషం లేని పసిపిల్లలు చదువుకోవాల్సిన వయస్సులో చదువు మానేసి బాల కార్మికులుగా మారుతున్నారు. దానికి కారణం ఏదైనా కావచ్చు కాని వారి హక్కులను రక్షించి వారు ఉన్నతంగా ఎదగడానికి కృషి చేయాల్సిన భాద్యత ప్రభుత్వాల మీద ఎంతైనా ఉంది. భాగ్య నగరంలో బాల కార్మికుల హక్కుల విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నప్పటికి, కొందరు పిల్లలు ఆర్థిక అవసరాల దృష్ట్యా బాల కార్మికులుగా మారుతున్నారు. ప్రతి చిన్నారి బాల్యం అనేది ఒక మధుర జ్ఞాపకం, కాని చాలా మంది చిన్నారుల జీవితాలు వెట్టి చాకిరి కింద నలిగిపోతూ, బానిసలుగా మారుతున్నాయి. పల్లే నుంచి పట్నం వరకు ఇదే తీరు నెలకొని ఉంది. ముఖ్యంగా పట్టణాల్లో ఎంతో మంది పిల్లలు ఇటుక బట్టీలలో, హోటళ్లలో, సినిమాహాళ్లలో, పరిశ్రమల్లో తదితర వాటిలో కష్టపడి పనిచేస్తూ, వారి కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇవన్నీ పరిగణలోకి తీసుకొని, 2005లో జాతీయ బాలల హక్కుల చట్టాన్ని పార్లమెంట్ రూపొందించింది. ఈ చట్టం ప్రకారం 0-18 సంవత్సరాలలోపు వయసుగల వారిని బాలలుగా నిర్ణయించారు. ఆ చట్టాన్ని ఆర్టికల్ 21(ఎ) ప్రకారం 86 సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలో ప్రవేశపెట్టిన విద్యా హక్కు ఆర్టికల్ (24) ప్రకారం 14 సంవత్సరాలకు తక్కువ వయస్సు గల పిల్లలను, ఏ పరిశ్రమల్లో, దుకాణాల్లో, ఇతర కారాగారాల్లో గాని పనిచేయించ కూడదు. ఇలాంటి సంఘటనలను పరిగణలోకి తీసుకొని, బాలల ఏవిధంగానైనా రక్షించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గత ఏడాది ఆపరేషన్ స్మైల్ అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమాలను ప్రతి ఆరు నెలలు ఒకసారి నిర్వహిస్తూ, చిన్నా రులను కాపాడుతున్నారు. చిన్నపిల్లలను ఏవరైనా పనిలో పెట్టుకుంటే, యజమానులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, సంబంధిత చట్టాల కింద పక్కాగా కేసులు నమోదు చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయించింది. 14 సంవత్సరాలలోపు పిల్లలు ఎక్కడైనా పనిచేస్తున్నట్లు తెలిస్తే, వారు పనిచేస్తున్న చోట యజమానులపై చైల్డ్ లేబర్ ఆక్టు కింద కేసులు నమోదు చేయాలని నిశ్చయించుకున్నారు. ఒక వేళ ఇతర రాష్ట్ర బాల కార్మికులున్నా, వారిపై కూడా పక్కా ఆధారాలతో కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ యంత్రాంగం నిర్ణయించుకొంది.

ఈ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని చైల్డ్ లేబర్ కమిటి, మహిళా శిశు అభివృద్ధి, పోలీసు, కార్మిక, రెవె న్యూ, వైద్య ఆరోగ్య తదితర శాఖలు పూర్తి సమ న్వయంతో పనిచేస్తూ, నగరంలో ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే, ఆయా ప్రాంతా ల్లో దాడులు నిర్వహించి, బాలలను రక్షిస్తున్నారు. వారిని రక్షించడమే కాకుండా వారిని వసతి గృహా లకు తరలించి, వారి చదువుకు సంబంధించిన విషయంలో కూడా ప్రోత్స హాయిస్తున్నారు. ఇప్పటికే ఈ ఆపరేషన్‌కు సంబంధించిన కార్యక్రమానికి ఉచిత హెల్ప్‌లైన్ దా ్వరా ఫిర్యాదులను సేకరిస్తున్నారు. ఈ పిర్యాధులను ఎప్పటికప్పుడు అన్ని శాఖల అధి కారులు సమీక్షించి, చిన్నారులను రక్షించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనిలో చిన్నారులను విడిపించడం ఒకెత్తయితే వారిని వారి వారి స్వస్థలాలకు ఆయా రాష్ట్రాలకు,వారికి పూర్తి స్థాయి పునరావాసం వంటి కార్యక్రమాలు కూడా అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాదిలో ప్రారంభమైన స్మైల్ ఆపరేషన్ కార్యక్రమం ఇప్పటి వరకు 4వ దశకు చేరుకుంది. ఇప్పటికే ఈ మాసం మొదటి వారంలో స్మైల్ ఆపరేషన్ మొదలైంది. ముఖ్యంగా రాచకొండ కమిషరేట్ పరిధిలో పోలీసు యంత్రాంగం ప్రత్యేక చొరవతో 121 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించారు.ఇప్పటి వరకు పట్టుబడ్డ వారిలో 39 మంది అంతరాష్ట్ర బాల కార్మికులున్నారని, వారిని భువనగిరి, ఎల్‌బీనగర్ రెస్క్యూ హోంకు తర లించినట్లు పోలీసులు తెలిపారు. బీహార్, ఒరిస్సా, అస్సాం, ఉత్తర ప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి బాల కార్మికులు అధికంగా వస్తున్నట్లు పోలీ సులు గుర్తించారు. ఎవరైనా బాల కార్మికులతో పని చేయిస్తే, కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

జైలులో చిప్పకూడు తిన్న వారికి కూడా సమాధానం చెప్పాలా?

విదేశీ పర్యటన సందర్భంగా మంత్రి కెటిఆర్ మీడియాతో చిట్‌చాట్

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: రైతులకు 24 గంటలు కరెంటు ఇస్తుంటే ప్రతిపక్షాలు సహించలేకపోతున్నాయని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీ.రామరావు ఆరోపించారు. విద్యుత్, నీరు, పెట్టుబడి సహాయం పథకాలతో తమ ఉనికి ఉండదని ప్రతిపక్షాలు భ యపడుతున్నాయన్నారు. జైలులో చిప్పకూడు తిన్న వారు కూడా నీటి గురించి మాట్లాడడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. తన పదునైన మాటలు, తిట్ల పురాణంతో తెలంగాణ సర్కార్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆచితూచి మాట్లాడారు. జపాన్, కోరియా, దావోస్ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి అంశం ప్రస్తావనకు వచ్చింది. దీ ంతో రేవంత్ పేరు తీసుకోకుండానే పరోక్షంగా మంత్రి కామెంట్స్ చేశారు. ప్రభుత్వం అవినీతికి పాల్పడుతుందని ప్రతిపక్ష నాయకుల వద్ద ఆధారాలుంటే న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చన్నారు. అసెంబ్లీలో చర్చిద్దామంటే పారి పోతున్నారని.... బయట మాత్రం రచ్చ చేస్తున్నారని మండిపడ్డారు. పనిలేక విపక్షాలు పసలేని ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రం అభివృద్ధి చెందడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదన్నారు. అందుకే 24 గంటల కరెంటుపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. జైలుకెళ్ళి వచ్చిన వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ వాళ్ల ప్రజలు, రైతులను కాల్చుకుతింటే తాము కరెంటు ఇచ్చి అదుకుంటున్నామన్నారు. చిప్పకూడు తిని వచ్చిన వాళ్ళు అడిగితే కూడా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ కష్టాల్లో ఉన్నప్పుడు ఏపీ ప్రభుత్వం విద్యుత్ ఇవ్వలేదన్నారు. కానీ ఇప్పుడు మాత్రం ఇస్తామని ముందుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. కే ం ద్రం ముందుకుస్తుకి పోయే ధైర్యం చేస్తుందానే అనుమానాన్ని వ్యక్తం చేశారు. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం ఉందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తాము సిద్ధంగా ఉన్నామ న్నారు. పంచాయతీరాజ్ చట్టంపై పూర్తిస్థాయిలో చర్చ జరుగుతుందన్నారు. ఈ నెలలో పంచాయతీ రాజ్ చట్టంపై ప్రత్యేక సమావేశాలు ఉండవచ్చని సూచనప్రాయంగా వెల్లడించారు. పర్యావరణ అనుమతులు రాగానే ఫార్మాసి టీ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. విదేశీ పర్యటనలో భాగంగా తాను పారిశ్రామికవేత్తలతో పెట్టుబడుల సమీకరణ, ఒప్పందాలపై చర్చస్తానని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో కూడా పాల్గొంటున్నట్లు చెప్పారు.



శనివారంహైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ

కెసిఆర్ లాఠీలకు..తూటలకు భయపడం..!

ఒంటేరు ప్రతాప్‌రెడ్డిని విడిపించుకునే వరకు పోరాడుతాం!!: టిడిపి అధ్యక్షుడు ఎల్. రమణ

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: కేసిఆర్ లాఠీలు..తూటాలకు భయపడమని..ఒంటేరు ప్రతాప్‌రెడ్డిని జైలు నుండి విడిపించుకునే వరకు పోరాడుతామని టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రమణ ప్రకటించారు. తనపై పోటీ చేసిన ప్రతాప్‌రెడ్డిపై రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుందని కక్షగట్టి..ఆయనపై సిఎం, ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని మండిపడ్డారు. ప్రజల పక్షాన తమ పార్టీ నేతలు పోరాటం చేస్తుంటే కేసిఆర్..హరీష్‌రావులు జీర్ణించుకోలేక పోతున్నారని రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్‌భవన్‌లో టిడిపి-టిఎస్ పోలిట్‌బ్యూరో సభ్యులు, సెంట్రల్ కమిటీ సభ్యులు, ఇతర సీనియర్ నేతలతో రమణ అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలు.. ఒంటేరు ప్రతాప్‌రెడ్డిపై అక్రమ కేసులు..ప్రభుత్వ క్షకసాధింపు చర్యలపై, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం గవర్నర్‌ను కలిసి ప్రతాప్‌రెడ్డి, మంద కృష్ణమాదిగలను వెంటనే విడుదల చేయాలని కోరారు.అనంతరం రమణ మీడియాతో మాట్లాడుతూ ప్రతాప్‌రెడ్డిపై మొదట నామమాత్రంపు కేసులు పెట్టి తరువాత అదనపు కేసులు పెట్టారన్నారు.ఒంటేరు ఒంటిరి కాదని..టిడిపి కుటుంబ సభ్యుడని పార్టీ మొత్తం అయనకు అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మందకృష్ణ మాదిగను కూడా విడుదల చేయాలని రమణ కోరారు. ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామని గవర్నర్ హామి ఇచ్చారనీ, ఒంటేరుపై కేసులన్నీ ఉపసంహరిచుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ సిఎంపై పోటీచేసిన ఒంటేరుపై కక్ష కట్టి కేసులు పెట్టారని ఆరోపించారు ఒంటేరు ఆరాచకాలు సృష్టించలేదు..మర్డర్లు చేయలేదన్నారు.

ఏప్రిల్ నుండి పెరగనున్న పెళ్లికానుక

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త :పేదల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అములుచేస్తోంది. వాటికి భారీగా నిధులు ఖర్చు చేస్తోంది. అర్హులకు సంక్షేమ పథకాలు అందేందుకు చర్యలు తీసుకుంటోంది. సంక్షేమ పథకాల అమలు కోసం నిధులు పెంచేందుకు కూడా ప్రభ్యుత్వం ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగం గానే పేదింటి ఆడపిల్లల పెళ్ళిళ్ళ కోసం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పెంచాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్సి, ఎస్టీ, బిసి, ఈబీసీ, మైనారిటీలకు చెందిన నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లలకు పెళ్లి కానుకగా ప్రస్తుతం ప్రభుత్వం రూ.75,116 లు అందిస్తోంది. దీనిని లక్షా 116కు పెంచబోతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వచ్చే బడ్జెట్‌లో ఇందుకు సంబంధించి నిధులు కేటాయించనున్నారు. కళ్యాణలక్ష్మ, షాదీ ముబారక్ పేరుతో రాష్ట్ర ప్రభుత ్వం గత నాలుగేళ్ళుగా ఈ పథకాలను అమలు చేస్తోంది. ప్రారంభంలో రూ.51 వేల సహాయం అందించిన ప్రభుత్వం తర్వాత దానికి రూ.75,116కు పెంచింది. దీనిని మరో రూ.25 వేలు పెంచి లక్షా 116లు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపిందిస్తున్నారు. వచ్చే బడ్జెట్‌లో ఇందుకు తగిన నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

సంక్రాంతి బరిలో గెలిచిన రాజకీయ'పుంజు'

విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త: న్యాయస్థానాలు ఏమి చెప్పినా..ఎన్ని ఆదేశాలు జారీ చేసినప్పటికీ సంక్రాంతిబరిలో ఎప్పుడూ రాజకీయ'పుంజే' విజయం సాధిస్తోంది. సంక్రాంతి రాగానే కోడిపందాలు వద్దంటూ ఎవరో ఒకరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం, దీనిపై అత్యున్నత న్యాయస్థానం రెవెన్యూ, పోలీసులకు గట్టి ఆదేశాలు జారీ చేయడం క్రతువుగా మారింది. ఈ సారి మాత్రం అత్యున్నత న్యాయస్థానం తీర్పునకు అను గుణంగా కోడిపందాలు సాగవను కుంటే మాత్రం తప్పులో కాలేసినట్టే. ఎందుకంటే సాక్షాత్తూ అమరావతి రాష్ట్ర ఇంటిలిజెన్స్ చీఫ్ సొంత గ్రామంలోనే కోడిపందాలకు సంబంధించిన బరిని ఏర్పాటు చేయడాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ఇలావుంటే కోడి పందాలు జరిగితే సంబంధిత జిల్లా కలెక్టర్, తహశీల్దార్లపై చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో అప్రమత్తమైన తహశీల్దార్లు వారి పరిధిలోని వీఆర్వోలతో సమావేశం ఏర్పాటు చేసి, వాటికి సంబం ధించిన ఫోటోలను ఉన్నతాధికారులకు పంపి చేతులు దులుపుకున్నట్లు సమాచారం. అలాగే పోలీసులు కూడా 'కోడి పందాలను నిర్వ హిస్తే చర్యలు తప్పవంటూ' బ్యానర్లు పట్టుకుని ఫోటోలు దిగేసి వారు కూడా 'మమ' అనిపిం చేశారు. అధికారుల చిత్తశుద్దిని కృష్ణా జిల్లాలో ఏర్పాటు అవుతున్న కోడిపందాల బరిలు వెక్కిరిస్తు న్నాయి. జిల్లాలోని ఈడుపుగల్లులో ఏర్పాటు చేస్తున్న కోడి పందాల బరి రాష్ట్రంలోనే తలమానికమని చెప్పవచ్చు.

నిరంతర విద్యుత్ ఘనత కాంగ్రెస్‌దే

మీ అవినీతి కొంప తగలెయ్యడానికి రవ్వంత నిప్పు చాలు

కమీషన్లకోసం ప్రైవేటు విద్యుత్ కొంటున్నారు,

ఎంపి సుమన్ మతితప్పి మాట్లాడుతున్నారు

మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి



శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: పార్లమెంట్ సభ్యుడు బాల్క సుమన్ తనను రవ్వంత రేవంత్‌రెడ్డి ఏం చేస్తారని అన్నారని, టిఆర్ఎస్ పార్టీ అవినీతి కొంపును తగులబెట్టడానికి ఆ రవ్వేచాలని కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో ఎమ్మెల్యే సంపత్‌కుమార్, టిపిసిసి ముఖ్యఅధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్, మాజీ ఎంపి రవీంద్రనాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనీల్‌కుమార్ యాదవ్‌లతో కలిసి మీడియాతో మాట్లాడారు. విద్యుత్ కొనుగోళ్ల విష యంలో జరుగుతున్న కుంభకోణాలను తాను ప్రశ్నిస్తే టిఆర్ఎస్ ఎంపి బాల్క సుమన్ వివరణ ఇవ్వకుండా తిట్ల దండకం మొదలుపెట్టారని విమర్శించారు. మతితప్పినప్పుడు శృతితప్పిన మాటలు ఎలా ఉంటాయో బాల్క సుమన్ మాటలు చూస్తే తెలుస్తుందని విమర్శిం చారు. సిఎం తప్పుడు చర్యలతో ప్రభుత్వ అధి కారులు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని స్వయంగా బాల్కసుమన్ చెప్పినందుకు అభినం దిస్తున్నానని అన్నారు. తెలంగాణలో 24గంటల విద్యుత్ ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, 2008లో జీవో 53 ద్వారా మాత్రమే కేటాయిం పులు జరిగాయని బాల్కసుమన్ అంటున్నారని,2008లో రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ అనే విషయం గుర్తు చేసుకోవాలన్నారు. 2008లో హైదరాబాద్‌లో ఐటి పరిశ్రమలకు 24గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని, రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించడానికి తెలం గాణకు 53.89, ఆంధ్రప్రాతానికి 46.11శాతం విద్యుత్ కేటాయిం పులు చేశారని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో జనాభా ప్రకారం కేటింపులుజరిగిరితే 42శాతమే వస్తుందని, అలా జరిగితే తెలంగాణ చీకటి మయంగా మారుతుందని కాంగ్రెస్ నేతలు సోనియాకు చెప్పారని తెలిపారు. దాన్నే విభజన సమయంలో పేర్కొన్నారని గుర్తు చేశారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు విషయంలో నిబం ధనలు ఉల్లంఘించి కెసిఆర్ తప్పుడు నిర్ణయాలు తీసుకోవడంతో 23మంది అధికారులు జైలుకు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. గ్రీన్ ట్రిబ్యూనల్ కోర్టు వారిని శిక్షించాలని చెప్పిందని, అదే విషయం తాను చెప్పానని, దీనిపై బాల్క సుమన్ కొండను తవ్వి ఎలుకనన్నా పడతాడంటే కనీసం తొండను కూడ పట్టలేదని ఎద్దేవా చేశారు. 23మంది కాదు ఇద్దరే శిక్షించాలని కోర్టు చెప్పిందని, తీర్పు కాపీ మీడియాకు ఇచ్చారని, తాను చెప్పేది కూడా అదే సిఎం తప్పుడు నిర్ణయాలు తీసుకున్నాడని మీరే ఒప్పుకున్నట్లే కదా ఇద్దరు ఉన్నతాధికారులకు శిక్ష పడినా సిఎం తప్పుడు నిర్ణయాల వల్లే అనే విషయం గుర్తించాలన్నారు. జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం క్రమంగా తగ్గించి ప్రైవేటు వ్యక్తుల వద్ద విద్యుత్ కొంటున్నారని ఆరోపించారు. ప్రైవేటు విద్యుత్ సంస్థలు ఇచ్చే లంచాలకు, కమీషన్లకు కక్కుర్తిపడి ప్రైవేటు విద్యుత్ కొనుగోలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తిలో 84 శాతం ఉన్న విద్యుత్ సంస్థల పిఎల్ఎఫ్ నేడు 69శాతానికి పడిపోయిందని దీనికి ప్రభుత్వ ప్రైవేటు కొనుగోళ్లే కారణమని స్పష్టం చేశారు. 7500 మిలియన్ యూనిట్ల నుంచి రెట్టింపు 15000 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొనుగోలు చేశారని ఆరోపించారు. రామేశ్వర్‌రావు, లగడపాటి రాజ్‌గోపాల్ ప్రైవేటు విద్యుత్ కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని రేవంత్ ప్రశ్నించారు. ఏడాది ఒక్క యూనిట్ కొనుగోలు చేయకుండా 957కోట్ల రూపాయలు అప్పనంగా చెల్లించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎక్కువ ధరకు కొంటూ విద్యుత్ పంపిణీ సంస్థలు మరింత ఎక్కువ ధరకు విక్రయి స్తున్నారని ఆరోపించారు. అత్యధికంగా రూ.7.10 పైసల చొప్పున రైల్వేకు తెలంగాణ డిస్కం లు సరఫరా చేస్తుంటే రైల్వే జిఎం దీనిపై విద్యుత్ అధి కారులకు లేఖ రాసాని గుర్తు చేశారు. బహిరంగ మార్కెట్‌లో యూనిట్‌కు రూ.5 విద్యుత్ లభ్యమవుతోందని, అదేవిధంగా ఎపి ప్రభుత్వం రూ.4.74పైసలకు విద్యుత్ సరఫరా చేసేందుకు సిద్దంగా ఉన్నారని లేఖ పేర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వం ఏరోజుకారోజు విద్యుత్ కొనుగోళ్లు చేస్తోం దని, భారీగా ప్రైవేటు కంపెనీలవద్ద విద్యుత్ కొను గోలు చేస్తూ వినియోగదారులపై భారంమోపు తున్నారని ఆరోపించారు. పక్క రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు తగ్గిస్తూ ఉంటే తెలంగాణలో విద్యుత్ చార్జీలు ఎందుకు తగ్గించడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ సంస్థలు విద్యుత్ కొనుగోళ్లపై సెంట్రల్ విజిలెన్స్, సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వివేక్ తిరిగి టిఆర్ఎస్‌లో చేర దంతో తనకు ఎంపి సీటు వచ్చే పరిస్థితి లేదని, సుమన్ ముఖ్యమంత్రి మెప్పుకోసం తమపై ఉక్రోషంతో ఊగిపోతూ మాట్లా డుతున్నారని ఎద్దేవా చేశారు. అవసరానికి వాడుకోవ డంలో కెసిఆర్ దిట్ట అని, తడిబట్టతో గొంతుకోసే రకమని ఆరోపిస్తూ గతంలో దేశిని చిన్నమల్లయ్య, ఆలె నరేంద్ర, రవీంద్రనాయక్, విజయశాంతి లాంటి వారిని కెసిఆర్ రాజకీయ అవసరానికి వాడుకుని వది లేశారని, భవిష్యత్తులో సుమన్ పరిస్థితి అంతేనని ఎద్దేవా చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తే జైళ్లో పెడతామని అసెంబ్లీ ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పారని టిఆర్ఎస్ ప్రభుత్వం దమ్ముంటే తనపై కేసు పెట్టాలని సవాల్ విసిరారు.

అమరవీరుల స్తూపానికి పాలతో శుద్ధి!

రేవంత్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి: టిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: టిఆర్ ఎస్వి ఆధ్వర్యంలో గన్‌పార్క్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపానికి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘ నేతలు శనివారం పాలతో శుద్ది చేశారు. ఈసం దర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా మంత్రులను అసభ్య పదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. గుజరాత్ ఎన్నికల సందర్భంగా కేంద్ర మాజీమంత్రి మణిశంకర్ అయ్యర్ వ్యక్తిగతంగా ప్రధాని నరేంద్రమోడీని విమర్శించినందుకు పార్టీ ప్రాథమిక సభ్యత్వ నుండి రాహుల్‌గాంధీ సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వంలోని ప్రతి మంత్రిని అసభ్య పదజాలంతో తిడుతున్న రేవంత్‌రెడ్డిని ఎందుకు సస్పెండ్ చేయరని ఆయన కాంగ్రెస్ అధిష్టానాన్ని ప్రశ్నించారు. కొత్తగా ఏర్పడిన 29 రాష్ట్రమైన తెలంగాణలో రైతులకు 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నారన్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం కెసిఆర్ ప్రభు త్వం, కేంద్ర ప్రభుత్వ రంగసంస్థ బిహెచ్ఇఎల్‌కు అప్పగిస్తే ఎక్కడ అవినీతి జరిగిందో సమాధానం చెప్పకుండా పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. కాం గ్రెస్‌కు ఒక పాలసీ ఉంటే..రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు.

చిన్న పరిశ్రమలు మూతపడకుండా చూడాలి

ఇందుకు జిల్లాస్థాయిలో బ్యాంకర్ల సమావేశం

అక్రమ మైనింగ్, ఇసుక రవాణాపై కఠిన చర్యలు

పరిశ్రమలు, మైనింగ్‌పై మంత్రి కెటిఆర్ సమీక్ష

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: రాష్ట్రంలో చిన్న పరిశ్రమలను ఆదుకునేందుకు నెలకోసారి జిల్లా స్థాయిలో సమావేశాలను నిర్వహించాలని కలెక్టర్లను పరిశ్రమల శాఖ మంత్రి కేటీ.రామరావు ఆదేశించారు. చిన్న పరిశ్రమలు మూతపడకుండా సమస్యలను పరి ష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం జిల్లా స్థాయిలోనే బ్యాంకర్ల సమావేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశాల ద్వారా చెల్లింపుల్లో కొంత ఆలస్యానికే పరిశ్రమలను మూతపడే యూనిట్‌గా మారకుండా చూడాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం రెండు, మూడు సార్లు ముద్రా లోన్ల మేళాలను నిర్వహించాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు, గనులశాఖ మంత్రి కేటీఆర్ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ అక్రమ మైనింగ్, ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ విధానాలతో గత దశాబ్దకాలంగా పాత ప్రభుత్వాల్లో వచ్చిన రెవెన్యూ కన్నా అనేక రెట్లు ప్రస్తుతం ప్రభుత్వ ఖజానాకు చేరుతుందని మంత్రి తెలిపారు. ఇదే సమయంలో సాదార ణ ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచేందుకు కూడా ప్రభుత్వం తాజాగా ఈ సేవ సెంటర్ల ద్వారా ఇసుకను బుక్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందన్నారు.

గ్రామ పంచాయతీలకు ఒక్క పైసా ఇవ్వలేదు

కొత్తచట్టంపై ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టాలి,సిఎం పిలిస్తే విద్యుత్‌పై చర్చకు వస్తా

ప్రొ. తిరుపతిరావు కమిటీ ఒకఫాల్స్ కమిటీ: మండలి విపక్షనేత షబ్బీర్‌అలీ



శనివారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: ప్రభుత్వం గత నాలుగేళ్లుగా గ్రామ పంచాయితీలకు ఒక్క పైసా ఇవ్వలేదని మండలి విపక్షనేత షబ్బీర్‌అలీ విమ ర్శించారు. అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో ఆయన మీడి యాతో మాట్లాడుతూ నూతన పంచా యతీరాజ్ చట్టాన్ని రూపకల్పన చేస్తున్న ప్రభుత్వం ఎవరినీ సంప్రదించకపోవడాన్ని తప్పు పట్టారు. చట్టం రూపకల్పనతో అఖిలపక్ష సమా వేశం నిర్వహించి సూచనలు స్వీకరించాలన్నారు. గ్రామపంచాయితీపై ఇప్పుడు ఎందుకు ఆలోచన వచ్చిందో చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన డబ్బుని రాష్ట్ర అవసరాలకు ఉపయోగించారని ఆరోపించారు. రాజకీయంగా కాకుండా పల్లె ప్రజల బతుకుల బంగారు భవిష్యత్తుకు పాటు పడాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసు ్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల ఫీజులపై ఏర్పాటైన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ ఒకఫాల్స్ కమిటీ అని ఆరోపించారు. పదిశాతం ఫీజు పెంచుకోవచ్చని ప్రైవేటు స్కూల్స్‌కి ప్రభుత్వంకు సిఫార్సు చేసిందని విమర్శించారు. అసెంబ్లీలో సిఎం చెప్పిన మాటలన్నీ అబద్ధాలు అని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వానికి తప్పులు చేయడం కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లిందని గగ్గోలు పెట్టడం అలవాటైందని విమర్శించారు. ప్రభుత్వం చేపట్టిన యాదాద్రి, భద్రాద్రి పవర్ పాజెక్టులు ఏమ య్యాయని ఈ సందర్భంగా ప్రశ్నించారు. విద్యుత్ శాఖ అక్రమాలపై సిఎం కెసిఆర్‌తో బహిరంగ చర్చకు సిద్దమని ప్రకటించారు.దీనిపై టిఆర్ఎస్ ఎందుకు స్పందించడంలేదన్నారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తక్షణమే తొలగించాలి: దళిత బహుజన పార్టీ డిమాండ్

హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: న్యాయవ్యవస్థలో జరుగుతున్న చట్టవ్యతిరేక, అప్రజాస్వామిక, రాజ్యాంగ వ్యతిరేక విధానములకు కారణమైన దేశ అత్యున్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రాతో పాటు న్యాయమూర్తులు జస్టిస్ చలమేశ్వర్, జస్టిస్ కురియ న్ జోసెఫ్, జస్టిస్ గోగోయ్, జస్టిస్ ఎంబిలోకూర్‌లను తక్షణమే తొలగించాలని దళిత బహుజన పార్టీ డిమాండ్ చేసింది. ఆయా న్యాయమూర్తులను సుప్రీంకోర్టులో నిర్వహిస్తున్న పదవుల నుంచి తొలగించాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ విజ్ఞప్తి చేశారు. న్యాయవ్యవస్థను, రాజ్యాంగాన్ని కాపాడాలని భారత రా ష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఒక ప్రటకనను విడుదల చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో పాటు భారత పార్లమెంట్ తక్షణమే జోక్యం చేసుకొని న్యాయవ్యవస్థను కాపాడాలన్నారు. రాజ్యాంగంలోని అర్టికల్ 124 క్లాజ్ 2 ప్రకారం నూతనంగా సుప్రీం కోర్టు జడ్జీలను నియామించాలన్నారు. సుప్రీం కోర్టులో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో కేసుల కేటాయింపు, రోస్టర్ విధానంపై అభ్యంతరాలు, వివిధ హైకోర్టులు, సుప్రీంకోర్టులో జడ్జీల నియామకాలకు సంబంధించి కొలీజియం ఏర్పాటు స్పష్టం ఉండాలన్నారు. రాజ్యాంగ సం క్షోభం తలెత్తకముందే రాష్ట్రపతి స్పందించాలన్నారు. న్యాయవ్యవస్థలో తలెత్తిన సంక్షోభాన్ని పరిష్కరించాలంటే దేశ ప్రజాస్వామిక పార్లమెంట్ వ్యవస్థను కాపాడాలంటే జాతీయ న్యాయమూర్తులందరిపై అభిశంసన తీర్మానాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై వివక్షతలపై దళిత జడ్జి జస్టిస్ కర్ణన్‌ను కోర్టు దిక్కార నేరం కింద జైలుకు పంపిన దుర్మాగమైన చరిత్ర ప్రస్తుత సుప్రీంకోర్టు జ డ్జీల్లో ఉందని ఆరోపించారు. ఇదే విషయమై గళమెత్తిన కర్ణన్‌ను జైలుకు పంపిన విధంగానే ప్రస్తుత జడ్జీలను కూడా ఇంటికి పంపించే విధంగా భారత పార్లమెంట్ చొరవచూపాలన్నారు. బిజెపి హిందూ, బ్రాహ్మణ, మనువాదులు సు ప్రీంకోర్టు వ్యవస్థపై ఒత్తిడి వచ్చినందు వల్లనే ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తున్నారు.

తొలిరోజు ఆధిపత్యం చెరి సగం

రెండో టెస్టులో 6వికెట్లు కోల్పోయి 269 పరుగులు చేసిన దక్షిణాఫ్రికా

దక్షిణాఫ్రికాను ఆదుకున్న మర్‌క్రమ్, ఆమ్లాలు

మూడు వికెట్లు తీసిన టీమిండియా బౌలర్ అశ్విన్



సెంచూరియన్: భారత్, దక్షిణాఫ్రికా మధ్య సెంచూరియన్ వేదికగా శనివారం ఆరంభమైన రెండో టెస్టులో తొలిరోజు ఆటముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 6 వికెట్లకు 269 పరుగులు చేసింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసినఐడిన్ మర్‌క్రమ్ (150బంతుల్లో 15ఫోర్లతో 94), హాసీమ్ ఆమ్లా (153బంతుల్లో 14ఫోర్లతో 82 పరుగులు) శతక చేరువ స్కోర్లు చేయడంతో దక్షిణాఫ్రికా 90 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 269 పరుగులు చేసింది. తొలి రెండు సెషన్లలో విఫలమైన భారత బౌలర్లు...మూడో సెషన్‌లో ఏకంగా నాలుగు వికెట్లు పడగొట్టి...సఫారీ జట్టుని ఒత్తిడిలోకి నెట్టారు. అశ్విన్ మూడు వికెట్లు తీయగా...ఇషాంత్ శర్మ ఒక వికెట్ తీశాడు. చివర్లో హార్థిక్ పాండ్యా రెండు తెలివైన రనౌట్లతో మ్యాచ్ గమనాన్ని మార్చాడు.

తొలి టెస్టులో విఫలమైన దక్షిణాఫ్రికా ఓపెనర్లు డీన్ ఎల్గర్ (83బంతుల్లో 4ఫోర్లతో 31 పరుగులు), ఐడిన్ మర్‌క్రమ్ ఈ టెస్టులో జట్టుకి శుభారంభమిచ్చారు. తొలి వికెట్‌కు 85 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జోడీ తొలి సెషన్‌లో భారత్ జట్టుకి వికెట్ ఇవ్వలేదు. అయితే...ఇన్నింగ్స్ 30వ ఓవర్‌లో అశ్విన్ వీరిని విడదీశాడు. బంతిని ముందుకు పుష్ చేసేందుకు ప్రయత్నిస్తూ సిల్లీ పాయింట్లో మురళీ విజయ్ చేతికి లక్కీగా ఎల్గర్ చిక్కాడు. శరీరంపైకి వచ్చిన బంతిని విజయ్ చక్కగా ఒడిసిపట్టుకున్నాడు. అనంతరం వచ్చిన ఆమ్లాతో కలిసి మర్‌క్రమ్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 63 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ దశలోనే శతకానికి చేరువైన మర్‌క్రమ్ జట్టు స్కోరు 148 వద్ద అశ్విన్ విసిరిన బంతిని కట్ చేసే ప్రయత్నంలో కీపర్ పార్థివ్ పటేల్‌కు చిక్కాడు. తర్వాత వచ్చిన డివిలియర్స్ (48 బంతుల్లో 2ఫోర్లతో 20 పరుగులు) బౌండరీతో తన గమనాన్ని చాటినా...జట్టు స్కోరు 199 వద్ద ఇషాంత్ శర్మ విసిరిన బంతిని వికెట్లపైకి ఆడుకుని బౌల్డయ్యాడు.

ఈ దశలో కెప్టెన్ డుప్లెసిస్ (77బంతుల్లో 3ఫోర్లతో 24 బ్యాటింగ్)తో కలిసి జట్టు స్కోరు బోర్డును నడిపించే బాధ్యతని ఆమ్లా తీసుకున్నాడు. బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ శతకానికి దగ్గరవుతున్న ఆమ్లాని హార్థిక్ పాండ్యా తెలివిగ రనౌట్ చేశాడు. లేని పరుగు కోసం ఆమ్లా ప్రయత్నించగా...హార్థిక్ పాండ్యా మెరుపు వేగంతో బంతిని ఫ్లిక్ చేసే ప్రయత్నంలో స్లిప్‌లో విరాట్ కోహ్లీ చేతికి చిక్కాడు. అనంతరం కొద్ది సేపటికే డుప్లెసిస్‌తో సమన్వయ లోపం కారణంగా



మార్క్రమ్

ఫిలాండర్ (0) కూడా రనౌట్ కావడంతో తొలి రోజుని దక్షిణాఫ్రికా 269/6తో ముగించింది. ఆజట్టు చివరి పది ఓవర్లలోనే...మరీ ముఖ్యంగా మూడు ఓవర్ల వ్యవధిలోనే మూడు కీలక వికెట్లు చేజార్చుకోవడం విశేషం. డుప్లెసిస్‌ని కనీసం గమనించకుండా....ఫిలాండర్ పరుగు తీస్తూ నాన్‌స్ట్రైకర్ ఎండ్‌వైపు వెళ్లి రనౌట్ అవడం మైదానంలో నవ్వులు పూయించాయి.

కేన్సర్ రోగులకు అండగా ఉంటా

బ్యాడ్మింటన్ స్టార్ పివి సింధు



హైదరాబాద్: భారత బ్యాడ్మింటన్ స్టార్ పివి సింధు పేద కేన్సర్ రోగులకు అండగా నిలిచింది. కౌన్ బనేగా కరోడ్‌పతిలో తాను గెలుచుకున్న రూ.25లక్షల నగదు బహుమతిని వారికి అందజేసింది. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ దవాఖాన వేదికగా విరాళాన్ని ఇచ్చింది. ఇందుకు సంబంధించిన చెక్‌ను దవాఖాన చైర్మన్ నందమూరి బాలకృష్ణకు అందజేసింది. పేద క్యాన్సర్ రోగులకు ఈ మొత్తాన్ని ఖర్చు చేయాల్సిందిగా సింధు సూచించింది. డబ్బులు గెలిచినప్పుడు కేన్సర్ రోగులకు విరాళంగా ఇస్తానని బాలీవుడ్ నటుడు అమితాబ్‌కు మాటచ్చిన సంగతి తెలిసిందే. కాగా, ఈవిషయాన్ని ఆమె తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పొందుపరిచింది. ఈ కార్యక్రమంలో సింధు తల్లిదండ్రులు రమణ, విజయతో పాటు మాజీ క్రికెటర్ చాముండేశ్వరీ నాథ్, ఆస్పత్రి సిఈఓ డా.ప్రభాకర్ రావు, మెడికల్ డైరెక్టర్ డా.టిఎస్ రావు, సివోఓ బి.కృష్ణమూర్తి, మెడికల్ సూపరిండెంట్ డా.కల్పనా రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

అంధుల ప్రపంచకప్‌లో పాక్‌పై భారత్ ఘన విజయం

న్యూఢిల్లీ: అంధుల క్రికెట్ ప్రపంచకప్‌లో భారత్ అజేయంగా దూసుకుపోతుంది. భారత చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను చిత్తుగా ఓడించింది. భారత్ జట్టు ఏడు వికెట్ల తేడాతో పాకిస్తాన్‌పై విజయం సాధించింది. తొలుత పాకిస్తాన్ 40 ఓవర్లలో 8 వికెట్లకు 282 పరుగులు చేసింది. ఆ జట్టులో జమీల్ (94 నాటౌట్), కెప్టెన్ నిసార్ అలీ (63) రాణించారు. లక్ష్యాన్ని భారత్ 34.5ఓవర్లలో మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. దీపల్ మాలిక్ (79 నాటౌట్), వెంకటేశ్ (64), అజయ్ రెడ్డి (47) సత్తా చాటారు. ఈ మ్యాచ్‌లో గెలిచిన క్రికెటర్లకు ఐసిసి సిఈఓ డేవిడ్



రిచర్డ్‌సన్‌తో పాటు మిగిలిన అధికార ప్రతినిధులు బహుమతులు ప్రధానం చేశారు.

నా సభ్యత్వంపై ఆరోపణలు అవాస్తవం: అజార్

పంజాగుట్ట, జనవరి 13 ప్రభాతవార్త : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)లో తనసభ్యత్వంపై కొందరు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ప్రముఖ క్రికెటర్, భారత జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ తెలిపారు. హెచ్‌సీఏపై జరుగుతున్న పలు వివాదాల నేపధ్యంలో ఆయన శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భఆ అజారుద్దీన్ మాట్లాడుతూ తనకు హెచ్‌సీఏలో సభ్యత్వం ఉందని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏ అసోసియేషన్‌లో కొనసాగినా హెచ్‌సీఏలో సభ్యత్వం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా తాను తెలంగాణ క్రికెట్ అసోసియేషన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా కొనసాగడంలేదని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తన సభ్యత్వంపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రస్తుత పరిణామాలు, హెచ్‌సీఏఏలో జరిగిన అవకతవకలపై బిసిసిఐకి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇక తాను ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తానన్న వార్తల పట్ల కూడా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను పక్కా హైదరాబాదీనని, దేశంలో హైదరాబాద్‌కు పేరు తెచ్చేందుకు ఇన్ని రోజులు క్రికెట్ ఆడానని స్పష్టం చేశారు. ఇక హెచ్‌సీఏ అధ్యక్షుడు వివేక్ తనపై చేస్తున్న ఆరోపణలు తీవ్ర ఆవేదనకు గురి చేశాయని, వీటిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు.



ఇటీవల జరిగిన హెచ్‌సీఏ సర్వసభ్య సమావేశానికి ఆహ్వానం అందడంవల్లే హాజరయ్యానని పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తిగత స్వార్థంకోసం టోర్నమెంట్లు నిర్వహించడం సరికాదన్నారు. అధికారికంగా టోర్నమెంట్లు నిర్వహిస్తే ఎంతోమంది క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని అభిప్రాయపడ్డారు. తండ్రిపేరు మీద టోర్నమెంట్లు నిర్వహించడం కూడా తప్పేనని హాజర్ పేర్కొన్నారు. ఏదిఏమైనా నిరుపేద క్రీడాకారులను ప్రోత్సహించేందుకు హెచ్‌సిఏ కీలకపాత్రం పోషించాల్సిన అవసరం ఉందన్నారు. నిరుపేద క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నానని, వారికోసం పోరాడుతానని అజారుద్దీన్ తెలిపారు.


తూర్పుగోదావరిపై అమరావతి బాలికల జట్టు విజయం



పీపీఆర్ చాంపియన్ లీగ్‌లో తలపడుతున్న కబడ్డీ జట్లు

దోకిపర్రు(గుడ్లవల్లేరు), జనవరి 13 ప్రభాతవార్త: కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలంలోని దోకిపర్రు గ్రామంలో మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్(మెయిల్) సౌజన్యంతో జరుగుతున్న పీపీఆర్ కబడ్డీ ఛాంపియన్ పోటీల్లో ఎనిమిది జట్లు లీగ్ దశకు చేరుకున్నాయి. ఈ ఎనిమిది జట్లు తమకు ప్రత్యర్థిగా ఉన్న మిగిలిన ఏడు జట్లతో పోరాడుతాయి. ఎవరు ఎక్కువ పోటీల్లో విజయం సాధిస్తే వారు లీగ్ ఓవరాల్ ఛాంపియన్‌గా అవతరిస్తారు. లీగ్ దశకు చేరుకున్న జట్లలో కృష్ణా, గుంటూరు, తూర్పుగోదావరి, అనంతపురం, కడప, విశాఖపట్నం, ఉయ్యూరు, పుదుచ్చేరి రాష్ట్రానికి చెందిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హాస్టల్ జట్లు ఉన్నాయి. మొత్తం 31 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. రెండవ రోజు శనివారం జరిగిన పోటీలోల అమరావతి, తూర్పు గోదావరి బాలికల జట్లు తలపడ్డాయి. ఈ పోటీల్లో తొలినుంచి ఆధిక్యం కనపర్చిన అమరావతి జట్టు తూర్పు గోదావరిపై సునాయాసంగా విజయం సాధించింది. విజయం సాధించిన జట్లకు నగదు బహుమతులు అందచేయనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్ మాట్లాడుతూ లీగ్ దశలో విశేష ప్రతిభ కనబర్చిన జట్లను సన్మానిస్తామని చెప్పారు. భారతి కబడ్డీ జట్టు క్రీడాకారిణి మండలి మౌనిక, జాతీయ పతకం సాధించిన కెవి.రమణ, 15 విడతలు జాతీయ జట్టులో ఆడిన నసీమా, తిరుపతమ్మ తదితరులు లీగ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. లీగ్ పోటీల్లో విజేతలైన జట్లకు ఆదివారం సాయంత్రం జరిగే సభలో బహుమతి ప్రదానం చేస్తామని చెప్పారు.

ధావన్‌ని బలి పశువు చేస్తున్నారు : గవాస్కర్



న్యూఢిల్లీ: భారత ఓపెనర్ శిఖర్ ధావన్‌ని టీమిండియా మేనేజ్‌మెంట్ బలిపశువుగా చూస్తోందని మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. సెంచూరియన్ వేదికగా దక్షిణాఫ్రికాతో శనివారం ఆరంభమైన రెండో టెస్టులో శిఖర్ ధావన్, సాహా, భువనేశ్వర్ కుమార్‌లను తుది జట్టు నుంచి తప్పించిన మేనేజ్‌మెంట్ వారి స్థానంలో కెఎల్ రాహుల్, పార్థివ్ పటేల్, ఇషాంత్ శర్మలకి అవకాశం కల్పించింది. ఈ ఎంపిక ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేదని గవాస్కర్ పెదవి విరిచారు. జట్టులో మార్పులు చేయాలనుకుంటే...మొదట శిఖర్ ధావన్ పేరే వినిపిస్తోందని ఈ మాజీ క్రికెటర్ ఆవేదన వ్యక్తం చేశారు. జట్టులో శిఖర్ ధావన్ బలి పశువుగా తయారయ్యాడు. వేటు వేయాలనుకుంటే తొలుత అతని పేరే వినిపిస్తోంది. నాకు ఇప్పటికీ అర్థంకావడంలేదు. భువనేశ్వర్ స్థానంలో ఇషాంత్ శర్మని తీసుకోవాల్సిన అవసరం ఏంటి...? అతను తొలి టెస్టులో మొదటి సెషన్‌లోనే మూడు వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా ఆరు వికెట్లతో సత్తా చాటాడు కదా...? ఇషాంత్ కచ్చితంగా జట్టులో ఉండాలని అనుకుంటే షమీ లేదా బుమ్రాపై వేటు వేయొచ్చు. కానీ....అలా జరగలేదు. ఎందుకో....? అని గవాస్కర్ ప్రశ్నించాడు. ఒక టెస్టులో విఫలమవగానే ధావన్‌పై వేటు వేయడంలో ఆంతర్యం అర్థంకావడం లేదని...సాహాకి గాయం కారణంగా పార్థివ్‌ని జట్టులోకి తీసుకున్నామనే మాటలో వాస్తవమెంతో తెలియాలన్నారు.

మూడో వన్డేలో పాకిస్థాన్ చిత్తు

న్యూఢిల్లీ, జనవరి 13 : డునెడిన్ యూనిర్సిటీ ఓవెల్ లో న్యూజిలాండ్‌తో జరిగిన మూడో వన్డేలో పాకిస్థాన్ 183 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. కివీస్ పేస్ బౌలర్ల ధాటికి పేకమేడలా 74 పరుగులకే కుప్పకూలింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న కివీస్ నిర్ణీత ఓవర్లలో 57పరుగులకు ఆలౌటయింది. మార్టిన్ గప్టిల‌తో కలసి ఇన్నింగ్స్ ఆరంభించిన కొలిన్ మన్రో 8 పరుగులు చేసి అష్రాఫ్ బౌలింగ్‌లో వెనుదిరగడంతో 15 పరుగుల వద్ద కివీస్ తొలి వికెట్ కోల్పోయింది. వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్, స్కిప్పర్ విలియమ్‌సన్‌తో కలిసి గప్టిల్ రెండో వికెట్‌కు 84 పరుగులు జోడించి తన వ్యక్తి గత స్కోరు (45)వద్ద రనౌటయి రెండో వికెట్‌గా పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో విలియమ్‌సన్‌తో జతకట్టిన రాస్‌టేలర్ మూడో వికెట్‌కు 74 పరుగులు జోడించిన నేపథ్యంలో 158 పరుగుల వద్ద విలియమ్‌సన్ 73 పరుగుల వ్యక్తిగత పరుగులు చేసి హాఫీజ్‌కు క్యాచ్ ఇచ్చి రయిస్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. రాస్‌టేలర్‌కు జతకలిసిన టామ్‌లాథం చకచకా పరుగులు సాధించగా, టేలర్ (52) అర్ధ సెంచరీ పూర్తి చేసుకుని జట్టు స్కోరు 209 పరుగుల వద్ద నాలుగో వికెట్‌గా వెనుదిరిగాడు. అదే స్కోరు వద్ద లాథం 35 కూడా రయిస్ బౌలింగ్‌లో ఔటవడంతో కివీస్ భారీ స్కోరుకు గండి పడింది. కివీస్ చివరి ఐదు వికెట్లను 48 పరుగుల తేడాతో కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన పాకిస్థాన్ బ్యాట్స్‌మెన్లు కివీస్ బౌలర్ల దాటికి చల్లా చదురయ్యారు. దీంతో ఆజట్టు 16 పరుగులకే 6 వికెట్లను నష్టపోయింది. చివరి వరుస బ్యాట్స్‌మన్లు రెండంకెల స్కోరు నమోదు చేయడంతో ఆమాత్రం స్కోర్ చేయగల్గింది.

యువ చాంపియన్ల తొలి పోరు

నేడు ఆసీస్‌తో భారత్ ఢీ

న్యూఢిల్లీ ,జనవరి 12 : అండర్ -19 ప్రపంచ కప్ గ్రూప్ -బి లో యువ చాంపియన్లు తమ తొలి పోరుకు సన్నద్ధమయ్యాయి. చెరో మూడు సార్లు ప్రపంచకప్ నెగ్గి సమఉజ్జీగా నిలిచిన ఆస్ట్రేలియా, భారత్‌లు తురెన్‌లో ఆదివారం జరిగే డే అండ్ నైట్ ప్రపంచకప్ ప్రారంభ మ్యాచ్‌లో తలపడనున్నాయి. చివరి సారిగా 2010లో ఆస్ట్రేలియా గడ్డపై ఫైనల్లో ఆసీస్‌ను చిత్తు చేసి భారత్ టైటిల్ కైవసం చేసుకుంది. ఈనేపథ్యంలో ఇరు జట్లు గ్రూప్ -బిలో చోటు దక్కించుకున్నాయి. తొలి మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా భారత్ బరిలోకి దిగుతోంది. తామేమీ తక్కువ కాదనే రీతిలో ఆసీస్ సైతం విజయంపై కన్నేసింది. దీంతో ఇరుజట్ల మధ్య జరిగే ఈ మ్యాచ్ రసవత్తరంగా వుండబోతోంది. భారత్ యువ కిషోరాలు ఆసీస్ కంటే మెరుగైన ఆట తీరు ప్రదర్శించేందుకు ఉత్సాహం చూపుతున్నారు. పృథ్వీషా నేతృత్వంలోని యువ జట్టు అన్ని రంగాల్లో పటిష్టంగా వుంది. అందరి అంచనాలు కెప్టెన్ పృథ్వీషాపై కేంద్రీ కృతమయ్యాయి. దేశావళీ పోటీల్లో అతని ప్రదర్శన ఆమోఘంగా వుండడంతో ముందుండి జట్టును నడింపించగలడని భావిస్తున్నారు. దీనికి తోడు అనుభవజ్ఞుడైన హిమాన్షు రాణా, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుత ఫాంలో వుండం భారత్‌కు కలిసొస్తోంది. మిడిలార్డర్ దుర్భేధ్యంగా ఉన్న నేపథ్యంలో భారీ స్కోరు నమోదయ్యే అవకాశాలున్నాయి. ప్రాక్టీస్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై మొదట బ్యాటింగ్ చేపట్టి 332 పరుగుల భారీ స్కోరు నమోదు చేశారు. కివీస్‌లోని పేస్, బౌన్సీ పిచ్‌లపై భారత్ బ్యాట్స్‌మెన్లు చెలరేగి భారీ స్కోరు నమోదు చేయడం విశేషం. ఇక్కడి వాతావరణానికి తొందరగా అలవాటు పడడంతో ఇది సాధ్యమైంది. బౌలర్లు కమలేష్, శివమ్, శివసింగ్ ఊహించిన దాని కంటే అద్భుతంగా రాణించి సఫారీలను తక్కువ స్కోరుకే పరిమితం చేయడంతో 189 పరుగుల తేడాతో భారత్ గెలు పొందింది. దీంతో పటిష్టమైన ఆస్ట్రేలియాపై సునాయాసంగా నెగ్గి శుభారంభం చేగల గలరని భావిస్తున్నారు. ఆసీస్‌పై గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నట్టు కెప్టెన్ పృధ్వీషా దీమా వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్‌లో నెగ్గి టైటిల వేట కొనసాగిస్తామని వెల్లడించారు. కుర్రాళ్లకు ప్రపంచకప్ ఎంతో ఉపయుక్తంగా వుండబోతోందని కోచ్ ద్రవిడ్ అభిప్రాయపడ్డారు.

అండర్ 19 ప్రపంచకప్‌లో

పాకిస్థాన్‌కు అఫ్ఘాన్ షాక్



ఖిలి

న్యూఢిల్లీ, జనవరి 13 : మౌంట్‌మాంగనూలో శనివారం ప్రారంభమైన అండర్ -19 ప్రపంచ కప్‌లో పలు సంచలనాలు నమోదయ్యాయి. గ్రూప్- డిలో ఆఫ్ఘనిస్థాన్ ఊహించని రీతిలో పాకిస్థాన్‌ను 5 వికెట్ల తేడాతో చిత్తు చేసి శుభారంభం చేయగా, గ్రూప్- ఎలో ఆతిథ్య కివీస్ 8 వికెట్ల తేడాతో డిఫెండిగ్ చాంపియన్ వెస్టిండీస్‌ను మట్టి కరిపించి బోణీ కొట్టింది. గ్రూప్ -బి లో జింబాబ్వే పది వికెట్ల తేడాతో పపువా న్యూగినియాను చిత్తచేయగా, బంగ్లాదేశ్ 87 పరుగులతో నమీబియాపై గెలుపొంది శుభారంభం చేసింది.

ఐదు వికెట్ల విజయం

ఆరంభ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై ఆఫ్ఘనిస్థాన్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 188 పరుగులకు ఆలౌటయింది. ఆల్‌రౌండర్ షో ప్రదర్శించిన ఆఫ్ఘనిస్థాన్ ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేసింది. అంతరం బ్యాటింగ్ చేపట్టిన ఆఫ్ఘనిస్థాన్ 47.3 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 194 పరుగులు చేసి విజయాన్ని నమోదు చేసింది. దర్వీస్ రసూలి 78 బంతుల్లో 76 పరుగులు, ఇక్రమ్ అలీఖిల్ 42 బంతుల్లో 46 పరుగులు చేయడంతో ఆలవోకగా గెలుపొందింది.

విండీస్‌పై కివీస్ గెలుపు

డిఫెండింగ్ చాంపియన్ విండీస్‌పై ఆతిథ్య న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్లు సిమన్స్ (92), మిలియస్ (78) పరుగులు చేయడంతో నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 233 పరుగులు చేసింది. కివీస్ బౌలర్ రవీంద్ర 30 పరుగులిచ్చి 3 వికెట్లు పగొట్టాడు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కివీస్ 39.3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 234 పరుగులు చేసి విజయాన్నందు కుంది. ఆలెన్ సెంచరీ (115) చేయడంతో కివీస్ సునాయాసంగా నెగ్గింది.

పపువా న్యూగినియా చిత్తు

పపువా న్యూగినియాను పది వికెట్ల తేడాతో జింబాబ్వే చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన పపువా న్యూగినియాకు జింబాబ్వే బౌలర్లు చుక్కలు చూపారు. ఈనేపథ్యంలో ఆ జట్టు 95 పరుగులకే కుప్పకూలింది. స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన జింబాబ్వే వికెట్ కోల్పోకుండా 14 ఓవర్లలో 98 పరుగులు చేసింది. మద్వేరే 53, డాలర్ 41 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.

డక్‌వర్త్‌లో నమీబియా ఔట్

డక్‌వర్త్ లూయిస్ ప్రవేశ పెట్టడంతో నమీబియాపై 87 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 4 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. హాసన్ (84), నయిమ్ (60) పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ కొనసాగించిన నమీబియాకు వర్షం అండంకిగా నిలిచింది. దీంతో డక్‌వర్త్ మేరకు 20 ఓవర్లలో 191 పరుగుల టార్గెట్ నిర్ణయించగా ఆ జట్టు 6 వికెట్ల నష్టానికి 103 పరుగులు చేసి ఓటమిపాలైంది.

కపిల్ దరిదాపుల్లోకి కూడా పాండ్యా రాలేదు : కర్సన్ గవ్రి

న్యూఢిల్లీ: దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా జరిగిన తొలి కేప్‌టౌన్ టెస్టులో వరుసగా వికెట్లు పడిపోతున్న సమయంలో మైదానంలో ఒక్కడే నిలబడి స్కోరును పరుగెత్తించాడు. తొలి టెస్టులో జరిగిన రెండు ఇన్నింగ్స్‌లో కలిపి నాలుగు వికెట్లు తీశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో చేసిన 93 పరుగులతో కలిపి అతనిపై ఇప్పుడు విశ్లేషణ మొదలైంది. ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా దిగ్గజ ఆటగాడు కపిల్‌దేవ్‌కు దరిదాపుల్లో కూడా లేదని టీమ్ ఇండియా మాజీ పేసర్ కర్సన్ గ్రావ్రీ అన్నాడు. కపిల్ కంటే పాండ్యా మెరుగైన ఆల్‌రౌండర్ అని పత్రికల్లో చదివా. నా అభిప్రాయం ప్రకారం పాండ్యా...కపిల్ దరిదాపుల్లో కూడా లేడు. ఒకవేళ కపిల్‌ను అందుకోవాలన్నా పాండ్యా చాలా దూరం ప్రయాణించాలి. అసలు పోలికే సరికాదు. కపిల్ ఘనతల్ని పాండ్యా ఏ మేరకు అందుకుంటాడన్నది కాలమే చెప్తుందని గ్రావ్రి తెలిపాడు. మేము ఇంకా రెండు, మూడు టెస్టుల్లో మా ప్రతిభను మెరుగు పరుచుకోవాల్సి ఉంది. దీని కోసం జట్టులోని బ్యాట్స్ మెన్‌లు సైతం ఇంకా కష్టపడాల్సి ఉంది.



కర్సన్ గావ్రీ

విమర్శలకు తలొగ్గని కోహ్లీ..మళ్లీ సాహసం...

సెంచూరియన్: భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ విమర్శలకి తలొగ్గలేదు. దక్షిణాఫ్రికాతో తొలి టెస్టులో టీమిండియా ఓడిపోయిన అనంతరం తుది జట్టు ఎంపికపై మాజీ క్రికెటర్లు పెదవి విరిచారు. సఫారీ పిచ్‌లపై మంచి బ్యాటింగ్ రికార్డు ఉన్న అజింక్యా రహానెని ఇవ్వడంపై విమర్శలు గుప్పించారు. అయితే...సెంచూరియన్ వేదికగా శనివారం ఆరంభమైన రెండో టెస్టులోనూ రోహిత్ శర్మకి ఛాన్సిచ్చారు. గత ఏడాది చివర్లో శ్రీలంకతో ముగిసిన సిరీస్‌లో రోహిత్ శర్మ మెరుగ్గా రాణించిన విషయం తెలిసిందే. ఓపెనర్ శిఖర్ ధావన్ స్థానంలో కెఎల్ రాహుల్, గాయపడిన సాహా స్థానంలో పార్థీవ్ పటేల్, భువనేశ్వర్‌కు బదులుగా ఇషాంత్ జట్టులోకి వచ్చారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.